# పవిత్ర భూమిలో శాంతి

## వాస్తవాలు - పరిష్కారాలు

మౌలానా వహీదుద్దీన్ ఖాన్



# పవిత్ర భూమిలో శాంతి

## వాస్తవాలు – పరిష్కారాలు

మూలం:
మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం:
ఎం.డి.ఆఖిల్ అలి

This book is Telugu translation of writings of Moulana Wahiduddeen Khan compiled by Moulana Syed Iqbal Umri, Inayatullah Umri.

Telugu Translation by: Mohammad Akhil Ali
Mobile: 98488 20154, e-mail:infoakhil1970@gmail.com

**This books is copyright free**

**CPS International,**
Centre for Peace and Spirituality International,
1, Nizamuddin west market, New Delhi-110013, INDIA,
e-mail:info@cpsglobal.org www.cpsglobal.org

**Goodword Books:**
A-21, Sector 4, Noida-201301, Delhi, NCR, India,
e-mail:info@goodwordbooks.com
www.Goodwordbooks.com

**Center for Peace and Spirituality USA**
2665, Byberry Road, Bensalem, PA 19020, USA,
e-mail:kkaleemuddin@gmail.com

**Goodword Books - Chennai**
324, Triplicane High Road, Chennai-600005, India,
e-mail:chennaigoodword@gmail.com
Mobile: +91 97908 53944 / +91 96001 05558

**Satyamarga Sandesa Sangham-A.P**
What's app: 93940 03049 / 95735 22690
Website:http://cpstelugu.com/

# విషయ సూచిక

## I. పవిత్రభూమి శాస్త్రీయ చారిత్రక వాస్తవాలు

1. పవిత్ర భూమి చరిత్ర.....................................................................02
2. వాస్తవ వ్యవహార సరళి..................................................................12
3. పాలస్తీనా అంశం..........................................................................17
4. మస్జిదా? హైకలా?.......................................................................43

## II. ముస్లింజాతి వైఖరి

1. అసలు సమస్య..............................................................................49
2. ఇబ్నెతైమీయ అభిప్రాయం..............................................................53
3. నేరస్తులు ఎవరు?........................................................................55
4. వ్యక్తిగత రక్షణ – జాతీయ రక్షణ......................................................57
5. పతనావస్త కాలంలోని ప్రార్ధనాలయాలు...........................................59
6. యూదత్వపు అనుసరణ..................................................................61
7. ధర్మ అవగాహన...........................................................................63
8. శాపగ్రస్తులు యూదులా?..............................................................69
9. ఉమ్మా ప్రస్తుతస్థితి యూదుల గతస్థితి...............................................71
10.ఆత్మాహూతి దాడి ఇస్లామా?..........................................................74
11. శపించకూడదు...........................................................................77
12. ద్వంద వైఖరి.............................................................................80
13. గ్రంథ తీర్పా? లేక మనోవాంఛలా......................................................83
14. సందేసకార్యంపట్ల నిర్లక్ష్యం............................................................85

## III. పరిష్కారం

1. De-linking Policy ....................89
2. ప్రకృతి ధర్మం....................107
3. మదీనాలో మూడు మతాలవారి సమావేశం....................109
4. పోరాడి మరణించటం ఇస్లాం కాదు....................113
5. సంబోధకులు వారు - సంబోధన మీ కొరకు....................115
6. ఉగ్రవాద సమస్య....................117
7. ప్రతీకార యుద్ధం....................121
8. అధర్మ ఉద్యమాలు....................122
9. యూదుల ఉపమానం....................125
10. దక్షిణ ఆఫ్రికా నిదర్శనం....................127
11. ఇస్లాంలో చర్చలు....................128
12. పది సూత్రాల పథకం....................135

## IV. దైవిక హెచ్చరికలు

1. పాలస్తీనా ఒక నిదర్శనం....................149
2. యూదుల అనుసరణా కేసు....................155
3. పూర్వపు గ్రంథప్రజలు....................161
4. ముస్లిం ఉమ్మత్ స్థితి....................167
5. ఆనాటి ఈనాటి గ్రంథప్రజలు....................169
6. పాలస్తీనా ప్రదేశం ఒక పరీక్షా ప్రదేశం....................171
7. దైవహెచ్చరికే తప్ప మానవ దౌర్జన్యం కాదు....................174
8. గుణపాఠం గరిపే భూమి....................176
9. యూదుల అడుగుజాడల్లో....................178
10. శరణమైనా శాపమైనా ఇరువురూ సమానమే....................186
11. స్వయం కృతాపరాధమా? కుట్ర....................188



ఎడమ నుండి మూడవ వ్యక్తి మౌలానా వహీదుద్దీన్ ఖాన్‌గారు. 1995లో జెరూసలెంలో ఏర్పాటు చేసిన ప్రపంచ మతాల శాంతి సమ్మేళనంలో పాల్గొన్న సందర్భంగా ఒక ఓలీవ్ మొక్కను నాటుతున్నారు.

# I. పవిత్రభూమి శాస్త్రీయ, చారిత్రక వాస్తవాలు

# 1. పవిత్ర భూమి చరిత్ర

పాలస్తీనా ముఖ్యపట్టణం యెరూషలెమ్. ఈ ప్రాంతంలోనే త్రిమతాచార్యుల పవిత్రప్రదేశాలు ఉన్నాయి. దీని చరిత్ర క్రీస్తుపూర్వం 14వ శతాబ్దం వరకూ ఉండేది. అప్పుడు ఈ ప్రాంతంపై ఈజిప్టియుల పరిపాలన ఉండేది. ఆ తరువాత ఈప్రాంతంపై అనేక ప్రభుత్వాలు తరచుగా మారుతూ ఉండేవి. ఆ కాలంలోని దాదాపు అన్నిజాతుల వారు కూడా ఒకరి తరువాత మరొకరు ఈ ప్రాంతంపై తమ పరిపాలనను చేసినవారే. చివరకు యేసుకు వేయి సంవత్సరాల పూర్వం దావీదురాజు ప్రభుత్వం, పాలస్తీనా మరియు సిరియా ప్రాంతాలపై కొనసాగింది. అలాగే మరింత విస్తరించి ఆయన కుమారుడైన సోలోమోనురాజు కాలంవరకు నడిచింది. సోలోమోనుయెరూషలేమును మరింతగా విస్తరింపజేసి, ప్రాచీన యూదుల ప్రార్ధనాలయాన్ని (హైకిల్)ను నిర్మించారు. ప్రస్తుతం ఆ నిర్మాణపు భాగంలోని ఒక గోడ(పడమర గోడ) మాత్రమే మిగిలిఉంది. సోలోమోను తరువాత వివిధ పాలకులు ఈ యెరూషలెంను మరియు అక్కడి మందిరాన్ని ధ్వంసంచేస్తూ వచ్చారు. చివరికి సోలోమానిక్ హైకల్ ఒక శిధిలముగా మిగిలిపోయింది.

638లో ఈ ప్రాంతంపై రోమన్ల ఆధిపత్యం ఉండేది. అప్పుడు అరబ్బులు వారిని ఓడించి పాలస్తీనాపై తమ ఆధిపత్యాన్ని స్థాపించారు. రెండవ ఖలీఫా అయిన ఉమర్ వారు మదీనా నుండి యెరూషలెంకు విజేతగా వచ్చారు. ఆయన ఈ ప్రాంతానికి వచ్చిన దానికి గుర్తుగా, యెరూషలెంలో ***కనీసా-ఏ-ఖియామా*** వద్ద మస్జిద్-ఏ-ఉమర్ పేరుతో ఒక మసీదు ఇప్పటికీ ఉనికిలో ఉంది. బనూఉమయ్యా వారి పరిపాలనా కాలంలో ఖలీఫా అబ్దుల్ మలిక్ బిన్ మర్వాన్ పవిత్ర సఖ్రా(రాయి)పై ఒక గుంబటాన్ని కట్టించటం జరిగింది. దానినే మనం బైతుల్ ముఖద్దిస్ అంటున్నాం.

ఖలీఫా ఉమర్ ఫరూఖ్ వారు పాలస్తీనా ప్రజలతో ఎంతో ఉన్నతస్థాయి పరమత సహన వైఖరితో వ్యవహరిస్తూ, ఆయన ఒక విజేతగా చేసిన ఒక ప్రసంగం ఏమిటంటే, “ఓ

ఈలియా ప్రజలారా! ఇస్లామియాచట్టం ప్రకారం ఏవిధంగానైతే ముస్లింలకు ఏ హక్కులైతే లభిస్తాయో, అవే హక్కులు మీకు కూడా ఇక్కడ లభిస్తాయి" అనేది.

ముస్లిం రాజ్యాల కాలంలో ఖిలాఫత్-ఏ-రాషిదా తరువాత కూడా పరమత సహనశైలి ఇదేవిధంగా కొనసాగింది. బనూఉమయ్యా రాజ్యం మరియు బనూఅబ్బాస్ రాజ్యం వీరిద్దరుకూడా యూద మరియు క్రైస్తవప్రజలతో పరమత సహనశైలి విధానాన్ని అవలంభించారని చరిత్రకారులు అంగీకరిస్తున్నారు.

Both the Umayyads and their successors, the Abbasids, pursued a liability policy towards Christians and Jews. (10:140)

కాని అబ్బాసియా పరిపాలన తరువాత ఈ పాలసీలో లోటుపాటు వచ్చింది. ఫాతమి రాజవంశంవారు క్రీ.శ.1515లో క్రైస్తవుల పవిత్ర ప్రదేశాలను కూలద్రోస్తామని హెచ్చరించినట్లు చరిత్ర చెబుతుంది.

క్రైస్తవులు తమపూర్వపు సాంప్రదాయం ప్రకారం వివిధ ప్రాంతాల నుండి బృందాలు బృందాలుగా తమ పవిత్ర ప్రదేశాల సందర్శన కోసం వస్తూఉండేవారు. ఈసందర్భంగా కొన్నిప్రతికూల పరిస్థితులు స్థానికంగా ఏర్పడ్డాయి. సల్జుఖి రాజరిక కాలంలోని 1071లో క్రైస్తవ తీర్థయాత్రికుల మార్గాలను మూసివేయటం జరిగింది. అప్పుడు క్రైస్తవధార్మికవర్గం అత్యంత అసహనానికిగురై యూరప్ దేశాల క్రైస్తవపాలకులను రెచ్చగొట్టింది. పర్యవసానంగా పవిత్ర భూమి(ఖదస్)పై, క్రైస్తవ ఆక్రమణను పునరుద్ధరించటానికి ఒక సుదీర్ఘ యుద్ధాన్ని ప్రకటించారు. దానినే క్రుసేడులు అంటారు.

ఈ క్రుసేడు యుద్ధాల పర్యవసానంగా క్రైస్తవపాలకులు యెరూషలెంపై తాత్కాలికంగా తమ ఆధిపత్యాన్ని సాధించారు. వీరి ఈ ఆక్రమణ 1099 నుండి 1187 వరకు కొనసాగింది. ఆ తరువాత సైన్యాధిపతి సలావుద్దీన్ అయ్యూబి ఒక నిర్ణయాత్మక యుద్ధం ద్వారా క్రైస్తవఆక్రమణను అంతంచేసి, తిరిగి ఆ ప్రాంతంపై ముస్లింరాజ్యాన్ని స్థాపించాడు.

ఆ తరువాత మధ్యమధ్యలో కొన్ని విప్లవాల తరువాత చివరికి 1517లో ఉస్మాని సుల్తాన్ సలీం అవ్వల్(ఉస్మానియా రాజ్యపు రాజు సలీం)ఈ ప్రాంతంపై టర్కీ ప్రభుత్వాన్ని స్థాపించటం జరిగింది. ఇది దాదాపు నాల్గువందల సంవత్సరాల వరకుకూడా కొనసాగింది. 1917లో బ్రిటీష్ రాజ్యం యెరూషలెంపై(లీగ్మోండేట్ ప్రకారం) చట్టబద్ధంగా తన పరిపాలనా ఆధిపత్యాన్ని సాధించింది. ఇక 1948 నుండి పాలస్తీనా యొక్క సరిక్రొత్త యుగం ప్రారంభమౌతుంది.

ఎప్పుడైతే రెండవ ప్రపంచయుద్ధం తరువాత యెరూషలెమ్ యొక్క కొత్తయుగం ప్రారంభమైందో, అప్పుడు మొదట్లో ఆ నగరం 1948 నుండి 1967 వరకు రెండు భాగాలుగా విభజింపబడి ఉండేది. అందులో ఒకభాగాన్ని జోర్డాన్ సెక్టార్ అని పిలిస్తే, రెండవ భాగాన్ని ఇస్రాయీల్ సెక్టార్ గా పిలిచేవారు. 1967 జూన్ నెలలో జరిగిన ఆరు రోజుల యుద్ధంలో ఇస్రాయీల్ ఆ జోర్డాన్ భాగాన్నికూడా ఆక్రమించి, యావత్ యెరూషలెంను తన ఆధీనంలోనికి తెచ్చుకుంది. ఇఖ్వానుల్ ముస్లిమీన్(బ్రదర్ హుడ్ NGO)అనే సంస్థ యొక్క సంపూర్ణ సహకారంతో అధికారంలోనికి వచ్చిన ఈజిప్టు మాజీ పాలకుడు జమాల్ అబ్దుల్ నాసిర్ తన మూర్ఖత్వపు ఉత్సాహంతో 1956 జులై నెలలో సూయిజ్ కాలువకు సంబంధించిన ఒప్పందాన్ని గడువు తీరకముందే రద్దు చేసేశాడు. ఆ తరువాత ఆ కాలువను ప్రభుత్వ ఆధీనంలో తీసుకొంటున్నట్లు ప్రకటించేశాడు. అప్పుడు అక్కడి పరిస్థితుల్లో భయంకరమైన మార్పులు సంభవించి, యెరూషలెమ్ సంపూర్ణంగా ఇస్రాయీల్ ఆధీనంలోనికి వెళ్లిపోయింది. ఎల్లప్పుడూ అధికశాతం మానవహనన దుర్ఘటనలు మూర్ఖత్వపు చర్యల కారణంగానే సంభావిస్తుంటాయి.-(మరిన్ని వివరాల కోసం అర్-రిసాలాహ్ 1992 నవంబర్ సంచికలోని 28వ పేజీ చూడండి)

యెరూషలెంలో మొదటి ప్రార్థనాలయాన్ని(హైకల్)ను సోలోమోనురాజు తన పరిపాలనాకాలంలో నిర్మించారు. ఇది క్రీ.పూ957లో పూర్తయ్యింది. ఈప్రార్థనాలయాన్ని బాబిల్(ఇరాఖ్) పాలకుడైన రెండవ నెబుద్కనజర్ దోచుకొని క్రీ.పూ 586లో దానిని పూర్తిగా నేలమట్టంచేసేశాడు. ఒకయుగం తరువాత యూదులు ఆ ఆలయాన్ని

పునఃనిర్మాణం చేశారు. ఈ రెండవ ప్రార్ధనాలయాన్ని(హైకల్)ను కూడా రోమన్లు క్రీ.శ.70లో పడగొట్టి శిధిలం చేసేశారు. ఇప్పుడు ఆ కట్టడం యొక్క ఒకగోడ మాత్రమే మిగిలిఉంది. దానినే కన్నీటి వేడుకోలు గోడ(wailing wall) అని, పశ్చిమగోడ అని కూడా అంటారు.

అయితే ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, యెరూషలేముకు చెందిన ఆ "మస్జిదె అఖ్సా" ఏ మసీదు? ఎక్కడైతే ప్రవక్తవారు తన గగనయాత్ర మధ్య క్రీ.శ 622లో సమస్త ప్రవక్తలతో కలసి నమాజ్ చేశారో?

చరిత్ర ఆధారంగా అప్పుడు అక్కడ కేవలం ఒకశిధిలం మాత్రమే ఉండేది తప్పా ఏవిధమైన "మస్జిద్" కూడా లేదు. కాని సహీహ్ బుఖారి కధనంలో చెప్పబడిన విషయం ఏమిటంటే, ఎప్పుడైతే ప్రవక్త ముహమ్మద్ తన ఈ మేరాజ్ యాత్రకు సంబంధించిన సంఘటనను మక్కాలో ప్రకటించారో, అప్పుడు ఖురైషు ప్రజలు ఆ విషయాన్ని నమ్మలేదు. అప్పుడు ఆ కాలంలో కొందరు వ్యక్తులు యెరూషలెంలోని మస్జిదెఅఖ్సాను చూసినవాళ్లున్నారు. అప్పుడా వ్యక్తులు ప్రవక్తవారిని ఉద్దేశించి, "ఏ మీరు ఆ మసీదు ఆకారం(ఆకృతి) ఎలా ఉంటుందో మాకు చెప్పగలరా?" అని ప్రశ్నించారు. దానికి ప్రవక్తవారు దాని ఆకారం ఎలాఉంటుందో చెప్పటం ప్రారంభించి, కొన్ని విషయాలను చెప్పటంలో తటపటా యించినప్పుడు మస్జిదెఅఖ్సాను ప్రవక్తవారి కళ్ళముందు(దైవదూతలు) తెచ్చిపెట్టటం జరిగింది. అప్పుడు ప్రవక్తవారు దానిని చూసి మొత్తం ఆకారాన్ని వర్ణించారు. అప్పుడా ఖురైష్ వ్యక్తులు ఇతను చెప్పింది నూటికి నూరుశాతం కూడా నిజమే" అని అన్నారు.

- (ఫతహుల్ బారి 244 / 8)

బుఖారిలో చెప్పబడిన ఈ కధనం ప్రకారం, క్రీ.శ.622లో అక్కడ ఒక "మసీదు" అనే కట్టడం తప్పకుండా ఉండాలి. కాని ఇప్పుడున్న చారిత్రక సాక్ష్యాల ఆధారంగా ఈవిషయానికి ఏవిధమైన ఆధారం కూడా దొరకటం లేదు. కాబట్టి, ఈ సమస్యను తిరిగి పరిశోధించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

“గ్రంథప్రజల కథనం ప్రకారం యాఖూబ్ ప్రవక్తవారు(ఇతనిని యూదులు ఇస్రాయీల్ అని కూడా పిలుస్తారు) మస్జిదె అఖ్సాను కట్టించారు. ఇది పాలస్తీనా(ఏలియా)మసీదు. దీనినే బైతుల్ ముఖద్దిస్ అని పిలవటం జరుగుతుంది” అని ఇబ్నె కసీర్ రాస్తున్నారు.

-(అల్-బిదాయా వల్ నిహాయా 162/1)

వాస్తవం ఏమిటంటే, యాఖూబ్ వారు ఏ ప్రదేశంలోనైతే యూద ప్రార్థనాలయపు పునాది వేశారో, ఆ తరువాత అదే ప్రదేశంలో సులైమాన్(సాల్మన్) హైకల్ నిర్మించబడింది. ఈ హైకల్ను ఒకటి నుండి అనేకసార్లు నాశనం చేయటం జరిగింది. ప్రవక్త ముహమ్మద్ వారి మేరాజ్ సమయంలో ఇక్కడ అత్యధిక భాగం శిథిలమైపోయి ఉండేది. మౌలానా అబ్దుల్ మాజిద్ దర్యాబాది రాస్తూ, “ఖురాన్లో చెప్పబడిన మస్జిదె అఖ్సా అంటే అర్థం ఒక ప్రదేశం(స్థలం) మాత్రమే తప్పా ఒక కట్టడం మాత్రం కాదు” అని అంటున్నారు.

(Masjid) properly denotes the site, not the building of a mosque. -(3/2)

మస్జిదెఅఖ్సా సులైమాన్ హైకల్ శిథిలాలపై నిర్మించబడినట్లు అనిపిస్తుంది. అలాగే బైతుల్ ముఖద్దిస్ నిర్మాణం ఒక బండరాయిపై జరిగింది. దీని ప్రకారం అర్థమౌతున్న విషయం ఏమిటంటే, మస్జిదె అఖ్సా ఒక అతిపెద్ద హాలుగా ఉండి, ఒక మసీదు రూపంలో పూర్తిగా ఉంది. కాని బైతుల్ ముఖద్దిస్ మాత్రం పరిపూర్ణంగా మసీదు కాదు. దీని నిర్మాణం ఒక సమాధి మాదిరిగా ఉంటుంది. ఏవిధంగానైతే మన ప్రాంతాల్లో సమాధులపై గుంబటం ఉంటుందో, అదేవిధంగా ఆ బండరాయిపై ఒక గుంబటం నిర్మించబడింది. అందులో సామూహిక నమాజ్ చేయటానికి వీలుపడదు. అందుకే ఒకవేళ ఏసందర్భంలోనైనా నమాజ్ చేయవలసివస్తే, బయట మైదానంలో బారులు (వరుసలు) నిలబెట్టటం జరుగుతుంది.

అక్కడున్న బండరాయి విషయంలో యూదుల విశ్వాసం ఏమిటంటే, ఆ రాయివద్దనే తమ వర్గానికి చెందిన డబ్బై మంది ప్రవక్తలు హత్య చేయబడ్డారనేది. వారిలో జకరియా

కుమారుడైన యహ్యా(యోహాను)ఒకరు. ఇంకా యూదుల నమ్మకం ప్రకారం, అబ్రహాము తన కుమారుణ్ణి బలిఇచ్చింది కూడా ఈ రాయివద్దనే. ఇస్సాకునే బలిఇచ్చినట్లు యూదుల నమ్మకం. -(అల్-బిదాయా వల్ నియాహ 55/2)

కువైట్ నుండి వెలువడే అల్-ముజ్తెమా అనేపత్రిక (ఆగస్టు1,1995)లో సౌదీ అరేబియాకు చెందిన సౌద్ ముహమ్మద్ అల్-జఅబి ఒక వ్యాసం రాస్తూ, "80% మంది ముస్లింలు ఆ రాయిపై ఉన్న గోపురమే మస్జిదె అఖ్సా అని భావిస్తున్నారు" అనేది. నా అభిప్రాయం ప్రకారం, ఇలా భావించేవాళ్ళ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందనేది. దాదాపు 99% మంది ఈ తప్పుడు విశ్వాశంలోనే ఉన్నారు. ఇది చాలా పూర్వం నుండే కొనసాగుతూ వస్తుంది.

ఇబ్నెఇస్హాఖ్ చెప్పగా తాను విన్నట్లు ఇబ్నెహష్షామ్ ఈవిధంగా రాస్తున్నారు: "ప్రవక్త ముహమ్మద్ వారిని మస్జిదె హరాం నుండి బైతుల్ ముఖద్దిస్(యెరూషలేము)అయిన మస్జిదె అఖ్సా వరకు తీసుకువెళ్లటం జరిగింది" అనేది. -(సీరత్ ఇబ్నె హిష్షామ్ 2/2)

అలాగే ఇబ్నెకసీర్ తన ఖురాన్ వ్యాఖ్యానంలో రాస్తూ, "దూరంగాఉన్న మసీదు అంటే, మస్జిదె అఖ్సా. అది బైతుల్ ముఖద్దిస్(యేరూషలేము)అని అర్థం"-(తఫ్సీర్ ఇబ్నెకసీర్ 2/3). ఇదేవిషయాన్ని ఖురాన్ వ్యాఖ్యానకర్త ఖర్తబి కూడా రాస్తూ, "రాత్రి ప్రయాణం మస్జిదె హరామ్(కాబా) నుండి, మస్జిదెఅఖ్సా వైపునకు అనగా అది బైతుల్ ముఖద్దిస్ (యేరూషలేము) అని అర్థం" -(210/10)

ఇదేవిధంగా మౌలానా షబ్బీర్ అహ్మద్ ఉస్మాని కూడా తన ఖురాన్ వ్యాఖ్యానంలో రాస్తూ, ".....అంటే, ఏ దేశంలోనైతే మస్జిదె అఖ్సా(బైతుల్ ముఖద్దిస్) ఉందో" అనేది -(365వ పేజీ). మౌలానా అబుల్అలా మౌదూదివారు తాను రాసిన తఫ్హీముల్ ఖురాన్లో ఈవిధంగా రాస్తున్నారు:"మస్జిదె హరామ్, అంటే, బైతుల్లాహ్(మక్కా) నుండి మస్జిదెఅఖ్సా, అంటే, బైతుల్ ముఖద్దిస్(యేరూషలేము)వరకు" అనేది. -(తఫ్హీముల్ ఖురాన్ 588/2)

ఇక్కడ గమనార్హమైన విషయం ఏమిటంటే, ఎప్పుడైతే ప్రవక్త ముహమ్మద్ వారు మదీనాకు వలసవెళ్లిన తరువాతి కాలంలో బైతుల్ ముఖద్దిస్ను తన ఖిబ్లా(ప్రార్థనా దిక్కు)గా చేసుకున్నారో, అప్పుడు ఇప్పుడున్న గుంబటం ఉండేదికాదు. కేవలం ఒకపెద్ద బండరాయి మాత్రమే ఉండేది. ఇదే రాయి యూదులకు కూడా ఖిబ్లాగా ఉండేది అలాగే ప్రవక్త ముహమ్మద్ వారుకూడా దీనినే తాత్కాలిక ఖిబ్లాగా చేసుకున్నారు. యూదుల ఖిబ్లా అయినా లేక మొదటి ఖిబ్లా అయినా, ఈ రెండు కూడా కేవలం ఒక రాయి మాత్రమే తప్పా, బైతుల్ ముఖద్దిస్గా పిలవబడుతూ ఇప్పుడున్న స్వర్ణగుంబటం(golden doom) మాత్రం కాదు. ఎందుకంటే ఈ గుంబటం ఆకాలంలో అసలు లేనేలేదు.

ఇమామ్ అల్-తబరి(మరణం 310 హిజ్రీ) వారు, తన తఫ్సీరే ఖురాన్లో మొదడి ఖిబ్లా విషయంలో చాలా వివరంగా రాశారు. దాని సారాంశం ఏమిటంటే, ప్రవక్త ముహమ్మద్ మదీనా వలసరాక ముందే, అక్కడున్న ముస్లింలు(అన్సార్లు) బైతుల్ ముఖద్దిస్ వైపునకే తిరిగి నమాజ్ చేసేవారు. క్రీ.శ.622లో ఎప్పుడైతే ప్రవక్తవారు మక్కా నుండి మదీనాకు వలస వెళ్లిపోయారో, అప్పుడు ఆయనగారు కూడా ఈవిధంగానే చేశారు. దీనికి కారణం ఏమిటంటే, యూదుల మనస్సును జయించటం మాత్రమే.

ఈ బైతుల్ ముఖద్దిస్ ఎంతకాలం వరకు ఖిబ్లాగా ఉండిందనే విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొన్ని కథనాల ప్రకారం పదహారు నెలలైతే, కొన్ని కథనాల ప్రకారం పదిహేడు నెలలు. మరికొన్ని కథనాల ప్రకారమైతే పంతొమ్మిది నెలలు. బహుశా ఈవిధమైన వ్యత్యాసానికి కారణం, ఎవరైతే పంతొమ్మిది నెలలు అని చెప్పారో, వారి అన్సార్ల కాలాన్ని కూడా జమచేసి చెప్పి ఉండవచ్చు. అలాగే ఎవరైతే కేవలం ప్రవక్తవారి కాలాన్ని మాత్రమే చెప్పదలచుకున్నారో, వారు తక్కువ చేసి చెప్పి ఉండవచ్చు.

ఇప్పుడున్న బైతుల్ ముఖద్దిస్ కట్టడం (గోపురం) అప్పుడు లేదు. అందుకే ప్రవక్త ముహమ్మద్ వారు అక్కడున్న బండరాయిని ఖిబ్లాగా చేసుకున్నారు. దానినే యూదులు పవిత్రంగా భావిస్తూ, తమ ప్రార్థనలనుకూడా అటువైపునకే తిరిగి(ఖిబ్లాగా) చేసుకునే వారు.

-(తఫ్సీర్ తబరి 25/2)

ఇబ్నెకసీర్ కథనం ప్రకారం, ఉమర్ వారు తన ప్రయాణం త్వరగా కొనసాగాలనే ఉద్దేశంతో మదీనా నుండి గుర్రంపై బయలుదేరి, పాలస్తీనా సరిహద్దులకు చేరుకున్నారు. అప్పుడు తన పదవీ బాధ్యతలను అలి వారికి అప్పగించారు.

-(అల్-బిదాయ వన్-నిహాయ 56/7)

ఇక రెండవ కథనం ప్రకారం, ఉమర్ వారి ప్రయాణం ఒంటెపై జరిగిందనేది. ఇందులో కూడా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. మరొక కథనం ప్రకారం, ఉమర్ వారు మరియు అతని సేవకుడు ఇద్దరు కూడా వంతుల వారీగా ఒంటెపై ప్రయాణం చేశారనేది. ఇంకొక కథనం ప్రకారం మూడు వంతులు. ఒక వంతులో ఉమర్ వారు, మరొక వంతులో అతని సేవకుడు, మూడవ వంతులో కేవలం ఒంటె మాత్రమే ఒంటరిగా నడిచేది. ఎందుకంటే, దానికి కూడా కొంత ఉపశమనం కలగాలనేది.

రెండవ ఖలీఫాఅయిన ఉమర్ ఫారూఖ్ వారు క్రీ.శ.638లో ఒకవిజేతగా యెరూషలేము లో ప్రవేశించారు. ఆ తరువాత నుండి పాలస్తీనా నిరంతరంగా ముస్లింల ఆధీనంలో ఉండేది. క్రీ.శ.12వ శతాబ్దంలో క్రైస్తవులు యెరూషలేముపై తమ ఆధిపత్యాన్ని సాధించారు. ఆ ఆధిపత్యం 88సంవత్సరాల వరకు కొనసాగింది. వీరి ఆధిపత్యాన్ని సలావుద్దీన్ అయ్యూబి క్రీ.శ.1187లో అంతం చేయటం జరిగింది. ఒకవ్యక్తితో మాట్లాడుతూ నేను ఏమన్నానంటే, చూడటానికైతే సలావుద్దీన్ అయ్యూబి ఈ విజయాన్ని కేవలం ఒకే ఒకరోజు(04.07.1187న)చేసిన యుద్ధంలో సాధించేశాడు. అయితే ఈ విజయం ఏదోఒక అతిఉత్సాహ పర్యవసానంగా లభించిన విజయం కాదు. దీనికి ఎంతో తీవ్రప్రయత్నం చేయవలసి వచ్చింది. ఈ ఒక్కరోజు విజయానికి సలావుద్దీన్ అయ్యూబి ఒక అసాధారణమైన ప్రయత్నం చేశాడు. చివరికి అతని సైన్యం యొక్క బలం ల్యాటిన్ శిలవలకు సరిసమానంగా అయిపోయింది. -(113-123 పేజీలు)

సర్వసాధారణంగా ముస్లింలు, బైతుల్ ముఖద్దిస్ సమస్యను మొదటిఖిబ్లాను సాధించుకునే సమస్యగా భావిస్తున్నారు. కాని ఇలా భావించటం ఏవిధంగానూ సమంజసం కాదు. ప్రవక్త ముహమ్మద్ మక్కాలో 13 సంవత్సరాలు కాబావైపు తిరిగి ప్రార్ధనచేసేవారు. ఒకవేళ మొదటిఖిబ్లా అని దేనినైనా పిలవదలచుకుంటే, కేవలం కాబాను మాత్రమే (3:96) పిలవాలి. మదీనాకు వలస వెళ్ళిపోయిన తరువాత ప్రవక్తవారు సుమారు 17 సంవత్సరాలు వరకు కూడా బైతుల్ ముఖద్దిస్ వైపునకు తిరిగి నమాజ్ చేసేవారు. ఆ తరువాత ఖిబ్లా మార్పుకు సంబంధించిన దైవాజ్ఞ వచ్చేసింది. ఇప్పుడది శాస్విత ప్రాతిపదికపై ముస్లింలకు ప్రార్థనా దిశగా (ఖిబ్లాగా) మారిపోయింది. ఈ చరిత్ర ప్రకారం, బైతుల్ ముఖద్దిస్ మధ్యస్థ ఖిబ్లాగా మాత్రమే కొనసాగింది తప్పా, మొదటి ఖిబ్లా మాత్రం కాదు.

ఇక అత్యంత ప్రముఖమైన విషయం ఏమిటంటే, బైతుల్ ముఖద్దిస్ లో అసలైన ఇస్లామియా పాఠం జాతి పరమైనదిగాని, రాజకీయ పరమైనదిగాని లేక భౌగోళిక పరమైనదిగాని కాదు. వీటన్నింటికీ అతీతమైనది ఇస్లామియా పాఠం. అదే, సందేశ గ్రహీతల హృదయాలను గెలుచుకోవటం.

ప్రవక్త ముహమ్మద్ వారు తన వలస తరువాత బైతుల్ ముఖద్దిస్ను ఎందుకు ఖిబ్లాగా చేసుకున్నారంటే, తన సందేశ గ్రహీతలైన యూదుల హృదయాలను జయించాలి కాబట్టి. మదీనాకు వలస వచ్చేసిన తరువాత ప్రవక్త వారికి రెండు విషయాలు ఎదురయ్యాయి. అందులో ఒకటి, పూర్వం మాదిరిగా కాబాను ఖిబ్లాగా చేసుకొని ప్రార్ధన చేయటం. రెండు, బైతుల్ ముఖద్దిస్ను ఖిబ్లాగా చేసుకొని దైవారాధన చేస్తున్న యూదులను అనుసరించటం. యూదులు తన వైపునకు మారాలి, దైవ సందేశాన్ని స్వీకరిస్తారనే అత్యాసతో ప్రవక్తవారు బైతుల్ ముఖద్దిస్ను ఖిబ్లాగా ఎంచుకున్నారు. - (అల్-ఖుర్తబి, 150 / 2)

చివరికి బైతుల్ ముఖద్దిస్ లో ఉన్న గుణపాఠం ఏమిటంటే, సందేశగ్రహీత(మద్ఊ) హృదయాన్ని గెలవటానికి ఎంతవరకు వెళ్లాలంటే, వారి ఖిబ్లా(ఆరాధనా దిశ)ను మన ఖిబ్లా(ఆరాధనా దిక్కు)గా కూడా మార్చుకోవాలనేంత వరకుకూడా వెళ్లాలనేది. ఇప్పుడు

ఒకవేళ మనకు ఖిబ్లాను మార్చుకునే అవసరం లేనప్పటికీ, ఇతరవిషయాల్లో సందేశ గ్రహీత జాతుల హృదయాలను జయించి, వారిని ఇస్లాంకు దగ్గరగా తీసుకురావచ్చు. కాని ఈనాటి ముస్లింలు ప్రవక్తవారి ఈ సాంప్రదాయాన్ని సంపూర్ణంగా మరచిపోయారు. ఆ ముస్లింలు పాలస్తీనాకు చెందినవారైనా లేక ఏ దేశానికి చెందినవారైనా సరే. ఈనాటి ముస్లింలు ముస్లిమేతరులతో ప్రతిచోటా శతృత్వాన్ని కొనసాగిస్తున్నారు. ఈవిధమైన పోకడ బైతుల్ ముఖద్దిస్(యేరూషలేము)స్పిరిట్ కు పూర్తిగా వ్యతిరేకమైంది.

అరబీభాషను బాగా తెలిసున్న ఒక యూదపండితుడు నాతో ఈవిధంగా చెప్పాడు: "ఖదస్ (పవిత్ర భూమి) మా జన్మహక్కు అని మేము ఎందుకంటున్నామంటే, కేవలం ఆ విషయం మా గ్రంథాలలోనే కాకుండా మీ పవిత్రగ్రంథమైన ఖురాన్లో కూడా చెప్పబడింది కాబట్టి, అలాగే, ఖదస్(పవిత్ర భూమి)ముస్లింలకు ఇచ్చివేయటం జరిగిందని కూడా ఖురాన్లో ఎక్కడా రాయబడలేదు కాబట్టి". ఇంకా అతడు ఏమన్నాడంటే, "మీరు ఖదస్ (పవిత్ర భూమి)మొదటి ఖిబ్లా అంటున్నారు. ఏవిధంగా మీరు మొదటి ఖిబ్లా అంటున్నారు? వాస్తవానికి అదొక తాత్కాలికఖిబ్లా మాత్రమే. మీ ప్రవక్త కాబావైపు తిరిగి నమాజ్ చేసేవారు. ఏదో కొంతకాలంకోసం ఖదస్ను(పవిత్రభూమిని)తాత్కాలిక ఖిబ్లాగా చేసుకొన్నారు. ఆ తరువాత మరలా కాబాను ఖిబ్లాగా చేసుకున్నారు. మీ విశ్వాసం ప్రకారం మీ ప్రవక్త యేరూషలెమ్ వచ్చి నమాజ్ చేశారు. అప్పుడక్కడ ముస్లిమేతరుల రాజకీయ ప్రభుత్వం ఉండేది. కాబట్టి మీరుకూడా ఇక్కడకు వచ్చి మా రాజకీయ ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణంగా నమాజ్ చేసుకోండి, మేము మిమ్మల్ని అడ్డగించము" అని చెప్పాడు. - (సఫర్ నామా స్పెయిన్ వ పాలస్టీన్ 113-160)

# 2. వాస్తవ వ్యవహార సరళి

ప్రశ్న: ఇటు యూదులు మరియు అటు ముస్లింలు పవిత్ర భూమి అయిన బైతుల్ ముఖద్దిస్ మాది అంటే మాది అని పోట్లాడుకొంటున్న సందర్భంలో ఈసమస్య ఏవిధంగా పరిష్కరించవచ్చని మీరు భావిస్తున్నారు? అని శ్రీ యోగేందర్ సికంద్ ప్రశ్నించారు.

జవాబు: చూడండి, నేను ఏ పది విషయాల సూత్రాన్నైతే ప్రతిపాదించానో, అది ఇప్పటికే ప్రచురించబడి ఉంది. దానిని మీరు చూడగలరు. ముందుగా మనం చేయవలసినపని ఏమిటంటే, మనం వాస్తవ ఆలోచనాపరులు(realist)గా మారాలి. ఎప్పటివరకైతే వాస్తవ వ్యవహారసరళి (realistic approach) మనలోరాదో, అప్పటి వరకు కూడా ఈ సమస్య పరిష్కారం కాదు. ఈ సమస్య పరిష్కారమే కాదు. నేను రెండు విషయాలు చెప్పాను. అందులో ఒకటి, బాల్ఫోర్ తీర్మానం. 1948లో ఐక్యరాజ్య సమితి చేసిన ఈ తీర్మానం ప్రకారం, పాలస్తీనాకు బయట ఉన్న యూదులు పరిమిత కోటా (limited quota) ప్రకారం పాలస్తీనాలో నివసించే హక్కును కలిగి ఉన్నారనే విషయం మీకు తెలిసిందే. ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచంలో ఉన్న యావత్ ముస్లింలు ఆగ్రహోదగ్రులైపోయారు. మేము యూదులను ఎట్టిపరిస్థితుల్లో కూడా ఇక్కడికి రానివ్వమని ఒక యుద్ధాన్నే ప్రారంభించేశారు. అయితే వీరి ఈ పోకడ ఖురాన్ ప్రబోధనలకే పూర్తి వ్యతిరేకం. అదేలాగో మీరే చూడండి. ప్రవక్త మూసావారు తన కాలంలోని యూదులను ఉద్దేశించి:"ఓనాజాతిప్రజలారా!(ఇస్రాయీల్ వంశీయులారా!) మీరు పాలస్తీనాలో ప్రవేశించండి. దేవుడు దానిని మీకోసం రాసిపెట్టేశాడు"-5:21. ఇక్కడ చూడండి ***"కతబల్లాహు లకుం"*** అనేపదం వాడబడింది. దీని అసలైన అనువాదం, God has assigned అనేది. అంటే, దేవుడు రాసి ఇచ్చేశాడని. ఇదేవిషయాన్ని మనం promised land (వాగ్దానం చేయబడిన భూమి)అనే పేరుతో బైబిల్లోకూడా చూడగలం. ఏపాలస్తీనా భూభాగాన్నైతే యూదుల వాగ్దానభూమి(promised land)గా బైబిల్లో చెప్పబడిందో, అదే భూభాగాన్ని ఖురాన్లో రాసి ఇచ్చేసిన భూమి(assigned land)గా

చెప్పబడింది. ఎందుకంటే, ఇది law of diaspora కాబట్టి. (అంటే, ఇతర దేశాలలో నివసిస్తున్న స్థానికులు అని అర్థం / non - residencial citizens).

Any community living in diaspora has a natural right to return to its original homeland.

ఇదేవిషయం ఇటు ఖురాన్లో కూడా చెప్పబడింది, అలాగే అటు బైబిల్లో కూడా చెప్పబడింది. కాబట్టి ముస్లింలు, 1948లో తాము ఏమిచేశారో అది తప్పని, యూదులు తమ జన్మభూమికి తిరిగి రావటం సమంజసమైన విషయమని, యూదులను సముద్రంలో విసిరివేస్తామని చెప్పేహక్కు తమకులేదని ఒప్పుకోవాలి. దేనినైతే నేను realism (వాస్తవ ఆలోచనా ధోరణి) అంటున్నానో, అదే ఈ మొదటి విషయం.

ఇక రెండవ విషయం ఏమిటంటే, అసలు మస్జిదెఅఖ్సా అంటే ఏమిటి? అనేది. ఇక్కడ ఒకఅతిపెద్ద భ్రమ (fallacy) ఏమిటంటే, మస్జిదెఅఖ్సాను ఒక మస్జిద్గా భావించటం. ఖురాన్17:1లో మస్జిద్ అనేపదం ఏదైతే ఇక్కడ వాడబడిందో, అది నామవాచక (noun)రూపంలో వాడబడిందికాదు అనేవిషయాన్ని మనం తెలుసుకోవాలి. “దూరంగా ఉన్న ప్రార్థనాలయం” అనే అర్థంలో వాడబడిందని గ్రహించాలి. ఉదాహరణకు, కాలి మస్జిద్ (నల్ల మసీదు), జామియా మస్జిద్ (పెద్ద మసీదు)అనే అర్థంలో కాకుండా. కేవలం “దూరంగాఉన్న ప్రార్థనాలయం” అనే అర్థంలోనే తీసుకోవాలి. అయితే ఆ ప్రార్థనాలయం ఎవరిది? అని అంటే, అది యూదులది. అవసరం ఉంటే మీరు చరిత్రను చదువుకోండి. ఎక్కడైతే ఇప్పుడు మస్జిదెఅఖ్సా ఉందో, అక్కడ ఒకప్పుడు యూదుల ప్రార్థనాలయం ఉండేది. దానిని సులోమాను రాజు కట్టించారు. దానిని హైకల్ అని అంటారు. ప్రవక్త ముహమ్మద్ వారికి పూర్వమే రోమన్లు దానిపై దాడి చేసి, ఆ కట్టడాన్ని కూల్చేశారు. ఆవిధంగా అదొక సిధిలాల స్థలంగా మారిపోయింది. ప్రవక్త ముహమ్మద్ వారికి ఏ గగనయాత్ర (మేరాజ్) జరిగిందో, అప్పుడు ప్రవక్తవారు ప్రవక్తలందరినీ ఈ ఖాళీ శిధిలాల స్థలం మీదే నమాజ్ చేశారు. అప్పుడు అక్కడ ఏవిధమైన కట్టడం కూడా లేదు. చివరికి నల్గురు ఖుల్ఫా - ఎ - రాషిదీన్ కాలం (661వరకు)కూడా అక్కడ ఏవిధమైన కట్టడం కూడా

లేదు. అలాగే ముస్లింలు ఖబ్జా సాధించినప్పుడు కూడా అక్కడ ఏ కట్టడమూ (building) కట్టబడలేదు. ఉమర్ వారి కాలంలో ముస్లింలు కేవలం పాలస్తీనాను మాత్రమే స్వాధీనం చేసుకున్నారు తప్ప, వారు కూడా ఏ కట్టడాన్నీ అక్కడ నిర్మించలేదు. బనూఉమయ్య తెగకు చెందిన ఖలీఫా(రాజు)అయిన అబ్దుల్ మలిక్ బిన్ మర్వాన్ కాలం(691) లో అక్కడ ఒకకట్టడం నిర్మించబడింది. అది ఇప్పటికీ అలానేఉంది. ఏవిధంగానైతే హిందువులు బాబ్రీమసీదు విషయంలో వాదిస్తున్నారో, అదేవిధంగా యూదుల స్థలాన్ని ఆక్రమించి ముస్లింలు మసీదును నిర్మించారు. మేమే యూదులస్థలాన్ని ఆక్రమించామని ఒప్పుకోవ టానికి ఏ ముస్లిం సిద్ధంగా ఉన్నాడని? ముస్లింలకు ఒకవేళ నిజంగానే దైవం ముందు సమాధానం చెప్పుకోవాలనే భయమేగనుక ఉన్నట్లైతే వారు, “ఇదిగో ఇది మీ హైకలే (దేవాలయమే)కాబట్టి మీరే దీనిని తీసుకోండి” అని యూదులకు అప్పగించేయాలని నేను అంటాను. ఒకవేళ ఈ విషయంలో ఎవరికైనా అనుమానం ఉంటే చరిత్రను చదువుకోండి. మస్జిదె అఖ్సా అంటే అర్థం మస్జిదె అఖ్సా అని కాదు. దూరంగా ఉన్న ఒక ఆరాధనాలయం అని అర్థం. అది ఎవరి ఆరాధనాలయం? అంటే, అది యూదుల ఆరాధనాలయం అని అర్థం. నా అభిప్రాయం ప్రకారం, యూదులు ఈ విషయంలో మనతో(ముస్లింలతో) అత్యంత సౌమ్యంగా ప్రవర్తిస్తూ, దానిని మస్జిదె అఖ్సా అని పిలుచుకోవటానికి, అక్కడకు వెళ్ళి నమాజ్ చేసుకోవటానికి అవకాశం కల్పిస్తున్నారు. నేను మూడుసార్లు అక్కడకు వెళ్ళాను. అంతకు ముందు నేను అరబీ ఉర్దూ పత్రికల్లో మరియు పుస్తకాల్లో చదివి అక్కడి యూదసైనికులు యాంత్రికతుపాకులతో(machine guns)తో నలువైపులా చుట్టిముట్టి ఉంటారని భావించి, నేను మా ఇంటివారితో(అప్పుడు నాభార్య బ్రతికేఉంది)“నేను వెళుతున్నాను. ఒకవేళ నేను తిరిగి రాకపోతే మీరు నన్ను మరచిపోండి. ఎందుకంటే బహుశా వారు నన్ను అక్కడ చంపేయనా చంపేయవచ్చు” అని చెప్పాను. కాని నేను అక్కడికి వెళ్ళిన తరువాత నేను భావించినట్లు ఏమి నాకు కనబడలేదు. అక్కడ ఒక సైనికుడుగాని లేక ఒక పోలీసుగాని లేడు. ఆ క్యాంపస్కు ఒక పెద్ద గేట్ ఉంది. అక్కడ ఒక యూద సైనికుడు మాత్రమే ఉన్నాడు. అతడు కేవలం ఒకేఒక ప్రశ్న అరబిలో అడిగాడు. అదేమిటంటే, ***“అంత ముస్లిం? హల్ అంత ముస్లిం”*** అప్పుడు నేను, “అవును నేను

ముస్లిం" అని సమాధానం ఇచ్చాను. దానికి అతడు, ***"ఫజ్జల్, ఫజ్జల్" (స్వాగతం, స్వాగతం)*** (మీరు అక్కడకు వెళ్ళి, మా గురించి కూడా దైవాన్ని ప్రార్ధించండి) అని అన్నాడు. అప్పుడు మేము అక్కడికి వెళ్లినప్పుడు ఎవరు కూడా మమ్మల్ని ఆపలేదు. అప్పుడు మాతోపాటు మిస్టర్ రజత్ మల్హోత్రాగారు కూడాఉన్నారు. అక్కడ కేవలం యూదుణ్ణి మాత్రమే ఆపటం జరుగుతుంది. మాకు మార్గదర్శకం(guide)చేసేవాడు యూదుడే. ఒక గైడ్ హోదాలో మేము అక్కడికి వచ్చే అవకాశం లేదని అతడు మాతో చెప్పాడు. మాకు ఇచ్చిన ఇద్దరు గైడ్లు కూడా, మాకు ఈ ప్రదేశంపై నిషేధం విధించ బడిందని చెప్పారు. కాని ముస్లింలకైతే అక్కడకు వెళ్లే అవకాశం ఉంది. అలాగే మిస్టర్ రజత్ మల్హోత్రా గారికి కూడా అవకాశం ఉంది. అంటే దీనినిబట్టి ప్రజలు అసత్యాలపై జీవిస్తున్నారని అర్థమౌతుంది. తాము స్వతహాగా ఒక కొలమానాన్ని తయారుచేసుకొని, దానిఆధారంగా కొందరిని మంచివారుగా మరికొందరిని చెడ్డవారుగా తామే నిర్ణయించేసు కుంటారు. ఎప్పుడైతే 1948లో యూదులు వచ్చారో, వారిరాక ఎంతో న్యాయమైందనేది నా అభిప్రాయం. ఇస్రాయీల్ను ముస్లింలు ఒక చట్టబద్ధమైన రాజ్యాంగ అంగీకరించాలి. ఎందుకంటే, వారు విదేశాల్లో ఉండే స్థానికులు (diaspora) కాబట్టి. వారు అక్కడకు వచ్చి నివసించే హక్కును కలిగిఉన్నారు. ఇక మస్జిదె అఖ్సాను వారు మీకు ఇచ్చినందుకు మీరు సంతోషపడి, వారి మేలుకోసం దైవాన్ని ప్రార్ధించాలి. యూదులు మీ నుండి మస్జిదె అఖ్సాను అడగటంలేదు. వాస్తవానికి వారికి ఆ హక్కుఉంది. ఇతరుల విషయంలో చెడు అభిప్రాయం కలిగిఉండటం, తమవర్గీయుల విషయంలో సదాభిప్రాయం కలిగి ఉండటం అనేది ద్వందస్వభావానికి నిదర్శనం. ఈవిధమైన ద్వందస్వభావం కలిగిఉన్నవారికి తీవ్రమైన దైవశిక్షలు ఉన్నాయని ఖురాన్ 83:1-3లో చెప్పబడింది. నేను చెప్పేది ఏమిటంటే, ముస్లిముల్లో ఈ వాస్తవ ఆలోచనా ధోరణి (realistic approach)అనేది నశించిపోయింది. ఎప్పటివరకైతే ఈ వాస్తవ ఆలోచనా ధోరణి ముస్లిముల్లోరాదో, అప్పటి వరకు కూడా ఈ సమస్య పరిష్కారం కాజాలదంటే కాజాలదు.

ఇస్లాంలో నిషేధించబడిన ఆత్మాహూతి బాంబుదాడులు మీరెందుకు చేస్తున్నారని మిస్టర్ రజత్ మల్హోత్రా పాలస్తీనా ప్రముఖముస్లింల ఆ సింపోజియంలో అడిగారు. అప్పుడు, తక్షణమే ఆంగ్లం మాట్లాడే ఒక పాలస్తీనా స్త్రీ వారిమీద విరుచుకుపడుతూ, "మీరు మీ మాటను వెనుకకు తీసుకోండి, మీరెందుకు ఈమాట అన్నారు?" అని ప్రశ్నించింది. వాస్తవానికి ఆమె "సోదరా! మేము ఈ తప్పుచేస్తున్నాం, మేము ఈ తప్పు నుండి బయట పడటం కోసం దైవాన్నిప్రార్థించండి, ఈ ఆత్మాహూతి బాంబు దాడులుచేసి, మేము పాపపుచావు చస్తున్నాం"అని చెప్పాలి. కాని ఆమె ఆ విధంగా చెప్పలేదు సరికదా తిరిగి "మీరు మీ మాటను వెనుకకు తీసుకోండి. ఈవిధంగా మీరు ఎందుకు ప్రశ్నించారు? అని అడిగింది. ఈ ఆత్మాహూతి బాంబు దాడులకు ఏవిధమైన సమర్థనైనా ఉందా? మీలో ఎవరైనా చెప్పండి! ఇదైతే స్పష్టమైన ఒక నిషేధం. ఎవరైతే భావోద్వేగానికి గురైపోతారో, ఎవరైతే ఛాందసవాదులుగా మారిపోతారో, అలాగే ఎవరైతే సంపూర్ణంగా వాస్తవ ఆలోచనాపరులు(realistic approach)కారో, అటువంటివారికి విషయాన్ని అర్థం అయ్యేలా ఎవరు చెప్పగలరంటారు? ఎట్టిపరిస్థితుల్లో కూడా మనం వారికి చెప్పలేము. కాబట్టి మొట్టమొదటి షరతుఏమిటంటే, ఆలోచనాధోరణి ఒక్కటే నిజమైన సూత్రం. ఇదే సూత్రం నేను కాశ్మీరు విషయంలోకూడా చెప్పాను, అలాగే పాకిస్తాన్లోకూడా చెప్పాను, అలాగే పాలస్తీనాలోకూడా చెప్పాను. దేవునిదయవల్ల నేను అత్యంత వాస్తవ ఆలోచనా ధోరణి(realistic approach)కలిగిఉంటాను. ఏవిషయంలోనైనాసరే, చివరికి కుటుంబ విషయంలోనైనాసరే. వాస్తవాన్నే నేనునమ్ముతాను. అసలుసమస్య ఎక్కడ ఉదంటే, ప్రజలు వాస్తవఆలోచనాధోరణి(realistic approach)ను కోల్పోయారు. Objectivity(స్థూలదృష్టి)కోల్పోయారు. కేవలం తమభావోద్వేగాలు మాత్రమే వారికి తెలుసు. ఆత్మాహూతి బాంబుదాడులు ఖురాన్ ప్రకారంనిషేధమని ఎవరైనా ఒకవ్యక్తి చెప్పినప్పుడు "మీరేందుకు ఈవిధంగా చెబుతున్నారని" ఆ వ్యక్తిపై ఝగడంచేయటం ఎంతవరకు సమంజసమో మీరేచెప్పండి. ఈవిధంగా చేయటం ఏమైనా ఇస్లామా? దీనితో ఇస్లాంకు ఏమాత్రం సంబంధంలేదు. -(CPS Sunday Talk 13.05.2021)

# 3. పాలస్తీనా అంశం

బాల్ఫోర్ తీర్మానం ప్రకారం పాలస్తీనా విభజన అమలులో వచ్చిన తరువాత దాని ఆధునిక చరిత్ర 1948 నుండి ప్రారంభం అవుతుంది. ఈ తీర్మానం బ్రిటీష్ రాచరిక కాలంలో జరిగింది. ఈ విభజన ప్రకారం, పాలస్తీనా భూభాగంలో మూడు వంతుల ఒక భాగాన్ని, విదేశాల్లో తలదాచుకుంటున్న అప్పటి యూదుల స్థిరనివాసం కోసం కేటాయిస్తే, రెండొంతుల భూభాగాన్ని పూర్వం నుండే అక్కడ ఉంటున్న అరబ్బులకు కేటాయించటం జరిగింది.

మొదటి మరియు రెండవ ప్రపంచయుద్ధాల కాలంలో పరిమిత కేటాయింపు విధానం (limited quota system)ఆధారంగా ఈ భూభాగాన్ని యూదులకు ఇవ్వటం జరిగింది. ఇజ్రాయీల్ తన భూభాగాన్ని విస్తరింపజేసే ఏ పనినైతే చేపట్టిందో, దానికి కారణం బాల్ఫోర్ తీర్మానం కాదుగాని, కేవలం అరబ్బుల తప్పుడు విధానం మాత్రమే దానికి కారణం. ఉదాహరణకు, సుయీజ్ కంపెనితో చేసుకున్న ఒప్పందం(lease) దానికదే 1968లో రద్దుకాబోతున్న సందర్భంలో, ఆ ఒప్పందాన్ని 1956లోనే అరబ్బులు ఏకపక్షంగా రద్దుచేసెయ్యటం. అప్పుడు సహజంగానే భయంకర పరిణామాలు ఉత్పన్నమయ్యాయి. ఇదేవిధంగా అరబ్బులు తమభూములను అధికధరలకు యూదులకు అమ్మివేయటం వంటి మొదలైన పనులు చేశారు.

## యూదులు లేక బనీఇస్రాయీల్

యూదులు లేక బనీఇస్రాయీల్ ఎవరు? వీరు ఇబ్రాహీం మనవడు యాఖూబ్ వంశస్తులు. యాఖూబ్ నాల్గోవ కుమారుని పేరు యహూద్(జూడ). ఆయనతో సంబంధం ఉన్నకారణంగా వీరు యూదులుగా పిలవబడుతున్నారు. యాఖూబ్ మారుపేరు ఇస్రాయీలు. ఇస్రాయీల్ అంటే హీబ్రూ భాషలో దైవదాసుడు అని అర్థం. అలాగే ఇస్మాయీల్ అంటే, దేవుని మాట వినేవాడు అని అర్థం.

హజ్రత్ ఇబ్రాహీం కాలం, దాదాపు నాల్గువేల సంవత్సరాలకు పూర్వపుకాలం. ఇతనికి ఇద్దరు కుమారులు. ఇస్మాయీల్ మరియు ఇస్హాఖ్. ఇస్మాయీల్ పెద్ద కుమారుడైతే, ఇస్హాఖ్ చిన్న కుమారుడు. ఇస్మాయీల్ హాజరాకు జన్మిస్తే, ఇస్హాఖ్ శారాకు జన్మించారు. హజ్రత్ ఇబ్రాహీం, తన పెద్ద కుమారుడైన ఇస్మాయీల్ను దేవుని ఆజ్ఞమేరకు అరబ్బులో స్థిరపరిస్తే, చిన్న కుమారుడైన ఇస్హాఖ్ను అదే దేవుని ఆజ్ఞతో పాలస్తీనా ప్రాంతంలో నివాసం ఏర్పరుస్తారు. ఇస్హాఖ్ కుమారుడు యాఖూబ్. ఇతనికి ఇస్రాయీల్ అనే పేరు కూడా ఉంది. ఇతని వంశపువాళ్లే బనీఇస్రాయీల్ (children of Israel)గా పిలవబడతారు. తమ పూర్వీకుల సంబంధం ఆధారంగా పాలస్తీనా బనీఇస్రాయీల్ వారికి జన్మస్థలమైతే, ఇటువంటి పూర్వీకుల సంబంధం ఆధారంగానే అరబ్ ప్రాంతం బనీఇస్మాయీల్ వారికి జన్మస్థానమైంది.

యూదమతం ఒకవంశానికి సంబంధించిన మతం. ఈ యూదామతంలో మతమార్పిడి (conversion) అనే వ్యవహారమే ఉండదు. అందుకే, ఈరోజు ఎంతమందైతే యూదులు యావత్ ప్రపంచంలో ఉన్నారో, వారందరు కూడా సరాసరి యాకోబు(ఇస్రాయీల్)తో సంబంధం కలిగిఉంటారు. ఈ సంబంధం కారణంగా మొత్తం యూదులందరి జన్మస్థలం పాలస్తీనా. ఎందుకంటే, వీరి పూర్వీకులైన ఇస్సాకు మరియు యాకోబుల దేశం పాలస్తీనా కాబట్టి. బనీఇస్మాయీల్ వారి దేశం అరబ్బుదేశం కావటం, అలాగే బనీఇస్రాయీల్ వారి దేశం పాలస్తీనాదేశం కావటం అనేది ఇబ్రాహీం వారు నిర్ణయించిన నిర్ణయం. ఈ నిర్ణయం కూడా ఆయనగారు దేవుని ఆజ్ఞప్రకారమే చేశారు.

గడచిన యుగాన్ని, ధార్మిక విషయాల్లో అసహనం చూపించే యుగంగా చెప్పవచ్చు. యూదులు ఇటువంటి చేదు అనుభవాలను అనేకసార్లు చవిచూడవలసి వచ్చేది. అందుకే వారిలోని అధికులు పాలస్తీనా విడిచి, బయటకు వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ యూదులే దేశదిమ్మరులుగా మారారు. వీరినే ఆంగ్లంలో Jews in diaspora అంటారు. డయాస్పోరా అంటే, తమ దేశాన్ని విడిచి, పాలస్తీనాకు బయట ఉంటున్న యూదులు అని అర్థం. (Diaspora: Jews who lived outside of Palestine)

బాల్ఫోర్ తీర్మానం ప్రకారం,diaspora యూదులు మాత్రమే పాలస్తీనాకు తిరిగి రావాలి. 1948లో, ఎప్పుడైతే బయట దేశాల్లో ఉంటున్న యూదులు పాలస్తీనాకు తిరిగి వచ్చారో, అప్పుడు అరబ్బుల తరపున వీరికి వ్యతిరేకంగా ప్రతికూల కార్యాచరణ చేపట్టటం జరిగింది. అరబ్బుల అతిపెద్ద ఉద్యమం ఇఖ్వానుల్ ముస్లిమీన్ అనే సంస్థ ముఖ్యంగా యూదులకు వ్యతిరేకంగా ప్రతికూలభావాలతో ఏర్పడింది. అప్పుడు అరబ్బు నాయకుల నినాదం ఈవిధంగా ఉండేది: “మేము ఈ యూదులను సముద్రంలో త్రోసివేస్తాం”. అప్పుడు యావత్ అరబ్బు మరియు అరబ్బేతర ముస్లిం నాయకులు యూదులకు వ్యతిరేకంగా కార్యాచరణ ప్రారంభించేశారు. చివరకు యావత్ ముస్లిం ప్రపంచం యూద వ్యతిరేక భావాలతో నిండిపోయింది. యూదులకు వ్యతిరేకంగా అన్నిరకాల తీవ్రవాదాలను, ఆఖరికి ఆత్మాహూతి బాంబుదాడులను కూడా ధర్మసమ్మతంగా తీర్మానించేశారు. కాని యూదులకు వ్యతిరేకంగా చేపట్టిన ఈ సమస్త చర్యలుకూడా బెడిసి కొట్టాయి. (Counterproductive)గా నిరూపితమయ్యాయి. ఈ యూద వ్యతిరేక చర్యల ప్రత్యక్ష ప్రభావం అరబ్బులపై పడితే, వాటి పరోక్ష ప్రభావం యావత్ ముస్లిం ప్రపంచంపై పడింది.

అరబ్, అరబ్బేతర ముస్లింల ఈ యూదవ్యతిరేక సిద్ధాంతం ఏదైతే ఉందో, అది ఇస్లామీయ బోధనలకు అత్యంత విరుద్ధమైన సిద్ధాంతం. బాల్ఫోర్ తీర్మానం ప్రకారం, పాలస్తీనా విభజన అనేది, విదేశాల్లో తలదాచుకుంటున్న యూదులకు తమదేశానికి తిరిగి వచ్చేయటం అనే అర్థానికి సమానం. ఈవిషయం, ఖురాన్ ప్రబోధనకు అత్యంత చేరువలో ఉంది. హజ్రత్ మూసాకాలంలో యూదులతో ఈవిధంగా చెప్పటం జరిగింది: *“నా జాతి సోదరులరా! అల్లాహ్ మీకొరకు వ్రాసి ఉంచిన పవిత్ర భూమిలో ప్రవేశించండి”*

-**(**5:21)

అయితే ఈయూదులు ఎవరంటే, ఎవరైతే ఆనాడు సీనాయి ప్రాంతంలో దేశదిమ్మరులుగా ఉండేవారో వారే ఈ యూదులు. ఈపై ఖురాన్ వాక్యంలోని పవిత్రభూమి అంటే, పాలస్తీనా అని అర్థం. ప్రవక్త మూసా సమవయస్కులైన యూదులు ఎవరైతే పాలస్తీనాకు

బయట తమజీవితాలు గడుపుతున్నారో, వారినుద్దేసించి ఈపైఖురాన్ వాక్యం సంబోధిస్తుంది. "*అల్లాహ్ మీకొరకు వ్రాసిఉంచిన*" అంటే, మీ ఈ పునఃప్రవేశం దైవచట్టం ప్రకారం -ఒకవిధంగా చెప్పాలంటే- ప్రకృతి చట్టంప్రకారం జరుగుతుందని అర్థం. ఎందుకంటే, ప్రకృతి ధర్మం ప్రకారం, వలసపోయిన ఏదైనా ఒక వర్గానికి తనపూర్వీకుల అసలు ప్రాంతానికి తిరిగి వెళ్లిపోయే హక్కు ఉంటుంది కాబట్టి.

మూసావారితో ఉన్న బనీఇస్రాయీల్ ఎవరంటే, వారందరూ వలసపోయిన వర్గంతో సంబంధం ఉన్నవాళ్ళు. ఇబ్రాహీం ప్రవక్తవారు తన వంశానికి చెందిన ఒక వర్గాన్ని పాలస్తీనా ప్రాంతంలో నివాసం ఏర్పరిచారు. ఈ వర్గంలోనే యాఖూబ్ కుమారుడైన యూసూఫ్ జన్మించారు. యూసూఫ్ అనేక వడిదుడుకులకుగురై, చివరికి ఈజిప్టు చేరుకున్నారు. అప్పుడక్కడ ఒక చక్రవర్తి రాజ్యమేలుతున్న సందర్భంలో యూసూఫ్ వారిపై అతనికి జాలి కలిగి, తన రాజ్యంలో ఒక పెద్ద హోదానే ఇచ్చాడు.

ఎప్పుడైతే, యూసూఫ్ వారికి ఈజిప్టులో స్థిరనివాసం ఏర్పడిందో, అప్పుడు ఆయన తన పరివారంతో -తన తండ్రిని కూడా కలుపుకొని- "మీరందరూ పాలస్తీనా విడిచి, ఈజిప్టుకు వచ్చేయండి" అని ఆజ్ఞాపిస్తారు. ఈవిధంగా వారు ఈజిప్టులో స్థిరపడిపోతారు. అక్కడ వీరిజనాభా పెరిగిపోయి, ఈజిప్టులోనే తమప్రభావం చూపే స్థాయికి చేరుకుంటారు.

యూసుఫ్ తరువాత ఈజిప్టులో రాజకీయ విప్లవం వచ్చింది. అప్పుడు, ఎప్పటినుంచో అక్కడుంటున్న రాజు(Hyksos Kings)కు బదులు ఒకసరిక్రొత్త వంశపువాళ్లు ఈజిప్టుకు పరిపాలకులైపోయారు. వారు తమవంశానికి ఫిరౌన్ (Pharaoh) అనే బిరుదును తగిలించుకున్నారు. ఈ ఫిరౌన్ పరిపాలనా కాలంలోనే బనీఇస్రాయీల్ వారిపై దాడులు ప్రారంభమైపోయాయి. చివరికి మూసావారు జన్మించి, ఇస్రాయేలు వారందరినీ ఈజిప్టు నుండి బయటకు తీసి, సీనాయి ద్వీపకల్పానికి తీసుకువచ్చారు. ఇది ఇస్రాయేలు వారి ప్రయాణపు మొదటి ఘట్టం. ఇక వారి ప్రయాణపు రెండవ ఘట్టం ఏమిటంటే, వారు మరలా తమ పూర్వీకుల దేశం (పాలస్తీనా)లో ప్రవేశించి, అక్కడ స్థిరపడటం.

హ్రజత్ మూసావారి కాలంలో, ఏ విదేశీ యూదుల తిరుగు ప్రయాణపు ప్రణాళిక స్వయంగా దేవుని ఆజ్ఞమేరకు తయారు చేయబడిందో, అది, దేశదిమ్మరులుగా తిరుగుతున్న పూర్వపు యూదులకు సంబంధించినదే అని చెప్పటం వాస్తవ దూరంకాదు. అలాగే, దీని తరువాత బాల్ఫోర్ తీర్మానం ప్రకారం ఏ విదేశీ యూదుల తిరుగు ప్రయాణపు ప్రణాళికైతే ఇప్పుడు చేయబడిందో అది, ఆధునిక దేశదిమ్మర యూదులకు సంబంధించిందేనని చెప్పవచ్చు.

## మొదటి ఖిబ్లాను తిరిగి పొందే అంశం

సర్వసాధారణంగా ముస్లింలు, ఈనాటి పాలస్తీనా సమస్యను మొదటి ఖిబ్లాను తిరిగిపొందే సమస్యగా భావిస్తున్నారు. వీరి వాదన ఏమిటంటే, ప్రవక్త ముహమ్మద్ వారు హిజ్రత్ చేసిన (మదీనాకు వలసవెళ్ళిన)తరువాత మదీనాలో ఒకమసీదు(మస్జిదెనబవీ)ను నిర్మించారు. ఆ మసీదులో జమాత్తో నమాజ్ స్థాపించి, యూదుల పద్దతిని అనుసరిస్తూ మస్జిదెఅఖ్సాను తన ఖిబ్లా(ఆరాధనా దిక్కు)గా నిర్ణయించారనేది. ఈవిధానం సుమారు 16 నెలలపాటు అమల్లో ఉండింది. దీనితరువాత ఖురాన్లో ఆ ఆరాధనా దిక్కు(ఖిబ్లా)ను రద్దుచేసే ఆజ్ఞ వచ్చేసింది. అప్పుడు ప్రవక్తవారు ఈ ఆజ్ఞను పాటిస్తూ, కాబాను నమాజ్ కొరకు శాశ్వత ఆరాధనా దిక్కు(ఖిబ్లా)గా నిర్ణయించారు. ఈ సంఘటనను ప్రస్తావిస్తూ ముస్లింలు పాలస్తీనా సమస్య తమ మొదటిఖిబ్లాను తిరిగి సాధించే సమస్యగా వాదిస్తున్నారు. ఈ కారణంగానే పాలస్తీనా సమస్య కేవలం ఒక జాతిపరమైన సమస్యగా కాకుండా, అదొక ముస్లింల ధార్మిక సమస్యగా భావిస్తున్నారు.

ఈ భావన ఆధ్యాంతం తప్పుడు భావన. మస్జిదెఅఖ్సా యొక్క సంబంధం మొదటి ఖిబ్లాతో లేదు. ఖురాన్ 3:96లో మస్జిదెఅఖ్సా(దూరప్రాంత ఆలయ)ప్రస్తావన, అదేదో ఒక పవిత్రమస్జిద్ అనేపేరు ఆధారంగా ప్రస్తావించబడలేదు. మస్జిదెఅఖ్సా అంటే, దూరప్రాంత ఆలయం(farthest place of worship)అనే అర్థంలో వాడబడింది. దీనిని దూరంగా ఉన్న మస్జిద్ అని ఎందుకు చెప్పబడిందంటే, ఇది మాక్కా నుండి సుమారు 765

మైళ్ళు(1232 కిలోమీటర్ల) దూరంలోని యేరూషలంలో ఉంది. మస్జిదెఅఖ్సా అంటే, యేరూషలంలోఉన్న యూదుల ప్రార్థనాలయమని అర్థం.

యూదుల ఈ ప్రార్ధనాలయాన్ని (హీకల్)ను హజ్రత్ సులైమాన్ ప్రవక్తవారు క్రీ.పూ.957 నిర్మించారు. దీనిని ఇరాఖ్ రాజు నెబుధ్కనజర్-II క్రీ.పూ.586లో పూర్తిగా ధ్వంసం చేసేశాడు. అప్పుడు కొన్నివందల సంవత్సరాల తరువాత యూదులు మరలా ఈ మందిరాన్ని నిర్మించుకున్నారు. రెండవసారి కట్టిన ఈ ప్రార్ధనాలయాన్ని కూడా రోమీయులు క్రీ.శ.70లో పడగొట్టి సర్వనాశనం చేసేశారు. కేవలం ఒక గోడ మాత్రమే మిగిలిపోయింది. దానిని ఏడ్చేగోడ (wailing Wall) అని లేక పశ్చిమగోడ అని అంటారు. ఖురాన్ అవతరించే నాటికి ఇక్కడ ఏవిధమైన నిర్మాణం కూడా లేదు. కేవలం దేవాలయానికి సంబంధించిన ఒక ఖాళీస్థలం మాత్రమే ఉంది. రెండవ ఖలీఫా అయిన ఉమర్ ఫరూఖ్ వారి కాలం క్రీ.శ.638లో ముస్లింలు యేరూషలెంలో ప్రవేశించారు. ఉమర్ వారు కూడా ఈ దేవాలయ ప్రాంతంలో ఎటువంటి కట్టడాన్ని కూడా నిర్మించలేదు. ఆతరువాతి ఖలీఫాఅయిన అబ్దుల్ మలిక్ బిన్ మార్వాన్ కాలంలో(ఈయన క్రీ.శ.705లో మరణించారు)అదే ప్రదేశంలో క్రీ.శ.688లో ఇప్పుడున్న మస్జిదెఅఖ్సాను నిర్మించారు.

మస్జిదె అఖ్సా ప్రాంగణంలో మరోకట్టడం కూడా ఉంది. దానిని ఖుబ్బతుస్స స్ఖ్రాహ్ (dome of rock) అని కూడా పిలుస్తారు. ఇక్కడ పూర్వం నుండి కూడా యూదుల ఒక పవిత్ర బండరాయి ఉంది. ఈ రాయిపైనే ఖలీఫా అబ్దుల్ మలిక్ బిన్ మర్వాన్ క్రీ.శ. 688లో ఇప్పుడున్న గుంబటాన్ని (doom)ను నిర్మించారు. ఈ పవిత్ర రాయే యూదుల ఖిబ్లాగా ఉండేది. ప్రవక్త ముహమ్మద్ వారు మదీనాకు వలసవచ్చేసిన తరువాత యూదుల ఈ పవిత్రరాయినే తనతాత్కాలిక ఖిబ్లాగా చేసుకున్నారుతప్ప మస్జిదెఅఖ్సా(యూదుల దూరప్రాంత ఆలయము/సేనగాగ్)ను మాత్రంకాదు. స్ఖ్రాహ్ అనే ఈ రాయి, చతురస్రాకారం గల ఒక బండరాయి. ఈ రాయిని యూదులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఈ రాయిపైనే ఇబ్రాహీం ప్రవక్తవారు తన కుమారుణ్ణి బలి ఇచ్చినట్లు యూదుల నమ్మకం. వాస్తవానికి ఖుబ్బతుస్స స్ఖ్రాయే అసలైన బైతుల్ ముఖద్దిస్. ఇక

విస్తృతార్థంలోనైతే, పూర్వపు యేరూషలెం  యొక్క యావత్ ప్రాంతాన్ని కూడా బైతుల్ ముఖద్దిస్ అని పిలిచేవారు.

మస్జిదె అఖ్సాను పాలస్తీనా పోరాటానికి ఒక నిదర్శనంగా భావించటం జరుగుతుంది. ఈవిధంగా భావించటానికి కారణం ఏమిటంటే, ముస్లింలు సాధారణంగా మస్జిదె అఖ్సాను "తమ మొదటి ఖిబ్లా"గా భావించటం. వాస్తవానికి మొదటి ఖిబ్లా యొక్క సంబంధం మస్జిదెఅఖ్సాతో ఏమాత్రం లేదు. ఒకవేళ మొదటి ఖిబ్లా అనేదే ఉంటే, అది ఖుబ్బతుస్స సఖ్రా(బైతుల్ ముఖద్దిస్)గోల్డెన్ డూం స్ట్రక్చరే తప్ప, మస్జిదెఅఖ్సా (ప్రస్తుత సిల్వర్ కలర్ డూం)మాత్రం కాదు. మరో గొప్పవిషయం ఏమిటంటే, ప్రవక్త ముహమ్మద్ వారు మక్కాలో ఉన్నప్పుడు కాబావైపు తిరిగి నమాజ్ చేసేవారు. మదీనాకు వలస వెళ్ళిపోయిన తరువాత దాదాపు 16 నెలల వరకు  ఖుబ్బతుస్స సఖ్రా వైపు తన ముఖాన్ని త్రిప్పి నమాజ్ చేసేవారు. దీని తరువాత దైవాజ్ఞ మేరకు ప్రవక్తవారు మక్కా వైపునకు రెండవసారి తన ముఖాన్ని త్రిప్పి నమాజ్ చేయటం ప్రారంభించారు. దీని ప్రకారం చూస్తే, ఖుబ్బతుస్స సఖ్రా(గోల్డెన్ డూం స్ట్రక్చర్) అనేది మధ్యంతర ఖిబ్లా మాత్రమే తప్ప మొదటి ఖిబ్లా మాత్రం కాదని చాలా స్పష్టంగా తెలుస్తుంది.

ఈవిషయాన్ని వాస్తవ వెలుగులో చూసినట్లైతే, "మొదటి ఖిబ్లాను తిరిగి సంపాదించాలి" అనే భావన ఆధ్యాన్తం కూడా సమర్థనీయం కాదు. ఒకవేళ ఈ ఊహాత్మక గుర్తింపును మస్జిదె అఖ్సాతో ముడిపెట్టినట్లైతే, మస్జిదె అఖ్సా ఏనాడూ ప్రవక్తవారికి ఖిబ్లాగాలేదు. క్రీ.శ.622లో(ప్రవక్తవారు వలసవెళ్లినప్పుడు) అక్కడ(పాలస్తీనాలో) కేవలం యూదుల దేవాలయానికి సంబంధించిన ఖాళీస్థలం మాత్రమే ఉండేది తప్ప, ఇప్పుడున్న మసీదు లాంటిది ఏదీలేదు. ఇక ఖుబ్బతుస్స సఖ్రా విషయానికి వస్తే, దానిని తిరిగి సాధించాలనే ప్రశ్నేలేదు. అది పూర్వం కూడా యూదుల ఖిబ్లాగానే ఉండేది, ఇప్పుడు కూడా యూదుల ఖిబ్లాగానే ఉంది. ఏవిధంగానైతే బహుదైవారాధకుల్లోని ఒకవర్గం, "కాబా మా విగ్రహాలకు ఒకప్పటి నిలయం. కాబట్టి దానిని తిరిగి సాధించాలి" అని వారు భావించటం ఎంత

అసమంజసమో, అదేవిధంగా ఖుబ్బతుస్స్ సఖ్రాను తిరిగి సాధించాలనే భావన (demand) కూడా అంతే అసమంజసం.

బాల్ఫోర్ తీర్మానం ప్రకారం, 1948లో ఎప్పుడైతే యూదులు ఇతర దేశాల నుండి వచ్చి పాలస్తీనాలో స్థిరపడటం ప్రారంభించారో, అప్పుడు అరబ్బుల తరుపునుండి కేవలం ఒకేఒక కార్యాచరణ ముందుకు వచ్చింది. అది సాయుధపోరాటానికి సంబంధించిన కార్యాచరణ. అరబ్బు దేశాలు పాలస్తీనా ప్రజలకు అతిపెద్ద ఎత్తున ధనసహాయం చేయటం ప్రారంభించి, యూదరాజ్యానికి వ్యతిరేకంగా తమ తీవ్రవాద కార్యకలాపాలతో దానిని సమూలంగా నాశనం చేసెయ్యటానికి తీవ్రప్రయత్నాలు ప్రారంభించారు. కాని అరబ్బులకు తమ ఈ తీవ్రవాద ప్రణాళికతో ఏవిధమైన లాభం కూడా కలుగలేదు.

నిస్సందేహంగా ఇది అరబ్బు నాయకులు చేసిన తప్పు. ఒకవేళ ఈ నాయకులు ఇస్లామియా చరిత్ర నుండి గుణపాఠాన్ని గనుక గ్రహించిఉంటే, వారికోసం ఒక గొప్ప ఎంపిక (better choice) ఉందనే విషయాన్ని తెలుసుకొందురు. ఆ ఎంపిక ఏమిటంటే, తిరిగి తమ ప్రాంతానికి వస్తున్న ఆ యూదులను తమ పొరుగు వారిగా భావించి, వారికి స్వాగతం పలికి, పాలస్తీనా అభివృద్ధిలో వారితో కలిసి పనిచేసే అవకాశమనే ఎంపిక. ఈ యూదులు చాలావరకు పశ్చిమదేశాల నుండి వచ్చినవారు. వీరిలో అత్యధికులు ఉన్నత విద్యావంతులు. వీరు ఆధునిక విద్యలో మంచి ప్రావీణ్యులు. వీరు అరబ్బుల కోసం అభివృద్ధి కార్యక్రమాల్లో గొప్ప భాగస్తులు అయ్యేవారు. కాని తమ భావోద్వేగ తుఫానులో ఈ అరబ్బు నాయకులు ఈ వ్యవహారపు అనుకూల కోణాన్ని అర్థం చేసుకోవటంలో విఫలమయ్యారు.

కాని ఇస్లామియా చరిత్రలో ముస్లిం మరియు యూదులమధ్య లావాదేవీలు (collaboration)యొక్క అత్యంత ఉన్నతమైన ఆదర్శం సజీవంగానే ఉంది. ఆ తరువాత కాలంలో ఎప్పుడైతే గొప్పగొప్ప ముస్లిం రాజ్యాలు స్థాపించబడ్డాయో, అప్పుడు ముస్లింలు ఒక సరిక్రొత్త పనిని చేపట్టారు. గ్రీకు మరియు ఇతర భాషల్లో ఉన్న పురాతన విజ్ఞానశాస్త్ర పుస్తకాలను అరబీ భాషలో అనువదించారు. దీనికోసం వివిధ దేశాల నుండి

అరబ్బేతర పుస్తకాలను అధిక సంఖ్యలో తెప్పించటం జరిగింది. ఇదే విషయాన్ని ఖాజా అల్తాఫ్ హుస్సైన్ హాలి(మరణం:1914)వారు, తన కవిత్వంలో ఈపదాలతో వర్ణించారు: ***"అంతఃపురపు పాలనలో ఒంటెలపై వ్రేలాడుతూ వచ్చేవి ఈజిప్టు మరియు గ్రీకు గ్రంథ బండారాలు ".*** ఈలక్ష్యం కోసమే అబ్బాసిపాలనాకాలంలో అనువాదాల అతిపెద్దసంస్థను బాగ్దాద్లో (క్రీ.శ.832లో)స్థాపించటం జరిగింది. దానిని విజ్ఞాన గృహం అని పిలిచేవారు. ఇదేవిధంగా ఫాతిమియా రాజ్యం వాళ్ళు, ఈజిప్టులోని కైరోలో ఇదే లక్ష్యం కోసం విజ్ఞాన పీఠాన్ని క్రీ.శ.1005లో నిర్మించారు. ఈ జ్ఞానపీఠాల ఆధారంగా, భారీ సంఖ్యలో పురాతన గ్రంథాలను అరబిలో అనువదించటం జరిగింది. దీని తరువాత ఎప్పుడైతే అరబ్బులు స్పెయిన్లో ప్రవేశించి, తమ పాలనను స్థాపించారో, అప్పుడు కుర్తుబ మరియు ఘర్నాతలో పెద్దపెద్ద విద్యాలయాలను మరియు రచనాలయాలను స్థాపించారు. ఈవిధంగా అరబిలో అనువదింపబడిన వాటిని వెంటనే లాటిన్ భాషలో కూడా అనువదించి, యావత్ యూరప్ దేశాల్లో వ్యాపింపచేయటం జరిగింది. అయితే ఈ పని కేవలం అనువాదాలతో మాత్రమే ఆగకుండా, దానితోపాటు వివిధ విభాగాల్లో పరిశోధనా పరిశీలనా పనులు కూడా పెద్దయెత్తున చేప్పటటం జరిగింది. ఈవిధంగా ఏ విజ్ఞానాభివృద్ధి అయితే జరిగిందో, తత్కారణంగా యూరప్ దేశాల్లో పునరుజ్జీవన (Renaissance)ఘటన వెలుగులోనికి వచ్చింది. ఈవిధంగా ఆనాటి ముస్లింలు గత ప్రాచీనకాలానికి మరియు ఆధునిక శాస్త్రీయకాలానికి మధ్య ఒకవంతెనలా పనికొచ్చారు.

ఈ సంఘటనలు సాధారణంగా పశ్చిమదేశాల తత్వవేత్తలు అంగీకరించారు. ఉదాహరణకు, రాబర్ట్ బరిఫాల్ట్ (మరణం:1948లో) ఈవిషయంలో అరబ్బుల పాత్రను కొనియాడుతూ ఈవిధంగా రాస్తున్నారు: ***"ఆధునిక పారిశ్రామిక నాగరికత ఏదైతే ఇప్పుడు మనం చూస్తున్నామో, అది అరబ్బులే గనుక లేకపోతే ఎన్నటికీ సాధ్యపడేది కాదు"***(It is highly probable that but for the Arabs,modern industrial civilization would never have arisen at all)-(రాబర్ట్ బ్రిఫ్ఫాల్ట్,making of humanity, 190వ పేజీ)

విజ్ఞాన మరియు పరిశోధనా రంగాల్లో అరబ్బులు, తమ చరిత్రలో ఏనాడూ లేనటువంటి ఇంతగొప్ప చరిత్రను ఏవిధంగా సృష్టించగలిగారంటే, దానికి కారణం, ఇతరుల సహాయ సహకారాలను(corroboration) తీసుకోవటమే. ఆ కాలంలో అరబ్బులు ఇరాఖ్, ఈజిప్ట్ మరియు స్పెయిన్లలో ఏ విజ్ఞాన మరియు పరిశోధనాలయాలైతే నిర్మించారో, వాటిలో క్రైస్తవ విద్యావంతుల మరియు యూద విద్యావంతుల సేవలను భారీ ఎత్తున తీసుకున్నారు. ఈ విద్యా సంస్థల్లో అరబ్బు పండితులు మరియు అరబ్బేతర విద్యావంతులు కలసి పని చేసేవారు. ఈ పరస్పర సహకార ప్రతిఫలమే మధ్య యుగాలనాటి ఆ మహోన్నత వైజ్ఞానిక చరిత్ర. దీని పునాదిపైనే పశ్చిమ యూరప్ మరింత ఉన్నతాభివృద్ధిని సాధించింది. (మరిన్ని వివరాలకోసం, ప్రొఫెసర్ ఫిలిప్ కేహ్టి పుస్తకం, అరబ్బుల చరిత్ర (History of the Arabs)చూడండి)

1948లో ఇదేఅవకాశం మరోసారి పాలస్తీనాప్రజలకు లభించింది. కాని భావోద్వేగాలతో ఉగ్రూగులూగుతున్న అరబ్బు నాయకులు తప్పుడు మార్గదర్శనం వహించి వీరిని, వారి సహాయ సహకారాలు తీసుకోవటానికి బదులు వారిపై కయ్యానికి కాలుదువ్వించారు. చివరికి ఒకగొప్ప చరిత్ర సృష్టింపబడుతూనే మధ్యలో నిలిచి పోయింది. అరబ్బుల ఆధీనంలో ఉన్న పాలస్తీనాను మరియు యూదుల ఆధీనంలో ఉన్న పాలస్తీనాను మనం ఒకసారి బేరీజువేసి చూస్తే, చరిత్ర సృష్టించబోతుందనుకున్న ఈ ఘటన యొక్క ఒక చిన్న నమూనా (sample)ను మనం చూద్దాం. యూదుల ఆధీనంలో ఉన్న పాలస్తీనాలో 1948లో ఏ ఎడారి అయితే మనకు కనబడేదో, ఇప్పుడు అక్కడ వ్యవసాయం మరియు ఉద్యానవనాల(horticulture)తో నిండిన పచ్చదనపు ప్రపంచం కనబడుతుంది. దీనికి భిన్నంగా అరబ్బుల ఆధీనంలో ఉన్న పాలస్తీనాలో 1948లో ఏ నిరాశా నిస్పృహలైతే ఉండేవో, ఇప్పటికీ అవే నిరాశా నిస్పృహల ప్రపంచం మనకు అక్కడ కనబడుతుంది.

పాలస్తీనా ప్రజలు తమ అమాయక అరబ్బు నాయకుల నాయకత్వంలో పనికిమాలిన ఒక పోరాటాన్ని చేస్తున్నారు. వీరు ముందుగా నిర్ణయించుకున్న విషయం ఏమిటంటే, పాలస్తీనాను 1948కి ముందు ఏ పరిస్థితైతే ఉండేదో, ఆ స్థితికి తీసుకువెళ్లాలనేది. అయితే

ఇప్పుడు వీరి లక్ష్యం పాలస్తీనాను 1967కి ముందు ఏ పరిస్థితైతే ఉండేదో, ఆ స్థితికి తీసుకువెళ్లాలనేది. ఈ రెండు లక్ష్యాలు కూడా నిస్సందేహంగా అసాధ్యం. ఇలా చేయటానికి నిర్ణయించుకోవటం, చరిత్రను వెనుకకు తీసుకువెళ్ళటానికి ప్రయత్నించటం లాంటిది. కాని ఈవిధంగా చేయటం ఎవరికీ ఎప్పుడూ సాధ్యపడలేదని తిరిగి ఆ చరిత్రే సాక్ష్యమిస్తుంది. పాలస్తీనాప్రజలు 1948లోఉన్న యథాతథస్థితిని(statusquoism) ను అంగీకరించవలసింది. అది వారికి మొదటి అవకాశం. అయితే ఇప్పుడు వీరికి సాధ్యపడే రెండవ అవకాశం ఏమిటంటే, వీరు తమకుతాముగా ఇప్పుడున్న స్థితిని యథాతథంగా ఒప్పేసుకోవాలి. ఒకవేళ ఈ రెండవఅవకాశాన్ని కూడా జారవిడుచు కుంటే, అప్పుడు ఇక మూడవ అవకాశమనేదే వీరికి ఈ జన్మలో లభించదు. కేవలం సర్వనాశనం మరియు విచ్ఛిన్నంతప్ప ఇటు జీవితంగాని, లేక అటు అభివృద్ధిగాని లభించనే లభించవు.

యథాతథస్థితి(statusquoism)అంటే అర్థం, ఇప్పుడున్నపరిస్థితులను మార్చకుండ ఒప్పేసుకోవటం. ఇది చిన్నబోయే విషయం ఏమాత్రం కాదు. వివేకవంతమైన వ్యూహానికి ఇదొక మారుపేరు. ప్రకృతి చట్టం ప్రకారం, ఈ ప్రపంచంలో ఎల్లప్పుడూ ప్రతిఒక్కరికీ ఏదోఒక ఘర్షణాయుత సమస్య ఉంటూనే ఉంటుంది. దీనికి తోడుగానే అదే ప్రకృతి నైజం ప్రకారం, మనం మన పని చేసుకుపోవటానికి అవకాశాల తలుపులు కూడా ఎల్లప్పుడూ తెరిచేఉంటాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఫలప్రదమైన విధానం(result-oriented policy)ఏమిటంటే, మనిషి తనకు ఎదురైన సమస్యలను పెడచెవునపెట్టి, అవకాశాల (opportunities)ను ఉపయోగించుకోవాలి. ఘర్షణల సమస్యతో పోరాడటం (గింజుకోవటం)వలన సమస్యలైతే తొలగిపోవుగాని, విలువైన అవకాశాలు పనికి రాకుండాపోతాయి.

పాలస్తీనాలో అరబ్బు నాయకులు ఒకసుదీర్ఘకాలం నుండి తాముపోగొట్టుకున్న భూమి (స్థలం / land)కోసం పోరాడుతున్నారు. కాని ప్రతిఫలందృష్ట్యా వారిసమస్త ప్రయత్నాలు మరియు త్యాగాలు బూడిదలో పోసిన పన్నీరైపోయాయి. వారు తమలక్ష్యం ప్రకారం

భూమి(land)నైతే పొందలేకపోయారుసరికదా, ఎంతో విలువైన అవకాశాలను వినియో గించుకునే విషయంలో కూడా వారు దూరమైపోయారు.

ఈ ప్రస్తుత యుగం గ్లోబలైజేషన్ యుగం. (యావత్ ప్రపంచం మన గుప్పెట్లోనే అనే విధంగా). పూర్వపు వ్యవసాయయుగంలో మొత్తం ప్రాధాన్యత భూమి(land)కే ఉండేది. కాని ఈ ఆధునిక సమాచార సాంకేతికయుగంలో భూమి అనేది రెండవ ప్రాధాన్యతకు పడిపోయింది. ఇప్పుడు కేవలం అవకాశాలకు మాత్రమే ప్రాధాన్యతఉంది. ఈ అవకాశాలు గ్లోబలైజేషన్ పుణ్యామాఅని ప్రతివ్యక్తికీ సమాన స్థాయిలో దొరుకుతున్నాయి. ఇప్పుడు ప్రతివ్యక్తి కూడా ఒకపరిమిత ప్రదేశంలోఉంటూ, ప్రపంచంలో దొరికే సమస్త అవకాశాలను కూడా ఉపయోగించుకోవచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో భూమి(land) కోసం పోరాడటమనేది, ఎప్పుడూ ఎవరికీ ఏవిధమైన అనుకూల ప్రతిఫలాన్నిచ్చే విషయంలో దోహదపడని మరియు కాలానికి వ్యతిరేకదశలో నడిచే ఒకవిధమైన ప్రతికూలపోకడ(anachronism)అని చెప్పవచ్చు.

పాలస్తీనా ప్రస్తుత పరిస్థితి ఒక సంక్షోభ(crisis)స్థితిగా మారిపోయింది. ఈ సంక్షోభస్థితి ఇటు అరబ్బులకుగాని, అటు యూదులకుగాని లాభదాయకమైంది కాదు. ఇరుపక్షాల వారికి లాభదాయకమైన మధ్యేమార్గం ఏమిటంటే, ఇద్దరూ ఒకమోస్తరు ఆలోచనతో సమస్యపై దృష్టిపెట్టి, పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావటానికి ఏదైనా ఒక సరిక్రొత్త నిర్ణయాన్ని తీసుకోవాలి. ఈసందర్భంగా ఇరుపక్షాలవారు కూడా సత్యప్రియత్వంతో పని చేయవలసి ఉంటుంది. ఇరువర్గాలకు ఆమోదయోగ్యంకాని ఏ షరతు(నిబంధన / condition) అయినా సరే, అది కేవలం ఒక ఊహాత్మక (ఉత్తుత్తి)షరతు మాత్రమే ఔతుంది తప్ప, సత్యాధారిత షరతు మాత్రం అవ్వదు.

నా విచక్షణా జ్ఞానం ప్రకారం, ఈ సమస్యకు ఆచరణాయోగ్యమైన పరిష్కారం ఒకటుంది. అదేమిటంటే, అరబ్బు నాయకులు తమ తరపునుండి అన్నిరకాల తీవ్రవాదాలను సంపూర్ణంగా విడిచిపెట్టేయ్యాలి. ఇదొక తప్పనిసరి షరతు. ఈ షరతును పాటించకుండా,

సమస్య పరిష్కారంకోసం మాట్లాడటమనేది, ఊహాలోకాల్లో విహరించటం వంటిదే. అది ఎప్పటికీ తన గమ్యం చేరదు.

ఇక ఇస్రాయీల్(యూదుల)కు సంబంధించిన విషయానికి వస్తే, వారుకూడా ఒక తప్పనిసరి షరతును పూర్తి చేయాలి. అదేమిటంటే, ఏ హక్కులైతే, ఇస్రాయీల్ రాజ్యాంగం ప్రకారం దాని పరిధిలో ఉండే పౌరులకు ఇవ్వబడుతున్నాయో, అవే హక్కులను స్థానిక పాలస్తీనా అరబ్బులకు కూడా ఇవ్వాలి. అంటే, అరబ్బులు ఇస్రాయీల్కు వ్యతిరేకంగా తమ తీవ్రవాదాన్ని పూర్తిగా విడిచిపెట్టెయ్యాలి, అలాగే, ఇస్రాయీల్ కూడా తన రాజ్యాంగం మరియు మానవ హక్కుల సార్వత్రిక నియమం ప్రకారం పాలస్తీనా అరబ్బులకు సమాన ప్రాతిపదికపై వారి అన్నిరకాల తప్పనిసరి హక్కులను కూడా ఇచ్చేయాలి. ఈ రెండు విషయాలను గనుక ఒకవేళ సూత్రప్రాయంగానైనా సరే అంగీకరించినట్లైతే, అప్పుడు వీటి ఆధారంగా శాంతియుత పరస్పరచర్చల(negotiation)ద్వారా, ఒక కార్యాచర ప్రణాళికను రూపొందించే అవకాశం ఉంటుంది.

శాంతిస్థాపన జరగాలంటే, భూమి కావాలి(land for peace)అనే మాటే సాధారణంగా వినపడుతుంది. అంటే, "భూమిని ఇచ్చేయండి, శాంతిని తీసుకోండి" అని. కాని నా అనుభవజ్ఞానం ఆధారంగా నేను ఈ ప్రతిపాదనను, ఎట్టిపరిస్థితుల్లో కూడా కార్యరూపం దాల్చని ప్రతిపాదనగా భావిస్తున్నాను. ఈ విషయంలో, శాంతి స్థాపన జరగాలంటే, హక్కులు చెల్లించబడాలి(right for peace)అనేదే కార్యరూపం దాల్చటానికి యోగ్యమైంది. ఇదొక్కటే ఏకైక పరిష్కారం. ఈ సూత్రంద్వారా కలిగే ఒక అతిపెద్ద లాభం ఏమిటంటే, దీనిని అంగీకరించటం వలన అరబ్బులకు వెంటనే ఒక ప్రారంభపుదిశ (starting point)అనేది దొరికిపోతుంది. ఇప్పుడు పాలస్తీనా ఉద్యమం మూసివేయ బడిన ఒకవీధి(blind alley)లో చిక్కుకొనిఉంది. తమముందుంచబడిన ప్రతిపాదనను అమలు చేసినట్లైతే, దిగ్బంధం(deadlock)వెంటనే రద్దుచేయబడి, అభివృద్ధిఅనే రాచబాటపై తమ ప్రయాణాన్నిసాగించే సదవకాశం అరబ్బులకు ఎంతోస్వేచ్ఛగా లభిస్తుంది.

పాలస్తీనా విషయంలో యావత్ ప్రపంచముస్లింలు –అరబ్బులు, అరబ్బేతరులందరు కూడా- ఒకేమాట చెబుతున్నారు. అదేమిటంటే, "ఇస్రాయీల్ తాను ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి ఇచ్చేస్తే, అప్పుడు పాలస్తీనీయులు తమ తీవ్రవాద కార్యకలాపాలను నిలిపివేస్తారు" అని. ఈ ప్రతిపాదనను "***అస్సాలాము మఅల్ అదల్***" అంటే, న్యాయం జరిగినప్పుడు శాంతి స్థాపన జరుగుతుంది(peace with justice)అని.

అనేక ప్రయత్నాల తరువాత కూడా ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదనే విషయం మనందరికీ తెలిసిందే. ఈ అపజయానికిగల కారణం ఒక్కటే. అదేమిటంటే, ఈ ప్రతిపాదనా సూత్రం వాస్తవవిరుద్ధ సూత్రం. ఇటువంటి సూత్రం, వాస్తవాధారిత ప్రపంచంలో ఎప్పటికీ విజయం సాధించజాలదు. ఈ ప్రపంచం, ప్రకృతిలోని నిర్ధిష్ట సూత్రాలపై నడుస్తుంది. ఈ ప్రపంచంలో ఏ సూత్రాల(formulas)కైతే, ప్రకృతిచట్టాల సమర్ధన లభిస్తుందో, ఆ సూత్రాల(formulas)కు మాత్రమే విజయం వరిస్తుంది.

వాస్తవం ఏమిటంటే, ప్రకృతిచట్టం ప్రకారం, న్యాయం(justice)అనేది శాంతి(peace) అనేదానిలో ఒకభాగం కాదు. న్యాయాన్ని శాంతితో పోల్చటం(బ్రాకెట్లో పెట్టటం) వ్యాకరణం(grammar)రీత్యా సమంజసం కావచ్చు. కానీ సత్యం ఆధారంగా మాత్రం ఎట్టిపరిస్థితుల్లో సమంజసం కాజాలదు. ఎందుకంటే, న్యాయమనేది ఎవరికైనా ఎప్పుడైనా లభించిందంటే, తానుచేసిన కృషి కారణంగానే లభించింది తప్ప, శాంతిస్థాపన ద్వారా న్యాయం లభించిందనేది మాత్రం శుద్ధ అబద్ధం.

శాంతిని నెలకొల్పటం వలన అవకాశాలు లభిస్తాయనే విషయమైతే వాస్తవమే. శాంతి స్థాపన వలన ఒక వ్యక్తికిగాని లేక ఒక సమూహానికిగాని అవకాశాల తలుపులు తెరుచు కుంటాయి. ఆ తరువాతే న్యాయాన్ని సాధించటం ఎవరికైనా సాధ్యమౌతుంది. అప్పుడు తెరుచుకోబడిన ఈ అవకాశాలను ఉపయోగించుకొని తనకు కావలసిన న్యాయాన్ని సాధించాలి.

సర్వేశ్వరుని దయవల్ల నేను మూడుసార్లు పాలస్తీనాకు వెళ్ళాను. 1995 ఆగస్టులో మొదటిసారి, 1997 అక్టోబర్లో రెండవసారి అలాగే, 2008 అక్టోబర్లో మూడవసారి వెళ్ళాను. ఈవిధంగా పాలస్తీనాను ప్రత్యక్షంగా చూసే భాగ్యం లభించిందని నేను చెప్పగలను. ఇదేకాకుండా చాలామంది పాలస్తీనా ముస్లింలతో డిల్లీలోనూ మరియు డిల్లీకి బయట కూడా కలిసే అదృష్టం కలిగింది. పాలస్తీనా విషయంలో నేను చాలా పుస్తకాలు చదివాను. నా అనుభవం సాక్షిగా! పాలస్తీనా జాతి ఒక సజీవజాతి. ఈ జాతి ప్రజలు సర్వసాధారణంగా మహోన్నత నైపుణ్యాలకు అధిపతులు. వారు మానసికం(జ్ఞానపరం) గానూ మరియు శరీరకంగానూ రెండిటిలో కిరీటస్థాయికి హక్కుదారులు. వారు ఈవిధంగా ఉండటం అత్యంత సహజం. ఎందుకంటే, వారు ఏవిధమైన భౌగోళిక ప్రాంతంలో ఊపిరి పీల్చుకుంటున్నారంటే, ఆ ప్రాంతం విషయంలో ఖురాన్ ఈవిధంగా చెబుతుంది: ***"దాని పరిసరాలను మేము సుభవంతం చేశాము "*** - 17:1 అని.

పాలస్తీనా ప్రజలు, తమ నైజంలోనే దాగియున్న మహోన్నత గుణాల ఆధారంగా పెద్దపెద్ద కార్యాలను చేపట్ట గలరు. వారు అన్నిరంగాల్లో కూడా మహోన్నత అభివృద్ధి చేసే నైపుణ్యాలను కలిగిఉన్నారు. కాని ఈ ఆధునిక యుగపు వింతైన విషాదం ఏమిటంటే, ఈ పాలస్తీనా ప్రజల శక్తివంతమైన సామర్ధ్యం వీరి విషయంలో వాస్తవ గాధ కాకపోవటమే.

ఈ విషాదానికి ఏకైకకారణం, పాలస్తీనా నాయకులు తమప్రజలను ద్వేషం మరియు తీవ్రవాద మార్గాలపై పడవేయటమే. వారు భూమినే సర్వస్వం అనుకొని పొరబడ్డారు. భూమిని సంపాదించటానికి వారు తమప్రాణాలను సహితం ధారపోస్తున్నారు. ఆ భూభాగంకన్నా వేలరెట్లు ఒక పాలస్తీనా పౌరునిప్రాణం ఖరీదైనది అనేవిషయం వారికి తెలియటంలేదు. అందుకేవారు దానిని సాధించటానికి అనవసర కృషిచేస్తున్నారు. ఒకవేళ ఈ పాలస్తీనీయులు ఆధునిక అవకాశాల పరిజ్ఞానాన్ని కలిగిఉంటే, వాటిని ఉపయోగించి, కేవలం పాలస్తీనాలోనే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలోకూడా గొప్పగొప్ప అభివృద్ధి కార్యాలను సహితం చేపట్టగలమనే వాస్తవాన్ని గ్రహించి ఉండేవారు.

ఇక చివరిమాట ఏమిటంటే, శాంతియుత కార్యాచరణ మరియు తీవ్రవాద కార్యాచరణ, ఈ రెండూ సాధారణ వ్యవహారాలు కావు. ఇవి సరాసరి ప్రకృతి ధర్మానికి (దేవునికి) సంబంధించిన వ్యవహారం. ప్రకృతి ధర్మం ప్రకారం, శాంతియుత కార్యాచరణ మనిషిలో ఉన్న సృజనాత్మకతను (creativity)ని పెంపొందిస్తుంది. ఏ వర్గమైతే శాంతియుత హద్దుల్లో ఉంటూ, తన పరిశ్రమను కొనసాగిస్తుందో, అటువంటి వర్గం, ప్రకృతి ధర్మం ప్రకారం రోజురోజుకూ సృజనాత్మక వర్గం(creative group)గా అభివృద్ధి చెందుతూ పోతుంది. దీనికి విరుద్ధంగా ఏవర్గమైతే ద్వేషం మరియు తీవ్రవాదవిధానాన్ని అవలంభిస్తుందో, ఆ వర్గం, ప్రకృతిధర్మం ప్రకారం రోజురోజుకూ విచ్ఛిన్నకర వర్గం (uncreative group)గా దిగజారుతూ పోతుంది.

ఇది ప్రకృతి నిర్ణయించిన ఒక నిర్ధిష్టచట్టం. దీనిలో ఎవరి ప్రమేయంకూడా లేదు. శాంతియుత కార్యాచరణ ఎల్లప్పుడూ ఏదైనా ఒక వర్గానికి సృజనాత్మక వర్గంగా చేస్తుంది. దీనికి బదులుగా, ద్వేషం మరియు తీవ్రవాద విధానం ఎల్లప్పుడూ విచ్ఛిన్నం వైపునకు తీసుకుపోతుంది. ఇదితప్ప మరో కార్యాచరణ ఈ నష్టాన్ని పూడ్చ జాలదు. ప్రకృతి ధర్మం ప్రకారం, ఈ ప్రపంచంలో అన్నివిధాలైన అభివృద్ధి కార్యాలు కూడా సృజనాత్మక వర్గాల విధివ్రాతలో ఉంటే, సమస్త అపజయాలుకూడా విచ్చిన్నకరవర్గాల ఖాతాలోనికి వెళ్లిపోతాయి.

## పాలస్తీనా సమస్యకు పరిష్కారం

అబూసయీద్ అల్ఖుద్రి అల్అన్సారీ(మరణం:క్రీ.శ.693 / హిజ్రీ74)వారు ప్రవక్త ముహమ్మద్ వారి అనుచరుల్లో ఒకరు. ఈయనగారు 1170 హదీసుల(ప్రవక్త ప్రవచనాల)ను ఉల్లేఖించారు. ప్రవక్తవారు చెబుతుండగా ఆయన విన్న ఒక మాటను ఈవిధంగా పొందుపరిచారు: *"నా అనుచర సంఘం నుండి ఒకవ్యక్తి రానున్నాడు. అతడు నా సాంప్రదాయం ప్రకారం మాట్లాడుతాడు. ఆ సర్వేశ్వరుడు అతనికోసం ఆకాశం నుండి వర్షాన్ని కుర్పిస్తాడు. భూమి తన గర్భం నుండి అభివృద్ధికి(ఆశీర్వాదాలకు) జన్మనిస్తుంది.*

*అప్పుడు, దౌర్జన్యాలతోనూ అణచివేతలతోనూ నింపివేయబడిన ఈ భూమి, న్యాయం మరియు సమానత్వంతో నింపివేయబడుతుంది. అతడు ఈ అనుచర సంఘంలో ఏడు సంవత్సరాలు పనిచేస్తాడు. ఆ తరువాత బైతుల్ ముఖద్దిస్లో అవతరిస్తాడు".*

- (తబ్రాని, 2వ భాగం, 15వ పేజి)

ప్రవక్తవారి ఈ ప్రవచనంలో భవిష్యవాణిగా చెప్పబడిన విషయమేమిటంటే, చరిత్ర యొక్క చివరిరోజుల్లో ఒక ముఖ్యమైనఘటన సంభవించబోతుంది. ఈ ఘటన బైతుల్ ముఖద్దిస్ (పాలస్తీనా) ఆధారంగా జరగబోతుంది. ప్రళయం అత్యంత దగ్గరగా ఉందనటానికి ఆ ఘటన ఒక సూచనగా ఉంటుంది. ***"భూమి తన గర్భంలోఉన్న సమస్త సంపదను బయట పడేస్తుంది"*** అంటే అర్థమేమిటంటే, రాబోయే ఆకాలంలో అవకాశాలవెల్లువ(Opportu -nities)ఉప్పెనలా వచ్చిపడతాయి. అప్పుడు వీటిద్వారా శాంతియుత వాతావరణాన్ని ఈ ప్రపంచంలో సర్వసాధారణంగానే స్థాపించటం సాధ్యపడుతుందని అర్థం.

ప్రవక్తవారి ఈప్రవచనం వెలుగులో బైతుల్ ముఖద్దిస్ లేక పాలస్తీనా సమస్యపై ఆలోచించండి. ఇప్పుడున్నస్థితిలో, పాలస్తీనా సమస్య ఇరవైయ్యోశతాబ్దపు మధ్యకాలంలో ప్రారభమైంది. ప్రారంభంలోనైతే ఈ సమస్య అరబ్బుల ఒక జాతీయ సమస్యగానో లేక భౌగోళిక సమస్యగానో ఉండేది. కాని దీనిని యావత్ ముస్లింల సమస్యగా మలచటానికి గాను దీనిని ఒక ఇస్లామియా సమస్యగా రూపాంతరం చేయటం జరిగింది. వాస్తవం ఏమిటంటే, ఈ ప్రస్తుత కాలంలో ముస్లిముల్లోని ఏ ఉద్యమలైతే ఉద్భవించాయో, అవన్నీ కూడా దాదాపు ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో పాలస్తీనా సమస్యకు ప్రతిస్పందనగానే ఉద్భవించాయి. ఉదాహరణకు: అల్-ఇఖ్వానుల్ ముస్లిమీన్ (brotherhood-Egypt NGO), హమాస్, అల్-ఖాయిదా, తాలిబాన్ మొదలైన ఉద్యమాలు.

ప్రస్తుత కాలంలో వివిధ ప్రాంతాల్లో ఉద్భవించిన ఈవిధమైన ముస్లిం ఉద్యమాల సమూహాన్ని ఇస్లామీయ పునరుత్థానం (Islamic Ressurgence) అంటారు. కాని వాస్తవం ఏమిటంటే, ఈ ఉద్యమాలన్నింటిని పాలస్తీనా పునరుత్థాన(Palestinian

Ressurgence) ఉద్యమాలని చెప్పవచ్చు. ఎందుకంటే, వీటి ప్రమేయం ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో పాలస్తీనా సమస్యతో ముడిపడి ఉందికాబట్టి.

పాలస్తీనా సమస్య 1948లో దాని క్రియాశీల రూపంలో ప్రారంభమైంది. తరువాత యావత్ ప్రపంచముస్లిం నాయకులు ప్రతికూలంగా స్పందించటం మొదలెట్టారు. ముస్లింలమధ్య ద్వేషం మరియు తీవ్రవాద ఉద్యమాలు ఊపందుకున్నాయి. వీటి మొదటి గురి(లక్ష్యం) ఇస్రాయీల్ అయితే, రెండవ గురి(లక్ష్యం) బ్రిటన్. ఎందుకంటే, బాల్ఫోర్ తీర్మానం ప్రకారం ఇస్రాయీల్ను స్థాపించిందే బ్రిటన్(British Empire)కాబట్టి. ఇప్పుడు ఈ విద్వేషతీవ్రవాదాల ముస్లింఉప్పెన అమెరికాకు వ్యతిరేకంగా ఏకమై పోయింది. ఎందుకంటే, పాలస్తీనా సమస్య విషయంలో అమెరికా ఇస్రాయీల్కు మార్గదర్శకం వహిస్తుంది కాబట్టి. ఆ తరువాత ముస్లింల ప్రతికూలభావాల దిశ, ఇస్రాయీల్ దేశంతో దౌత్యసంబంధాలు కలిగియున్న ఇండియావంటి దేశాలవైపు మళ్ళింది. ప్రతికూల భావాలతో నిండియున్న ఈ ముస్లింలు చివరికి ముస్లిం రాజ్యాలకు కూడా వ్యతిరేకమైపోయారు. ఎందుకంటే, ముస్లింలు కోరుకున్నట్లు తీవ్రమైన చర్యలు ఈ ముస్లిం రాజ్యాలు ఇస్రాయీల్కు వ్యతిరేకంగా తీసుకోలేదు కాబట్టి.

పైన ప్రస్తావించిన ప్రవక్తవారి ప్రవచనంలో, “భూమి హింసా దౌర్జన్యాలతో నింపివేయ బడుతుంది. అప్పుడు మరలా దానిని న్యాయం మరియు సమానత్వాలతో నింపివేయటం జరుగుతుంది”. అనే భవిష్యవాణి చెప్పబడింది. ఇదొక నిర్వచనా ధోరణి. ఈ హదీసు సంబంధం, ప్రస్తుత(పాలస్తీనా)సమస్యతోనే ముడిపడి ఉంది. పాలస్తీనా భూభాగ సమస్య కారణంగానే యావత్ ప్రపంచ ముస్లింలు, ద్వేషం మరియు తీవ్రవాదపు వరదలో మునిగి ఉన్నారనే విషయం ప్రస్తుత కాలంలో వారి కార్యాచరణ ద్వారా మనకు ఆచరణాత్మకంగా కనబడింది. ఈ విద్వేష తీవ్రవాదాలనే “దౌర్జన్యం మరియు అసమానత్వం” అని నిర్వచించటం జరిగింది. ఆ తరువాత, హదీసు ప్రకారం, “భూమి” న్యాయం మరియు సమానత్వాలతో నింపివేయబడాలి. అప్పుడది శాంతి నిర్వచనం అవుతుంది. ఈ హదీసులో చెప్పబడిన న్యాయం మరియు సమానత్వం అంటే, శాంతియుత మధ్యస్త

వాతావరణం అని అర్థం. ఇటువంటి వాతావరణంలోనే ముస్లింలకు సందేశ ద్వారాలు తెరుచుకుంటాయి. ఇస్లాంలో అత్యంత మహోన్నత స్థానం కేవలం సందేశానికి మాత్రమే ఉంది. వాస్తవం ఏమిటంటే, విద్వేషం మరియు తీవ్రవాదాల వాతావరణం సందేశ కార్యానికి తలుపులను మూసివేస్తే, శాంతి మరియు ప్రేమైక సంబంధాల వాతావరణం సందేశ కార్యానికి ద్వారాలను తెరచివేస్తుంది.

హదీసులో చెప్పబడిన భవిష్యవాణి యొక్క సంబంధం ఇటు యుద్ధంతోగాని, అటు రాజ్యాధికారంతోగాని లేదు. ఈ భవిష్యవాణి కార్యరూపం దాల్చటానికి యుద్ధం చేయవలసిన అవసరం కూడా లేదు, ప్రభుత్వాధికారంతో దానిని స్థాపించవలసిన అవసరం కూడా లేదు. ఈ వ్యవహారం యావత్తూ ఒక సైద్ధాంతిక వ్యవహారం. అంటే, ఒక ప్రతికూల ధ్రుక్పథం ఈ ప్రపంచంలో విద్వేష తీవ్రవాదాలకు జన్మనిస్తే, దీనికి భిన్నంగా ఒక అనుకూల ధ్రుక్పథం ఇదే ప్రపంచంలో శాంతియుత మధ్యస్త వాతావరణాన్ని జనింపజేస్తుంది.

ప్రస్తుత కాలంలో పాలస్తీనా సమస్య యావత్ ప్రపంచ ముస్లింల సమస్యగా మారిపోయింది. ఈనాటి ముస్లిముల్లో ద్వేషం మరియు తీవ్రవాద భావాల వాతావరం సర్వసామాన్యమైపోయింది. ఈవిధంగా జరగటానికి అసలు కారణం నిస్సందేహంగా పాలస్తీనా సమస్య మాత్రమే. ఇటువంటి పరిస్థితుల్లో మొట్టమొదటిగా చేయవలసిన అత్యంత అవసరమైన పని ఏమిటంటే, పాలస్తీనా సమస్యకు ఒక పరిష్కారాన్ని కనుగొనాలి, ఆ పరిష్కారం ద్వారా విద్వేష తీవ్రవాదాల వాతావరణం అంతంకావాలి. ఈ పరిష్కారం అరబ్బుల లేక ముస్లింల కోరికలకు అనుగుణంగానైతే మాత్రం సాధ్యంకాదు. ఈ పరిష్కారం, ఖచ్చితంగా వాస్తవాధారిత సూత్రం ప్రకారం మాత్రమే సాధ్యపడుతుంది. ఈ విషయంలో, శాంతిని స్థాపించే పరిష్కారమే న్యాయవంతమైన పరిష్కారం తప్ప, ప్రజల భావోద్వేగాలను సమర్థించే పరిష్కారం మాత్రం పరిష్కారం కాదు. ఈ ప్రాథమిక సూత్రాన్ని దృష్టిలో పెట్టుకునే, పాలస్తీనా సమస్య పరిష్కారానికి పైన పేర్కొన్న విశ్లేషణ చేయటం జరిగింది. ఈవిశ్లేషణ వెలుగులో ఈ సమస్యకు సమంజసమైన ఏ కార్యాచరణైతే

న్యాయమైన పరిష్కారంగా సాధ్యపడుతుందో, దానిని ఈ క్రింది వరుసల్లో పేర్కొనటం జరిగింది.

ఈవిషయంలో మొదటిమాట ఏమిటంటే, అరబ్బులు మరియు అరబ్బేతర ముస్లింల తరపున ఇప్పటివరకు ఏ వాదనైతే చేయబడుతూ వస్తుందో, అందులో ప్రతిసారి కూడా పాలస్తీనా సమస్యను, దౌర్జన్యపరుడు మరియు అతని బారినపడిన బాధితుని సమస్యగా చిత్రీకరించటానికి ప్రయత్నించటం జరుగుతుంది. అంటే, ఇస్రాయీల్ ఏకపక్షంగా దౌర్జన్యపరుడైతే, అరబ్బులు ఏకపక్షంగా బాధితులు అనేది. ఈ సమస్యకు సంబంధించిన నిష్పక్షపాత నివేదిక ప్రకారం ఈ విభజన (పంపిణీ) ఒక అవాస్తవిక విభజన అనేది కూడా.

ఈవిషయంలో అరబ్బులు మరియు ఇస్రాయీల్, వీరిద్దరి పరిస్థితి కూడా ఒకేలా ఉంది. వీరిద్దరిలో ఏ ఒక్కరి వ్యవహారం కూడా న్యాయవంతంగానూ మరియు హేతుబద్ధంగానూ లేదు. ఇరు పక్షాలవారు కూడా ఒకరినొకరు నిందించు కోవటంలో సమానంగానే ఉన్నారు. కేవలం సూత్రప్రాయంగానైనాసరే ఈ ప్రస్తుత పరిస్థితుల్లో ఇద్దరిలో ఏఒక్కరి వ్యవహారాన్ని కూడా సత్యాధారితమైనదిగా నిర్ణయించలేము. ఇక్కడ ఈవిషయంలో సంక్షిప్తంగా కొన్నిసంబంధిత పార్శ్వాలను ప్రస్తావించటం జరిగింది.

**1**. క్రీ.శ.19వ శతాబ్దంలోని అర్ధభాగపు చివరి అంకంలో యూదుల మధ్యన, సియోను ఉద్యమం (Zionism) అనే పేరుతో ఒక ఉద్యమం బయలుదేరింది. సియోను అనేది యేరూషలెంలో ఉన్న ఒక పర్వతం పేరు. ఈ పర్వతాన్ని యూదులు పవిత్రమైందిగానూ మరియు తమ జాతికి ఒక కేంద్ర స్థానంగానూ భావిస్తారు. డాక్టర్ హర్జల్ (Theodor Herzl)అనే వ్యక్తి నాయకత్వంలో 1890లో ఈ సియోనుఉద్యమం ప్రారంభించబడింది. దీని మొట్టమొదటి అంతర్జాతీయ మహాసభ 1897లో స్విజెర్లాండ్లోని బాసెల్(Basel) అనే ప్రాంతంలో జరిగింది. ఈ సియోను ఉద్యమ లక్ష్యం ఏమిటంటే, విదేశాల్లో ఉంటున్న యూదుల(Jews in diaspora)ను పాలస్తీనాకు తిరిగి తీసుకురావటం మరియు వారి జాతీయ ప్రభుత్వాన్ని అక్కడ స్థాపించటం. ఈ ఉద్యమం కారణంగా బాల్ఫోర్ కమీషన్

స్థాపించబడింది. దీని సిఫారసు ఆధారంగానే 1948లో ఇస్రాయీల్ స్థాపన అమల్లో కొచ్చింది.

అరబ్బు నాయకులందరు యూదుల ఈ పాలస్తీనా తిరుగు ప్రయాణాన్ని ఏకగ్రీవంగా వ్యతిరేకించారు. ఈ వ్యతిరేకత ఎంతవరకు వెళ్లిపోయిందంటే, వారు ఇస్రాయీల్కు వ్యతిరేకంగా తీవ్రవాద పోరాటం ప్రారంభించేశారు. ఈ తీవ్రవాద ఉద్యమం రోజురోజుకూ పెరుగుతూపోయింది. యావత్ ప్రపంచ ముస్లిం ప్రెస్ మరియు యావత్ ముస్లిం ఆలోచన సర్వసాధారణంగా ఈ సమస్యకు ప్రభావితులైపోయారు. "విదేశాల్లో ఉంటున్న యూదులు పాలస్తీనాకు తిరిగివచ్చే హక్కును కలిగిఉన్నారు, ఎందుకంటే, తమతమ దేశాలను విడిచివెళ్లిన వారు తిరిగి ఆయా దేశాలకు తిరిగి వచ్చే హక్కును కలిగి ఉంటారు కాబట్టి" అని ప్రకటించే ఏ ఒక్క కొనియాడదగ్గ ముస్లిం మొనగాడు కూడాలేడు.

మరోవైపు యూదులుకూడా ఇలానే చేశారు. పాలస్తీనాలో ఏ అరబ్బులైతే స్థిరనివాసులుగా ఉండేవారో, వారుకూడా ఇస్రాయీల్ స్థాపన తరువాత ఒకపెద్ద సంఖ్యలో పాలస్తీనా విడిచి బయటకు వెళ్ళిపోయారు. వీరిని అరబ్ దేశదిమ్మరులు(Arabs in diaspora) అని చెప్పవచ్చు. ఏవిధంగానైతే యూదులకు తమ దేశానికి తిరిగివచ్చే హక్కు ఉందో, అదేవిధంగా ఈ అరబ్బులకుకూడా తమదేశానికి తిరిగివచ్చే హక్కు ఉంది. కాని అరబ్బుల ఈ హక్కును గుర్తించటానికి యూదులు మాత్రం సిద్ధంగాలేరు.

ఈవిధంగా ఈవిషయంలో ఇరుపక్షలవారు కూడా సమాన స్థాయిలో ఒకేవిధమైన నేరానికి పాల్పడుతున్నారు. డయాస్పోర యూదులు పాలస్తీనాకు తిరిగివచ్చే హక్కును ఇవ్వటానికి అరబ్బు నాయకులు సిద్ధంగాలేరు. అదేవిధంగా యూదనాయకులు కూడా డయాస్పోర అరబ్బులను తమసొంత ప్రాంతాలకు తిరిగివచ్చే హక్కును ఇవ్వటానికి సిద్ధంగాలేరు. ఇప్పుడు ఏవర్గమైతే తనకు దక్కవలసిన ధర్మసమ్మతమైన హక్కు తప్పకుండా తనకు దక్కాలని భావిస్తుందో, ఆ వర్గం ముందుగా చేయవలసినపని ఏమిటంటే, తనపూర్వపు నిర్ణయం(stand)యొక్క తప్పిదాన్ని బహిరంగంగా ఒప్పుకొని, తనప్రత్యర్థి వర్గానికి చెందవలసిన హక్కును హృదయ పూర్వకంగా ఇచ్చివేయటానికి

సంసిద్ధమైపోవాలి. వాస్తవమేమిటంటే, ఈవిధమైన విరుద్ధ వ్యవహారంలో అవతలివారి హక్కును గుర్తించటం ద్వారానే, తనకు రావలసిన హక్కు తనకు దక్కుతుంది. మీరు ఒకవేళ అవతలివారి హక్కును గుర్తించకపోతే, అప్పుడు మీ హక్కు కూడా మీకు దొరకదు.

**2**. 1948లోని బాల్ఫోర్ తీర్మానం ప్రకారం, ఇస్రాయీల్ స్థాపన అమల్లోకొచ్చినప్పుడు, పాలస్తీనాలోని సగంకన్నా తక్కువభూభాగం యూదులకు లభించింది. అలాగే, పాలస్తీనాలోని సగంకన్నా ఎక్కువ భూభాగంతోపాటు యేరూషలెమ్ కూడా అరబ్బులవద్ద ఉంది. ఇస్రాయీల్ వద్ద ఇప్పుడున్న ఆక్రమిత భూభాగం, 1967లో జరిగిన అరబ్-ఇస్రాయీల్ యుద్ధం తరువాత ఏర్పడిన భూభాగం. ఈ కారణంగానే అంతర్జాతీయ న్యాయచట్టాల ప్రకారం,1948లో ఏ సరిహద్దులైతే ఇస్రాయీల్కు ఉండేవో, అవే సరిహద్దులు ఇప్పుడు ఇస్రాయీల్కు సమంజసమైన మరియు న్యాయమైన సరిహద్దులు అవుతాయి. ఇప్పుడున్నటువంటి ఇస్రాయీల్ ఆక్రమణా భూభాగం న్యాయసమ్మతమైన భూభాగం కాజాలదు. 1948లో స్థాపించబడిన ఇస్రాయీల్, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఒక దేశంగా పరిగణింపబడేది. ఇప్పుడు ఏప్రాంతాన్నైతే ఇస్రాయీల్ ఆక్రమించుకుందో, అది దురాక్రమణ(illegal occupation)గా పరిగణింప బడుతుంది.

1967లో ఇస్రాయీల్ ఏ సరిహద్దుల్లో ఉండేదో, ఆ సరిహద్దులకు తిరిగి వెళ్లిపోవాలని అరబ్బునాయకులు కోరుతున్నారు. అయితే వీరి ఈ కోరిక సూత్రప్రాయంగానైతే సమంజసమే. కాని కార్యాచరణలో మాత్రమే సాధ్యంకాదు. ఎందుకంటే, అరబ్బు నాయకులు స్వయంగా ఇంతకు ముందు 1956లో ఏ చర్యలనైతే చేపట్టారో అవే చర్యలను ఇస్రాయీల్ కూడా 1967లో చేపట్టింది. అందుకే, "ముందుగా దౌర్జన్యాన్ని ప్రారంభించినవాడే అత్యంత దౌర్జన్యపరుడు" అనే సూత్రం ప్రకారం, ఈ సంక్షోభ స్థితిని సృష్టించటానికి అత్యంత పెద్ద బాధ్యత అరబ్బు నాయకత్వంపై పడుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో అరబ్ మరియు ఇస్రాయీల్, ఇద్దరి నడుమ ఏవిధమైన వాస్తవ వ్యత్యాసం

లేదు. ఎప్పుడైతే ఇరువర్గాలవారు కూడా ఒకేవిధమైన తప్పిదాన్ని చేస్తారో, అప్పుడు ఒక వర్గంవారు ఎదుటి వర్గం వారిని బాధ్యుల్ని చేసే హక్కును కోల్పోతారు.

పైన చెప్పినట్లు, ఇటువంటిదే మరోపెద్ద తప్పిదాన్ని అరబ్బు నాయకులు సూయీజ్ కాలువ విషయంలో కూడా చేశారు. ఈ కాలువ మనుషులచే కృత్రిమంగా త్రవ్వబడిన కాలువ. మెడిటేరియన్ సముద్రాన్ని ఎర్రసముద్రంతో కలుపుతుంది. దీనిని 1859-69 మధ్య కాలంలో యూరోపియన్ కంపెనీలు త్రవ్వించాయి. అయితే ఆ తరువాత ఈజిప్టు ప్రభుత్వం దీనిని బ్రిటీష్ మరియు ఫ్రెంచ్ కంపెనీ(Suez Canal Co.)కి 99 సంవత్సరాల లీజుకు ఇచ్చేసింది. ఒప్పందం ప్రకారం ఈ లీజు 1968లో ముగియనుంది. అయితే అరబ్బునాయకులు ఆ కాలంలో మదమెక్కిన మైకంలో విహరిస్తున్నారు. ఈ సందర్భంలో ఈజిప్టు మాజీఅధ్యక్షుడు జమాల్ అబ్దుల్ నాసిర్(మరణం:1970) 1956లో ఈ ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దుచేసేసి, ఇందులో యూరోపియన్ కంపెని భాగస్వామ్యం లేకుండాచేసి, ఈ సూయీజ్ కాలువను ఈజిప్టు ప్రభుత్వాధీనంలో తీసుకోవటం జరిగింది.

ఆ తరువాత సహజంగానే బ్రిటన్ మరియు ఫ్రాన్స్ ఇద్దరుకూడా అత్యంత ఆగ్రహం చెందారు. అప్పుడు వారు ఈజిప్టుకు వ్యతిరేకంగా ప్రతీకారచర్యకు ప్రణాళిక సిద్ధంచేశారు. బ్రిటన్ మరియు ఫ్రాన్స్ నిశ్శబ్దంగా ఉండి, ఇస్రాయీల్కు సహాయం చేసి, దానిద్వారా ఈజిప్టుపై 1967లో దాడులు చేయించాయి. ఈ యుద్ధంలో ఈజిప్టుకు భారీనష్టం జరిగి అపజయం పాలయ్యింది. ఆ తరువాత ఇస్రాయీల్ తన భూభాగాన్ని సుమారు ఐదు వంతుల వరకు పెంచుకుంటూ పోయింది.

సూయీజ్ కాలువ విషయంలో ఈజిప్టు ప్రభుత్వం చేసిన నిర్ణయం అంతర్జాతీయ చట్టానికి పూర్తిగా వ్యతిరేకం. అరబ్బు నాయకులు ఒకవేళ కేవలం ఒక పన్నెండు సంవత్సరాలు ఓపిక పట్టి ఉంటే, 1968లో ఆ కాలువ దానంతటదే వారి ఆధీనంలో వచ్చి ఉండేది ఏవిధంగానైతే ఒప్పందం ప్రకారం హాంకాంగ్ బ్రిటన్ ప్రభుత్వ ఆధీనంలో ఉండిందో. కాని ఈవిషయంలో చైనా మాత్రం ముందస్తుగా ఆక్రమణా చర్యను చేపట్టకుండా, ఒప్పంద

వ్యవధి వరకు వేచి చూసింది. అందుకే 1997లో ఎప్పుడైతే ఒప్పందం పూర్తయ్యిందో, సహజంగానే, హాంకాంగ్ చైనాకు వశమైంది.

1956లో సూయిజ్ కాలువను ఈజిప్టు ప్రభుత్వం ఆధీనం చేసుకోవటం అధ్యక్షుడైన జమాల్ అబ్దుల్ నాసిర్ వ్యక్తిగత నిర్ణయం కాదు. యావత్ అరబ్బు నాయకులు కూడా ఇందులో భాగస్తులే. ఈ వ్యవహారం, అరబ్బు నాయకులను మరియు ఇస్రాయీల్ను ఒకేస్థాయిలో నిలబెట్టింది. 1967లో పాలస్తీనా భూభాగాన్ని ఇస్రాయీల్ అక్రమంగా ఆక్రమించిందని అరబ్బు నాయకత్వం ఆరోపిస్తుంది. కాని వాస్తవంలో అరబ్బు నాయకులే 1956లో ఇదేవిధంగా సూయిజ్ కాలువను అక్రమంగా ఆక్రమణ చేశారు.

న్యాయపరంగా చూసినట్లైతే, ఒప్పందాన్ని మధ్యంతరంగా రద్దు చేయటం ద్వారా అరబ్బు నాయకులు, అక్రమ ఆక్రమణ విషయంలో ఇస్రాయీల్, వీరిద్దరూ ఒకే చర్య(నేరం)లో భాగస్తులు. ఎప్పుడైతే ఇరువర్గాలు కూడా ఒకే నేరానికి పాల్పడతాయో, అప్పుడు, ఒక వర్గం అవతలి వర్గాన్ని నేరస్తుణ్ణి చేయజాలదు. ఎందుకంటే ఆ వర్గం కూడా అదే నేరానికి పల్బడింది కాబట్టి.

ఒకవేళ ఒక వర్గం, అవతలి వర్గం చేసిన తప్పిదాన్ని సంస్కరించాలనుకుంటే, అప్పుడు ఈ మొదటి వర్గం తన తప్పును బహిరంగంగా ఒప్పుకోవాలి. అలా చేయకుండా, అవతలివారి నేరాన్ని ప్రకటించటం, ఒక హాస్యాస్పద చర్య అవుతుందే తప్ప, సమంజసమైన కార్యమూకాదు అలాగే అనుకూల ప్రతిఫలన్నిచ్చే విషయమూ కాదు.

3. అరబ్బు నాయకులే కాకుండా యావత్ ముస్లిం నాయకులు, ఇస్రాయీల్ ఒక దౌర్జన్యపు దేశం అని  నిరంతరం ప్రకటిస్తూనే ఉన్నారు. పాలస్తీనా అరబ్బులపై ఇస్రాయీల్ బాంబుల వర్షం కురిపిస్తూనే ఉంది. దాని సైనికులు వారిని తమ తూటాలకు బలిచేస్తూనే ఉన్నారు. కాని ఖచ్చితంగా ఇదే సమయంలో స్వయంగా అరబ్ మరియు అరబ్బేతర ముస్లింలు కూడా ఇదే తీవ్రవాద చర్యలకు పాల్పడుతున్నారు. వారు కేవలం ఒక్క ఇస్రాయీల్నే కాకుండా, ఎవర్నైతే వారు ఇస్రాయీల్కు మిత్రులుగా ఉన్నారని భావిస్తారో,

వారిని కూడా తమ తీవ్రవాదానికి బలిచేస్తారు. ఎక్కడైతే వీరికి బాంబులుగాని లేక బుల్లెట్లు(తుపాకి గుళ్ళు)గాని ఉపయోగించే అవకాశం దొరకదో, అక్కడ ఆత్మాహూతి బాంబుదాడులకు పాల్పడి, తమ ప్రత్యర్ధుల్ని ఆస్థి నష్టానికి, ప్రాణ నష్టానికి గురిచేస్తారు. అరబ్ మరియు అరబ్బేతర ముస్లిం నాయకులు, ఇస్రాయీల్ తీవ్రవాదాన్నైతే అత్యధికంగానే ప్రస్తావిస్తారు. కాని వారు, అరబ్బుల మరియు అరబ్బేతర ముస్లింల తీవ్రవాదాన్నైతే మాత్రం ఎన్నటికీ ఖండించరు.

ఈ మొత్తం వ్యవహారం ఇటు ముస్లిం నాయకత్వాన్ని, అటు ఇస్రాయీల్ను, ఇద్దరిని కూడా ఒకే తాటిపై నిలబెట్టింది. ఇద్దరు కూడా ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని పెంచిపోషించటంలో సమాన భాగస్తులే. ఈవిధంగా ఇరువురు కూడా ఒకరినొకరు నిందించుకునే నైతిక హక్కును కోల్పోయారు. ఇప్పుడు ఒకవేళ ఇరువురిలో ఏ ఒక్కరైనా అవతలి వర్గాన్ని శాంతింపచేయాలంటే, ముందు స్వయంగా ఆ వర్గమే శాంతియుతంగా మారాలి. దానికిగాను మొదటి షరతు ఏమిటంటే, తమవర్గం పాల్పడే ఉగ్రవాద మరియు తీవ్రవాద చర్యలను స్వయంగా బహిరంగంగా ఖండించటం. తమవర్గం చేసే చేష్టలపై మాట్లాడక పోవటం అలాగే, అవతలివర్గం చేసే పనులను ఖండించటం ఒక నేరపూరితమైన చర్య అవుతుంది. ఇటువంటి వ్యవహారానికి ఏవిధమైన అనుకూల ప్రతిఫలం సర్వేశ్వరుని ఈ భూమిపై ఎన్నటికీ లభించనే లభించదు.

## సారాంశం

ఈ పై విశ్లేషణ ప్రకారం పరిపూర్ణంగా ప్రస్ఫుటమయ్యే విషయం ఏమిటంటే, పాలస్తీనా విషయంలో అరబ్బులు మరియు ఇస్రాయీల్, వీరిద్దరిలో ఏఒక్కరూ ఏకపక్షంగా ఇటు దౌర్జన్యపరులూకారు అలాగే అటుకూడా ఏకపక్షంగా బాధితులూ కారు. ఈవిషయంలో న్యాయమైనతీర్పు ఏమిటంటే, సూత్రప్రాయంగా ఇద్దరినీ ఒకేస్థాయిలో ఉంచాలి. ఏ వర్గమైతే అవతలి వర్గంపై నిందారోపణ చేస్తుందో, స్వయంగా అదేవర్గం అదే నిందారోపణకు గురైఉంది.

ఇటువంటి పరిస్థితుల్లో పాలస్తీనాలో శాంతి స్థాపించబడాలంటే, ఇరువర్గాలవారు కూడా సత్యాన్ని ప్రేమించే విధానాన్ని అవలంభించాలి. ఇక్కడ సత్యాన్ని ప్రేమించే విధానం అంటే ఏమిటంటే, ఒకవర్గం అవతలివర్గం నుండి దేన్నైతే పొందాలని భావిస్తుందో, దానినే స్వయంగా అదేవర్గం అవతలివర్గానికికూడా ఇవ్వటానికి సిద్ధంగాఉండాలి. ఇది నిస్సందేహంగా ఇచ్చిపుచ్చుకునే(give and take)వ్యవహారం. ఈవిషయంలో ఇదే ఏకైక వాస్తవాధారిత సూత్రం(policy). ఇదితప్ప మరోసూత్రం(formula)ఏదీ కూడా ఇక్కడ ఆచరణాయోగ్యంకాదు, కాజాలదు. -(అర్-రిసాలాహ్అక్టోబర్ 2009)

# 4. మస్జిదా? హైకలా?

అర్-రిసాలాహ్ మాసపత్రిక అక్టోబర్ 2009లో "పాలస్తీనా సమస్య" అనే శీర్షికతో వ్రాయబడిన వ్యాసాన్ని చాలా పరిశీలనగా చదివాను. అందులో పాలస్తీనా చరిత్రను అత్యంత మంచిపద్దతిలో మరియు వాస్తవాలను అవగాహన చేసుకునేవిధంగా ఒక క్రమపద్దతిలో , పాఠకులకు అర్థమయ్యేవిధంగా వ్రాయటం జరిగింది. ఈ వ్యాసాన్ని చదివిన తరువాత చాలాఅపోహలు దూరమయ్యాయి. అయితే కొన్నిప్రశ్నలు ఉన్నాయి, వాటికి జవాబులు ఎంతైనా అవసరం అనుకుంటాను:

1. మస్జిదెఅఖ్సా ప్రాంగణంలో నాల్గుపలకల బండరాయి ఉంది. ఈరాయినే యూదులు తమకు పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ రాయిపైనే ప్రవక్త అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును బలిఇచ్చారు. ఇస్లామీయ చరిత్రలో ఈ బలి అనేది మక్కాలోని మీనా మైదానంలో అనిఉంది. యూదుల ఈ విశ్వాసానికి మరియు వారి ఈ చరిత్రకు పునాది ఏమిటి? ఈ విషయం తౌరాత్లో చెప్పబడిందా?

2. మస్జిదె అఖ్సాను మీరు యెరూషలెంలోఉన్న యూదుల ప్రార్ధనాలయం(హైకల్)గా చెబుతున్నారు. ఖురాన్లో మస్జిదెఅఖ్సా ప్రస్తావన ఉంది. దానిని మీరు దూరంగా ఉన్న మసీదు(farthest place of worship)అంటున్నారు. అయితే ఇక్కడ ప్రశ్న ఏమిటంటే, ఎక్కడైతే ప్రవక్త ముహమ్మద్ తన పూర్వపు ప్రవక్తలందరికీ నమాజ్ చదివించారో ఆ ప్రదేశం లేక మసీదు ఏది?

3. ఇతర మసీదుల్లో 25వేల సార్లు, మస్జిదె నబవీలో 50వేల సార్లు, మస్జిదె హరామ్లో లక్షసార్లు నమాజ్ చదివితే ఎంత పుణ్యం లభిస్తుందో, అంత పుణ్యం మస్జిదె అఖ్సాలో చదివితే లభిస్తుందనేది ఒక విశ్వాసం. దీనికి మీరేమంటారు?

**జవాబులు:1**.ఇదొక విశ్వాసానికి సంబంధించిన విషయమేతప్పా దీనికి చారిత్రక ఆధారం ఏమిలేదు. ముస్లింలైతే హజ్రత్ ఇస్మాయీల్ బలిని మరియు ఆ బలి మక్కాలోని

మీనా మైదానంలో జరిగిందని నమ్ముతారు. దీనికి బదులుగా యూదులైతే ఇస్సాకు బలిని, అదికూడా యెరూషలెంలోఉన్న ఆ బండరాయిపై అని నమ్ముతారు. ఇస్సాకును బలిగావించబడినట్లు యూదుల పవిత్రగ్రంథం ఆదికాండం 22వ అధ్యాయంలో రాయబడిఉంది.

2. ప్రవక్త ముహమ్మద్ వారి నాయకత్వంలో పూర్వపు ప్రవక్తలు నమాజ్ చేసినవిషయం హదీసుల్లో వస్తుంది (ముస్లిం:278). ఈ సంఘటన బహుశా క్రీ.శ.621లో సంభవించింది. చరిత్రకారుల ప్రకారం, మస్జిదెఅఖ్సా పేరుతో ఇప్పుడున్న కట్టడం అప్పుడు లేదు. అప్పుడు ఇదొక శిధిలప్రదేశం. కాబట్టే, ఆ నమాజ్ ఈ శిధిలప్రదేశం (site)పైనే జరిగిందని నమ్మాలి తప్పా ఒక కట్టడంలో జరిగిందని కాదు.

3. మస్జిదె అఖ్సా అంటే, మసీదుకు సంబంధించిన ప్రదేశం(site) అని మాత్రమే. హదీసులో ఏ అఖ్సాను గురించి చెప్పటం జరిగిందో, అది కేవలం అప్పటి స్థలానికి (site)కి సంబంధించి మాత్రమే. భవిష్యత్తులో రాబోయే రోజుల ప్రకారం(ఈ కాలానికి), మసీదు భవనం అనే అర్థంలో తీసుకోవాలి.

ఇక నమాజుల ద్వారా లభించే పుణ్యాల విషయానికి వస్తే, దాని సంబంధం కేవలం ప్రాంతాలను బట్టి కాకుండా, వాటి చారిత్రక సంబంధాన్ని బట్టి ఉంటుంది. మస్జిదె హరాం యొక్క ప్రాముఖ్యత ఇబ్రాహీంవారి చరిత్రను బట్టి ఉంటుంది. ఎప్పుడైతే ఒకవ్యక్తి మక్కా వెళ్ళి, మస్జిదె హరామ్లో నమాజ్ చేస్తాడో, అప్పుడు ఆ వ్యక్తికి ఇబ్రాహీం వారి చరిత్ర జ్ఞాపకం వస్తుంది. తద్వారా ఆ వ్యక్తి యొక్క నమాజ్లో ఒక అసాధారణమైన శక్తులు జనిస్తాయి. ఈ కారణం చేతనే అక్కడ నమాజ్ చేస్తే పుణ్యం వస్తుంది తప్పా, అక్కడున్న గోడలు తలుపులను బట్టి కాదు అనేది.

అలాగే మదీనాలోని మస్జిదె నబవిలో ప్రవక్త ముహమ్మద్ వారి జీవిత చరిత్ర గుర్తుకొస్తుంది. ఎప్పుడైతే ఒకవ్యక్తి అక్కడ నమాజ్ ఆచరిస్తాడో, అప్పుడతనికి ఒక

అసాధారణమైన రీతిలో శక్తి(భావోద్వేగం) జనిస్తుంది. అందుకే ఇతర మసీదులకన్నా అక్కడ ఎక్కువ పుణ్యం లభిస్తుందని చెప్పటానికి అసలు కారణం.


అలాగే మస్జిదె అఖ్సాలో నమాజ్ చేస్తే, ఇస్రాయీల్ వంశంలో వచ్చిన ప్రవక్తల చరిత్ర అవగాహన అవుతుంది. ఎప్పుడైతే ఒకవ్యక్తి అక్కడ నమాజ్ చేస్తాడో, అప్పుడతనికి ఒక ప్రత్యేకమైన అనుభూతి కలుగుతుంది. కాబట్టే, ఇక్కడ నమాజ్ చేయటం ఇతర మసీదుల్లో చేసే ప్రార్థనలకన్నా ఎన్నోరెట్లు విలువైనది.

ఎప్పటివరకైతే మస్జిదెఅఖ్సాపై యూదుల ఆధిపత్యం కొనసాగుతుందో, అప్పటి వరకు కూడా పాలస్తీనాకు బయటఉన్న ముస్లింలు అక్కడకు వెళ్ళి, నమాజ్ చేయటం సమంజసంకాదనే ఫత్వా(తీర్పును)ఈనాటి అరబ్ ధర్మవేత్తలు జారీచేశారు. అయితే ఈ ఫత్వా పూర్తిగా నిరాధారమైంది. దీనికి షరియత్(ధర్మశాస్త్రం)లో ఏమాత్రం ప్రాముఖ్యత లేదు. ముస్లింల విశ్వాసం ప్రకారం, ప్రవక్త ముహమ్మద్ వారు ఎప్పుడైతే యెరూషలెమ్ వెళ్ళి(మేరాజ్ యాత్ర సందర్భంగా), అక్కడ నమాజ్ ఆచరించారో, అప్పుడు ఆ యెరూషలెమ్ రోమన్ల ఆధీనంలోనే ఉండేది. ఒకవేళ రోమన్ల ఆధీనంలో ఉన్నప్పుడు అక్కడ నమాజ్ చేయటం ధర్మసమ్మతమే అయితే, మరి యూదుల ఆధీనంలో ఉన్నప్పుడు అక్కడ నమాజ్ చేస్తే ఏవిధంగా నిషిద్ధం అయిపోతుంది? ఇటువంటి ఫత్వాలు కేవలం రాజకీయపరమైన ఫత్వాలే తప్పా, షరియత్ పరమైన ఫత్వాలు కాజాలవు.

ఇస్రాయీల్ సైన్యం ముస్లింలను మస్జిదె అఖ్సాలోనికి వెళ్లనివ్వరని, ముస్లింలు అక్కడకు వెళ్ళి నమాజ్ చేసుకునే భాగ్యం నుండి దూరం చేయబడుతున్నారనే ఒకపుకారు ఈనాటి ముస్లిముల్లో వ్యాప్తిచేయబడి ఉంది. నిస్సందేహంగా ఇదొక నిరాధార ఆరోపణ మాత్రమే. మస్జిదెఅఖ్సాలో ముస్లింలు నమాజ్ చేసుకోవటానికి ఏవిధమైన నిషేధం కూడా లేదు. ఒకవేళ నిషేధం అనేది ఉంటే, అది కేవలం రాజకీయ ప్రేలాపనలపై మాత్రమే ఉంది తప్పా నమాజ్ చేసుకోవటానికైతే లేదు. ఎవరైతే ఈవిధమైన మాటలను కల్పిస్తారో, వారు ఆలోచించవలసిందేమిటంటే, బహుశా తాము దేవుని సమక్షంలో నిజమైన గౌరవ స్థానాన్ని(54:55) కోల్పోతామేమో అనే విషయాన్ని. నిస్సందేహంగా దీనికి మించిన

దివాళాతనం మరొకటి ఏదీ ఉండదు. వాస్తవం ఏమిటంటే ఎవరైతే ఈలోకంలో నిజాయితిపై నిలబడతారో, కేవలం వారికే పరలోకపు జీవితంలో నిజాయితీ స్థానంపై నిలబడే అర్హత లభిస్తుంది. - (అర్-రిసాలాహ్, డిసంబర్, 2009)


MASJID AL AQSA
ilmfeed
MASJID AL QIBLI
DOME OF THE ROCK
MUSALLA MARWANI
MASJID AL BURAQ
MINARETS


Al-Aqsa Mosque
Dome of the Rock
Suleiman Bey Mosque
Dome of the Ascension
Qibli Mosque
Mosque of Omar
Al-Buraq Mosque
Al-Maghribi Mosque
Western Wall
(Al-Buraq Wall)

# II.ముస్లిం జాతి వైఖరి

# 1.అసలు సమస్య

పాలస్తీనా తిరుగుబాటు ఉద్యమం విషయంలో చాలా పుస్తకాలు ప్రచురించబడ్డాయి. వాటిలో 125 పేజీల ఒక అరబీ పుస్తకం ఇప్పుడు మన చర్చనీయాంశంలో ఉంది.

ఈ పుస్తకంలోని ఒక అధ్యాయంలో ఏమనిచెప్పబడిందంటే, ప్రవక్తవారి కాలంలో ఒక ముస్లిం స్త్రీ మదీనాలోని ఒక యూదుల బజారులో ఉండేది. ఒక యూదుడు ఆమెపై అత్యాచారం చేయటానికి ప్రయత్నించినప్పుడు ఆమె ఫిర్యాదు చేస్తూ, ***"వా ఇస్లామాహ్"*** (ఓ ఇస్లాం)అని అర్చింది. అప్పుడు అక్కడేఉన్న ఒక ముస్లింవ్యక్తి, ఆమె అరుపు విని, వెంటనే ఒక ఖడ్గం తీసి, ఆ యూదుని మెడ నరికివేయటం జరిగింది.

ఇదేవిధంగా అమోరియాలో కూడా ఒక ముస్లిం స్త్రీని రోమీయులు బంధించేశారు. అప్పుడామే గగ్గోలు పెడుతూ, ***"వా మూతసిమా"*** (ఓ ముతసిమా)అని అరిచింది. అప్పుడొక ముస్లిం ఆ అరుపునువిని, ఆమెను బాగ్దాద్ ఖలీఫా అయిన ముతసిం వద్దకు తీసుకువచ్చాడు. అప్పడాయన వెంటనే తన సైన్యాన్ని తీసుకొని బయలుదేరి అమోరియా చేరుకొని, ఆ ముస్లిం స్త్రీని విడిపించటం జరిగింది. ఇస్లామి చరిత్రలో జరిగిన ఈ రెండు ఘటనలను ప్రస్తావిస్తూ, పుస్తక రచయిత ఈవిధంగా రాస్తున్నారు: "ఎన్నోసార్లు పాలస్తీనాలో, లెబనాన్ గుడారాల్లో మరియు వివిధదేశాల్లో విధవరాళ్ళ, అనాధల, వృద్ధుల మరియు పసిపిల్లల నోటితో హాహాకారాలు సహాయంకోసం ఆర్తనాదాలు చేయబడ్డాయి. కాని, ముస్లింల తరపున వారికి ఏవిధమైన జవాబుకూడా లభించలేదు. ముస్లిం సమాజం లోని ఏఒక్క మార్గదర్శకుడుగాని, నాయకుడుగాని, ఏ జమాత్ గాని, ఏ పాలకుడుగాని వీరి సహాయం కోసం పాటుపడలేదు. ఈ భూమిపై తమ సోదరుల సమస్య బహుశా అంతప్రాధాన్యత లేనిదేమో అన్నట్టుగా మారిపోయింది పరిస్థితి". -(60-61 పేజీ)

అయితే, రచయిత అభిప్రాయపడిన ఈ చివరి మాటలు మాత్రం ఘటనకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయి. అసలైన వాస్తవం దీనికి భిన్నంగా ఉంది. అసలు విషయం ఏమిటంటే, పాలస్తీనాలో మరియు ఇతర దేశాల్లోని ముస్లిం బాధితుల(స్త్రీ పురుషుల)

ఆర్తనాదాలపై స్పందిస్తూ అసంఖ్యాకమైన ప్రజలు నిలబడ్డారు. 1948లో హసనుల్ బన్నా నేతృత్వంలో ముస్లింల అతి పెద్ద జమాత్(సమూహం)తో బయలుదేరింది. "ఓ పాలస్తీనా మేము నీకు తోడుగా  ఉన్నాము" అంటూ నినాదాలుచేస్తూ, యూదులకు వ్యతిరేకంగా జిహాద్(పోరాటం) చేశారు. అలాగే, 1965లో జమాల్ అబ్దుల్ నాసిర్ తన ప్రభుత్వపు బలగాలను తీసుకొని, యూదులను ఎదుర్కోవటం జరిగింది. కాని ఈ ప్రయత్నాలన్ని విఫలమైపోయాయి. ఈవిధంగా యావత్ ప్రపంచంలోని లక్షలాది ముస్లింలు తమ సోదరుల సహాయార్థం(జిహాద్)పోరాటాలుచేసి, తమప్రాణాలను సహితం కోల్పోయారు.

మదీనాలోని లేక అమోరియాలోని బాధిత స్త్రీ సహాయం కోసం ఏ త్యాగమైతే చేయటం జరిగిందో, అది, ఈనాటి బాధిత స్త్రీ పురుషుల సహాయార్థం చేస్తున్న త్యాగలకన్నా ఎన్నోరెట్లు పరిమాణంరీత్యా ఎంతో చిన్నది. కాని పరిణామం మాత్రం పూర్తిభిన్నంగా ఉంది. మదీనాలో మరియు అమోరియాలో కేవలం ఒక అతిచిన్న త్యాగంతో ఏ లక్ష్యాన్నైతే సాధించటం జరిగిందో, ఆ లక్ష్యం ఇప్పుడు అతిపెద్ద త్యాగంతో కూడా సాధ్యం కాలేదు.

ఈవిధంగా జరగటానికి కారణం అత్యంత సామాన్యమైందే. మదీనాలోనూ మరియు ఆమోరియాలోనూ చేపట్టిన చర్య, కావలసిన ఏర్పాట్లు చేసిన తరువాత చేపట్టిన చర్య. కాని ఈనాటి చర్యలు, కావలసినన్ని ఏర్పాట్లు చేయకుండానే చేపడుతున్న చర్యలు. ఈ కారణం చేతనే, ప్రారంభకాలపు ముస్లింలకు తమ చర్యల్లో సంపూర్ణ విజయం లభిస్తే, ఈనాటి ముస్లింలకు తమ చర్యల్లో కావలసినంత విజయం లభించటంలేదు.

ఈ పుస్తక రచయిత మరియు ఇటువంటి భావాలుగల ఇతర ముస్లింలు చేస్తున్న తప్పు ఏమిటంటే, వారు తమ ఆలోచనలను మదీనా మరియు ఆమోరియాల నుండి ప్రారంభిస్తున్నారు. కాని వారు ఇలా చేయటం సరైన విషయంకాదు. వారు తమ ఆలోచనను "మక్కా" నుండి ప్రారంభించాలి. మదీనా మరియు ఆమోరియాలైతే (ఇస్లామియా)చరిత్రకు ముగింపుదినాలేగాని ప్రారంభదినాలుకావు. (ఇస్లామియా) చరిత్ర మక్కానుండి ప్రారంభమైంది. ప్రస్తుత కాలంలో (ఇస్లామియా)చరిత్ర, ముస్లింల పతనం కారణంగా మరోసారి వెనుకకు మరలిపోయింది. ఇప్పుడు మనం, మన చరిత్ర

ప్రారంభపుదినాల్లో ఉన్నామే తప్ప, ముగింపుదినాల్లో లేము. ప్రస్తుత ముస్లిం మార్గదర్శకులు ఈ రహస్యాన్ని అర్థం చేసుకోలేకపోయారు. అందుకే వారు, నిష్ఫల కార్యాలనే తప్ప ఫలవంత కార్యాలను చేపట్టలేకపోతున్నారు.

ఈ వ్యవహారాన్ని అర్థం చేసుకోవటానికి మనం వెనుకకు తిరిగి, మక్కాలోఉన్న ప్రారంభపు కాలానికి వెళ్లవలసి ఉంటుంది. దీనికనుగుణంగా ఎప్పుడైతే మనం మక్కా పరిస్థితులను అధ్యయనం చేస్తామో, అప్పుడు "మదీనా" మరియు "ఆమోరియా" లకు పూర్తిభిన్నమైన చిత్రం మనకు కనబడుతుంది. ఉదాహరణకు చరిత్రకారుడు ఇబ్నె ఇస్హాఖ్ ఈవిధంగా చెబుతున్నారు: "బనూమగ్జూం తెగవారు, ఇస్లాం స్వీకరించిన అమ్మార్ బిన్ యాసిర్ను మరియు అతని తల్లిదండ్రులను మక్కా బయటకు తీసుకువెళ్లి, మధ్యాహ్నం మండుటెండలో ఇసుకపై బోర్లా పడవేసి, వారిని నానావిధాలుగా హింసిస్తారు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ వారు అటు వెళుతుండగా ఆ బాధితులు ప్రవక్తవారికి ఫిర్యాదు చేస్తారు. దానికి ప్రవక్తవారు ఈవిధంగా జవాబు ఇస్తారు: "ఓ యాసిర్ కుటుంబీకులారా! సహనం వహించండి. మీ వాగ్దాన ప్రదేశం స్వర్గం". చివరికి ఆ ముష్కరులు యాసిర్ వారి తల్లిని మండుటెండలోనే చంపేస్తారు. కాని ఆమె ఎట్టిపరిస్థితుల్లో కూడా ఇస్లాం ధర్మాన్ని విడవటానికి ఇష్టపడదు.

వాస్తవం ఏమిటంటే, మదీనా మరియు ఆమోరియాల్లో జరిగిన ఘటనను ఎప్పటివరకైతే మక్కాలో జరిగిన ఘటనతో కలిపిచూడరో, అప్పటివరకు మదీనా మరియు ఆమోరియా ఘటనను అర్థం చేసుకోలేరు. మదీనా ఘటన జరిగినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకున్నారో, వాటికన్నా ఘోరమైన ఘటనలు మక్కాలో జరిగినప్పుడు ఎలాంటి చర్యలు కూడా తీసుకోక పోవటానికిగల కారణం ఏమైవుంటుంది? అంటే దీనికి కారణం, మక్కా కాలం తయారీ కాలం మరియు స్థిరపడే కాలం. ఇటువంటి కాలంలో చర్యలు చేపట్టటం అసమంజస విషయం. అందుకే మక్కాలో సహనం వహించటం జరిగింది. సహనమనేది వాస్తవానికి తయారీ మరియు స్థిరత్వానికి పెట్టుబడి వంటిది. ఎవరైతే ప్రారంభపు

స్థితిలోనే సహనం వహించలేరో, వారు ఆ తరువాతి స్థితిలో తయారీ మరియు సుస్థిర స్థాయికి కూడా చేరుకోలేరు.

“మక్కా”లో సహింపసఖ్యం కానిదాన్నే సహించటం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లోనే “మదీనా”లో సహించలేని దానిని ఇక సహించవలసిన అవసరం ఉండదు. ఎవరైతే తయారయ్యే స్థితిని త్యాగం చెయ్యరో, వారు సుస్థిరస్థాయి అనే తమలక్ష్యాన్ని కూడా అందుకోలేరు.

ఇదే ప్రస్తుతకాలపు ముస్లింల సమస్య. యుగాల తరబడి వారు చేస్తున్న ఆచరణ కారణంగా వారు మరలా తమ చరిత్ర యొక్క ప్రారంభపు స్థితికి వచ్చేశారు. అయితే ఇప్పుడు వారు తమ మధ్యన రెండవసారి తయారీ కోసం, ఏ కార్యాచరణ అయితే పూర్వం మక్కాలో చెప్పట్టారో, అదే కార్యాచరణను ఇప్పుడు మరలా చేపట్టాలి. కాని ఈ కాలపు ముస్లిం నాయకులు ఈ రహస్యాన్ని అర్థం చేసుకోలేకపోయారు. చరిత్ర యొక్క చివరిఘట్టంలో ఉన్నట్టు తమకుతామే భావించుకొని, మరీముఖ్యంగా కార్యాచరణ చర్యలను ప్రారంభిం చేశారు. ఇటువంటి నిష్ఫలచర్యలు ప్రవక్తవారికే కాక అతని అనుచరులకు కూడా లాభ దాయకమైనవికావు. అలాంటప్పుడు ఈనాటి ముస్లింలకు ఏవిధంగా అవి లాభదాయకమ వుతాయి? ఈకారణంచేతనే వారి కార్యాచరణ చర్యలు నిష్ఫలమైనవిగానూ మరియు సమర్థరహితమైనవిగానూ అయిపోయాయి. -(అర్-రిసాలాహ్,ఆగస్ట్1990)

# 2. ఇబ్నె తైమియా అభిప్రాయం

ఈ ప్రస్తుతకాలంలోని ముస్లింలు వివిధదేశాల్లో సాయుధఉద్యమాలు నడుపుతున్నారు. ఈ ఉద్యమాలన్నీ ప్రభుత్వేతరసంస్థలు (NGOs)గా నడుపబడుతున్నాయి. ఇలాంటి వ్యక్తులు అందరినీ ప్రభుత్వేతర నటులు (non-state actors)అని చెప్పటం జరుగుతుంది. వీరు తమ సాయుధఉద్యమాలను సమర్థించుకోవటానికి ఇబ్నెతైమియావారి ధార్మికతీర్పు **(ఫత్వా)**ను సాకుగా చూపిస్తారు. వీరివాదన ఏమిటంటే, ఇబ్నెతైమియా కాలంలో తాతారీయుల దౌర్జన్యపు వ్యవహారం(సమస్య)ముందుకు వచ్చినప్పుడు, తాతారీయులకు వ్యతిరేకంగా యుద్ధం చేయటానికి ఇబ్నెతైమియా తీర్పు(ఫత్వా)ను ఇచ్చారు. అందుకే మేము ఈనాటి దురాక్రమణదారులతో పోరాడుతున్నామని అంటారు. అయితే ఈ వాదన (reference)చాలాతప్పు. మరి సరైన విషయమేమిటంటే, ఇబ్నెతైమియా కాలం (1328)లో తాతారీయుల దాడుల సమస్య తలెత్తింది. తాతారీయులు బాగ్దాద్ చివరి ఖలీఫా అల్-ముస్తాసుంను 1258లో హత్యచేసేశారు. తరువాత ఆ సాయుధ తాతారీయులు ముస్లింల పట్టణాల్లో చొరబడి, పెద్దయెత్తున హత్యాకాండకు పాల్పడ్డారు. అప్పుడది ఇబ్నెతైమియావారి కాలం. ఆయనగారు ఈజిప్టు మరియు సిరియా దేశాల ముస్లింలతో, మీరు తాతారీయుల దురాక్రమణను ఎదుర్కోండని చెప్పారేతప్ప, ప్రభుత్వేతర ప్రజలను (స్థానికేతరులను) తాతారీయులతో పోరాడండని తీర్పు (ఫత్వా)ను ఇవ్వటం ఇబ్నెతైమియావారి విధానం కాదు. అప్పుడు సిరియా దేశంలో ముస్లిం పాలకుడు ఇబ్నుల్ నహాస్ మరియు ఈజిప్టు పాలకుడు సుల్తాన్ ముహమ్మద్ బిన్ ఖలావవన్ అధికారంలో ఉండేవారు. ఇబ్నెతైమియా ఈ ఇద్దరు పాలకులతో సమావేశమై, తాతారీయుల దురాక్రమణకు వ్యతిరేకంగా యుద్ధం చేయమని వారిని ప్రోత్సహించారు కూడా. అప్పుడే వారు ఈజిప్టు మరియు సిరియా దేశాల మసీదుల్లో ఉపన్యాసాలు చేసి, ముస్లిం సామాన్యప్రజలతో, "మీరు ఈ ఆత్మరక్షణా ఉద్యమంలో పాల్గొని, ఈ ముస్లిం పాలకులకు అండదండగా ఉండండి" అని కోరారు. (మరిన్ని వివరాలకు అల్-బదాయత్ వల్-నహాయత్ అల్-ఇబ్నె కసీర్, 14వ భాగం చూడండి).

వాస్తవమేమిటంటే, దురాక్రమణకు వ్యతిరేకంగా సాయుధ ఆత్మరక్షణా పోరాటం కేవలం ప్రభుత్వం చేపట్టవలసిన కార్యమేతప్ప సామాన్యపౌరుల పనికాదు (అర్-రహీలుల్ ఆమ్) ఇబ్నెతైమియా, తాతారీయుల దురాక్రమణనుండి ఆత్మరక్షణార్థం ఆనాటి పాలకునికి పిలుపునిచ్చారేతప్ప, ఈనాటి ముస్లింలు చేస్తున్న విధంగా సామాన్యప్రజలు వ్యక్తిగతంగా వచ్చి యుద్ధంచేయండని చెప్పలేదు. ఇస్లాంలో ప్రభుత్వేతర సంస్థలకు కేవలం శాంతి యుతపరిశ్రమ చేయటానికి మాత్రమే హక్కుఉంది తప్ప, సాయుధ పోరాటాలు చేసేహక్కు ఎంతమాత్రంకూడా లేదు. ఇస్లాం చెప్పేది కూడా ఇదే మరియు ఇబ్నెతైమియా వారి ఆలోచనా సరళి కూడా ఇదే. - (అర్-రిసాలాహ్, మార్చ్, 2011)

# 3. నేరస్తులు ఎవరు?

ఒకవ్యక్తి ఒక ఎద్దును కదిపాడు. అప్పుడు ఆ ఎద్దు అతనిని తన కొమ్ములతో కుమ్మేసింది. ఇటువంటి పరిస్థితుల్లో,'ఎద్దు ఆ వ్యక్తిని పొడిచేసింది' అని చెప్పటం సమంజసం కాదు. సమంజసమైనమాట ఏమిటంటే, ఎద్దు ఆవ్యక్తిని పొడిచింది మరియు ఆవ్యక్తి తనకుతాను స్వయంగా ఎద్దుచేత పొడిపించుకున్నాడని చెప్పటం. ప్రవక్త ముహమ్మద్ ఈవిధంగా చెప్పారని హుజైఫా ఉల్లేఖించినట్లు తిర్మిజీ, ఇబ్నెమాజా మరియు అల్-బహ్ఖి చెప్పారు: "ఏ ఒక్క దైవవిశ్వాసికూడా స్వయంగా తనకుతాను అవమానానికి గురిచేసుకోకూడదు" అని. అప్పుడు అక్కడున్న ప్రజలు, ఒకవ్యక్తి ఏవిధంగా తనకుతాను అవమానానికి గురి చేసుకోగలడు? అని ప్రశ్నించారు. దానికి ప్రవక్తవారు, "తాను భరించలేని ఆపదను కొనితెచ్చుకోవటమే తనకుతాను అవమానానికి గురిచేసుకోవటం" అంటే అర్థం అని చెప్పారు. -(మిష్కాతుల్ మసాబీహ్, 2వభాగం, 771వ పేజీ)

ఈ ప్రవచనం(హదీసు) కేవలం వ్యక్తులకే కాకుండా జాతులకుకూడా వర్తిస్తుంది. దీనిని బట్టి తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఒకవేళ ఎవరైనా ఒక వ్యక్తిగాని లేక ఒక జాతిగాని ఏదైనా ఒక పెద్దబలగంతో తలబడినప్పుడు లేక దానికి కోపం తెప్పించినప్పుడు, ఆ బలగం దానిని చిదగబాదుతుంది. అప్పుడా చిదగబాదించుకోవటం అనేది ఆ వ్యక్తి విషయంలోగాని లేక ఆ జాతి విషయంలోగాని **అణచివేతగా** కాకుండా **మూర్ఖత్వంగా** మాత్రమే పరిగణింపబడుతుంది.

సర్వసాధారణంగా జరుగుతున్న విషయం ఏమిటంటే, మనిషి స్వయంగా ఒక ఆపదలో చిక్కుకొని, దానికి మరొకరిని బాధ్యునిగా చేస్తాడు. కాని ఈవిధంగా చేయటం సరైన విషయం కాదు. ఏ ఆపదైతే మీ అవివేకం వలన మీ మీదకు వచ్చిపడుతుందో, దానికి ఇతరులను నిందించకూడదు. ఏ విచ్ఛిన్నానికి స్వయం కృతాపరాధం కారణమో, దానికి ఇతరులు కారణమని చెప్పటం, ఇటు షరియత్ కూడా ఖండిస్తుంది అలాగే మన బుద్ధి వివేకాలు కూడా ఖండిస్తాయి.

ప్రజలు ఇష్టపదేవిధంగానే ప్రకృతి సూత్రం ఈవిధంగా ఉంది:“ఓ ఎద్దూ రా! నన్ను కొట్టు అనేవిధంగా. ఈప్రపంచాన్ని సృష్టించినవాడు ఇక్కడ ఎద్దునుకూడా సృష్టించాడు, మనిషిని కూడా సృష్టించాడు. మనం సృష్టియొక్క ఈ విధానాన్ని మార్చలేము. అయితే మనవల్ల సాధ్యమయ్యే విషయమేమిటంటే, మనం ఒకపుష్పం మాదిరిగా ముల్లుతోకూడా కలిసి జీవితాన్నిగడిపే పనితనాన్ని నేర్చుకోవటమే. - (అర్-రిసాలాహ్, ఫిబ్రవరి, 2002)

# 4. వ్యక్తిగత రక్షణ - జాతీయ రక్షణ

తనపై దాడి జరిగినప్పుడు వ్యక్తిగతంగా రక్షించుకోవటమనేది సమంజసమైన హక్కుగా భావించబడుతుంది. అయితే దాడులనేవి రెండురకాలుగా ఉంటాయి. కాబట్టి వాటినుండి రక్షించుకునే విధానాలుకూడా రెండువిధాలుగానే ఉంటాయి. ఒకటి, వ్యక్తిగత రక్షణ(self defence), రెండు, జాతీయ రక్షణ(national defence). ఈ రెండువిధాలైన దాడుల స్వభావం ఒకదానికొకటి భిన్నంగాఉంటాయి. కాబట్టి ఈ రెండిటి నుండి రక్షించు కోవటానికి రెండు విధాలైన ఆజ్ఞలు కూడా ఉంటాయి.

ఎప్పుడైతే ఒకవ్యక్తిపై మరోవ్యక్తి దాడి చేయటంగాని లేక అతని వస్తులను అన్యాయంగా తీసుకోవటంగాని జరుగుతుందో, అప్పుడు ఆ వ్యక్తిచేసే ఆత్మరక్షణ, వ్యక్తిగతరక్షణ అవుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఆవ్యక్తి తనప్రత్యర్థిపై దాడిచేసే హక్కును కలిగి ఉన్నాడు. ఇదొక ధర్మబద్ధమైన యుద్ధమని చెప్పవచ్చు. ఇటువంటి యుద్ధం విషయంలో ప్రవక్తవారి ఒక ప్రవచనం ఈవిధంగా ఉంది: "ఎవడైతే ఆత్మరక్షణ చేసుకొంటూ హతమార్చబడతాడో, అతడు అమరుడు" - (బుఖారీ)

ఇక రెండవది ఏమిటంటే, ఒకదేశపు సైన్యం మరోదేశపు సరిహద్దుల్లోకి వెళ్ళిపోయి, ఆ దేశంపై దాడిచేయటం. ఇటువంటి సందర్భంలో తమదేశాన్ని రక్షించటానికి యుద్ధం చేయటం ఖచ్చితంగా అనుమతించదగ్గ విషయమే. ఇటువంటి దూకుడు వ్యవహారానికి వ్యతిరేకంగా యుద్ధం చేయటాన్ని జాతీయరక్షణ అంటారు.

ఈ జాతీయరక్షణ అనేది పూర్తిగా అప్పుడు అమల్లోఉన్న ప్రభుత్వం యొక్క బాధ్యత. ఇది కేవలం ఒకరాజ్యం తరపున మాత్రమే పోరాడటం జరుగుతుంది. ప్రభుత్వేతర శక్తులు స్వయంగా కొన్ని సంస్థలను నెలకొల్పి, దాడిచేసిన వారికి వ్యతిరేకంగా యుద్ధాన్ని రాజేసే హక్కును కలిగిలేరు. ఒకవేళ అప్పటి ప్రభుత్వం ప్రజలను ఈ ఆత్మరక్షణా యుద్ధంలో పాల్గోమని పిలుపునిస్తేమాత్రం తప్పకుండా ప్రజలు పాల్గొనాలి. లేదంటే, కేవలం అమల్లో ఉన్న ప్రభుత్వం మాత్రమే ఈ ప్రజారక్షణా సేవలను నిర్వహించాలి. ఇస్లామియా ఫిఖా

(ద్వైవాదేశాల సారాంశం)లో ఇదే విషయాన్ని ఈవిధమైన పదప్రయోగం చేయటం జరిగింది: ***"అర్-రహీలిల్ ఈమాన్"*** అని.

ఈ రెండిటికి మధ్యనఉన్న తేడాను గ్రహించకపోవటం వలన, ప్రభుత్వేతర సంస్థలు లేక ప్రభుత్వేతర పౌరులు రక్షణపేరుతో యుద్ధాన్ని ప్రారంభించి, ఈవిధంగా చేయటం ధర్మబద్ధమే అని భావిస్తారు. కాని వాస్తవానికి ఇదొక అధర్మయుద్ధం అవుతుంది. ఇటువంటి యుద్ధాల్లో అనేక త్యాగాలు చేసినప్పటికీ, యుద్ధ వీరులకు మాత్రం దేవునివద్ద ఏవిధమైన మంచి ప్రతిఫలం లభించదు. -(అర్-రిసాలాహ్, ఫిబ్రవరి, 2008)

# 5. పతనావస్థ కాలంలోని ప్రార్థనాలయాలు

గురువైన మెస్సీయ, రెండువేల సంవత్సరాలక్రితం పాలస్తీనాలో జన్మించారు. ఆ కాలంలో అక్కడ యూదులు అధికసంఖ్యలో ఉండేవారు. యూదులు తమ పతనావస్థపు చివరి ఘట్టానికి చేరుకున్నకాలమది. గురువైన మెస్సీయ, యూద పండితులను తీవ్రంగా విమర్శించేవారు. ఆ విమర్శల్లో ఒక విమర్శ ఏమిటంటే, ***"నా ఈ మందిరము ఆరాధనా మందిరమనడును. కాని మీరు దీనిని దొంగల గుహగా మార్చివేసిరి"*** –మత్తయి21:13

ఈ వ్యవహారం సాధారణంగా యూదుల వ్యవహారం కాదు. ఈ వ్యవహారం పతనావస్థకు చేరుకున్న ఒక జాతికి సంబంధించిన వ్యవహారం. ప్రతిజాతి కూడా తన చివరి ఘడియల్లో ఇటువంటి పతనావస్థ స్థితికే చేరుకుంటుంది. ఇటువంటి జాతికి సంబంధించిన ప్రార్థనాలయాల్లో జనాలైతే గుంపులుగుంపులుగానే ఉంటారు. కాని దాని వాస్తవికత దృష్ట్యా, యూదుల పతనావస్థ సమయంలో వారి ప్రార్థనాలయాలు ఏవిధంగా ఉండేవో అదేవిధంగా ఉంటాయి.

ఇస్లాం ప్రవక్తముహమ్మద్(స)వారు మసీదుల(ప్రార్థనాలయాల) విషయంలో ఈవిధంగా చెప్పారు: ***"మసీదులు (ప్రార్థనాలయాలు) ధర్మనిష్టాపరుల గృహాలు"*** - (తిబ్రాని7149). ఒకజాతి మహోన్నతస్థితికి చేరుకునే సమయంలో ప్రార్థనాలయాలస్థితి ఈవిధంగా ఉంటుంది(అంటే, ఆ మసీదుల్లో ధర్మనిష్టాపరులు ఉంటారని అర్థం). దీనికి భిన్నంగా, ఎప్పుడైతే తరువాతి తరాలవారిలో మార్గభ్రష్టత్వం ఏర్పడి, ఆ అనుచర సంఘం తన పతనావస్థకు చేరుకుంటుందో, అప్పుడు ఆజాతి మసీదులు(ప్రార్ధనాలయాలు) అవినీతి పరుల గృహాలుగా మారిపోతాయి. అంటే, ధర్మనిష్టను బోధించే పాఠశాలలుగా కాకుండా కల్లోలాలను సృష్టించే శిక్షణాలయాలుగా మారిపోతాయి (అంటే, తమ జాతీయ మతానికి మరియు తమ జాతీయ రాజకీయాలకు శిక్షణాలయాలుగా మారిపోతాయని అర్థం). ఎప్పుడైతే ధర్మం(మతం)దైవధర్మస్థితిని కోల్పోయి, జాతిగత ధర్మం(మతం)గా రూపాంతరం చెందుతుందో, అప్పుడు ఈ ప్రార్ధనాలయాల పరిస్థితి ఈపై విధంగా మారిపోతుంది.

అటువంటప్పుడే దుర్మార్గులైన జాతినాయకులు మసీదులను తమకేంద్రాలుగా చేసుకొని, ఆ మసీదుల్లోనే తమఅవినీతి కార్యకలాపాలు చేపడతారు. ఇటువంటి దృశ్యాన్నే మెస్సీయ ప్రస్తావించిన పైమాటల్లో మనం చూడగలం. - (అర్-రిసాలాహ్, మార్చ్,2013)

# 6. యూదత్వపు అనుసరణ

జియోనిజం(Zionism)అనేది, ఆధునిక యూదుల అతిపెద్ద ఉద్యమం. 1897లో ఈ ఉద్యమం ప్రారంభమైంది. పాలస్తీనాలో మరలా యూదరాజ్యం స్థాపించటమే దీని ప్రధాన లక్ష్యం.

Zionism: Plolitical and cultural movement seeking

to re-establish Jewish national state in Palestine.

జియోనిజాన్ని మరోమాటలో చెప్పాలంటే, భూ ఆధారిత రాజకీయం(land based politics)అని చెప్పవచ్చు. ఆధునిక యూదులు తమ యావత్ బలాన్ని, యావత్ ధనాన్ని, యావత్ వనరులను కేవలం ఈ రాజకీయంకోసం మాత్రమే వినియోగిస్తున్నారు. ఈ లక్ష్యసాధనకోసం వారు అన్నిరకాల త్యాగాలు చేయటానికి కూడా సిద్ధంగా ఉన్నారు.

ప్రవక్తవారి ఒక హదీసు ప్రకారం, ఈనాటి ముస్లింలు ఈవిధమైన యూదుల ఆదర్శాన్నే అమలుచేస్తున్నారు. వీరి సమస్త కార్యాలుకూడా-ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో-ఇటువంటి భూఆధారిత రాజకీయం(land-based politics)కు నమూనాగా ఉన్నాయి. అన్నిప్రాంతాల్లోని ముస్లింలుకూడా, ప్రపంచంలోని ఏదోఒక భూభాగాన్ని స్వాధీనం చేసుకొని, అక్కడ తమరాజ్యం స్థాపించాలనే ఉద్దేశ్యంతోనే అనేక ఉద్యమాలను నడిపారు. పాకిస్తాన్, పాలస్తీనా, కాశ్మీర్, బోస్నియా, చేచన్యా, అరాకాన్, ఫిలిప్పీన్, సింక్యాంగ్ మొదలైనవి. యావత్ ప్రపంచ ముస్లింలు కూడా ఇటువంటి భూ ఆధారిత రాజాకీయాల్లో ప్రత్యక్షంగా పాల్గొనటమో లేక ఇలా ఆలోచించటమో లేక తమ ప్రసంగాలలోగాని తమ ప్రచురణల్లోగాని ఈవిషయాలపైనే చర్చించటంగాని చేస్తారు.

ఈవిధంగా చేయటం నిస్సందేహంగా యూద విధానపు అనుసరణ మాత్రమే అవుతుంది. ఇటువంటి జాతిగత మరియు రాజకీయ జగడాలు, బహుశా అవి ఇస్లాం పేరుతో చేయబడుతున్నప్పటికీ, వాస్తావానికి అది ఇస్లాం మాత్రం కాదు. ఇటువంటివన్నీ కూడా

ఇస్లాం పేరుతో నడుపబడే ఇస్లామేతర రాజకీయాలు మాత్రమే. ధర్మం పేరుతో అధర్మ కార్యాలు. ముస్లింలపైఉన్న బాధ్యత ఏమిటంటే, వారు ఇటువంటి జాతిగత మరియు రాజకీయ చేష్టలను సంపూర్ణంగా రద్దు చేయాలి. వారు తమ వర్గంకోసం ఒక సరికొత్త ప్రణాళికను రూపొందించాలి. ఇటువంటి జాతిగత రాజకీయాలకు ఇప్పటివరకు ఏవిధమైన అనుకూల ప్రతిఫలం లభించలేదు సరికదా భవిష్యత్తులో కూడా లభించబోదు.

-(అర్-రిసాలహ్, జూన్, 2010)

# 7. ధర్మ అవగాహన

24 డిశంబర్ 1997లో, 10 మంది పాలస్తీనా అరబ్బుల బృందం న్యూడిల్లీలోఉన్న మా కార్యాలయానికి వచ్చారు. వారి నాయకుడు షేఖ్ కమాల్ అల్-ఖతీబ్. ఈయన పాలస్తీనా ఇస్లామిక్ మోమెంట్కి ఉపాధ్యక్షుడు. మిగిలిన వారు డిల్లీలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న యువకులు. మన దేశంలోని వివిధ ప్రాతాల్లో విద్యను అభ్యసిస్తున్న పాలస్తీనా విద్యార్థుల వార్షిక సమావేశం ఇదే సంవత్సరం డిశంబర్ నెలలో బెంగళూర్ నగరంలో జరిగింది. ఆ సమావేశంలో పాల్గొనటానికి వారు వెళుతున్నారు. వారిలో, ఉస్తాద్ జాహద్ ముహమ్మద్ అనే పేరుగల ఒకవ్యక్తి, రీసర్చ్ కోసం డిల్లీలో ఉంటున్నారు.

హింస ద్వారా పాలస్తీనా సమస్యను పరిష్కరించటానికి కృషిచేస్తున్న తీవ్రవాద సంస్థతో ఈ యువకులందరు తమ సంబంధాలను కలిగిఉండేవారు. మాటల సందర్భంగా వారు, "మాకు ఏదైనా ఉపదేశం చేయండి" అని నాతో అన్నారు. అప్పుడు నేను వారితో, కేవలం పాలస్తీనా మాత్రమే కాదు, కాశ్మీర్, అల్-గేరియ మరియు ఇటువంటి అనేక ఇతర ప్రాంతాల వారికి కూడా నా ఉపదేశం ఏమిటంటే, "మీరందరు హింసాయుత విధానాన్ని సంపూర్ణంగా విడిచిపెట్టేయండి. కేవలం శాంతియుత పరిధిలో ఉంటూ, తమతమ ఉద్యమాలను కొనసాగించండి. ఎట్టిపరిస్థితుల్లో మరే కారణంగాకూడా మీరు హింసాత్మక విధానాన్ని చేపట్టకండి" అనేది.

ఇంకా నేను, "ఈ సలహా ప్రవక్త ముహమ్మద్ వారి సాంప్రదాయం వెలుగులోనే ఇచ్చాను" అని వారితో చెప్పాను. సహీహ్ బుఖారి 3367లో ఆయిషావారి ఉల్లేఖనం ఈవిధంగా ఉంది:"ఎప్పుడైతే ప్రవక్త ముహమ్మద్ వారికి, ఏదైనా రెండువిషయాల్లో ఒకదానిని ఎంపిక చేసుకోవలసివస్తుందో, అప్పుడు ఆ రెండిటిలో సులువైన దానిని ఎన్నుకునే వారు".

ఇంకా నేను వారితో ఏమన్నానంటే, "మీరు మరియు మీవంటి ఇతర యువకులు, దేశస్వాతంత్రం కోసం లేక ఇస్లామి జిహాద్ పేరుతో ఏ ఉద్యమాన్నైతే నడుపుతున్నారో, దానిలో ప్రణాళిక (as methodology) (modus operandi) (కార్యనిర్వాహణా

పద్ధతి)విధానం కోసం రెండుమార్గాల్లో ఒకమార్గాన్ని ఎంపిక చేసుకోవలసి ఉంటుంది. అందులో ఒకటి హింసాయుత విధానం, రెండు శాంతియుత విధానం. మీరు మీ ఉద్యమం కోసం ఎల్లప్పుడూ హింసాయుత విధానాన్నే ఇప్పటివరకు అవలంబించారు. పైన ప్రస్తావించిన ప్రవక్తవారి సాంప్రదాయానికి మీ ఈ విధానం పూర్తివ్యతిరేకమైన విధానం. సమంజసమైన విధానం ఏమిటంటే, మీరు ఈవిషయంలో సులభతరమైన విధానమార్గాన్ని ఎన్నుకోండి. అంటే హింసాయుత విధానాలను విడిచిపెట్టి, శాంతియుత పోరాట సిద్ధాంతాలపై మీ ఉద్యమాలను కొనసాగించండి" అనేది(అంటే, సాయుధ పోరాటానికి బదులు సైద్ధాంతికపోరాటం అని అర్థం).

అప్పుడు ఒక పాలస్తీనా యువకుడు, 'సహీహ్ బుఖారిలోని ప్రవక్త ప్రవచనం చివరిలో, "ఎప్పటి వరకైతే అది పాపంకాదో" అని కూడా చెప్పబడింది కదా!' అని అన్నాడు. ఇంకా ఆ యువకుడు, 'ఇప్పుడు పాలస్తీనా మరియు ఇటువంటి అనేక ఇతరప్రాంతాల్లోని పాలకులు ప్రజలను చంపుతున్నారు ఇంకా వారి ఆస్తిపాస్తులనుకూడా ధ్వంసం చేస్తున్నారు. ఇదే ఒకపెద్దపాపము. ఇంతపెద్ద పాపం జరుగుతుండగా, ఏవిధంగా మేము "సులభతరమైన విధానాన్ని"అవలంబించగలం? హదీసులో చెప్పబడిన పదాల ప్రకారం, ఇంత పెద్దపాపం జరుగుతుండగా, మేము సులువైన శాంతియుత విధానాన్ని విడిచిపెట్టి, కష్టతరమైన హింసాయుత విధానాన్ని మాత్రమే చేపట్టాలి కదా!' అని అన్నాడు.

అప్పుడు నేను, ***"ఎప్పటి వరకైతే పాపంకాదో"*** యొక్క అర్థం ఇదికాదు. ఆ మొత్తం ప్రవచనం(హదీసు) ఈవిధంగా ఉంది: "ఎప్పటివరకైతే వారివిషయంలో పాపంఉండదో, ఒకవేళ పాపంఉంటే, అప్పుడు ప్రవక్తవారు దానినుండి అందరికన్నా చాలాదూరంగా ఉండేవారు" అనేది ఈ ప్రవచనం(హదీసు) అర్థం. ఇక్కడ, "నాది" అంటే, అవతలివర్గం యొక్క ప్రవర్తన అనికాదు. స్వయంగా ప్రవక్త ముహమ్మద్ వారి విధానం అనిఅర్థం. దీని సంబంధం, అవతలివారి చర్యతో లేదుగాని, ప్రవక్తవారి చర్యతోనే సంబంధం ఉంది. దీని అర్థం ఏమిటంటే, ఏ పరిస్థితినైనా ఎదుర్కోవటానికి ఎప్పుడైతే ప్రవక్తవారికి రెండిటిలో ఒక విధానాన్ని ఎంపిక చేసుకునే సందర్భం ఏర్పడుతుందో అప్పుడు ప్రవక్తవారు, సులువైన

విధానం(శాంతియుత విధానం)ద్వారా ప్రతిపక్షాన్ని ఎదుర్కోవటానికి ఎల్లప్పుడూ కృషి చేసేవారు. అయితే అనుసరించవలసిన విధానంమాత్రం పాపమై ఉండకూడదు.

ఈ వ్యవహారాన్ని అర్థంచేసుకోవటానికి ఒక ఉదాహరణను తీసుకోండి. ఒక వ్యక్తికి దాహం వేస్తుంది. తన దాహంతీర్చుకోవటానికి అతనివద్ద రెండు మార్గాలు ఉన్నాయి. అందులో ఒకవైపు, అతనివద్ద ఒక మధ్యంసీసా ఉంచబడింది. రెండవవైపు ఒక జల ప్రవాహం ఉంది, అది చాలాదూరంలో ఒక పర్వతంపై ఉంది. ఈ ఉదాహరణలో మధ్యం త్రాగి, తన దాహం తీర్చుకోవటం అత్యంత సులువు. అలాగే, నడచివెళ్లి ఆ నీటివరకు చేరటం అత్యంత కష్టం. కాని ఇక్కడ షరియత్(దైవచట్టం)ఆదేశం ప్రకారం, ఎంత సులువు అయినప్పటికీ మధ్యాన్ని మాత్రం త్రాగకూడదు. దూరమైనాసరే, ఆ ప్రవాహం వరకు వెళ్ళి, అక్కడ తన దాహం తీర్చుకోవాలి.

ఇబ్నెహజర్ అల్-అస్ ఖిలాని, ఈ(ప్రవచనం)హదీసులో చెప్పబడిన భాగాన్ని వ్యాఖ్యానిస్తూ ఈవిధంగా రాస్తున్నారు:"ఎప్పటివరకైతే సులువైన విధానం, పర్యవసానంగా పాపానికి వడిగట్టదో, మరది ఎప్పుడైతే పర్యవసానంగా పాపానికి దారి తీస్తుందో, అప్పుడు ప్రవక్తవారు సులభతరమైన విధానాన్ని వదలుకొని, కఠినతరమైన విధానాన్నే ఎన్నుకునేవారు" –(ఫతహల్ బారి, 4/445)

ప్రవక్త జీవితచరిత్రను గనుక మనం అధ్యయనం చేసినట్లైతే, ఆయనగారు తన యావత్ ప్రవక్తాపదవి జీవితంలో ఎప్పుడైతే సులువైన మరియు కష్టతరమైన రెండు విధానాలు ఎదురైనాయో, అప్పుడు సులువైన విధానాన్నే ఎల్లప్పుడూ ఎంపిక చేసుకునేవారు.

ఉదాహరణకు మక్కాలోని కాబాగృహంలో 360 విగ్రహాలు ఉండేవి. ఈ సందర్భంగా ప్రవక్తముందు రెండుమార్గాలు ఉన్నాయి. అందులో ఒకటి, కాబాగృహంలో ప్రవేశించి అక్కడున్న విగ్రహాలను ధ్వంసం చేసివేయటం. ఇక రెండవది, శాంతియుత పద్ధతిలో, "ఓ ప్రజలారా! విగ్రహారాధనను విడిచిపెట్టండి, కేవలం ఏకేశ్వరోపాసన మాత్రమే చేయండి" అని ప్రచారం చేయటం. ఈ రెండిటిలో మొదటికార్యం అత్యంత కష్టతరం అయితే,

రెండవదైన ఏకేశ్వరోపాసన వైపునకు పిలవటం అత్యంత సులభతరకార్యం. కాబట్టే, ప్రవక్తవారు కష్టతరమైన విధానాన్ని విడిచిపెట్టి, సులభతరమైన విధానాన్ని చేపట్టారు.

ఇదేవిధంగా హిజ్రత్(మక్కా నుండి మదీనాకు వలసవెళ్ళే)సందర్భంలో కూడా ప్రవక్త వారికి రెండిటిలో ఒకదానిని ఎంపికచేసే పరిస్థితి ఏర్పడింది. మక్కాప్రజల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా యుద్ధం చేయటం ఒకటైతే, తనశిష్యులను తీసుకొని, నిశ్శబ్దంగా మక్కా నుండి మదీనాకు వలసపోవటం రెండవది. ఇక్కడకూడా ప్రవక్తవారు కష్టతరమైన పద్ధతిని వదలి, సులభతరమైన పద్ధతినే పాటించారు.

కందకం యుద్ధసందర్భంలో, బహుదైవారాధక జాతులవారు సుమారు పన్నెండువేల మంది సాయుధులై మదీనా వైపునకు దూసుకు వస్తున్నారని ప్రవక్తవారికి తెలిసింది. అప్పుడు ప్రవక్తవారు తనశిష్యులతో ఈవిషయాన్ని సంప్రదించారు. అప్పుడు యువకులైన ముస్లిం సహచరులు వారితో తలబడటానికి సిద్ధమైతే, దీనికి బదులుగా, సల్మాన్ ఫార్సీ గారు తమ దేశమైన ఈరాన్లో ఇటువంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు తమకు మరియు శత్రువులకు మధ్యన ఒక కందకాన్నిత్రవ్వి, సాయుధపోరాటాన్ని నివారించటం జరుగు తుందని చెప్పారు. అప్పుడు ప్రవక్తవారు సల్మాన్ ఫార్సీవారి సలహాను స్వీకరించి, సులువైన విధానాన్ని చేపట్టారు.

అచ్చం ఇటువంటి సందర్భమే హుదైబియా ఒప్పందంలో రెండుమార్గాలు ప్రవక్త ముందు ఉన్నాయి. అందులో ఒకటి, తన పదిహేనువందల మంది శిష్యులను తీసుకొని, ఖురైష్ వారితో సాయుధపోరాటానికి దిగటం లేక, వారితో సయోధ్య చేసుకొని యుద్ధనివారణ గావించి, శాంతియుత పద్ధతిలో తనబలాన్ని ఉపయోగించి సందేశకార్యాన్ని ముందుకు తీసుకువెళ్లటం. ఇక్కడకూడా ప్రవక్తవారు కష్టతరమైన పద్ధతిని కాకుండా, దానికి బదులుగా సులభతరమైన పద్ధతినే అవలంభించారు.

వీటన్నిటినిబట్టి, ఖురాన్ హదీసులను అర్థం చేసుకోవటానికి కేవలం అరబీభాష ఒక్కటే తెలిసుంటే సరిపోదు. ప్రవక్తవారి చుట్టూఉన్నవారందరూ అరబ్బు జాతీయ్యులే మరియు

వారందరి మాతృభాషకూడా అరబీయే. అంతేకాకుండా వారందరు అత్యంత విధ్యా వంతులు కూడా. కాని ఈపై(ప్రవచనాన్ని)హదీసును వారు అర్థం చేసుకోలేక పోయారు. వాస్తవం ఏమిటంటే, అరబీభాష తెలిసుండటంతోపాటు మనిషిలో గాంభీరత కూడా అవసరమే. దీనినే ఖురాన్ గ్రంథం(2:282)లో తఖ్వా(నిష్ట/దైవభక్తి)అని పేర్కొనటం జరిగింది. ఒకవేళ ఈ గాంభీరతే గనుక లేకపోతే, ఖురాన్ హదీసులను అర్థం చేసుకోవటానికి కేవలం అరబీ భాషను తెలుసుకోవటం ఒక్కటే సరిపోదు.

ఖురాన్ గ్రంథం ప్రకారం తఖ్వా(నిష్ట/దైవభక్తి)అనేది నిజమైనజ్ఞానానికి మార్గం. “అల్లాహ్ ఆగ్రహంనుండి రక్షించుకోండి. ఆయన మీకు సరియైన పద్దతిని బోధిస్తున్నాడు” -(2:282). మనిషిలో ఒకవేళ ఈ తఖ్వా(నిష్ట)అనే సుగుణత్వమే గనుక లేకపోతే, ఎంతటి బాహ్య జ్ఞానభాండాగారమైనాసరే, ఈ తఖ్వా(నిష్ట/దైవభక్తి)కు సాటి కాజాలదు. ఒక పండితునికి ఈ నిష్టఅనేది దేవుని తరపున ఒకకళ్లెము. ఈ కళ్లెము అతనిని అటూ ఇటూ మార్గం తప్పిపోకుండా కాపాడుతుంది.

వాస్తవం ఏమిటంటే, ఖురాన్ మరియు హదీసుల సారాంశాన్ని నిర్ణయించటానికి రెండు పద్దతులు ఉన్నాయి. అందులో ఒకటి, కొందరు వ్యక్తుల కోరికల మరియు వారి పక్షపాత ధోరణుల ప్రాతిపదికపై నిర్ణయించేది. ఎవరైతే ఇటువంటి పక్షపాత ధోరణిలో మునిగి ఉంటారో, వారు కేవలం ఒక ఖురాన్ వాక్యాన్నిగాని లేక ఒక హదీసును గాని ప్రస్తావిస్తారు. కాని వారు ఖురాన్ వాక్యాన్ని లేక హదీసును స్వయంగా చదువుతూ ఉంటారే తప్పా, దైవం మరియు అతని ప్రవక్త మాటను మాత్రం చదవరు. ఇటువంటివారు తమ భావోద్వేగాల్లో మరియు తమఆలోచనల్లో ఎంతతీవ్రంగా మునిగిపోయి ఉంటారంటే ఒక ఖురాన్ వాక్యాన్నిగాని లేక ఒక హదీసునుగాని స్వతంత్రంగా(సొంతబుద్ధితో) ఆలోచించటం వారికొరకు అసాధ్యమైపోతుంది.

ఇక రెండవ పద్దతి ఏమిటంటే, ఒక మనిషి తన మస్తిష్కాన్ని పూర్తిగా ఖాళీచేసుకొని ఖురాన్ మరియు హదీసును చదవటం. అతడు తన నిష్పక్షపాత హృదయంతో, అసలు ఈ ఖురాన్ వాక్యం లేక హదీసు యొక్క పదాలతో ఏ అర్థం వస్తుందో తెలుసుకునే కృషి స్వయంగా

చేయాలి. ఇటువంటివారే, వీటి అసలుసారాశాన్ని చేరుకొనే విషయంలో విజయాన్ని సాధిస్తారు.

ఈ విషయంలో తఖ్వా(దైవభీతి)యొక్క పాత్ర ఏమిటంటే, అది మనిషిలో జాగ్రత్తపడే నైజాన్ని జనింపజేస్తుంది. దేవుని ముందు సమాధానం చెప్పుకోవాలనే భావన అతనిలో ఉన్నకారణంగా, ఖురాన్ వాక్యానికి లేక హదీసుకు ఏ అర్థమైతేఉందో, అదే అర్థాన్ని తీసుకుంటాడుతప్ప, తన మదిలోఉండి, వాక్యం యొక్క పదాల్లో ఏమాత్రం చోటులేని దానిని అతడు ఏవిధంగానూ తీసుకోలేడు. -(అర్-రిసాలాహ్,24 డిసంబర్, 1997)

# 8. శాపగ్రస్తులు యూదులా?...

ఖురాన్లో యూదుల గురించి చెప్పబడిన విషయం ఏమిటంటే, దేవుడు వారిని శపించాడు కాబట్టి వారు దేవుని ఆగ్రహానికి గురైపోయారనేది. ఇక రెండవవైపు సహీహ్ అల్-బుఖారి కితాబుల్ జనాఅజ్ లో, ఒక విషయం చెప్పబడింది. అదేమిటంటే, ఒకరోజున ప్రవక్త ముహమ్మద్ వారు ఒక అరుగుపై కూర్చొని ఉండగా మదీనా వీధిలో ఒక సవపేటిక వెళుతున్నప్పుడు ఆయనగారు ఆ సవపేటికను చూసిన వెంటనే దాని గౌరవార్థం లేచి నిలబడ్డారు. అప్పుడు ఒకవ్యక్తి "ఓ దైవప్రవక్తా! అది ఒక యూదుని శవం కదా!" అని ప్రశ్నించాడు. దానికి ప్రవక్తవారు "ఏ అతడు మనిషి కాడా?"Was he not a human being? అని సమాధానం ఇచ్చారు.

ఇక్కడ తలెత్తుతున్న ఒకప్రశ్న ఏమిటంటే, ఖురాన్లో చెప్పబడినదాని ప్రకారమైతే యూదుడొక శాపగ్రస్తుడు. అదే ఇస్లాంప్రవక్త ముహమ్మద్ ప్రవర్తన ప్రకారమైతే అదే యూదుడు ఒక గౌరవనీయుడు. అయితే ఈరెండు పరస్పర విరుద్ధప్రకటనల్లో ఏది వర్తిస్తుందనేది. మనం ఇక్కడ ఒకసారి ఆలోచించినట్లైతే ఖురాన్లో ఏదైతే చెప్పబడిందో దానిసంబంధం దైవానికి సంబంధించింది. అంటే, దేవునివద్ద యూదునికున్న స్థానాన్ని ప్రకటిస్తుంటే, ప్రవక్తవ ఆచరణ మాత్రం యూదుని యొక్క మానవ స్థానాన్ని ప్రకటిస్తుంది. కాబట్టి ఈ ప్రస్తుత ప్రపంచంలో యూదులు మానవహోదా కలిగివున్నారు.

యూదుడైనా యూదుడు కానివాడైనా అతని వ్యవహారం సరాసరి దేవునితో ముడిపడివున్న విషయం. అతని వ్యవహారం కేవలం ఆ పరలోకంలోనే బహిర్గతమౌతుంది. కాబట్టి మనం యూదులతో కూడా అదేవిధంగా వ్యవహరించాలి, ఏవిధంగానైతే ఇతర మానవులతో మానవత్వం మరియు సత్బుద్ధితో వ్యవహరించే బాధ్యత మనపై ఉందో. సత్ప్రవర్తన విషయంలో యూదులు-యూదేతరులు అనే బేధం చూపించే హక్కు మనకు లేదు.

ఈ సందర్భంగా కొన్ని సంఘటనలద్వారా తెలుస్తున్న రెండవవిషయం ఏమిటంటే, దేవుని ఏ శాపమైతే విరుచుకుపడిందో అది యావత్ యూదజాతీయుల కోసం ఎంతమాత్రం

కాదు. కేవలం దేవునిదృష్టిలో అతని ఆగ్రహానికి గురయ్యే చేష్టలు చేసిన యూదులకు మాత్రమే అది పరిమితం.

దీనికి సంబంధించిన ఒకనిదర్శనం ఏమిటంటే, యూద జాతీయ్యులు చాలామంది ఇస్లాం ధర్మాన్ని స్వీకరించే భాగ్యాన్ని నోచుకున్నారు, ప్రవక్తవారి కాలంలోనూ మరియు ఆ తరువాతి కాలంలోనూ. యూదపురుషులు మరియు యూదస్త్రీలు ఇస్లాం ధర్మాన్ని స్వీకరించే విధానం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

పాశ్చాత్తాపంచెంది, సత్యధర్మాన్ని స్వీకరించే ప్రజలు ఎప్పుడైతే యూదవంశాల నుండి వస్తున్నారో, అటువంటప్పుడు మనం వారిని ఏహ్యాభావంతోచూస్తూ వారిని శాశ్వత ప్రాతిపదికపై దూరంగా ఉంచటమనేది సంస్కర్తలుగా ఏమాత్రం మనకు శోభించదు.

ఖురాన్లోని అల్-ఫాతిహాసూరా(1వఅధ్యాయం)లో ***"నీఆగ్రహానికి గురికానివారి మార్గం "*** అనేపదం వస్తుంది. సాధారణంగా ఈ పదం యూదులను ఉద్దేశించి చెప్పబడిన పదమని అనేకమంది వ్యాఖ్యానకర్తలు చెబుతారు. కాని అది వాస్తవంకాదు. ఎందుకంటే, ఈ పదంలో ఒకగుణాన్ని ప్రస్తావించటం జరిగిందేతప్పా ప్రత్యేకంగా ఒకవర్గాన్ని మాత్రం కాదు.

వాస్తవం ఏమిటంటే, ఏవ్యక్తైనాసరే తన వ్యక్తిగత ఆచరణ ప్రకారం మాత్రమే దైవశాపానికి గురౌతాడు. అతడు యూదుడైనా యూదుడు కానివాడైనాసరే. చివరికి ముస్లిముల్లో కూడా తమచేష్టల కారణంగా దైవశాపానికి బలైనవాళ్లు ఉంటారు. కాబట్టి ఒకజాతికి చెందిన అన్ని తరాలవారిని ఉద్దేశించి ఇటువంటి (***శాపగ్రస్తులు***)అనే పదాన్ని ఉపయోగించ కూడదు. -(అర్-రిసాలాహ్ ఏప్రిల్ 2007)

# 9. ఉమ్మా ప్రస్తుత స్థితి – యూదుల గత స్థితి

యూదుల్లోని ఒక ప్రత్యేకవర్గాన్ని(యావత్ యూదతారాన్ని కాదు) ఉద్దేశించి ఖురాన్లో రెండుచోట్ల వారిప్రస్తావన చేయటం జరిగింది. దేవుడు వారి నిరంతర తలబిరుసుతనం మరియు కృతఘ్నుతాభావం కారణంగా వారిని శపించాడు. వారిని నీచమైన కోతులుగా చేసేశాడు. అలాగే వీరిని ఏకకాలంలో కోతులుగానూ మరియు పందులుగానూ చేసేసినట్లు ఖురాన్లోని 2:65, 7:166, 5:60వ వాక్యాల్లో మరింత వివరంగా చెప్పటం జరిగింది. అయితే వీరిని కోతులుగానూ పందులుగానూ చేసివేయటమంటే ఏమిటనే విషయంలో ముందు నుండికూడా వివిధవ్యాఖ్యానకర్తల్లో బేధాభిప్రాయముంది. భౌతికం (physical Transformation)గానే వారు కోతులుగా మరియు పందులుగా మారిపోయారని కొందరు భావిస్తే, ఆలోచన మరియు ప్రవర్తనా(moral metamor - phosis)పరంగా ఆవిధంగా మారిపోయారని మరికొందరు భావిస్తున్నారు.

ప్రముఖ ***తాబీ***(ప్రవక్త శిష్యులను చూసిన వ్యక్తి) ముజాహిద్ చెప్పిన విషయం ఏమిటంటే, వాస్తవానికి వారిహృదయాలు మూసివేయబడ్డాయితప్పా నిజంగానే(శారీరకంగానే) వారు కోతులుగా, పందులుగా మారిపోలేదు అనేది. ఇది ఎటువంటిదంటే, ఖురాన్ 62:5లో "తౌరాత్ గ్రంథ బాధ్యతాభారం మోపబడినప్పటికీ దానిని మోయనివారు పుస్తకాల బరువును మోసే గాడిదను పోలివున్నారు" అనే ఉదాహరణ వంటిది.

- (తఫ్సీర్ అల్ -మనార్, 343 / 1)

ఇస్లాం స్వీకరించిన జర్మనీకిచెందిన ముహమ్మద్ అసద్, ***తాబీ*** ముజాహిద్(ఖురాన్ వ్యాఖ్యానకర్త) చెప్పిన మాటనే దృష్టిలోఉంచుకొని, పైనచెప్పిన ఖురాన్ 2,7వ అధ్యాయాల్లోని వాక్యాల అనువాదాన్ని Be as apes despicable (నీచమైన కోతులుగా) అని చేయటం జరిగింది. ఇదే కాకుండా ***తాబీ*** ముజాహిద్ మాటను నకలు చేస్తూ ఆంగ్లంలో ఈవిధంగా చెప్పటంజరిగింది. "Only their hearts were transformed, that is, they were not really transformed into apes:

this is but a metaphor (mathal) coined by God with regard to them, similar to the metaphor of “the ass carrying books”. - (The message of the Quran, translated and emplained by Muhammad Asadm Dar al - Abdakysm Gibraltger. p.228)

కాబట్టి మనం ఈ అలంకారిక పదప్రయోగాన్నే వాస్తవమైనదిగా (భౌతికంగా) ఒకవేళ తీసుకున్నా, వీటిలో రెండువిషయాల్లో యావత్ వ్యాఖ్యానకర్తలు ఏకాభిప్రాయం కలిగి వున్నారు. అందులో ఒకటి, ఆధారిత ప్రవచనం ప్రకారం యూదులు, ఇటు కోతుల మరియు పందుల సంతానమూ కాదు, అలాగే ఈ కోతులూ పందులూ కూడా అటు యూదుల సంతానమూ కాదు. యూదులు మరియు ఈ జంతువులూ ఆది నుండికూడా దేవుని సృష్టిరాశే.

అల్లామ ఇబ్నెకసీర్, అబూదావూద్ ఇల్తెయాసీద్వారా అబ్దుల్లాబిన్ మసూద్ చెప్పిన ఈ కథనాన్ని నకలుచేస్తూ ఈవిధంగా రాస్తున్నారు: “మేము ప్రవక్త ముహమ్మద్ వారితో, ఈ కోతులు మరియు పందులు శపించబడిన యూదుల సంతానమా ఓప్రవక్తా? అని అడిగాము. దానికి ప్రవక్తవారు “కాదు” అని అన్నారు. ఏదైనా ఒకజాతిని దేవుడు శపించి, దాని ముఖకవళికలను మార్చేసిన తరువాతకూడా దాని సంతతిని కొనసాగించటమనేది ఎన్నడూ జరగలేదు” అని ప్రవక్త చెప్పినట్లు అబ్దుల్లాబిన్ మసూద్ చెప్పారు.

- (పరిమిత వ్యాఖ్యానం ఇబ్నె కసీర్ 530 - 531 / 1)

ఇక రెండవ విషయం, అబ్దుల్లాబిన్ అబ్బాస్ మరియు ఇతర సహాబాలు, వారి అనుచరులు ప్రత్యక్షంగా చెప్పిన విషయం ఏమిటంటే, దేవునిచే శపించబడిన ఏ జాతైనాసరే మూడు రోజులకుమించి బ్రతికి ఉండటమనేది జరుగలేదు. అప్పుడు ఆ జాతి ఆహారమూ తినలేదు నీళ్లూ త్రాగలేదు. అలాగే వారి సంతాన పరంపర కూడా కొనసాగలేదు”

- (పరిమిత వ్యాఖ్యానం ఇబ్నెకసీర్ 74 / 1)

దాదాపు 1500 సంవత్సరాల వరకుకూడా యూదులపై అరబ్బుల ఆధిపత్యం మరియు పరిపాలన కొనసాగింది. గత 70 సంవత్సరాలకు పూర్వంకూడా అరబ్బు ప్రపంచంలో యూదుల పరిస్థితి దాదాపుగా ఖురాన్లో చెప్పబడిన విధంగానే కొనసాగింది. "వారు తమ స్వహస్తాలతో జిజియా(శాంతిభద్రతల పన్ను)ను చెల్లించి, మీకులోబడి ఉండనంత వరకు మీరు వారితో యుద్ధం చేయండి" - (9:29) కాని ఎప్పుడైతే పరిస్థితులు మారాయో మరియు సరిక్రొత్త యుగంలో బలం మరియు ఆధిక్యత అనే ఆధునిక అవకాశాలను సమయానుకూలంగా ఉపయోగించుకున్నారో, అప్పుడు యూదులు అంతర్గతంగా తమకుతాము అత్యంత పటిష్టంగా ఎదిగారు. కాని అరబ్బు ప్రపంచం ఈవిధంగా అభివృద్ధి చెందటంలో విఫలమైపోయింది. చివరికు యూదులు పాలస్తీనాపై ఆధిపత్యాన్ని సాధించి, అరబ్బులకు నిరంతర ప్రమాదంగా మారిపోయినప్పుడు అరబ్బుల జాతీయ భావోద్వేగం అత్యంత తీవ్రంగా పెట్రేగిపోయి, ఆలోచనపరంగా మరియు మానసికంగా వారు తీవ్రఒత్తిడికి, చిరాకుకు మరియు ఆత్మన్యూనతా భావానికి గురైపోయారు. తమ ఈ ప్రతికూల పరిస్థితిని దూరం చేసుకోవటానికిగాను తమ పూర్వవైభవాన్ని ఒకవైపు చెప్పుకొంటూ, మరోవైపు యూదులను కోతుల మరియు పందుల సంతానమని వివిధ చెడ్డపేర్లతో పిలుస్తూఉంటారు. మరోవిధంగా చెప్పాలంటే, వీరు తమనుతాము తమ పూర్వపుఅద్దంలో చూసుకొంటూ, యూదులపై తమకు ఆధిక్యత మరియు ఆధిపత్యం ఉండేదని భావించుకొంటూ బూటకపు ఆనందాన్ని పొందుతూఉంటారు. కాని వారు తమ ప్రస్తుతస్థితిని యూదుల ప్రస్తుతస్థితితో బేరీజు వేసుకోరు. ఎందుకంటే, ఒకవేళ అలాచేస్తే వీరిలో ఒకరకమైన చికాకు మొదలౌతుంది. వీరి ఏమరపాటు కారణంగా మరియు ఇతరుల చైతన్యం కారణంగా కోతుల మరియు పందుల సంతానమైన యూదులు వీరిపై ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో పాలకులైపోయారనే విషయాన్ని తమ జాత్యహంకారం కారణంగా వీరు అంగీకరించలేకపోతున్నారు.

- (సఫర్ నామ స్పైన్ వ పాలస్టీన్, 174, 196)

# 10. ఆత్మాహూతి దాడి ఇస్లామా?

ఈ ప్రస్తుత కాలంలోని అరబ్బు ప్రపంచంలోఉన్న ఇస్లామియా సంస్థలు ముఖ్యంగా పాలస్తీనా విముక్తికోసం పోరాడుతున్న సంస్థ(హమాస్)లో ఒకసరిక్రొత్త పోకడ జనిస్తుంది. అదేమిటంటే, ఈ సంస్థ యొక్క సభ్యులు తమ శరీరాలకు బాంబులను కట్టుకొని తమ శత్రువుల ప్రదేశాల్లోగాని లేక ప్రముఖ ప్రభుత్వ కార్యాలయాల్లో గాని లేక రహస్య ప్రదేశాల్లోగాని చొరబడి తమనుతాము పేల్చేసుకుంటున్నారు. అప్పుడు వారు ఎలాగూ చస్తారు. వారితోపాటు తమశత్రువుల మనుషులను మరియు వారి ఆస్తి పాస్తులను కూడా సర్వనాశనం చేస్తారు. ఒక సామాన్యవ్యక్తి ఇలాంటి చర్యలకు పాల్పడితే, దానిని ఆత్మహత్య అంటారు. కాని కొందరు ముస్లిం పండితులు ఈ హామాస్ చర్యలను ఆత్మహత్యలుగా కాకుండా, స్వీయ అమరగతులుగా అభివర్ణిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ యూసుఫ్ అల్-ఖర్జావి(ఖతర్ బ్రదర్ హుడ్ NGOకు ఆధ్యాత్మిక గురువు)రాసిన ఒక విస్తారమైన వ్యాసం కువైట్ నుండి వెలువడే అల్-ముజ్తెమ అనే దినపత్రికలో 18-06-1996, 34-35 పేజీల్లో ప్రచురించబడింది.

ఆ వ్యాసంలో యూసుఫ్ అల్-ఖర్జావి, హమాస్ యువకులు చేపట్టిన ఈ కార్యాచరణను స్వీయఅమరగతికి సంబంధించిన చర్యగా పరిగణిస్తూ ఆత్మహత్యకాదని నిరూపించ టానికి అనేకవిధాలా ప్రయత్నిస్తూ ఏమన్నారంటే, ఈచర్య తమశత్రువులను భయ భ్రాంతులకు గురిచేసే ఆధునికమైన మరియు సమర్థవంతమైన ఒక మెళుకువ (technic) అని, ఇక రెండవవిషయం "ఈ యువకుల ఆశయం కేవలం దేవుని ప్రసన్నతను ఆశించటం మరియు ఇస్లాం శత్రుబలగాలకు వ్యతిరేకంగా ఒకవేళ ఎవరైనా ఏదైనాచర్య చేపట్టి చనిపోతే అది "చేజేతులా మిమ్మల్ని మీరు నాశనం చేసుకోకండి 2:195" అనే ఉదాహరణతో కూడిన మరణం కాదుగాని అదొక అమరగతికి చెందిన చర్య, ఏవిధంగానైతే ప్రవక్తసహచరులు వివిధ యుద్ధాల్లో తమకుతాము స్వయంగా శత్రువుల వలలో చిక్కుకొని చివరికి అమరగతి పొందారో" అటువంటి చర్య అని తన వ్యాసంలో పేర్కొన్నారు.

ఈసందర్భంగా రెండువిషయాలు గమనార్హమైనవి ఉన్నాయి. అందులో ఒకటేమిటంటే, ప్రవక్త సహచరులు మరియు మొదలైనవారు కొన్నియుద్ధాల్లో ఎంతో తీవ్రంగా పాల్గొని శత్రువులతో పోరాడుతూ అమరగతులైపోయారు. ఎక్కడైతే అప్పటికే యుద్ధం జరుగుతుందో, కేవలం ఆ యుద్ధాల్లోనే వారు పాల్గొన్నారుతప్ప, అక్కడ శత్రువులే కాకుండా సామాన్యులైన అమాయకులుఉన్న ప్రాంతాల్లో వారు ఇటువంటి చేష్టలు చేపట్టలేదు.

ఇక రెండవ విషయమేమిటంటే, ప్రవక్తశిష్యులు ఒకవేళ అమరగతికోసం తమ ప్రాణాలను అర్పించినా, తమ శత్రువులను ఓడించి, విజయంతో తిరిగి వస్తామనే భరోసా వారికి అత్యంతతీవ్రంగా ఉండేది. ఖురాన్లో చెప్పబడినట్లు, వారు యుద్ధంలో తమ శత్రువులను చంపటమో లేక చనిపోవటమో జరిగేది. ప్రవక్తశిష్యుల చర్యల్లో మహోన్నతమైన రెండు ప్రతిఫలాలు దాగిఉండేవి. వాటిలో ఒకటి విజయం, రెండవది అమరత్వం 50%-50%గా ఉండేది. కాని దీనికి బదులుగా హమాస్ మరియు ఇతర సంస్థల చర్యలు కేవలం చావుతప్ప మరేమీకావు. అలాంటప్పుడు వీరు తమచర్యలను ప్రవక్తసహచరుల చర్యలతో పోల్చుకోవటం కేవలం ఒకభ్రమ మాత్రమే అవుతుంది. ఎక్కడైతే నూటికి నూరుశాతంకూడా చావుతప్పదని తెలుస్తుందో, ఆ చర్యలను ఖురాన్, హదీస్ మరియు ప్రవక్తశిష్యుల చరిత్రలో ఏవిధమైన సమర్ధనా ఆధారాలు మనకు కనబడవు.

ఇక రెండవ విషయం ఏమిటంటే, జిహాద్ విషయంలో ముస్లింల అంతర్గత బలమనేది అసలైన ప్రమాణమని ఇస్లాం చెప్పే ఏకగ్రీవ సూత్రం. ఒకవేళ ముస్లింలు గనుక అంతర్గతంగా పటిష్టంగా ఉంటే అప్పుడు జిహాద్ చర్యను చేపట్టవచ్చు. అలాగే ఒకవేళ వీరి అంతర్గత పటిష్టత కావలసిన దానికన్నా తక్కువగా ఉన్నప్పుడు ఈ నిష్పత్తి కారణంగా జిహాద్కు సంబంధించిన ఆజ్ఞ యొక్క విలువ తగ్గిపోతుంది. ప్రారంభపు ఇస్లాం అనుయాయులు తమ విశ్వాసంలో ఎంతో పటిష్టంగా ఉంటూ, దేవునితో మరియు ప్రవక్తవారితో అత్యంత ప్రేమగా మరియు వారికి నమ్మకస్తులుగా ఉండేవారు.

అలాంటప్పుడు దేవుడు వారికి తమకంటే పదిరెట్లు అధిక బలం ఉన్నవారితో యుద్ధం చేయమని ఆజ్ఞాపించాడు. కాని ఎప్పుడైతే ఈ ఇస్లాం అనుయాయుల్లో బలహీనత ఏర్పడిందో, అప్పుడు దేవుడు తన ఆజ్ఞను సడలించి, కేవలం తమకంటే రెండురెట్లు అధిక బలం కలిగిన వారితో యుద్ధం చేసే ఆజ్ఞను జారీచేశాడు. ఈవిధమైన సడలింపు కేవలం చివరి ప్రవక్తవారి శిష్యుల విషయంలోనే జరిగింది. "మేము ప్రవక్తవారి కంటే మరియు ఆయన శిష్యులకంటే కూడా అత్యంత పటిష్టంగా ఉన్నామని లేక బలంగా ఉన్నామని ఈనాడు ఏఒక్క నాయకుడుగాని లేక ఏదైనా ఒకసమూహంగాని ధైర్యం చేసి చెప్పగలదా? కాబట్టి, ఈనాటి ముస్లింలపై ఆనాటి ప్రవక్త శిష్యులకు ఇచ్చిన జిహాద్ ఆజ్ఞలు ఏమాత్రం చెల్లవు. - (సఫర్ నామ స్పైన్ వ పాలస్టీన్ 197)

# 11. శపించకూడదు

*"ప్రవక్తా! నిర్ణయాధికారంలో నీకు పాత్ర ఏదీలేదు. వారిని క్షమించే, శిక్షించే అధికారం అల్లహ్కు మాత్రమే ఉంది. ఎందుకంటే వారు దుష్టులు. భూమ్యాకాశాలలో ఉన్న సమసస్తానికి యజమాని అల్లాహ్. ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు. తాను కోరినవారిని శిక్షిస్తాడు. ఆయన అమితంగా క్షమించేవాడు, అనంతంగా కరుణించేవాడునూ"* - (ఖురాన్ 3:128-129)

ఒకప్రవచనం ప్రకారం, ప్రవక్త ముహమ్మద్ మదీనాలో ఉన్నప్పుడు కొందరు ధర్మ తిరస్కారులను మరియు దైవేతర ఆరాధకులను శపించి, నమాజులో వారికోసం శాపనార్ధవేడుకోలు చేశారు. అప్పుడు దీనిపై స్పందిస్తూ పైఖురాన్ వాక్యాలు అవతరించాయి. ఈ వాక్యాల్లో ఆ తిరస్కారులను మరియు బహుదైవారాధకులను చాలా స్పష్టంగా "దుష్టులు" అని చెప్పటం జరిగింది. అయినప్పటికీ ప్రవక్త ముహమ్మద్ వారికి వారిని శపించటానికిగాని లేక వారికి వ్యతిరేకంగా శాపనార్ధవేడుకోలు చేయటానికిగాని అనుమతి లేదని అర్థమౌతుంది.

ఇబ్నెకసీర్ తన వ్యాఖ్యానంలో ఈ వ్యాక్యానికి సంబంధించిన వివిధ కథనాలను సంకలనం చేశారు. అతని అధ్యయనంద్వారా ఈవాక్యంయొక్క అర్థం సంపూర్ణంగా మన ముందుకు వస్తుంది. ఇక్కడ మేము కొన్ని కథనాలను పరిమితంగానైనా సరే పొందుపరుస్తున్నాము.

ఇమాం బుఖారి ఒక కథనాన్ని ప్రస్తావిస్తూ, ప్రవక్త ముహమ్మద్ వారు ఫజర్ నమాజ్ రెండవ రకాత్లోని రుకూ నుండి తన తలను పైకెత్తుతూ ***సమియల్లాహులిమన్ హమీద*** అని అన్నవెంటనే "***దేవుడా ఫలానా ఫలానా వ్యక్తులపై నీ శాపం కురిపించు***" అని శపించారు. దానిపై స్పందిస్తూ దేవుడు పైవాక్యాలను అవతరింపచేశాడు.(శపించవద్దని వారించాడు). ఇమాంఅహ్మద్ తనగ్రంథం ముస్నద్లో ప్రవక్తవారు,"హారిస్ బిన్ హిషామ్ పై, సుహైల్ బిన్ ఉమర్ పై, సఫ్వాన్ బిన్ ఉమయ్యాపై నీ శాపాన్ని కురిపించు దేవా!" అని ప్రార్థించేవారని

పేర్కొన్నారు. అప్పుడు దానికి ప్రతిస్పందనగా ఈపై ఖురాన్ వాక్యం అవతరించింది. (అంటే, శపించకండని అర్థం)

ఇమాం బుఖారి కథనంప్రకారం, ప్రవక్తవారు బహుదైవారాధకుల్లోని కొందరు వ్యక్తుల పేర్లను తీసుకొని వారికివ్యతిరేకంగా శాపనార్థ వేడుకోలు చేసేవారు. అప్పుడు దేవుడు పై వాక్యాలను అవతరింపచేశాడు. అప్పటినుండి ప్రవక్త వారిని శపించటం మానుకున్నారు. ఇమామ్ బుఖారి మరొక కథనాన్ని ప్రస్తావిస్తూ, ఉహద్ యుద్ధం సందర్భంలో ప్రవక్తవారు గాయపడ్డారు. అప్పుడు ఆయనగారు, "తన సందేశహరుణ్ణి గాయపరచిన జాతి ఏ విధంగా సాఫల్యం పొందుతుంది? అని వాపోయారు. అప్పుడే ఈపై ఖురాన్ వాక్యం అవతరించింది. (వెంటనే ప్రవక్త తన నిర్ణయాన్ని విరమించుకున్నారు). ఇమామ్ అహ్మద్ కథనం ప్రకారం, ఉహద్ యుద్ధంలో ప్రవక్తవారి ముందుపళ్ళు ఊడిపోయి, ముఖానికి గాయం అయ్యింది. చివరికి ఆయన ముఖంపై రక్తంకూడా కారటం ప్రారంభమైంది. అప్పుడు ప్రవక్త "తనప్రవక్తతో ఈవిధంగాప్రవర్తించే జాతి ఏవిధంగా సాఫల్యం పొందు తుంది? అతడు తన జాతివారిని వారివాస్తవ ప్రభువువైపునకు ఆహ్వానిస్తున్నాడు కదా" అని కలతచెందారు. అప్పుడే ఈవాక్యం అవతరించింది.(దానితరువాత ప్రవక్తవారు శపించటం మానుకున్నారు). - (తఫ్సీర్ ఇబ్నెకసీర్, మొదటి భాగం, 402-403వ పేజీ)

పైన పేర్కొన్న ఖురాన్ వాక్యం మరియు దాని వ్యాఖ్యానాల ప్రకారం, ఇస్లాం వ్యతిరేకులు ఇంత బహిరంగంగా దౌర్జన్యాలు చేసినప్పటికీ వారిని శపించటం లేక వారికి వ్యతిరేకంగా దైవంతో శాపనార్థవేడుకోలు చేయటమనేది నిషేధించబడింది. వారు ఒకవేళ దౌర్జన్యానికి పాల్పడితే, దానిని తిప్పికొట్టవచ్చు. కాని అటువంటి సందర్భంలోకూడా వారికి వ్యతిరేకంగా శాపనార్థాలు(బద్దుఆ) చేయకూడదు. ప్రత్యర్థులు యుద్ధమైదానంలో ఉన్నప్పటికీ లేక ప్రవక్తవారిని గాయపరచినప్పటికీ, వారిని శపించకూడదు.

ఈవిధమైన ప్రవర్తననే సందేశదాత సద్గుణం అంటారు. సందేశదాత ఎట్టిపరిస్థితుల్లో కూడా సహనంగా ఉండమని ఆజ్ఞాపించటం జరిగింది. సందేశగ్రహీతతో ఏవిధంగానూ ద్వేషం కలిగి ఉండకూడదు. ఒకవేళ సందేశాగ్రహీత సందేశదాతకు ఎంత ఇబ్బంది

కలిగించినాసరే. అంతేకాదు, దానికిబదులుగా అతని శ్రేయస్సుకోసం దేవునితో ప్రార్థించాలి. సందేశదాత యొక్క ఈ ప్రవర్తన అతని సందేశానికి బలాన్ని చేకూరుస్తుంది. ఇంకా అతని సందేశకార్యాన్ని విజయ శిఖరాలకు చేర్చివేస్తుంది.

- (అర్-రిసాలాహ్, అక్టోబర్, 1989)

# 12. ద్వంధ వైఖరి

**ప్రశ్న:** ప్రస్తుతకాలంలో ముస్లింలమధ్య ఒకక్రొత్తట్రెండ్ కనబడుతుంది. అదేమిటంటే, ముస్లిం పండితులు మరియు నాయకులు శాంతికి సంబంధించిన ప్రసంగాలు చాలా తీవ్ర స్థాయిలో చేస్తున్నారు. ఇంకా ప్రతిచోటకూడా ఉగ్రవాదవ్యతిరేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా, ప్రచార మరియు ప్రసార మాధ్యమాల్లో, ఇస్లాం శాంతియుత ధర్మమని, ఉగ్రవాదంతో దీనికి ఏమాత్రంసంబంధం లేదనికూడా ప్రసంగాలు చేస్తున్నారు. ఈ విషయంలో మీఅభిప్రాయం ఏమిటి? దీనిని మీరు ఆరోగ్యకరమైన ట్రెండ్ గా భావిస్తున్నారా? -(ముహమ్మద్ జిక్వాన్ నద్వి, న్యూఢిల్లీ)

**జవాబు:**

ప్రస్తుతకాలంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రాయటం మరియు మాట్లాడటం ఒక ఫేషన్ అయిపోయింది. ఇదొక వాస్తవం. ఈ అంశంపై వివిధప్రాంతాల్లో సభలూ సమావేశాలు జరుగుతున్నాయి. మన భారతదేశంలోనూ మరియు బయటకూడా. మే 30, 2008లో ఇటువంటి సమావేశమే ఒకటి న్యూఢిల్లీలో జరిగింది. మీడియాలో దీనిని చాలావరకు ప్రసారం చేయటం జరిగింది. న్యూఢిల్లీ నుండి వెలువడే ఆంగ్ల పత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా (జూన్1,2008)లో ఈ సమావేశ సమాచారాన్ని(రిపోర్ట్)ను ప్రచురించింది. దాని ఆంశం"Fatwa Against Terrorism" (ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీర్పు)అనేది.

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రస్తుతకాలంలో ఏ ప్రసంగాల మరియు రచనల తుఫానైతే బయలుదేరిందో, అది నాదృష్టిలో ఏమాత్రం ఉపయోగంలేనిది. ఎందుకంటే, వీరందరు కూడా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అలుపూ-సలుపూ లేకుండా ప్రసంగాలైతే చేస్తారు. కాని, అసలు ఉగ్రవాదమంటే ఏమిటో అనేదిమాత్రం చెప్పరు. వీరిలో ఏఒక్కరూ ఈనాటికి కూడా ఉగ్రవాదానికి సరైన నిర్వచనం(definition) ఇవ్వలేదు.

ఇటువంటప్పుడు, వీరుచేసే సమస్త అరుపులు మరియు కేకలు నిరర్థకమే అవుతున్నాయి. ఎందుకంటే, ఎవరైతే వివిధప్రాంతాల్లో హింసకు మరియు ఆత్మాహూతి బాంబు దాడులకు పాల్బడుతున్నారో, వారుస్వయంగా తమకుతాము ఉగ్రవాదులమని అనుకోరు. దానికిబదులు, “మేము దేశస్వాతంత్రంకోసం పోరాడుతున్నామని, మానవహక్కుల పోరాటం చేస్తున్నామని, న్యాయంకోసం పోరాడుతున్నామని” మొదలైన విషయాలు చెబుతారు. అందుకే వారు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏదైతే చెప్పబడుతుందో, అది తమ విషయంలో కాదని భావిస్తున్నారు.

అసలు ఉగ్రవాదం అంటే ఏమిటో తెలిపిన ఏకైకవ్యక్తిని ఈప్రపంచంలో నేనే. ప్రభుత్వేతర సంస్థలు(NGOs) ఆయుధాలను చేపట్టటమే అసలైన ఉగ్రవాదం అని చెప్పినవాణ్ణి నేను. ఇస్లామీయ చట్టం (షరియత్) యొక్క సూత్రం వెలుగులో ఉగ్రవాదం యొక్క నిర్వచనం ఈవిధంగా ఉంది: “కేవలం ఒక్క ప్రభుత్వం తప్ప, ప్రభుత్వేతర సంస్థలు ఆయుధాలను చేపట్టటమే ఉగ్రవాదం అంటే అర్థం” (Use of Arms by Agencies, other than Stateis Terrorism)

ప్రభుత్వేతర వ్యక్తులకుగాని లేక ప్రభుత్వేతర సంస్థలకుగాని కేవలం శాంతియుతంగా పోరాడటానికి మాత్రమే హక్కుందితప్పా, సాయుధపోరాటానికి మాత్రం హక్కులేదు. ఇటువంటి ప్రసంగీకులు మరియు రచయితలు అత్యంత ఆవేశంతో చెప్పేదేమిటంటే, ఇస్లాంలో ఉగ్రవాదం అనేదేలేదని. కాని ఇదొక అసందర్భోచిత ప్రసంగం. ఈవిషయంలో, ఇస్లాం ఉగ్రవాదాన్ని ప్రభోదిస్తుందని ప్రజలుచెప్పటం లేదుగాని, వారు చెప్పేదేమిటంటే, కొందరు ముస్లింలు ఇస్లాం పేరుతో హింసాయుత కార్యాలను చేపడుతున్నారు. వాటిని ఈ ఆధునిక కాలంలో ఉగ్రవాదమంటారు. అందుకే ఈవిషయంలో చేయవలసిన పని ఏమిటంటే, ఇటువంటి ముస్లింలచర్యలను ఖండించాలి. ఇంకా బహిరంగంగా చెప్పవల సిందేమిటంటే, వీరు తమ హింసాయుత చర్యలకోసం ఇస్లాంపేరును తప్పుడు విధానంలో వాడుకుంటున్నారు అని.

ఈవిషయంలో చేయవలసిన అసలుపని ఏమిటంటే, ఇస్లాంను మరియు ముస్లింలను వేరువేరుగా విడదీయాలి. అంతేతప్ప ముస్లింల విషయంలో ఏమాత్రం మాట్లాడకుండా ఇస్లాంలో ఉగ్రవాదంలేదని చెప్పటం వలన ఇటువంటి పరిస్థితుల్లో ఏమాత్రం ప్రయోజనం లేదు.

ఒకవేళ ఏదైనా అశాంతియుత పరిస్థితేగనుక ఎదురైతే, అటువంటప్పుడు ఆచరించ వలసిన రెండువిధానాలు ఉంటాయి. అందులో ఒకటి, శాంతియుతపోరాటం, రెండు సాయుధపోరాటం. ఇస్లామీయ చట్టంప్రకారం, సాయుధపోరాటం కేవలం ప్రభుత్వానికి మాత్రమే ఉంటుంది. అదికూడా విదేశీశక్తులు తమపై దురాక్రమణకోసం దాడి చేసినప్పుడు మాత్రమే.

ఇక ప్రభుత్వేతరవ్యక్తుల విషయానికివస్తే, వారు ఎట్టిపరిస్థితుల్లో కూడా ఆయుధాలను చేపట్టే అధికారం కలిగిలేరు. సామాన్యప్రజలు కేవలం శాంతియుతపోరాటం మాత్రమే చేయాలి తప్ప, సాయుధపోరాటం చేయకూడదు. - (అర్-రిసాలాహ్, ఆగస్ట్, 2008)

# 13. గ్రంథ తీర్పా? లేక మనోవాంఛలా?

1. *“మేము ఇస్రాయీల్ సంతతివారికి చాలాచక్కని నివాసస్థలాన్ని ఇచ్చాము. ఎంతో శ్రేష్టమైన జీవితవనరులను వారికి ప్రసాదించాము. తరువాత వారిమధ్య విభేదాలు పొడసూపలేదు. కాని జ్ఞానం వారివద్దకు వచ్చేసినప్పుడుమాత్రమే పొడసూపాయి. నిశ్చయంగా నీ ప్రభువు ప్రళయంనాడు వారు భిన్నాభిప్రాయాలు కలిగివున్న విషయాన్ని గురించి వారిమధ్య తీర్పు చెబుతాడు”* - (ఖురాన్ 10:93)

ఇస్రాయీల్ వంశీయ్యులు పూర్వకాలంలో ఒకప్పుడు దైవధర్మానికి ప్రతినిధులుగా ఉండేవారు. దేవుడు వారికిచేసిన ఉపకారం ఏమిటంటే, వారిని ఫిరౌన్(ఫరో)బానిస బంధనాలనుండి విడిపించాడు. ఆ తరువాత వారిని సీనాయి ప్రాంతంలోని బహిరంగ ప్రదేశానికి తీసుకువెళ్లాడు. అక్కడ వారికోసం ప్రత్యేక ఏర్పాట్లలో భాగంగా త్రాగేనీళ్ళను, తినే ఆహారాన్ని ఏర్పాటుచేశాడు. ఎడారిజీవిత శిక్షణద్వారా వారిలో ఒకసరిక్రొత్త తారాన్ని తయారుచేశాడు. ఈ క్రొత్తతరంవారు ప్రవక్తమూసా వియోగం తరువాత ఒకగొప్ప దేశాన్ని జయించారు. అలాగే సిరియా జోర్డాన్ మరియు పాలస్తీనావంటి పచ్చని ప్రాంతాల్లో ఇస్రాయీల్ వంశస్థులరాజ్యాన్ని స్థాపించారు. అవి అనేక సంవత్సరాలు కొనసాగాయి.

దేవుడుచేసిన ఈ ఉపకారానికిగాను ఇస్రాయీల్ సంతతివారు, ఆయనకు విధేయత చూపుతూ, కృతజ్ఞులైఉంటూ, దైవధర్మ సేవనం తమ జీవితధ్యేయంగా చేసుకోవాలి. కాని స్పష్టమైన ఉపదేశాలు ఉన్నప్పటికీ వారుమార్గభ్రష్టులైపోయారు. అయితే ఆమార్గభ్రష్టత్వం ఏమిటంటే, వారు పరస్పరం విబేధించుకోవటం. దేవుడు అవతరింపజేసిన సంపూర్ణ సత్య గ్రంథం వారివద్దఉన్నప్పటికీ, దాని వ్యాఖ్యానవివరణా విషయంలో విబేధాలకు గురైపోయి వర్గవర్గాలుగా చీలిపోయారు - (తఫ్సీర్ అల్ -నస్ఫి,2వ భాగం 40వ లైను). ఎప్పటివరకైతే ఒకజాతి, దేవుడు అవతరింపజేసిన ధర్మంపై(దైవజ్ఞానంపై) స్థిరంగా ఉంటుందో, అప్పటి వరకూ ఆ జాతిలో ఏకాభిప్రాయం మరియు ఐక్యత ఉంటుంది. కాని ఎప్పుడైతే

దైవధర్మానికి వివిధ వ్యాఖ్యానాలు, వివరణలు చేయటం ప్రారంభిస్తారో, అప్పుడు వారు వివిధ వర్గాలుగా చీలిపోయి, ఎవరికినచ్చిన వ్యాఖ్యానాన్ని వారు తీసుకొనివెరైపోతారు. ప్రతివర్గంవారు కూడా తమతమ సిద్ధాంతాన్ని సత్యమైనదిగాభావిస్తూ, దాని సత్యతను నిరూపించటానికి వాదోపవాదాలు, ప్రసంగాలు, డిబేట్లు మొదలైన చేష్టలు చేయటానికి ఉరకలు వేస్తారు. చివరికి పరిస్థితి ఏమిటంటే, అసలైన సత్యం(దైవజ్ఞానం) గ్రంథాల్లో పడి ఉంటుంది. కాని దాని వివరాలకోసం, దాని వ్యాఖ్యానాలకోసం యావత్ శ్రమను ధారపోస్తారు. ఈవిధంగా అసలైన(పునాదివంటి)ధార్మిక బోధనల్లో (అల్-ఇల్మ్)లో ఏకాభిప్రాయం ఉన్నప్పటికీ, వ్యాఖ్యానాల బోధనల్లో పడిపోయి వివిధవర్గాలుగా చీలిపోయారు.

“దేవుడు తీర్పుదినంనాడు తీర్పుచేసేస్తాడు” అనే ఈపదం చూడటానికి సాధారణ మైందిగా కనబడుతుంది. కాని వాస్తవానికి ఆ తీర్పుఅనేది ఖచ్చితంగా జరుగుతుందని అర్థం. అంటే, ఎప్పుడైతే దేవుడు తీర్పుదినంనాడు బహిరంగమైపోతాడో, అప్పుడు ప్రతివ్యక్తికూడా తాను విభేదిస్తున్నవిషయాన్ని మరచిపోయి, గ్రంథాల్లోఉన్న ఆ ఏకైక సత్యాన్నే ఒప్పుకుంటాడు. ఒకవేళ ఈ విభేదకారులు నిజంగానే దైవానికి భయపడితే, వారు ఈరోజే, ఇక్కడే అందరూకలసి ఏకాభిప్రాయానికి వచ్చేస్తారు. కాని వారు దైవభీతి లేని కారణంగా వేర్వేరు మార్గాల్లో చెదిరిపోయిఉన్నారు. దైవభీతిలేని కారణంగా అనేక సిద్ధాంతాల సంఖ్య పుట్టుకొస్తుంది. అదే దైవభీతి ఉన్నట్లైతే సిద్ధాంతకర్తల ఏకాభిప్రాయం పురుడు పోసుకుంటుంది. -(తజ్కీరుల్ ఖురాన్,10:93)

# 14. సందేశ కార్యంపట్ల నిర్లక్ష్యం

క్రీస్తుశకం 6వ శతాబ్దపు చివరిదినాల్లో, ఎప్పుడైతే ఇస్లాం వెలుగులోనికి వచ్చిందో, అప్పుడు ప్రపంచంలో అతిపెద్ద సామ్రాజ్యం క్రైస్తవుల సామ్రాజ్యం. ఈ సామ్రాజ్యం రెండు ప్రధాన భాగాలుగా ఉండేది. అందులో ఒకటి పడమర భాగమైతే, రెండవది తూర్పు భాగం. పడమర(యూరప్)భాగాన్ని రోమ్ సామ్రాజ్యం అని పిలిచేవారు. దీని రాజధాని రోమ్(ఇటలీ)గా ఉండేది. తూర్పుభాగమైన ఆసియా మరియు ఆఫ్రికాను బైజాంటైన్ సామ్రాజ్యం అని పిలిచేవారు. దీని రాజధాని constantinple (టర్కీ)గా ఉండేది.

ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ వారి చివరి కాలంలో సిరియా సరిహద్దుల్లో రోమన్లకు మరియు ముస్లింలకు మధ్యన సైనికచర్య ప్రారంభమైంది. ఈ యుద్ధంలో ముస్లింలు విజయం సాధించారు. కేవలం ఒక శతాబ్దపు కాలంలోనే వారు, క్రైస్తవ సామ్రాజ్యానికి చెందిన తూర్పు భాగమైన ఆసియా, ఆఫ్రికా భూభాగాలను సంపూర్ణంగా స్వాధీనం చేసుకున్నారు. వాటిలో క్రైస్తవుల పవిత్ర ధార్మిక ప్రదేశాలైన సిరియా మరియు పాలస్తీనా కూడా ఉన్నాయి.

ఆ తరువాత ముస్లింలు ఒకవైపు సిసిలి మరియు స్పెయిన్ తరపున పోరాడుతూ పోరాడుతూ చివరికి ఫ్రాన్స్ లో దూరిపోయారు. అలాగే రెండవవైపు వారు టర్కీ తరపున తూర్పుయూరప్లో చొచ్చుకుపోయారు. అలా ముందుకుసాగుతూ వియన్నా(ఆస్ట్రియా) వరకుచేరిపోయారు. ఈవిధంగా వారు క్రైస్తవ(రోమన్ల)సామ్రాజ్యపు తూర్పుభాగాన్ని దాదాపుగా స్వాధీనంచేసుకున్నారు. అలాగే, పడమరవైపుకూడా కొంత భూభాగాన్ని చీల్చేశారు.

పశ్చిమానఉన్న క్రైస్తవుల అపజయానికి ప్రతిచర్యగానే, ప్రముఖ శిలువయుద్ధాలు (Crusades) జరిగాయి. ఒక పరజాతీయులచేతుల్లో తాము అవమానానికిగురై, అపజయం చెందటమనేది క్రైస్తవప్రపంచం ఎన్నటికీ సహించలేని విషయం. అందుకే, ఐరోపాకు చెందిన క్రైస్తవరాజ్యాలన్ని ఏకమై ముస్లిం ప్రపంచంపై దాడిచేశాయి.

ఈ శిలువయుద్ధాలు(Crusades)దఫదఫాలుగా సుమారు రెండువందల సంవత్సరాలు (1098 నుండి 1281 వరకు)కొనసాగాయి. ఈ మధ్యమధ్యలో క్రైస్తవులకు తాత్కాలికమైన మరియు పాక్షికమైన విజయాలు ప్రాప్తించేవి. కాని సుల్తాన్ సలావుద్దీన్ అయ్యూబి నేతృత్వంలో చివరికి ముస్లింలు విజయాన్నిసాధించారు. ఆ తరువాత క్రైస్తవులను వారి పూర్వపుస్థితినుండి తొలగించటం జరిగింది. ఈ విషయంలో పీర్స్ సైక్లోపీడియా(Pears Cyclopaedia)ఎంతో అర్ధవంతమైన వివరణను ఈ క్రింది విధంగా ఇచ్చింది.

Millons of lives and an enormous amount of treasure were sacrificed in these enterprises, and when all was done, Jeruselem remained in the possession of the "infidels".

"లక్షలాది ప్రాణాలు మరియు లెక్కలేనన్ని ఆస్తిపాస్తులు ఈ సందర్భంగా త్యాగం చేయబడ్డాయి. చివరికి అంతా అయిపోయిన తరువాత యేరూషలేము "ధర్మ భ్రష్టుల" చేతుల్లో బంధీ అయిపోయింది".

ఏ దుర్ఘటనైతే ఎనిమిది వందల సంవత్సరాల క్రితం క్రైస్తవుల విషయంలో జరిగిందో, అచ్చం అదే దుర్ఘటన ఇప్పుడు ముస్లింల విషయంలో కూడా జరుగుతుంది. ఈ ప్రస్తుత కాలంలోని ముస్లింలు రెండవసారి కూడా గత రెండు వందల సంవత్సరాల నుండి అనేక త్యాగాలు చేస్తున్నప్పటికీ, ఎవరినైతే వారు యెరూషలేమునకు ఏమాత్రం హక్కుదారులు కారని వాదిస్తున్నారో, వారి ఆధీనంలోనే ఇప్పుడు ఆ యెరూషలేము ఉంది. (అంటే, క్రైస్తవుల ఆధీనంలోనే ఉంది).

క్రైస్తవజాతులు శిలువయుద్ధాల్లో(Cruseads)లోనైతే విజయాలను సాధించలేక పోయారు. కాని ఆధునికకాలపు(colonial war)(వలసదారిక యుద్ధం)ద్వారా మాత్రం వారు సంపూర్ణవిజయాన్ని సాధించగలిగారు. గతశతాబ్దాలలో వారు ముస్లింల అన్నిరాజ్యాలనుకూడా స్వాధీనంచేసుకొని, యావత్ ప్రపంచంలో ముస్లింలపై ప్రత్యక్షం

గానో లేక పరోక్షంగానో రాజకీయ మరియు సాంస్కృతిక ఆధిపత్యాన్ని స్థాపించగలిగారు. దీనికి జవాబుగా ముస్లింలు యావత్ ఇస్లామీయప్రపంచంలో పశ్చిమ జాతులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించేశారు. అయినప్పటికీ, రెండు వందల సంవత్సరాల పోరాటం మరియు యుద్ధం తరువాతకూడా పరిస్థితి ఏవిధంగా ఉందంటే, క్రైస్తవ జాతుల ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది. యెరూషలెమ్ ఇప్పటికీ ఇస్లాం శత్రువుల చేతుల్లోనే బంధీ అయిఉంది.

లెక్కలేనన్ని పోరాటాల తరువాత కూడా ఈ అపజయానికి కారణం, ముస్లిం సమాజపు ప్రాధమిక బాధ్యత అయిన సంస్కరణా కార్యాన్ని విడిచివేయటం మాత్రమే. ఇది ఎంతటి బాధ్యత అంటే, దీనిని నిర్వర్తిస్తేనే ముస్లిం సమాజం దైవకారుణ్యానికి అర్హత సాధిస్తుంది. ఎప్పటివరకైతే ముస్లింలు సంస్కరణా కార్యాన్ని చేపట్టరో, అప్పటి వరకూ వీరి సమస్త ప్రయత్నాలన్నీ నిర్వీర్యమౌతూనే ఉంటాయి. బైబిల్లో పేర్కొన్నట్లు ఏవిధంగానైతే, ఒకప్పుడు ఇస్రాయేలీయుల పరిస్థితి ఉండేదో, అదేవిధంగా ఈ ముస్లింల పరిస్థితికూడా మారి పోయింది.

*"మీ ప్రవర్తనను గూర్చి ఆలోచించుకొనుడి. మీరు విస్తారముగా విత్తిననూ మీకు కొంచెమే పండెను. మీరు భోజనము చేయుచున్ననూ ఆకలితీరకయున్నది. పానము చేయు చున్ననూ దాహముతీరకయున్నది. బట్టలుకప్పుకొనుచున్ననూ చలి ఆగకున్నది. పనివారు కష్టము చేసి జీతము సంపాదించుకొనిననూ జీతము చినిగిపోయిన సంచిలో వేసినట్లుగా ఉన్నది"* –(హగ్గాయి 1:6) -(అర్-రిసాలాహ్, నవంబర్, 1990)

# III. పరిష్కారం

# 1.దేనిని దానిగా చూసే విధానం(de-linking policy)

సౌదీరాజు ఫైసల్ బిన్ అబ్దుల్ అజీజ్(1906-1975)అత్యంత నైపుణ్యం కలిగిన పాలకుడు. యావత్ ఇస్లామీయ ప్రపంచంలో అతనికి ఎంతో ఆదరణ ఉండేది. "నేను మస్జిద్-ఎ-అఖ్సాను సందర్శించి, అక్కడ నమాజ్ చదవాలని ఎంతగానో తాపత్రయ పడుతున్నాను" అని ఆయనగారు తరచుగా అంటుండేవారు. కాని తన ఈ కోరికను తీర్చుకోలేక పోయారు. చివరికి ఆయన అంతిమ ఘడియలు సమీపించి, ఈ ప్రపంచం నుండే నిష్క్రమించారు.

అయితే ఈవిధంగా జరగటానికి కారణం ఏమిటంటే, ఎప్పటివరకైతే యెరూషలేం (పాలస్తీనా)నుండి యూదుల పరిపాలన అంతమై, ముస్లింల పరిపాలన(ప్రభుత్వం) ఏర్పడదో, అప్పటివరకూ అక్కడ నమాజ్ చేయటం సాధ్యపడదని దివంగత శ్రీ ఫైసల్ భావించటమే. అటువంటి పరిస్థితుల్లో ఒకవేళ అక్కడికి వెళ్ళినట్లైతే, యేరూషలెంపై యూదుల రాజకీయ ఆక్రమణను లేక రాజకీయ దౌర్జన్యాన్ని అంగీకరించినట్లేనని ఆయన భావించేవారు. తన ఈ ఆలోచనాఅడ్డంకి కారణంగా ఆయనగారు యెరూషలెమ్ వెళ్లలేక పోయారు. తన ఈ అభిలాషను తన మనసులోనే ఉంచుకొని ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోయారు.

పైవిధమైన భావన షాహ్ ఫైసల్ వారి వ్యక్తిగత అభిప్రాయంకాదు. ఇది ఇస్లామియా పండితుల సార్వత్రికభావన. ఎప్పుడైతే యేరూషలెంపై యూదుల రాజకీయ ఆక్రమణ జరిగిందో, అప్పటి నుండికూడా వీరందరూ ఈ భావనను కలిగివున్నారు. 1917లో ఈ యేరూషలెమ్ టర్కీయుల చేతుల్లోనుండి, బ్రిటిష్ వారి ఆక్రమణలోనికి వెళ్లిపోయింది. ఆ తరువాత 1948లో పాక్షికంగానూ, 1967లో సంపూర్ణంగానూ దీనిపై యూదుల అధికారం స్థాపించబడింది. ఈ సందర్భంగా ఈజిప్టు అల్-అజ్హర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్(అల్-అజ్హర్)జారీచేసిన ఒకఫత్వా(declaration)వార్తాపత్రికల్లో ప్రచురిత

మైంది. దానిని మేము ఇక్కడ పొందుపరుస్తున్నాము. ఇతర ఇస్లామియాపండితుల అభిప్రాయం కూడా మనసా వాచా కర్మేణ కూడా ఇదే.

ఈజిప్టులోని ప్రాచీనధార్మిక విశ్వవిద్యాలయం జామియాఅల్-అజ్హర్ ముఫ్తి (principal) షేఖ్ జాదల్ హాఖ్ అలీ జాదల్ హాఖ్, ఈజిప్ట్ మరియు ఇతరదేశాలకు చెందిన ముస్లింలు బైతుల్ ముఖద్దిస్ మరియు అఖ్సా మసీదులకు వేళ్ళకుండ నిషేధాన్ని విధించాడు. ఈరెండు ప్రదేశాలు రాజకీయంగా స్వతంత్రం కానంతవరకు సామాన్య ముస్లింలు అక్కడకు వెళ్ళటం ఇస్లాంకు మరియు షరియత్కు కూడా వ్యతిరేకమని ఆయన ఫత్వా(తీర్పు) జారీచేశాడు. అందుకే, పాలస్తీనా మరియు బైతుల్ ముఖద్దిస్ నివాసులు తప్ప, ఇతర యావత్ ముస్లింలుకూడా ఇస్రాయీల్ నుండి రాజకీయ స్వాతంత్రం పొంద నంతవరకు మస్జిదేఅఖ్సాకు వెళ్లకూడదు. ఎందుకంటే, ముస్లింలు, తమ పవిత్రప్రదేశాలపై ఇస్రాయీల్ ఆధిపత్యాన్ని అంగీకరించారనే అర్థం(అపవాదు)వస్తుంది కాబట్టి. అల్-అజ్హర్ విశ్వవిద్యాలయపు ముఫ్తీ(principal)వారి ఫత్వా(decree)తరువాత ఈజిప్ట్ ప్రభుత్వం, బైతుల్ ముఖద్దిస్ సందర్శించటాన్ని తనపౌరులపై నిషేధం విధించింది.

-(నవా-ఎ-వఖ్త్ పత్రిక, లాహోర్, మే 19, 1995)

ఇదొక అత్యంత ముఖ్యమైన షరియత్కు సంబంధించిన అంశం. దీని విషయంలో ఖురాన్ మరియు సున్నత్(ప్రవక్త సాంప్రదాయం)ఆధారంగా ఏదైనా జ్ఞానపరమైన అభిప్రాయాన్నే (stand) అవలంభించాలి తప్పా, కేవలం వ్యక్తిగత ఆలోచన లేక కులమత ప్రాతిపదికన మాత్రం దీనిని చూడకూడదు. పాలస్తీనా మరియు బైతుల్ ముఖద్దిస్(పవిత్ర ఆలయం) పై నిజానికి ఇస్లాం అనుయాయులకే హక్కు ఉంది. వాటిని విడిపించటానికి ముస్లింలు శాంతి యుతంగా అన్నివిధాలైన ప్రయత్నాలనుకూడా తప్పకుండాచేయాలి. ఒకవేళ మనం ఖురాన్ మరియు సున్నత్లను లోతుగా అధ్యయనం చేసినట్లైతే, ఎవరైనా ఒక ముస్లిం ఇటువంటి పవిత్ర ఆలయంలో దైవప్రార్ధన చేయాలనుకున్నప్పుడు, ఒకవేళ ఆ ఆలయం ముస్లిమేతరుల ఆధీనంలో ఉన్నప్పటికీ, అక్కడకువెళ్ళి దైవాన్నిప్రార్థించటం ఏమాత్రం నిషేధం కాదని తెలుస్తుంది. అంతేకాకుండా ఈ ఆధునిక కాలంలో మతపరమైన స్వేచ్ఛకు

సంబంధించి అంతర్జాతీయ ఒప్పందాలు కూడా ప్రతిఒక్కరికీ తలుపులు తెరచిఉంచాయి. కాని పైవిధమైన ఫత్వా(తీర్పు)ల కారణంగా ప్రపంచంలోని ముస్లింలు తరతరాలుగా ఈ మహోన్నత వరంనుండి దూరంచేయబడి, మస్జిద్-ఎ-అఖ్సాలో ప్రవేశించి, అత్యంత పవిత్రమైన మూడవ పుణ్యక్షేత్రంలో దైవాన్ని ఆరాధించే భాగ్యాన్ని కోల్పోతున్నారు.

1995 ఆగస్టులో ఒక అంతర్జాతీయ సమావేశం జెరూషలెంలో జరిగింది. దానిని ఇటలీకి చెందిన ఒక క్రైస్తవుల సంఘం ఏర్పాటు చేసింది. ఆ సమావేశపు అంశం కూడా ఈ సమస్యకు సంబంధించిందే. ఆ సంఘం పిలుపు మేరకు ఈ వ్యాస రచయితనైన నేను కూడా హాజరయ్యాను. ఆ సందర్భంగా ఒక ఆంగ్లవ్యాసాన్ని నేను అక్కడ సమర్పించాను. దాని మకుటం: “ఇస్లాంలో శాంతి సిద్ధాంతం” (Policy of Peace in Islam) అనేది.

**ఆ వ్యాసాన్ని ఇక్కడ (తెలుగు భాషలో) పొందుపరచటం జరిగింది.**

ఖురాన్, తానుచూపే విధానాన్ని శాంతియుత మార్గాలు(5:12)అంటుంది. అంటే, Peaceful Policies అనిఅర్థం. ఖురాన్, సయోధ్యాసిద్ధాంతాన్ని అన్నిటికన్నా గొప్ప సిద్ధాంతమని చెబుతుంది(4:128). ఇంకా, “దేవుడు అశాంతిని ఇష్టపడదని కూడా (2:205)లో చెప్పటం జరిగింది. ప్రవక్త ఈవిధంగా ప్రవచించారు: “ఏవ్యక్తి విషయంలో నైతే ప్రజలు తమ ధనమాన విషయంలో క్షేమంగాఉంటారో, ఆ వ్యక్తి మాత్రమే దైవ విశ్వాసి” అని అన్నారు.

దీనినిబట్టి, ఇస్లాం శాంతియుత ధర్మమని అర్థమౌతుంది. అయితే ఈ సందర్భంగా ఒక అనుభవపూర్వకమైన ప్రశ్న ఎదురౌతుంది. అదేమిటంటే, ఈ ప్రస్తుత కాలంలో ఎల్లప్పుడూ ఏదోఒక కారణంతో ప్రజలమధ్య రాజకీయ లేక రాజకీయేతర విబేధాలు జనిస్తూనే ఉన్నాయి. వ్యక్తుల్లో మరియు జాతుల్లో కూడా. ముస్లిం మరియు మరోముస్లిం మధ్యన, అలాగే ముస్లిం మరియు ముస్లిమేతరుని మధ్యనకూడా ఈ విబేధాలు ఉన్నాయి. అటువంటప్పుడు ప్రజలు ఒకవేళ ఈ విబేధాలను భరించకుండా, వీటిని రూపుమాప - టానికి వెంటనే రంగప్రవేశం చేస్తే, అప్పుడు గొడవలు మొదలౌతాయి. తత్ఫలితంగా ఈ

ప్రపంచంలో ఇక ఎన్నడూ శాంతి స్థాపించబడదు. అయితే ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, ఇటువంటి పరిస్థితుల్లో ఇక శాంతికిగల లక్ష్యం ఏవిధంగా నెరవేరుతుంది? అనేది.

ఈ విబేధాలకు సంబంధించిన ఒకతాజా ఉదాహరణే జెరూషలేమ్ సమస్య. ఈ జెరూషలేమ్ ఒక అత్యంత పురాతనమైన నగరం. దీనికితోడుగా దీని ప్రత్యేకత ఏమిటంటే, కోటానుకోట్ల మందిప్రజలు దీనిని తమ పవిత్రస్థలంగా భావిస్తున్నారు. దీని విలక్షణమైన విశేషణమేమిటంటే, ఒకే సారూప్యత కలిగిన మూడుమతాల చరిత్రతో దీనికి సంబంధం ఉండటం.

జెరూషలేమ్ మూడు పెద్దమతాలైన యూదత్వాన్ని, క్రైస్తవ్యాన్ని మరియు ఇస్లాంను అనుసరించే ప్రజలకు వారిచారిత్రక జ్ఞాపకాలకు ఒక గుర్తుగాఉంది. వారి భావోద్వేగాలకు ఒక కేంద్రస్థాయిగా వుంది. యూదులవద్ద దీనిస్థానం ఏమిటంటే, వారు దీనిని తమ పూర్వవైభవానికి ఒక సజీవసాక్ష్యంగానూ మరియు తమజాతి చరిత్రకు కేంద్రబిందువు గానూ భావిస్తారు. క్రైస్తవులవద్ద దీనిస్థానం ఏమిటంటే, తమ ముక్తిప్రదాత అయిన యేసు యొక్క భౌగోళిక జ్ఞాపకచిహ్నం. ఇక ముస్లింలవద్ద దీని ప్రాధాన్యత ఏమిటంటే, గగన యాత్రలో ప్రవక్త ముహమ్మద్ వారు ఈ ప్రదేశంలో బసచేసి, సమస్త ప్రవక్తలకు కూడా తన నాయకత్వంలో సామూహిక నమాజ్ చదివించారనేది. ఈవిధంగా ఈ మూడుమతాల వారికి జెరూషలేమ్ ఒక సందర్శనాలయంగా మారిపోయింది. ఈ మూడు మతాలవారు కూడా ఇక్కడకువచ్చి తమ ఆత్మీయశాంతిని పొందటానికి ఇష్టపడతారు. అయితే ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, ఎప్పుడైతే ఈ మూడు మతాల వారికి ఇదొక పవిత్ర సందర్శనాలయంగా మారిపోయిందో, అప్పుడు ఏవిధంగా ఈ ముగ్గురి కోసం తెరచిఉంచాలి? అలాగే, వీరు అక్కడకు వెళ్ళి, తమ విశ్వాస భావోద్వేగాలద్వారా సంతృప్తిని పొందటానికి ఏ సమయాన్ని వారికి కేటాయించాలనే ప్రశ్నలు ఉద్భవిస్తాయి.

ఈరోజుల్లో ప్రతిచోటకూడా జెరూషలేమ్ మాదంటేమాది అనే నినాదాలే వినిపిస్తున్నాయి. ఈ నినాదం రాజకీయార్థంలోఉంది. అలాగే ప్రతి భాగస్వామికూడా ఈ నినాదాన్నే ఇస్తుంటాడు. అంటే, ప్రతిభాగస్వామి కూడా దీనిపై(అల్ -ఖదస్ / జెరూషలేమ్)పై తమ

ఆధిపత్యమే ఉండాలని భావిస్తున్నాడు. ఎందుకంటే, ఎప్పటివరకైతే దీనిపై తమవర్గపు రాజకీయ ప్రాబల్యం ఉండదో, అప్పటివరకు కూడా తాముఅక్కడ అసలైన పద్దతిలో తమ ఆరాధనా క్రతువులను నిర్వర్తించలేమని భావించటమే.

ఎవరైనా ఒక వ్యక్తిగాని లేక ఒక వర్గంగాని ఈ పవిత్ర ప్రాంతాన్ని సందర్శించటానికి, ఆ వ్యక్తివర్గం యొక్క రాజకీయ ఆధిపత్యాన్నేగనుక ఒక షరతుగా నిర్ణయించినట్లైతే, అప్పుడు ఈ నగరం ఆచరణాత్మకంగా ఆరాధనా ప్రాంతంగా కాకుండా ఒక యుద్ధమైదానంగా మారిపోతుంది. ఎందుకంటే, ఏదైనా ఒక ప్రాంతంపై రాజకీయ అధికారం అనేది ఏకకాలంలో ఏదోఒక మతవర్గానిదే అయిఉంటుంది. అలాంటప్పుడు మిగిలిన రెండు వర్గాలు కూడా రాజకీయ అధికారం కలిగిఉన్న వర్గానికి వ్యతిరేకంగా యుద్ధాన్ని రగిలిస్తాయి. ఈవిధంగా ఈ ప్రాంతమంతా శాశ్వతంగా యుద్ధాలకు మరియు వివాదాలకు నిలయంగా మారిపోతుంది. ఈ కారణంగా ఈ ప్రాంతం ఏ ఒక్కరికి కూడా -చివరికి రాజకీయ ఆధిపత్యం కలిగియున్న వర్గానికికూడా -శాంతియుతంగా తమ ఆరాధనాక్రతువులను నిర్వర్తించుకోవటానికి అనువుగాని ప్రదేశంగా మారిపోతుంది. అసలు జెరూషలేమ్ అంటేనే శాంతియుత నగరం(city of peace)అని అర్థం. కాబట్టి, ఈ సమస్య పరిష్కారం అవ్వటానికి(యేరూషలేము శాంతియుతంగా ఉండటానికి) ఒక మార్గనిర్దేశక సూత్రం(policy)ఎంతైనా అవసరంఉంది, దేని ఆధారంగానైతే ఈ ప్రత్యర్థులు శాశ్వతంగా మరియు సమాన ప్రాతిపదికన యేరూషలేమును దర్శించుకునే అవకాశం ఉంటుందో.

ఇక ఇస్లాం విషయానికివస్తే, ఖురాన్ మరియు హదీసుల్లో ఈ జెరూషలేముకు సంబంధించిన రెండుపరోక్ష ప్రస్తావనలు మనకు దొరుకుతాయి. ఖురాన్లోని 17వ అధ్యాయంలో మేరాజ్(ప్రవక్త మక్కానుండి జెరూసలంవరకు ఒక రాత్రికిరాత్రి వెళ్ళిన మహిమాన్విత ప్రయాణపు)ప్రస్తావన చేస్తూ..."*కొన్ని నిదర్శనాలను చూపటానికి తన దాసుణ్ణి ఒక రాత్రి మస్జిదెహరామ్(మక్కా) నుండి దూరప్రాంతపు దేవాలయం(సెనేగాగ్)*

*వద్దకు తీసుకుపోయిన ఆయన పరిశుద్ధుడు. ఆ దేవాలయపరిసరాలను ఆయన సుభవంతం చేశాడు"* –(ఖురాన్ 17:1)

కొన్నిప్రస్తావనల ప్రకారం, హిజ్రత్(మక్కా నుండి మదీనాకు వలసపోవటాని)కి ముందు సుమారు క్రీ.శ.622 ప్రారంభంలో ప్రవక్త ముహమ్మద్ వారికి ఒక అసాధారణమైన ప్రయాణపు అనుభవం ఎదురయ్యింది. దీనిని ఇస్లాం చరిత్రలో రాత్రియాత్ర మరియు గగన(మేరాజ్)యాత్రఅని పిలవటం జరుగుతుంది. ఈ ప్రయాణంలో ప్రవక్తవారు దేవుని మహిమాన్విత ఏర్పాటుద్వారా మక్కా నుండి జెరూషలేమ్ చేరుకున్నారు. అక్కడ ఆయన మస్జిదేఅఖ్సాలో సామూహిక ప్రార్థన (నమాజ్) చేయించారు.

మక్కాకు జెరూషలేం 800 మైళ్ళదూరంలో ఉందనే విషయం ఇక్కడ గమనార్హం. జెరూషలేం యొక్క రెండవ ప్రస్తావన హదీసు(ప్రవక్త ప్రవచనం)లో వస్తుంది. అల్-బుఖారి, ముస్లిం, అబూదావూద్, అన్-నిసాయి, అత్-తిర్మిజీ, అల్-మౌతా వంటి మొదలైన హదీసు(ప్రవచన గ్రంథా)ల్లో సాధారణమైన కొన్నిపదాల వ్యత్యాసంతో ఈ ప్రస్తావన వచ్చింది. అదేమిటంటే,(ముస్లింల)తీర్థయాత్రకు కేవలం మూడేమూడు మసీదులున్నాయి. వాటిలో మస్జిదేహరామ్(మక్కా), మస్జిదేనబవి(మదీనాలోని ప్రవక్త మసీదు) మరియు మస్జిదేఅఖ్సా(దేవాలయ ప్రాంగణం / సైనగాగ్). ఈ చివరి మసీదును కొన్నికథనాల్లో(రివాయాత్)లో మస్జిదేఏలియా అనే పదంకూడా ఉపయోగించటం జరిగింది. అంటే పాలస్తీనా మసీదు అని అర్థం.

కొన్ని కథనాల్లో(రివాయాత్)లో చెప్పబడిన విషయమేమిటంటే, ఈమూడు మసీదుల్లో ప్రార్థనచేస్తే, ప్రపంచంలోని ఇతరమసీదుల్లో చేసే ప్రార్థనలకన్నా ఎంతోఎక్కువ పుణ్య ఫలం లభిస్తుందనేది. ఒకవైపు జెరూషలేం మసీదు మస్జిదేఅఖ్సా యొక్క ప్రత్యేకత ఏమిటంటే, దీనిలో ప్రార్థనచేయటం మక్కా మరియు మదీనా మసీదుల్లో ప్రార్థన చేయటం తరువాత అత్యంతఎక్కువ ప్రాధాన్యత కలిగియున్న మసీదుఇది. ఇక రెండవవైపు ఖురాన్ నుండి మనకు తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఈ భూమండలంలోని ఏదైనా ఒకప్రాంతంపై రాజకీయ ఆధిపత్యమనేది ఏదో ఒకజాతికి

ఎల్లప్పుడూ ఉండదు. అది ప్రతికాలంలో కూడా చేతులు మారుతూఉంటుంది. ఒకప్పుడు ఒకజాతికి ఇవ్వబడితే, మరొకప్పుడు మరోజాతికి ఇవ్వబడుతుంది. ఈ విషయం ఖురాన్లో ఈవిధంగా చెప్పబడింది: *"మేము వీటిని ప్రజల మధ్యన త్రిప్పుతూఉంటాము"*అని.

-(3:140)

అయితే ఇప్పుడు ప్రశ్నఏమిటంటే, ఎప్పుడైతే సహజమైన ప్రకృతిచట్టం ప్రకారం జెరూషలేం యొక్క రాజకీయ ఆధికారం శాశ్వతంగా ఏదోఒక జాతివద్ద ఉండనప్పుడు, ఇస్లాం అనుయాయులు మస్జిదెఅఖ్సాలో ప్రతియుగంలో కూడా నిరంతరంగా ఆరాధన చేసే విషయం ఏమవ్వాలి? ప్రతిముస్లిం కూడా, మస్జిదెఅఖ్సా(దూరప్రాంతపు ఆలయ ప్రాంగణం)లో ప్రవేశించి అక్కడ సజ్దా(సాష్టాంగ నమస్కారం) చేయాలని సహజంగా కోరుకుంటాడు. ఎందుకంటే, అక్కడ ప్రవక్త మహనీయులు మరియు సమస్త ప్రవక్తలు కూడా సజ్దా చేశారుకాబట్టి. అయితే ఇప్పుడు ఈ దైవారాధనను గనుక ఒకవేళ రాజకీయ అధికారంతో ముడిపెట్టి, "ఈ ప్రాంతంపై ముస్లింలకు అధికారం లభించినప్పుడు మాత్రమే ఇక్కడ దైవారాధన చేయాలి" అనే నిబంధన పెట్టినట్లైతే, అప్పుడు కోటాను కోట్ల మంది ముస్లింలు, మాజీ సౌదీరాజు ఫైసల్ బిన్ అబ్దుల్ అజీజ్ మాదిరిగా తమ గుండెల్లోనే వారి ఈ కోరికను సమాధి చేసేసి స్వయంగా వారుకూడా సమాధి అయిపోతారు. "నేను ఈరోజు ఇక్కడ ఆ మహోన్నత ప్రభువుకు సాష్టాంగ పడుతున్నాను, ఎక్కడైతే ఇస్లాం ప్రవక్త ముహమ్మద్, సమస్త ప్రవక్తలతోపాటు ఏకేశ్వరునికి సాష్టాంగపడ్డారో" అనే విలువైన అనుభూతిని కూడా వారు కోల్పోతారు.

అయితే ఈ సమస్యకు పరిష్కారం, స్వయంగా ప్రవక్త ముహమ్మద్ ఆచరణలోనే ఉంది. ఆ పరిష్కారం ఏమిటంటే, సమస్యయొక్క రాజకీయకోణాన్ని విడిచిపెట్టి, దాని ఆరాధనా కోణాన్ని తీసుకోవాలి. సమస్యను తేలికగా తీసుకొంటూ, అవకాశాన్ని అందిపుచ్చు కోవాలి. ప్రవక్తవారి ఈ సాంప్రదాయాన్నే మేము "అల్ ఫస్లు బైనుల్ ఖజ్యతైన్"(de-linking policy / ఏవిషయాన్ని ఆవిషయంగా చూడటం లేక ఒకదానితో మరొకదాన్ని ముడిపెట్టకపోవటం) అని నామకరణం చేశాము.

దైవప్రవక్త ముహమ్మద్ సాంప్రదాయం(సున్నత్) ఈ క్రింది సంఘటనల ద్వారా మనకు తెలుస్తుంది:

1.ప్రవక్త ముహమ్మద్ క్రీ.శ.622 జులై నెలలో మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళిపోయారు. అక్కడ సుమారు ఒకటిన్నర సంవత్సరాల వరకు(క్రీ.శ.623 చివరి వరకు) బైతుల్ ముఖద్దిస్ వైపు తిరిగి నమాజ్ చేసేవారు. అలాగే ప్రవక్తవారి అనుచరులు కూడా ఇలానే చేస్తుండేవారు. క్రీ.శ.624 ప్రారంభంలో, దైవం తరపున "మీరు (ముస్లింలు)కాబాను మీ ఆరాధనాదిశ(ఖిబ్లాగా)నిర్ణయించుకొని, ఐదుపూటలా దాని వైపునకు తిరిగి దైవారాధన చేయండి" అనే దైవఆజ్ఞ ఖురాన్ 2:144లో అవతరించింది. ఎప్పుడైతే ఈ ఖిబ్లా(దిశ)మార్పుకు సంబంధించిన ఆజ్ఞ అవతరించిందో, అప్పుడే, "ఓ ముస్లింలారా! మీరు నమాజ్ మరియు సహనంతో సహాయం పొందండి" అనే ఆజ్ఞ కూడా ఖురాన్ 2:153లో అవతరించింది. సహనం అనే దానికి ఒక సాధారణమైన అర్థం ఉంది. కాని ఇక్కడొక ప్రత్యేకమైన అర్థంలో చెప్పబడింది. అదేమిటంటే, ఎప్పుడైతే కాబాను ఖిబ్లా (ప్రార్థనాదిక్కు)గా చేసుకోండనే ఆజ్ఞ అవతరించిందో, అప్పుడు ఆ కాబాలో 360 విగ్రహాలు ఉన్నాయి. భౌతికంగానైతే కాబా అప్పుడు దైవేతరారాధనకు కేంద్రంగా ఉంది. అటువంటి పరిస్థితుల్లో దైవవిశ్వాసులకు వారిమదిలో ఒక ఘర్షణావాతావరణం ఏర్పడు తుంది. అదేమిటంటే, "మేము ఏకేశ్వరోపాసకులమైఉండి, దైవేతరారాధనకు మరియు విగ్రహారాధనకు నిలయమైన ఒకకట్టడం వైపునకుతిరిగి ఎందుకు దైవాన్ని ఆరాధించాలి" అనేది. అప్పుడు దేవుడు, "మీరు ఈ వ్యవహారాన్ని ***సహనం*** అనే ఖాతాలో వేసి, నా ***ఆజ్ఞను*** పాటించండి" అని ఆదేశించాడు.

చరిత్ర ప్రకారంగా, ఈ పరిస్థితి మొత్తం ఆరు సంవత్సరాల(అంటే మక్కా విజయం)వరకు కొనసాగింది. ఖిబ్లా మార్పు తరువాత ఆరు సంవత్సరాల వరకుకూడా ముస్లింలు ఆ కాబా వైపునకే తిరిగి తమ నమాజ్ ఆచరించేవారు. అక్కడ వందల విగ్రహాలు ఉన్నప్పటికీ మరియు అది బహుదైవారాధనకు కేంద్రం అయినప్పటికీ. ఎప్పుడైతే మక్కా విజయం

లభించి అక్కడి నుండి విగ్రహాలను తొలగించటం జరిగిందో, అప్పుడు ఈ పరిస్థితి మారిపోయింది.

దీనిద్వారా ఇస్లాంచూపే ఒక ముఖ్యమైన సూత్రం మనకు తెలుస్తుంది. ఈ సూత్రాన్ని,అల్-ఫస్లు బైనల్ ఖజ్యతైన్ (de-linking policy / "ఏవిషయాన్ని ఆవిషయంగా చూడటం" లేక "ఒకదానితో మరొకదాన్ని ముడి పెట్టకపోవటం", లేక "రెండు విషయాలను తికమక పెట్టకపోవటం" అని చెప్పవచ్చు. ఈ సూత్రం ప్రకారం, కాబా మరియు విగ్రహాలను ఒకదాని నుండి మరొకదాన్ని వేరుపరచటం జరిగింది. విగ్రహాల ఉనికిని సహిస్తూ, కాబాను ఆరాధనా ఖిబ్లా (దిశ)గా చేసుకోవటం జరిగింది.

2. ఈ పరంపరలో రెండవనమూనా ఇస్రాయీల్ మరియు మేరాజ్(గగన యాన) సంఘటనలో మనకు లభిస్తుంది. ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ మేరాజ్ యాత్ర హిజ్రత్ (వలస)కు ముందు బహుశా క్రీ.శ.622లో జరిగింది. అప్పుడు జెరూషలేంపై ముస్లింల అధికారంలేదు సరికదా బహుదైవారాధకులైన ఇరానీయుల ఆక్రమణఉండేది. చారిత్రక ఆధారాల ప్రకారం, క్రీ.శ.614లో ఇరాన్ పాలకుడు ఖుస్రూపర్వేజ్ జెరూషలేంపై దాడిచేసి, క్రీ.పూ.63 నుండి రోమీయుల ఆధీనంలోఉన్న జెరూషలేంను స్వాధీనం చేసుకోవటం జరిగింది. రోమ్ పాలకులు(Heraclius)మరలా ఇరానీయులపై దాడిచేసి వారిని ఓడించి, రెండవసారి జెరూషలేంపై తమ ఆధిపత్యాన్ని స్థాపించారు. అప్పుడు ఇరానీరాజ్యపు రాజకీయ ఆక్రమణ క్రీ.శ.629లో అంతమైపోయింది.

దీనర్థం ఏమిటంటే, ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ తన వలసకుముందు ఎప్పుడైతే మేరాజ్ యాత్ర సందర్భంగా  యేరూషలెంలో ప్రవేశించి, మస్జిదెఅఖ్సాలో నమాజ్ చేశారో, అప్పుడు యేరూషలెంపై ఒకముస్లిమేతర చక్రవర్తి అయిన ఖుస్రూపర్వేజ్ అధికారం ఉండేది. దీనినిబట్టి, ఆరాధనను మరియు రాజకీయాన్ని ఒకదానితో మరొకదానిని ముడిపెట్టకూడదని ప్రవక్తవారి ఈ సాంప్రదాయం ద్వారా మనకు అర్థమౌతుంది.

3. ప్రవక్తవారి సాంప్రదాయంలో మూడవ ఉదాహరణ, హిజ్రత్ తరువాత క్రీ.శ.629లో మనకు లభిస్తుంది. అప్పుడు మక్కా, ఖురైషు బహుదైవారాధకుల ఆధీనంలో ఉండేది. అయినప్పటికీ ప్రవక్తవారు తన సహచరులతో మూడురోజుల కోసం మక్కాలో ప్రవేశించి, అక్కడ ఉమ్రా చేసి, కాబాప్రదక్షిణం కూడా చేశారు. ఈవిధంగా జరగటానికి కారణం కేవలం, ప్రవక్తవారు ఆరాధనా విషయాలను రాజకీయ విషయాలతో ముడిపెట్టకపోవటం మాత్రమే. మక్కాపై ముస్లింల రాజకీయ అధికారం నెలకొన్నప్పుడు మాత్రమే ఉమ్రా అనే ఆరాధనాక్రతువు నిర్వహించాలనే నిబంధనే గనుక ఉన్నట్లైతే, ప్రవక్త ముహమ్మద్ వారు ఎన్నటికీ తన అనుచరులను తీసుకొని అసలు మక్కాకు వెళ్ళేవారేకాదు.

ప్రవక్తవారి ఈ సున్నత్ వెలుగులో, జెరూషలేం యొక్క ప్రస్తుత సమస్యకు పరిష్కారం ఏమిటంటే, దానిపై రాజకీయ ఆక్రమణా సమస్యను, దానిలో దైవప్రార్థనా సమస్యనుండి వేరుచేయటం. పాలస్తీనా ముస్లింలైనా లేక ఇతర ప్రాంతపు ముస్లింలైనా, ఎవరైనాసరే వారు స్వతంత్రంగా అక్కడకువచ్చి, మస్జిదెఅఖ్సాలో దైవంకొరకు ప్రార్థన చేయాలి. దైవారాధనను రాజకీయ అధికారంతో కలగాబులగం చేయకూడదు.

ఒకమాటలో జెరూషలేం సమస్యకు ఏకైక ఆచరణాత్మక పరిష్కారమార్గం ఏమిటంటే, ఈవిషయంలో de-linking policy ప్రకారం ఇప్పటివరకు పైన ప్రస్తావించిన సూత్రాలను అనుసరించాలి. అంటే, ఏదైనాఒక వివాదాస్పద(conflict)విషయానికి సంబంధించిన రెండుకోణాలను ఒకదానితో మరొకదాన్ని వేరుగాఉంచాలి. ఇదే జెరూషలేం సమస్యకు ఆచరణాత్మక పరిష్కారం (మరీ ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో). జెరూషలేం యొక్క రాజకీయకోణాన్ని దాని ధార్మికకోణం నుండి వేరుగా ఉంచటం మన బాధ్యత. ఎందుకంటే, ప్రజలు తమ ఆరాధనను అక్కడ చేసుకోవటానికి ఏవిధమైన సైద్ధాంతిక ఆటంకం వారికి కలుగకూడదు కాబట్టి. అలాగే వారు ఎట్టిపరిస్థితుల్లో కూడా అక్కడకువెళ్ళి, స్వేచ్ఛాస్వతంత్రాలతో తమఆరాధనా భావోద్వేగాల స్వేద తీర్చుకోవాలి కాబట్టి. -(అర్-రిసాలాహ్, నవంబర్, 1995)

## చారిత్రక వ్యత్యాసం

జెరూషలేంపై ముస్లింల మొదటి ఆక్రమణ క్రీ.శ.638లో జరిగింది. ఆ తరువాత క్రీ.శ. 1099లో మరలా క్రైస్తవుల ఆధీనంలో వెళ్లిపోయింది. మరలా 88 సంవత్సరాల తరువాత క్రీ.శ.1187లో సలాహ్‌ఉద్దీన్ అయ్యూబి జెరూషలేంపై తిరిగి ముస్లింల పరిపాలనను స్థాపించాడు.

ఈవిధంగా పదకొండవ మరియు పన్నెండవ శతాబ్దాలమధ్యన సుమారు 90సం;ల కాలం వరకుకూడా జెరూషలేం ముస్లిమేతరుల ఆధీనంలోఉండేది. చరిత్రలో ఈకాలం, మతస్వేచ్ఛ ఇంకా ప్రారంభంకాని కాలమని చెప్పవచ్చు. ప్రపంచంలో ప్రతిచోటకూడా మతహింసాకాండ (religious persecution) తాండవిస్తున్న కాలం అది. కాబట్టి, జెరూషలేంపై క్రైస్తవుల ఆక్రమణతో ముస్లింలు అక్కడ ప్రవేశించటం కూడా ఆగిపోయింది. ఒక సుదీర్ఘకాలం వరకు ముస్లింలు మస్జిదె అఖ్సాను సందర్శించే భాగ్యాన్ని కోల్పోయారు.

కాని క్రీ.శ.1967లో ఎప్పుడైతే ఈ జెరూషలేం యూదులఆధీనంలో వచ్చేసిందో, అప్పుడు కాలం పూర్తిగామారిపోయింది. అయితే ఇప్పుడు యావత్ ప్రపంచంలో మతస్వేచ్ఛను ప్రతివ్యక్తి యొక్క జన్మహక్కుగా భావించటం జరుగుతుంది. అయితే మారిపోయిన ఈకాలం ఎంతటి బలమైందంటే(ప్రయోజనకరమైందంటే) ముస్లింలు మస్జిదెఅఖ్సాలో ప్రవేశించి అక్కడ దైవాన్నిప్రార్థించే హక్కును, జెరూషలేంపై అధికారం చెలాయిస్తున్న ఈనాటి పాలకులు కూడా ఎంతమాత్రం హరించలేరు.

కాని ముస్లింలు ఈ ఆధునిక అవకాశాన్ని వినియోగించుకోలేకపోయారు. దీనికి సాధారణమైన కారణం ఏమిటంటే, వారు మారుతున్న కాలాన్ని అర్థం చేసుకోవటంలో విఫలమైపోయారు. కాబట్టి, పూర్వపుసాంప్రదాయ ప్రభావంకారణంగా వారు జెరూషలేం ను దర్శించలేకపోతున్నారు. క్రొత్తప్రభుత్వమైతే మాత్రం వారిని అడ్డగించటంలేదు. కేవలం తమ స్వయంకల్పిత సిద్ధాంతం ఆధారంగా మాత్రమే వారు అక్కడకు వెళ్ళటం నిషేధించుకున్నారు.

## సాధారణ వర్తింపు సూత్రం

ప్రస్తావిత షరియాశాసనాంగం చూపించే ఒకసూత్రం ఏమిటంటే, దేనిని దానిగా చూడటం / de-linking policy). దీని సంబంధం కేవలం ఒక్క జెరూషలేంతోగాని లేక బైతుల్ ముఖద్దిస్తోగాని ముడిపడిలేదు. ఇదొక సర్వసాధారణమైన షరియాసూత్రం. జీవితపు అన్ని వివాదాస్పద సమస్యలకుకూడా ఇది వర్తిస్తుంది. షరియత్ చూపించే ఈ సూత్రాన్ని ముస్లింలు అర్థం చేసుకోలేని కారణంగా నిరంతరంగా వీరు ఒకమహోన్నత అనుగ్రహాన్నుండి దూరమైపోతున్నారు(అంటే, మస్జిదెఅఖ్సాలో ప్రవేశించి అక్కడ నమాజ్ చేయలేకపోతున్నారు). ఇదేవిధంగా ఎంతో విస్తారమైన తమసామూహిక జీవితంలో కూడా ఈసూత్రాన్ని గమనించకపోవటం వలన యావత్ ప్రపంచంలోని ముస్లింలు అతి భయంకరమైన నష్టాలను కొనితెచ్చుకుంటున్నారు. ఈఆధునిక పరిస్థితులు ముస్లింల కోసం ప్రతిచోటా ధార్మిక మరియు సందేశకార్యాచరణకు కావలసిన సదవకాశాలను తెరచిఉంచాయి. కాని ముస్లింలు ఈ విలువైన అవకాశాలను వినియోగించటంలో విఫలమైపోయారు.

వీటన్నిటికి ఏకైకకారణం కేవలం షరియత్ చూపించే ఈ de-linking policy(దేనిని దానిగా చూసే సూత్రాన్ని) అర్థం చేసుకోకపోవటమే.

ఈసూత్రం కోరేది ఏమిటంటే, ముస్లింలు ధార్మిక కోణాన్ని మరియు రాజకీయ కోణాన్ని వేరువేరుగా ఉంచాలనేది. ముస్లింలు రాజకీయాన్ని దానినిర్ధిష్ట పరిధిలో ఉంచుతూ ధార్మిక మరియు సందేశ అవకాశాలను సంపూర్ణంగా వినియోగించు కోవటానికి బదులు, ప్రతిప్రాంతంలోకూడా సంపూర్ణ ఇస్లామియా విప్లవం అనేపేరుతో రాజకీయ అధికారులతో తలపడ్డారు. పర్యవసానంగా ఆధునికయుగపు మహోన్నత అవకాశాలను ఉపయోగించుకోకుండా ఉండిపోయి, కేవలం పతనాన్ని మరియు విధ్వంసాన్ని మాత్రమే తమ ఖాతాలో వేసుకున్నారు.

ఈమధ్యన ముస్లిముల్లోని ఒకవర్గంలో, ఇస్లాం ఒకధర్మం కూడానూ మరియు ఒకరాజ్యం కూడానూ అనేఒక నినాదం బాగా ఉచ్చరించబడుతుంది. ఇదేనేపద్యంలో నేనొక విదేశీ ప్రయాణంలో ఉన్నప్పుడు కొందరు అరబ్బు యువకులు, "ధర్మం(మతం)వేరు, ప్రభుత్వం వేరు" అనే విషయంలో మీ అభిప్రాయం ఏమిటని నన్ను అడిగారు. దానికి నేను, "భావజాలం ప్రకారంగానైతే రెండిటిలో ఏ బెధమూలేదు కాని కార్యాచరణ ఆవశ్యకత పరంగానైతే మాత్రం రెండిటిలో చాలా వ్యత్యాసముంది" అని సమాధానం ఇచ్చాను.

ఏదైనా ఒకసిద్ధాంతం లేక ఒకదృక్పథమనేది ఆదర్శవాద సూత్రాల(idealism) ఆధారంగా నిర్మించటం జరుగుతుంది. కాని ఆచరణ కోర్స్ విషయానికి వస్తేమాత్రం, అది ఎల్లప్పుడూ పరిస్థితులకు మరియు అవసరాలకు అనుగుణంగా మారిపోతుంది. ఇదొక సర్వసామాన్య సూత్రం. జీవిత సమస్తవ్యవహారాల్లో ఏ వ్యవహారంకూడా దీనికి మినహాయింపుగా లేదు. ఇదేవిధంగా దీని సంబంధం ఇస్లాంతో కూడా ముడిపడిఉంది. నిస్సందేహంగా విశ్వాస పరంగానైతే ఇస్లాంలో ధర్మం మరియు రాజకీయం రెండుకూడా మిళితమైఉన్నాయి. కాని ఎప్పుడైతే కార్యాచరణప్రణాళికను రూపొందించటం జరుగుతుందో అప్పుడు, ఆనాటి వాస్తవపరిస్థితులను పరిగణలోనికి తీసుకోవటం అత్యంత ప్రధానం.

విశ్వాసం(భావజాలం) మరియు కార్యాచరణ అనే ఈ వ్యత్యాసాన్ని అనుసరించి, ఏదైనా ఒక అధికార ప్రభుత్వానికి(established government)కి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయటమనేది ఇస్లాంలో నిషేధించటం జరిగింది. అది ఇస్లామేతర ప్రభుత్వమైనా లేక ఆ ఇస్లామేతర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయచర్యను చేపట్టిన ఇస్లాం ధ్వజవాహకుల దళమైనసరే. ఎందుకంటే, ఆచరణారిత్యా ఇటువంటి చర్యలు ఉపద్రవానికి మరియు దౌర్జన్యానికి మరింత ఆజ్యం పోస్తాయేతప్ప, వాటి అంతానికి మాత్రం కాదు.

ఈ ప్రతికూల కార్యాచరణా పరిస్థితులు వివిధ రకాలుగా ఉంటాయి. ఉదాహరణకు అందులో ఒకరూపం ఏమిటంటే, ఒక ప్రభుత్వం ఇస్లాం అనుయాయులను పూర్తిగా అణగద్రొక్కేంతటి ధృడమైనదిగానూ మరియు సుస్థిరమైనదిగానూ ఉంటుంది. చివరికి ఆ

ప్రభుత్వం ఇటువంటి విప్లవకారుల పునరుత్పత్తిని నిరోధించటానికిగాను మసీదు, మందిరం, జర్నలిజం, విద్యాసంస్థలు మరియు ఇతర సమస్త వ్యవస్థలపై కూడా తన పూర్తిఅధికారాన్ని స్థాపించి, తన ప్రత్యర్థులకు ఎటువంటి అవకాశాలు కూడా లభించకుండా చేసేస్తుంది. ఆ ప్రభుత్వ దౌర్జన్యం ఒకప్పుడు ఒకప్రత్యేక పరిధికి పరిమితమై ఉంటే, ఇప్పుడు సామూహిక జీవితంలోని ప్రతిభాగానికీ అది విస్తరించిపోతుంది.

ఈరకమైన విధ్వంసకర చర్యలకు ఉదాహరణలే కాశ్మీర్, చెచెన్య, బోస్నియా, బర్మా, ఫిలిప్పీన్, ఈజిప్ట్, అల్-జజైర్ మొదలైనవి మనకు కనబడతాయి. ఇస్లాంపేరుతో ఈ ప్రాంతాల్లో ఏ కార్యాచరణైతే నిర్వర్తించటం జరిగిందో, దానివలన కేవలం విధ్వంసం మాత్రమే పెరిగిందితప్పా, ఇస్లాంకు ఏమాత్రం లాభం కలగలేదు.

ఇక రెండవరూపం ఏమిటంటే, సమాజంలో ఆదరణా సామర్ధ్యం లభించకపోవటం. అందుకే భౌతికమైన కార్యాచరణ విజయం సాధించినప్పటికీ, సమస్త త్యాగాలుకూడా విఫలమైపోయాయి. వీటికి మంచి ఉదాహరణలు పాకిస్తాన్, ఆఫ్ఘానిస్తాన్ మరియు ఇరాన్ దేశాలలో మనం చూడగలం. మతాన్ని మరియు ప్రభుత్వాన్ని ఒకటిగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈదేశాల్లో హంగామాతో కూడిన చర్యలతో రాజకీయమార్పు తీసుకురావటం జరిగింది.

కాని వాస్తవపరిణామం ఏమైంది? ఎప్పుడైతే రాజకీయమార్పు అమల్లో వచ్చేసిందో అప్పుడు తెలిసింది, మతం మరియు రాజకీయం ఒకేచోటఉండే వ్యవస్థను స్థాపించటం సాధ్యంకాని విషయమని. ఎందుకంటే, సమాజం దానికోసం సిద్ధంగాలేదు కాబట్టి. పాకిస్తాన్ను ఇదే నినాదంపై నిర్మించటం జరిగింది. కాని ఎప్పుడైతే పాకిస్తాన్ స్థాపించబడి పోయిందో, అక్కడిప్రజల్లో దూకుడు, భోగలాలసత్వం, పరస్పరఘర్షణలు అక్కడ రాజ్య మేలుతున్నాయితప్పా, ఇస్లామీయ రాజ్యం మాత్రంకాదు. ఇదేవిధంగా ఆఫ్ఘనిస్తాన్లోకూడా తమ విపరీత త్యాగాలద్వారా రాజకీయ నాయకులను మార్చటం జరిగింది. కాని ఎప్పుడైతే రాజకీయలక్ష్యం నెరవేరిపోయిందో అప్పుడు, ఆఫ్ఘనిస్తాన్లోని వివిధతెగల నాయకులు పరస్పరం పోట్లాడుకొని యావత్ దేశం సర్వనాశనం అవ్వటానికి కారకులు

అయ్యారు. అచ్చం ఇదేవిధంగా ప్రజలు చైతన్యం కాకుండానే విశ్వవ్యాప్త హడావిడి హంగామాలద్వారా ఇరాన్లో కూడా రాజకీయమార్పు తీసుకురావటం జరిగింది. ఈ మార్పును ఇస్లామియా మార్పుగా కొంతకాలం వరకు ప్రచారం చేయటం జరిగింది. కాని ఎప్పుడైతే ఈప్రచారం మందగించిపోయిందో, అప్పుడు తెలిసొచ్చిన విషయం ఏమిటంటే, తాము ఆశించిన సమాజం ఇంకా ఇరాన్లో తయారు కాలేదనేది. అందుకే నామమాత్రపు విప్లవం దేశంలో వినాశనాన్నితప్ప దేనిలోకూడా అభివృద్ధిని కలిగించజాలదు అనే విషయం కూడా తెలిసింది.

ఈ ఉదాహరణలు నాల్గవఖలీఫా అయిన హ్రజత్ అలివారి ఒక మాటను గుర్తు చేస్తున్నాయి. ఆయన కాలంలోని ఖిలాఫత్(ఇస్లామి చట్టపరిపాలన)లోని ఇస్లామియా ప్రపంచంలో అతిపెద్ద అలజడి చెలరేగిపోయింది. అప్పుడొకవ్యక్తి అలివారితో, అబూబకర్ మరియు ఉమర్ వారి కాలంలో ముస్లిం ప్రపంచపు స్థితిగతులు సవ్యంగా ఉండేవి, కాని మీకాలంలో అవి క్షీణించిపోయాయని అన్నాడు. అయితే దానికి కారణం ఏమిటో అలివారు ఈవిధంగా తెలిపారు:"అబూబకర్ మరియు ఉమర్, నాలాంటి ప్రజలపై అధికారులుగా ఉండేవారు. నేను మీవంటి ప్రజలపై అధికారిగా ఉన్నాను". దీనినిబట్టి తెలిసిన విషయం ఏమిటంటే, ప్రవక్తసహచరుల(సహాబా) వంటి అధికారులు ఉన్నప్పటికీ సమాజంలో అలి వంటివారు పెద్దసంఖ్యలో ఉండాలనేది. ఒకవేళ హ్రజత్ అలి వంటివారు సమాజంలో గనుక లేకపోతే, అప్పుడు సహాబాల ప్రభుత్వం ఉన్నప్పటికీ వాస్తవార్థంలో ఏవిధమైన గొప్పవ్యవస్థను స్థాపించటం కూడా సాధ్యంకాదు.

దీనినిబట్టి అర్థమౌతున్న విషయమేమిటంటే, ధర్మం(మతం)మరియు అధికారం (ప్రభుత్వం)ఒకవేళ విశ్వాస(భావజాల)పరంగా ఒకటైనప్పటికీ కార్యాచరణ ప్రకారంగా మాత్రం ఈ రెండిటిని విడివిడిగా చూడాలి. ధర్మానికి(మతానికి) సంబంధించిన భాగం ఏదైతేఉందో, దానిని ఆచరించే బాధ్యత ఒకవ్యక్తి ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. ఇటువంటి ఆజ్ఞలు ఎల్లప్పుడూ ఆ వ్యక్తిపై విధి(తప్పనిసరిగా ఆచరించటం)చేయబడి ఉంటాయి. అలాగే సమాజంలోని ప్రజలందరూ కూడా వీటిని తప్పకుండా పాటించాలి.

ఇక ధర్మంప్రకారం అమల్లో తేవలసిన రెండవభాగమనేది సామూహిక పరిస్థితులు మరియు సామూహిక అంగీకారంపై ఆధారపడిఉంటుంది. ధర్మఆజ్ఞాలకు సంబంధించిన ఈ రెండవభాగంలో వీటికి(దైవాజ్ఞలకు)అనుకూలంగా ప్రజల అభిప్రాయాలను సామూహికంగా మలచటానికి కృషిచేయటం.

"ఇస్లాంలో ధర్మం(మతం) మరియు రాజకీయం ఒక్కటే" అనే నినాదాన్నిచ్చి, ఒకవేళ ఎవరైనా ఒకవ్యక్తి ప్రారంభదశలోనే సామూహిక చట్టాలను అమలుపరచాలనే ఉద్యమాన్ని నడిపినా, లేక అధికారాన్ని చేజిక్కించుకొని సామూహిక చట్టాలను అమలు పరచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వాన్ని ఆక్రమించే కృషిచేసినా, అటువంటి చర్యలు సరాసరి ఇస్లాంవ్యతిరేక చర్యలుగానూ మరియు పనికిమాలిన వ్యర్థమైనచర్యలుగానూ పరిగణింప బడతాయి. అటువంటి అన్నిచర్యలుకూడా వాటి ప్రతిఫలంరిత్యా కల్లోల కారకాలేతప్పా ఇస్లామియా ఆజ్ఞలు మాత్రం కాజాలవు.

సమయసందర్భాలనుబట్టి విశ్వాసం మరియు ఆచరణ అనే విషయాల్లో వ్యత్యాసమనేది ఏదోఒక రూపంలో యావత్ ఇస్లామీయఆజ్ఞల్లో మనకుకనిపిస్తుంది. ఉదాహరణకు, ప్రతి ముస్లిం కూడా జకాత్ మరియు హజ్ ఈరెండిటిని విధి(ఫర్జ్)ఆరాధనలుగా తప్పకుండా విశ్వసించాలి. కాని వాటి ఆచరణాబాధ్యత మాత్రం కేవలం అర్హులైనవారికి మాత్రమే వర్తిస్తుంది. అందుకే, de-linking policy / ఏ విషయాన్ని ఆ విషయంగా చూడటం / ఒకదానితో మరొకదాన్ని ముడిపెట్టకపోవటమనే నేర్పరితన సూత్రాన్ని(intelligent theory) ని సమస్త ధార్మిక విషయాల్లో కూడా అనుసరించాలి.

ఈ ప్రస్తుతయుగంలో ముస్లింలు ప్రతిచోటకూడా అనేక కష్టాలకు కడగండ్లకు బలైపో తున్నారు. ఎవరైతే అనేక కుట్రలుపన్ని తమను ఈ దుర్భరపరిస్థితులకు గురిచేశారో, ఆ ఇస్లాం శత్రువులను తమ ఈ దుస్థితికి బాధ్యులుగా భావిస్తున్నారు. కాని ఇదొక అబద్ధం. స్వయంగా ముస్లింలే ఇస్లాంను ఇష్టపడటం లేదు. ఎందుకంటే, ఖురాన్ మరియు హదీస్ ప్రకారం, ఆ దేవుడు విశ్వాసులకు సంరక్షకుడు. అటువంటప్పుడు ఈ సత్యతిరస్కారులు

ఇస్లాం అనుయాయులను ఏవిధంగా తమ కుట్రలకు బలిచేయగలరు? ఇంకా దేవుడు వీరికి ఎందుకు సహాయపడటం లేదు?

వాస్తవం ఏమిటంటే, ఈరోజు ముస్లింలు ఏ దుర్భరపరిస్థితులకు గురైఉన్నారో, అవన్నీ కేవలం కృత్రిమమైనవి. ఇవన్నీ, de-linking policy/ఏ విషయాన్ని ఆ విషయంగా చూడటం లేక ఒకదానితో మరొకదాన్ని ముడి పెట్టకపోవటం అనే ప్రవక్తసాంప్రదాయాన్ని అర్థం చేసుకొనకపోవటం వలన వచ్చిన చేదుపరిణామాలు మాత్రమే. ఈనాటి ముస్లిం నాయకులు స్వయంగా నిర్మించిన సిద్ధాంతం ఏమిటంటే, ఎప్పటి వరకైతే రాజకీయ ప్రాబల్యం లభించదో, అప్పటివరకుకూడా ధర్మావలంభన సాధ్యంకాదు అనేది. ఈ స్వకల్పిత సిద్ధాంతం కారణంగావారు ప్రతిచోటా అనవసరంగా రాజకీయ అధికారులతో తలపడుతున్నారు. తత్ ఫలితంగా ఎంతో విలువైన ధార్మిక అవకాశాలు చేజారి పోతున్నాయి.

సరిగ్గా ఇదేప్రదేశంలో ముస్లింల అభివృద్ధిప్రయాణం ఆగిపోయింది. తమదారులు మూసుకుపోయాయని ముస్లింలు ఇప్పుడు గ్రహిస్తున్నారు. కాని ఈ ప్రపంచంలో ఏ ఒక్కరికీ ఎప్పుడూ మార్గాలు మూసివేయబడవు. అయితే కొన్నిసందర్భాల్లో మార్గాలు మూసుకుపోతాయి, ఎప్పుడైతే స్వయంగా ఆవర్గమే తనమార్గాలను మూసేసుకుంటుందో.

ఈనాటి ముస్లింలతో ఇదే వ్యవహారం నడుస్తుంది. ముస్లింలు పై ప్రస్తావిత ప్రవక్త సాంప్రదాయాన్ని పాటించటంలేదు. వారు ధార్మిక విషయాలను రాజకీయ విషయాలతో విడదీయటంలేదు. వారు ప్రతిచోటా పాలకవర్గాలతో ఢీ కొంటున్నారు. ఎందుకంటే, రాజ్యాధికారం లభించకపోతే ధర్మావలంభన కూడా సాధ్యంకాదని భావించటమే.

నిస్సందేహంగా ఇదొక కలతల విషయమేతప్పా ధార్మిక వాస్తవంకాదు. ముస్లింలు చేయవలసిన పని ఏమిటంటే, వారు వెంటనే ధార్మికవిషయాలను రాజకీయ అధికార విషయాన్నుండి వేరుచేసేయాలి. ఇంకా అధికార మార్పిడికన్నా ముందు ఏ అవకాశాలైతే దొరుకుతున్నాయో, వాటిని సంపూర్ణంగా ఉపయోగించుకోవాలి. ప్రవక్తవారి ఈ వివేకాన్ని

అమలుపరచిన వెంటనే, వారికొరకు సమస్తద్వారాలుకూడా తెరచుకోవటం వారు స్వయంగా చూస్తారు. ఇక జీవితంలో వారికోసం ఏద్వారం కూడా మూసివేయబడదు.

- (అర్-రిసాలాహ్, నవంబర్, 1995)

# 2. ప్రకృతి ధర్మం

స్పెయిన్లోని ముస్లింలతో ఏవిధంగా ప్రవర్తించటంజరిగిందో, దానికి కారణం, శిలువ (క్రుసేడ్)యుద్ధాలకు ప్రతీకారంగానే ఆవిధంగా జరిగిందనేది సర్వసామాన్యంగా భావించబడుతున్న విషయం. ఈ క్రుసేడ్ యుద్ధాలు పదమూడవశతాబ్దపు చివరి అంకంలో సమాప్తమయ్యాయి. మొదటి ప్రపంచయుద్ధం(1914)వరకు జరిగిన ఇటువంటి సమస్త ఘటనలకు ఒకేఒక నిర్వచనం కారణమని కవి షిబ్లీనొమాని గారు ఈవిధంగా అన్నారు:"*ఎప్పటివరకు మాతో అయ్యూబి విజయ ప్రతీకారం తీర్చుకోగలరు. శిలువయుద్ధపు(crusades)దృశ్యాలు ఎప్పటివరకు మాకు చూపించగలరు?*" అని. ముస్లిం మేధావుల్లో ఇదేఆలోచన ఇప్పటికీ ఇలానే నిలిచివుంది. అందుకేవారు పాలస్తీనా మొదలు బోస్నియా వరకుగల సమస్త ఘటనలనుకూడా ఇటువంట ప్రతీకారాత్మక చర్యలతో పోల్చుతూ మరలా రెండవసారికూడా అదేఖాతాలో జమకడుతున్నారు. కాని ఆవిధంగా పోల్చటం ఖురాన్ మరియు ప్రకృతి ధర్మం, ఈ రెండిటికి కూడా పూర్తివిరుద్ధం.

స్పెయిన్లో ముస్లింరాజ్యం పతనావస్థకు చేరినకాలమే, చరిత్రకారుడు ఇబ్నెఖల్దూన్ కాలం. అతను తన రచన "ముఖద్దమ"లో చరిత్ర మరియు ప్రకృతి సంబంధమైన ఒకనియమాన్ని ఈవిధంగా తెలిపాడు:"ప్రతిరాజ్యము మరియు ఉన్నత శిఖరాలకుచేరిన జాతి ఏదో ఒకరోజు పతనానికి గురవ్వకతప్పదు" అని.

-(ముఖద్దమ ఇబ్నెఖల్దూన్ అధ్యాయంలో 172 వ పేజీ)

వాస్తవమేమిటంటే, ఈ ప్రాపంచిక వ్యవస్థ, ఒక ఛాలెంజ్(సవాల్)అనే సిద్ధాంతంపై నిర్మితమైన వ్యవస్థ. దీనిని ఖురాన్లో ఒకచోట,"*ఇవి కాలం యొక్క మిట్టపల్లాలు. వాటిని మేము ప్రజలమధ్యన త్రిప్పుతూఉంటాము*" అని(3:140)లో చెబితే, మరోచోట (7:24) లో "*మీరు ఒకరికొకరు ప్రత్యర్థులు*" అనే పదాలతో నిర్వచించటం జరిగింది. ఈలోకంలో ఏదైనాఒకజాతి ఉన్నతశిఖరాలకు ఎదుగుతుందంటే, అది మరోజాతికి ఒకసవాల్ (ఛాలెంజ్)వంటిది. ఈ సవాల్ కారణంగా, పతనావస్థజాతి సామర్థ్యాలు మేల్కొనటం

కొరకు శ్రీకారం అవుతుంది. అప్పుడు అది ఎదిగి, ఆధిపత్యాన్ని సాధిస్తుంది. ఈవిధంగా జాతుల ఉత్థానపతనాల మధ్య వివిధరూపాల్లో పోటీతత్వము ఎల్లప్పుడూ ఉంటూనే ఉంటుంది. ఇటువంటి పోటీతత్వము మరియు సవాళ్ళు(ఛాలెంజెస్) సమస్త మానవాళి అభివృద్దులకు ఏకైకమెట్టు. ఈకార్యాచరణ నడుమ, ఒకజాతి విజయం సాధిస్తే, మరో జాతి అపజయానికి బలౌతుంది. కాని సామూహికంగా మానవాళి ప్రయాణం మాత్రం అభివృద్ధి వైపునకే సాగుతుంది. పతనమైనజాతి తనకు ఎదురైన సవాలును స్వీకరించి, మరలా ఉన్నతశిఖరాలకు చేరుకునే అవకాశం ఉంటుంది. కాని, ఫిర్యాదుల మరియు ఆందోళనల విధానాన్ని చేపట్టినజాతి మాత్రం దేవుని ఈ ప్రపంచంలో తన గమ్యానికి చేరుకోజాలదు.

ప్రతికారభావన కేవలం విద్వేషభావాలను మాత్రమే రెచ్చగొడుతుంది. కాని దీనికిభిన్నంగా మానవనైజ ఆధారితభావనమాత్రం, మనిషి తనకుఎదురైన సవాల్(ఛాలెంజ్)ను స్వీకరించి, దానితోపోరాడి, తానుకోల్పోయినస్థానాన్ని మరింతఅధికంగా సాధించటానికి అతనిలో భావోద్వేగాన్ని జనింపజేస్తుంది. -(అర్-రిసాలాహ్, డిసెంబరు1997)

# 3. మదీనాలో మూడు మతాల వారి సమావేశం

ఇస్లాంప్రవక్త ముహమ్మద్, ముస్లిమేతరులు మసీదులోవచ్చి తమపద్ధతిప్రకారం దైవ ఆరాధన చేసుకోవటానికి అనుమతించారు. కాని అదే ప్రవక్తను అనుసరించేవారి పరిస్థితి ఏవిధంగా ఉందంటే, కనీసం ఈ ముస్లిమేతరులు మసీదులోవచ్చి, దేవుడు చూపించిన ఆరాధనా విధానాన్ని స్వయంగా తమకళ్ళతో చూడటానికికూడా అంగీకరించటం లేదు.

హిజ్రత్ (ప్రవక్తవారు మక్కా నుండి మదీనాకు వలసవెళ్ళిన) 10వ సంవత్సరంలో, నజ్రాన్ (జోర్డాన్)నుండి క్రైస్తవుల ఒక ప్రతినిధిబృందం మదీనావచ్చింది. అప్పుడు మదీనా ఇస్లాంకు ఒక కేంద్రంగా మారిపోయింది. అలాగే యూదులు కూడా ఒకపెద్ద సంఖ్యలో అక్కడే ఉండేవారు. 20మంది ప్రముఖ క్రైస్తవులప్రతినిధి బృందం మదీనాకు వచ్చినప్పుడు యూదులుకూడా వచ్చి ఆ బృందంతో కలిసేవారు. ఈవిధంగా ఆనాటి మూడు ప్రముఖ మతాలవారి సమావేశం జరిగింది. అందుకే డాక్టర్ హైకల్ దీనిని మూడు మతాల సదస్సు అనే బిరుదును ఇవ్వటం జరిగింది. - (ప్రవక్త జీవితం, 234వ పేజీ)

ఇబ్నె ఇస్హాఖ్ ప్రవక్త జీవిత చరిత్రలో ఈవిధంగా రాస్తున్నారు: "ప్రవక్తవారి వద్దకు నజ్రాన్ నుండి క్రైస్తవుల ఒక ప్రతినిధిబృందం వచ్చింది. వీరి సంఖ్య 60 మంది. వారిలో 14 మంది అత్యంత ప్రముఖులు. వీరందరూ అసర్ నమాజ్ సమయంలో మస్జిద్-ఏ-నబవిలో ప్రవేశించారు. అప్పుడు వారి ప్రార్థనాసమయం కావచ్చింది. (బహుశా ఆరోజు ఆదివారమైవుండవచ్చు)వారు మస్జిదేనబవి(ప్రవక్తమసీదు)లో తమప్రార్థన చేసుకోవటానికి నిలబడ్డారు. వారు తూర్పువైపునకు తిరిగి తమనమాజ్ చేసేవారు(ముస్లింల వలే కాకుండా). అప్పుడు అక్కడిప్రజలు(ముస్లింలు)వారిని వారించటానికి ప్రయత్నం చేసినప్పుడు ప్రవక్త ముహమ్మద్, తమవారిని వారించి, వారిని(క్రైస్తవులను)తమపద్ధతిలో ప్రార్థన చేసుకోవటానికి అనుమతించారు.

ఈవిధంగా ఇస్లాం, ఒకవైపు తన మార్గదర్శకత్వానికి మరియు సత్యప్రియత్వానికి సంబంధించిన విధానాన్ని చూపిస్తే, మరోవైపు క్రైస్తవులు మరియు యూదులు పరస్పరం

మరియు ముస్లింలకు వ్యతిరేకంగా వాదోపవాదాల పద్ధతిలో మతపరమైనచర్చను ప్రారంభించేశారు. దైవప్రవక్తల పితామహుడు ఇబ్రాహీం ప్రస్తావన వచ్చినప్పుడు యూదులు ఈవిధంగా చెప్పటం ప్రారంభించారు: "ఇబ్రాహీం యూదుడని యూదులు అన్నప్పుడు, కాదుకాదు మీరు తప్పు చెబుతున్నారు. ఇబ్రాహీం క్రైస్తవుడని క్రైస్తవులు అన్నారు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్, అత్యంత వినయంగా వారికి ఈవిధంగా చెప్పారు: *"ఇబ్రాహీం విషయంలో మీరేందుకు ఇటువంటి వాదనలు చేస్తున్నారు? తౌరాత్, ఇంజీల్ (బైబిల్ క్రొత్త-పాత నిబంధనలు)గ్రంథాలు ఇబ్రాహీం తరువాతనేగా అవతరించాయి. అటువంటప్పుడు ఆయన యూదుడుగాని లేక క్రైస్తవుడుగాని ఏవిధంగా అవుతారు? వాస్తవం ఏమిటంటే, ఇబ్రాహీం ఇటు యూదుడూ కాదు, అటు క్రైస్తవుడూ కాదు. ఆయనైతే సత్యవంతుడైన ఒక దైవదాసుడు మరియు ఏకేశ్వరోపాశకుడు మాత్రమే"* –(3:67)

ఈవిధమైన వాదనలు మదీనాలోని సమావేశాల్లో జరుగుతుండగా ఒకసారి యూదులు, ప్రవక్తవారితో "ఓముహమ్మద్! క్రైస్తవులు యేసును ఆరాధిస్తున్నట్లు మేముకూడా మిమ్మల్ని ఆరాధించాలని మీరు కోరుకుంటున్నారా?" అని ప్రశ్నించారు. అప్పుడు నజ్రేన్ కు చెందిన ఒకక్రైస్తవుడు ఈమాటవిని, "ఔనూ! మేము కూడా మీతో ఇదేవిషయాన్ని తెలుసుకోవాలని భావిస్తున్నాము. కాబట్టి మీఉద్దేశ్యం ఏమిటో చెప్పండి" అని ప్రశ్నించాడు. అప్పుడు ప్రవక్త, "దైవ శరణు. నేను యెహోవా ఆరాధన వైపునకుతప్ప ఎవరి ఆరాధన వైపునకు పిలవను? ఆయనను మాత్రమే ఆరాధించండని చెప్పటానికే నేను పంపబడ్డాను" అని చెప్పారు.

ఇబ్నెహషామ్ ఈవిధంగా రాస్తున్నారు: ఎప్పుడైతే నజ్రాన్ వాసులు మదీనా వచ్చారో, అప్పుడు యూదులు కూడా వారిని కలిసి, ఒకరినొకరు తప్పు పట్టటం ప్రారంభించారు.

రాఫేబిన్ హర్మిలా అనే యూదుడు క్రైస్తవులను ఉద్దేశించి, మీరు ఏ పునాదిపైకూడా లేరని చెప్పి, యేసును మరియు ఇంజీల్(కొత్తనిబంధన)గ్రంథాన్ని కూడా తిరస్కరించారు. అప్పుడు నజరేన్ నుండి వచ్చిన ఒకక్రైస్తవుడు యూదులను ఉద్దేశించి, మీరసలు

దేనిపైనాలేరని చెబుతూ, మూసాను మరియు తౌరాత్(పాతనిబంధన)గ్రంథాన్ని తిరస్కరించారు.

ఎప్పుడైతే ఇస్లాంప్రవక్త ముహమ్మద్, ఈచర్చలు మరియు సత్యనిరూపణకు సంబంధించిన ఆధారాలు(proofs)దారితప్పటం గమనించారో, అప్పుడాయన సత్య ప్రమాణ(ముబాహల)విధానాన్ని అవలంభించారు. అప్పుడు ఖురాన్లో ఈవిధమైనఆజ్ఞ అవతరించింది: "ఎప్పుడైతే మీవద్దకు సత్యజ్ఞానం వచ్చేసిన తరువాతకూడా ఎవరైతే మీతో వాదులాడుతున్నారో, వారితో మీరు(ప్రవక్త)ఈవిధంగా చెప్పేయండి."*రండి! మీరూ మేము స్వయంగానూ వద్దామూ, మన ఆలుబిడ్డలనుకూడా తీసుకువద్దాము. అసత్యం పలికేవారిపై అల్లాహ్ శాపం పడుగాకఅని ప్రార్థిద్దాము"* –(3:62) అని ఆ ప్రతినిధి బృందంతో చెప్పి, వెంటనే తన కుమార్తె ఫాతిమాను, అల్లుడు అలీవారిని, మనవళ్ళైన హాసన్ మరియు హుస్సైన్లను తీసుకొని, బహిరంగ మైదానంలో చేరుకున్నారు. కాని నజ్రాన్ నుండివచ్చిన క్రైస్తవులకు ఈ ఛాలెంజ్ స్వీకరించటానికి ధైర్యం సరిపోలేదు. అప్పుడువారు, "మేము ఇప్పుడే మీధర్మాన్ని వెంటనే స్వీకరించలేము, ఒకవేళ ఇస్లామి రాజ్యం గనుక వచ్చినట్లైతే, అప్పుడు దాని రాజకీయవిధానం ఆధారంగా మీ ధర్మాన్ని స్వీకరించటానికి సిద్ధంగా ఉన్నాము" అని అన్నారు.

సర్ విల్యంమూర్ ఈ సంఘటనను ప్రస్తావిస్తూ ఈవిధంగా రాస్తున్నారు:"ఈ పూర్తిఘటన లో ముహమ్మద్ విశ్వాసం సంపూర్ణమైన విశ్వాసంగా నిరూపణఅయ్యింది. ఆయన తన ధృక్పథానికి సంబంధించి ఇంతధృఢంగా ప్రకటించారంటే దానికి కారణం, ఆయన ఒక అదృశ్యశక్తితో సంబంధం కలిగిఉండటమే. అందుకే యావత్ సత్యం కూడా ఆయనతోనే ఉంది" అని సాక్ష్యం ఇచ్చారు. -(లైఫ్ ఆఫ్ ముహమ్మద్, 260వ పేజీ)

## శుభప్రదమైన కార్యం

ప్రతాప్ అనే పత్రిక(12, అక్టోబర్, 1976)తన సంపాదకీయంలో ముహమ్మద్ అలీ క్లే గురించి ఒకవ్యాసంలో ఈవిధంగా రాసింది: "ముహమ్మద్ అలీవంటి ఆటగాళ్లు అతి తక్కువ మందిఉంటారు. బాక్సింగ్ అతనిని ఒక కోటీశ్వరుణ్ణి చేసేసింది. ఇప్పుడు ఇతని మదిలో ఇస్లాంసేవ చేయాలనే భావనఉంది. ఇది ముదావహమే. అయితే ఇప్పుడు మనం చూడవలసిందేమిటంటే, ఏవిధంగానైతే తన పదవీవిరమణ ప్రకటనపై స్పందిస్తాడో, అదే విధంగా ఇస్లాంసేవతో కూడా దూరమైపోడుకదా! అనేది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఏవిషయాలనైతే ఇతరులు అశుభంగా భావిస్తారో, అటువంటి పనులన్నిటినీ ముస్లింలు చేస్తారు. కాని ఒకపని చేయటానికి మాత్రం ముందుకురారు. అదేమిటంటే, అది వారి ధార్మికవిధి మాత్రమేకాదు, **మార్పు** సహితం ముందస్తు శుభాకాంక్షలు చెప్పటానికి సిద్ధంగా ఉన్న కార్యమది. -(అర్-రిసాలాహ్, జనవరి, 1977)

# 4. పోరాడి మరణించటం ఇస్లాం కాదు

విద్యావంతుడైన ఒక ముస్లింవ్యక్తితో సంభాషణ జరిగింది. ఈ ఆధునిక కాలంలోని ముస్లిముల్లో అసహనం మరియు అస్థిరత్వమనేవి ఒకపెద్దలోటు అని, ఈకారణంగా వారు భారీమూల్యాన్ని చెల్లిస్తున్నారని నేను అతనితో చెప్పాను. దానికి ఆవ్యక్తి, "ఎవరైనా ఒకవ్యక్తి మా ఇంటిలో చొరబడినప్పటికీ మేము సహనం వహించాలా?" అని అడిగాడు. అప్పుడు నేను, "ఔను" అనిచెప్పి, అతనికి ప్రవక్తవారి ఒక ప్రవచనాన్ని(హదీసును)వినిపించాను. ఆ ప్రవచనం(హదీసు)ఏమిటంటే, "ఫిత్నా(పీడన)సందర్భంలో మీరు ఎదుటివారిని ఎదుర్కోవటం మానుకోండి అని ప్రవక్త ముహమ్మద్ మాతో చెప్పారు. అప్పుడు నేను ఓ దైవప్రవక్తా! ఒకవేళ ఎవరైనా ఒకవ్యక్తి నా ఇంటిలో జొరబడి, నన్ను హత్యచేయటానికి తన చేతిని ఎత్తినప్పటికీ నేను మౌనం వహించాలా? అని ప్రశ్నించినపుడు ప్రవక్తవారు, "అప్పుడు నీవు, ఆదం ఇద్దరు కుమారుల్లోని ఉత్తమ కుమారునిగా మారిపో" అని చెప్పారు. అని సాద్ బిన్ అబీవఖాస్ ఈ ప్రవచనాన్ని(హదీసును)ఉల్లేఖించారు –(సునన్ అబూ దావూద్). ఈ హదీసు విన్నతరువాత కూడా ఆ ముస్లిం విద్యావంతుడు మరలా నాతో వాదించటం ప్రారంభించాడు. అప్పుడు నేను, "మీ ఈవిధానం సరైనది కాదు, సరైన విధానం ఏమిటంటే, మీరు ఈ హదీసును విన్నతరువాత, "దైవప్రవక్త ఈవిషయం చెప్పారంటే, దీనిలో ఏదో ఒక జ్ఞానయుక్తమైన విషయమే దాగి ఉంటుంది, కనుక నేను ఆ జ్ఞానాన్ని(wisdom)ను వెలికి తీయవలసిఉంది" అనేవిధంగా ఆలోచించాలని ఆ వ్యక్తికి చెప్పాను.

బాగాపరిశీలిస్తే గనుక ఈ హదీసు(ప్రవచనం)లో ఒకగొప్ప జ్ఞానమే నిండిఉంది. అదేమి టంటే, ఇటువంటి పరిస్థితులు ఎదురైనప్పుడు మీరు ప్రతికూల ప్రణాళికా విధానాన్ని అవలంభించకండి. దానికిబదులుగా మీచర్యకు ప్రతిఫలం(result)ఏవిధంగా ఉంటుం -దనేదే ఆలోచించండి. ఎప్పుడైతే ఒకవ్యక్తి ఒకచర్యను చేపడుతున్నాడో, అప్పుడు ఆ చర్యకు ప్రతిఫలం(result)ఏవిధంగా ఉంటుందనేదికూడా ఒకసారి ఆలోచించాలి. ఒకవేళ అనుకూల ప్రతిఫలం వస్తుందంటే, అప్పుడు మాత్రమే చర్యను చేపట్టాలి, లేదంటే

ఊరుకోవాలి. ఇక్కడ ఊరుకోవటమంటే, ఏ పనీ చేపట్టకపోవటంకాదుగాని, ఆలోచించి, అర్థంచేసుకొని ఆ పనిని చేయాలని అర్థం. అంటే, ఎప్పుడైతే ఎదుర్కోవటం(యుద్ధం / పోరాటం)వలన ప్రతికూల ప్రతిఫలాలు వస్తున్నాయో అప్పుడు మనిషి, శాంతియుత విధానాలను అవలంభించి, తనలక్ష్యాన్ని చేరుకోవటానికి కృషిచేయాలి. పోరాడి చనిపోవటం ఇస్లాంలోలేదు. నిర్మాణాత్మక కార్యాచరణను చేపట్టి, అనుకూల ప్రతిఫలాన్ని అందుకోవటానికి కృషిచేయటమే ఉంది. -(అర్-రిసాలాహ్, జనవరి, 2011)

# 5. సంబోధకులు వారు – సంబోధన మీ కొరకు

ఖురాన్లోని 12వ అధ్యాయంలో ఈవిధంగా ఉంది: *"ఓ మా ప్రభూ! మమ్మల్ని దుర్మార్గులకు పరీక్షా సాధనంగా చేయకు"*–(10:85)

ఇదొక భాషాశైలి. అదేమిటంటే, "ప్రత్యక్షంగానైతే సంబోధితుడు ఒకడుంటాడు, కాని అసలు లక్ష్యం మరొకడై ఉంటాడు" సామెత ఈవిధంగా ఉంది... ఉదాహరణకు అరబిలో ఈవిధంగా చెప్పటం జరుగుతుంది:*"జైద్ మిమ్మల్ని అస్సలు కొట్టకూడదు"* అనేది దీని అక్షరార్థం. కాని దీనిఅసలు అర్థంమాత్రం, *"మిమ్మల్ని కొట్టకుండా జైద్ అనేవ్యక్తిని ఆపటం మాత్రం కాదు"* గాని, దీని అసలు సంబోధితుడు మనిషి అస్థిత్వం. అంటే,*"మీరు మీ ఏదైనా ఒకచర్య ద్వారా జైద్కు ఈ అవకాశం ఇవ్వకూడదు ఏ అవకాశం ద్వారానైతే అతడు మిమ్మల్ని కొట్టగలడో"* అనేది.

ఖురాన్లో ఈ శైలికి సంబంధించిన ఒక ఉదాహరణే ఈ వాక్యం:*"కనుక ఓ ప్రవక్తా! వారు ఈ విషయంలో నీతో తగాదా పడకూడదు"* -22:67. ఈ వాక్యపు ప్రత్యక్ష అనువాదమైతే ఈవిధంగాఉంది: వారు "ఈవిషయంలో" నీతో తగాదా పడకూడదు అని. కాని ఈ వాక్యం స్వయంగా విశ్వాసులతోనే సంబోధిస్తుంది. అంటే, వారు మీతో తగాదాపడే అవకాశాన్ని మీరు వారికి ఇవ్వకండి అని అర్థం.

ఇదేశైలి ఖురాన్లో చెప్పబడిన వాక్యంలోఉంది. అక్షరార్థంలోనైతే ఈ వాక్యానికి అనువాదం, "దుర్మార్గులు మనలను తమలక్ష్యంగా చేసుకోకూడదు" అనిఉంది. కాని దైవవాక్యాపు ప్రధాన సంబోధితులు మాత్రం స్వయంగా దైవవిశ్వాసులే(ముస్లింలే). దీనర్థమేమిటంటే, "ఓ దేవా! మేము ఆ చేష్టలు చేయకుండా నీవు మమ్మల్నికాపాడు, ఏ చేష్టల ద్వారానైతే మా ప్రత్యర్థులు మమ్మల్ని తమలక్ష్యంగాచేసుకొని మాపై దౌర్జన్యంచేసే అవకాశం ఉంటుందో" అనేది.

మరోవిధంగా చెప్పాలంటే, ఈ ప్రస్తావిత వాక్యంలో దైవవిశ్వాసులకు ఒకహితబోధ చేయబడింది. అదేమిటంటే,"మీరు ఎట్టిపరిస్థితుల్లోకూడా అటువంటి చేష్టలు చేయ కూడదు. ఏ చేష్టల ద్వారానైతే మీ ప్రత్యర్థులు మీపై దౌర్జన్యంచేసి, తాము స్పష్టంగా సమర్థించుకోవటానికి (justification)కి అవకాశం ఉంటుందో" అనేది.

ఈవిషయానికి సంబంధించి ఒకఉదాహరణ ఏమిటంటే, ఈజిప్టుప్రభుత్వం సుయిూజ్ కంపనితో తనకున్న ఒప్పందాన్ని(lease)ను గడువుకన్నా ముందుగానే 1956లో ఏక పక్షంగా రద్దుచేసేసింది. దీనికిపర్యవసానంగా, ప్రత్యర్థివర్గానికి ఈజిప్టుపై భయంకరదాడి చేసే అవకాశం స్పష్టంగా 1967లో దొరికింది. - (అర్-రిసాలాహ్, డిసంబర్, 2012)

# 6. ఉగ్రవాద సమస్య

ఉగ్రవాదం(terrorism) అంటే ఏమిటి. ఉగ్రవాదానికి మరియు యుద్ధానికి మధ్యచాలా సారూప్యత ఉంది. అందుకే ఉగ్రవాదాన్ని యుద్ధాన్నుండి వేరుచేయటానికిగాను అత్యధికంగా నిర్వచించవలసిన అవసరం ఎంతైనాఉంది. ఈ రెండిటిమధ్యఉన్న వ్యత్యాసం ఏమిటంటే, యుద్ధమనేది ఒక పద్దతిప్రకారం అధికారంలోఉన్న ప్రభుత్వం తరపున చేపట్టే ఒకకార్యాచరణ. ఇక ఉగ్రవాదంఅనేది, ప్రభుత్వేతర వ్యక్తులు(non-state actors) చేపట్టే సాయుధపోరాటం. ఒక ప్రభుత్వంతరపున చేపట్టే దౌర్జన్యపు చేష్టలనేవీ, ఆ ప్రభుత్వం తనహక్కుల దుర్వినియోగం క్రిందకు వస్తాయి. ఇక ప్రభుత్వేతర సంస్థలు చేపట్టే హింసాయుత చేష్టలు ఎటువంటివంటే, ఆ చేష్టలను చేపట్టే హక్కు వారికి అసలు లేనేలేదు.

ఈ నిర్వచనం(definition)ప్రకారం, ఉగ్రవాదం ఇస్లాంలో ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఎందుకంటే, ఇస్లాంవిధానం ఏమిటంటే:***అర్-రహీలిల్ ఇమాం.*** అంటే, యుద్ధాన్ని ప్రకటించే ప్రత్యేకమైనహక్కు కేవలం అధికారంలోఉన్న రాజ్యాధినేతకు మాత్రమే ఉంటుందని అర్థం. ప్రభుత్వేతర వ్యక్తులకు ఒకవేళ ఎవరైనా వ్యక్తితోగాని లేక ఏదైనా ఒక సంస్థతోగాని ఫిర్యాదుఉంటే, శాంతియుత పద్దతులకు లోబడి, తమలక్ష్యాన్ని తెలియ జేయటం మాత్రమే వారు చేయవలసినపని(option). ప్రభుత్వేతర వ్యక్తులు సాయుధ పోరాటం చేపట్టటానికి ఏవిధమైన సాకు(excuse)కూడాలేదు. ఒకవేళ ప్రభుత్వేతర వ్యక్తులుగాని లేక సంస్థలుగాని ఏదైనా ఒకవిషయంలో సాయుధపోరాట విధానాన్ని గనుక చేపట్టినట్లైతే, అప్పుడది ఉగ్రవాదమని పిలువబడుతుంది.

ప్రభుత్వేతర వ్యక్తులు తమ సాయుధపోరాటానికి ఒకవేళ జిహాద్(ధర్మ మార్గంలో పరిశ్రమ) అని నామకరణం చేసినంతమాత్రాన, వారిచేష్టలు ఏమాత్రం జిహాద్ గా మారిపోవు సరికదా అవి కల్లోలంగానే పరిగణింపబడతాయి. దైవందృష్టిలో ఇటువంటి ప్రజలు అవినీతిపరులుగానే పరిగణింపబడతారుతప్ప సంస్కర్తలుగా మాత్రంకాదు.

ఇస్లాం ప్రకారం మరియు సార్వత్రికంగా ఆమోదయోగ్యమైన సూత్రాల ప్రకారం, కేవలం అప్పుడున్న ఒక ప్రభుత్వం మాత్రమే యుద్ధంచేసే హక్కును కలిగిఉంటుంది. అయితే ఆ హక్కుకూడా షరతులతోనేకూడి ఉంటుంది. ఆ షరతుఏమిటంటే, ప్రభుత్వంచేసే యుద్ధం కేవలం ఆత్మరక్షణా(defence)యుద్ధం మాత్రమే అయిఉండాలి. అంటే, ఒకదేశం మరో దేశంపై దండెత్తినప్పుడే ఆత్మరక్షణా యుద్ధం చేయాలి. ఇటువంటి దురాక్రమణలకు వ్యతిరేకంగా యుద్ధం చేయటం ప్రతిప్రభుత్వానికి ఉన్నహక్కే. అయితే, దురాక్రమణ నిరూపణ అవ్వాలి.

ఇస్లాం ప్రకారం ఏదైనా ఒకప్రభుత్వం, దౌర్జన్యాన్ని లేక శతృత్వాన్ని కారణంగా చూపించి ఏ ఒక్కరికి వ్యతిరేకంగానైనాసరే యుద్ధాన్నిప్రకటించే హక్కును కలిగిలేదు. ఒకవేళ ఏ ప్రభుత్వానికైనా తనకు వ్యతిరేకంగా శతృత్వకార్యాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ, ఆ ప్రభుత్వం శాంతియుత హద్దుల్లో ఉంటూనే తన ప్రతిఘటనా పరిష్కారాన్ని చేపట్టాలి. దౌర్జన్యాన్ని లేక శతృత్వాన్ని కారణంగా చూపించి ఏ ప్రభుత్వంకూడా తన ప్రత్యర్థిపై సాయుధపోరాటం చేయటం సమర్థనీయంకాదు. ఈవిషయంలో ఖురాన్ ఈ విధంగా చెబుతుంది:*"ప్రవక్తా! మంచి చెడు ఒకటికావు. నీవు చెడును శ్రేష్టమైనమంచి ద్వారా తొలగించు. అప్పుడు నీపట్ల శతృభావం కలవాడు నీకు ప్రాణస్నేహితుడైపోవటాన్ని నీవుచూస్తావు"* - (41:34)

శతృత్వం మరియు స్నేహం, ఈ రెండు పదాలుకూడా అదనపు పదాలని ఈ ఖురాన్ వాక్యంద్వారా మనకు తెలుస్తుంది. సృష్టికర్త అయిన దేవుడు, మనిషిని శాంతియుత నైజం ఆధారంగా సృష్టించాడు. ఒకవేళ ఎవరైనా ఒకవ్యక్తి దౌర్జన్యం లేక శతృత్వం చేస్తున్న - ప్పటికీ అతనినికూడా తనకు కాబోయే ఒకస్నేహితుని (potential friend)గా చూడాలి. తన తరుపునుండి అనుకూల ప్రవర్తనకలిగి, ఆ కాబోయే స్నేహితుణ్ణి వాస్తవ స్నేహితునిగా మార్చుకోవటానికి కృషి చేయాలి.

ఖురాన్లోని ఒకవాక్యం ఈవిధంగా ఉంది:*“సయోధ్యయే అన్నివిధాల ఉత్తమమైంది”* (4:128). ఇదేవిధంగా ప్రవక్తవారి ఒక ప్రవచనం:*“దేవుడు ఏదైతే సౌమ్యతలో ప్రసాదిస్తాడో, దానిని కర్కశత్వంలో ప్రసాదించడు”* - (ముస్లిం, 2593)

“సయోధ్య / సర్దుబాటు” మరియు “స్నేహం” ఈ రెండిటినికలిపి ఒకమాటలో శాంతి (peace)అని చెప్పవచ్చు. ఇస్లాంలో శాంతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వటం జరిగింది. ఎట్టిపరిస్థితుల్లో కూడా శాంతియుత విధానాన్ని మాత్రమే అవలంభించమని, దానికోసం అవసరమైతే ఏకపక్షంగానైనాసరే సహనాన్ని అవలభించమని ఇస్లాంలో తాకీదు చేయటం జరిగింది. ఇస్లాం ప్రారంభపు చరిత్రలో హుదైబియా ఒప్పందం, ఇటువంటి శాంతియుత పరిష్కారానికి ఒక స్పష్టమైన ఉదాహరణ. ఇస్లాంలో శాంతికి ఎంత ఎక్కువ ప్రాధాన్యత ఉందంటే, అది ఈవిషయంలో మార్గదర్శక సూత్రంగా పనిచేస్తుంది. ఖురాన్లోని 3వ అధ్యాయంలో ఇటువంటి పరిస్థితి యొక్క ఉదాహరణ ఇస్తూ, ఒక ప్రకృతి సిద్ధాంతాన్ని సూచించటం జరిగింది: “రాజకీయ అధికారం ఏ ఒక్కరి గుత్తాధిపత్యం కాదు. ఇది ఒకప్పుడు ఒకరివద్ద ఉంటే, మరొకప్పుడు మరొకరివద్ద ఉంటుంది. ఒకవిధంగా చెప్పాలంటే, ఎప్పుడైతే రాజకీయ అధికారం చేతులు మారుతుందో, అప్పుడు దానికి వ్యతిరేకంగా కార్యాచరణను చేపట్టటం సమంజసమైన విధానం కాదు.

ఈ ఖురాన్ ప్రబోధన లక్ష్యం, లొంగిపోవటంగాని లేక వెనుతిరిగిపోవటంగాని కాదు. వాస్తవానికదొక మహోన్నత జ్ఞానయుక్తమైన విషయం. అంటే, ప్రతికూల కార్యాచరణకు బదులు, అనుకూల ప్రణాళిక ప్రకారం పరిస్థితిని ఎదుర్కోవటం అని అర్థం. ఎప్పుడైతే రాజకీయ అధికారంలో మార్పు సంభవిస్తుందో, అది కేవలం ఒక మార్పు మాత్రమే కాదు సరికదా, అదొక సరిక్రొత్త అవకాశాల కల్పనకు సరిసమానం అవుతుంది. ఇది ప్రకృతి ధర్మం. దీనిని ఆ దేవుడే స్థాపించాడు. ఎప్పుడైతే ఒక జాతి సుదీర్ఘకాలం అధికారంలో ఉంటుందో, అప్పుడు ఆ జాతిలో స్థబ్దత ఏర్పడి, దాని సృజనాత్మకత అంతరించిపోతుంది. ఇటువంటి పరిస్థితుల్లో రాజకీయ అధికార బదిలీ ఎందుకు జరుగుతుందంటే, ఆ జాతిలో ఏర్పడిన స్థబ్దత(stagnation)ను దూరంచేయటానికి మాత్రమే. అలాగే, సవాల్

(challenge)గా స్వీకరించే ఒకపరిస్థితిని సృష్టించి, ఆ జాతిలో చైతన్యాన్ని తీసుకు రావటం మాత్రమే. ప్రతిజాతికూడా ఒకసుదీర్ఘమైన అధికారం కలిగిన తరువాత, సృజనాత్మకత నశించిన జాతిగా మారిపోతుంది. రాజకీయ అధికారంలో మార్పు ఎందుకు జరుగుతుందంటే, ఆ జాతిని మరలా సృజనాత్మక జాతి (creative group)గా చేయటం కోసమే.

ముస్లిం నాయకులు ఒకవేళ ఈ ప్రకృతి సిద్ధాంతాన్ని(law of nature)ను గనుక అర్థం చేసుకుంటే, వారికోసం సరైనవిధానం ఏమిటంటే, వారు ప్రతిస్పందనా విధానాన్ని అవలంబించకుండా, దానిని తమకోసం ఒకసవాల్(challenge)గా స్వీకరించి, అనుకూల ఆలోచనతో, శాంతియుత విధానాలద్వారా దానిని ఎదుర్కోవాలి, ఏవిధంగానైతే రెండవ ప్రపంచయుద్ధం తరువాత జపాన్ అమెరికాకు పోటీగానిలబడి విజయం సాధించిందో. కాని ముస్లింనాయకులు ఈ రహస్యాన్ని అర్థం చేసుకోలేక పోయారు. వారు ప్రతికూల ప్రతిస్పందనకు దిగిపోయారు. వాస్తవమేమిటంటే, ఈ ప్రపంచంలో అనుకూల ప్రతిస్పందనకు ప్రతిఫలం అనుకూలంగానే ఉంటుంది. అలాగే, ప్రతికూల ప్రతిస్పందనకు ప్రతిఫలం ప్రతికూలంగానే ఉంటుంది. ఇది ప్రకృతిలోఉన్న ఒక స్థిరమైనచట్టం. ఈచట్టంలో ఏ ఒకవర్గానికి కూడా మినహాయింపు లేదు.

- (అర్-రిసాలాహ్, జూన్,2014)

# 7. ప్రతీకార యుద్ధం

ఒక సుదీర్ఘకాలం నుండి పాలస్తీనాలో అరబ్-ఇస్రాయీల్ మధ్య యుద్ధం నడుస్తుంది. ఈ సందర్భంగా అక్కడ జరిగిన ఘటనలు ప్రసారమాధ్యమాల్లో వచ్చాయి. వీటిలో ఒక ఘటన ఆంగ్ల మాధ్యమంలో ఈ పదాలతో ప్రచురితమయ్యింది. "అబ్దుర్ రహ్మాన్ అనే ఒక పాలస్తీనా యువకుడు ఏడుస్తూ, నేను నా తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలి". Twelve year old abdur rahman al-basith has not stopped crying since he lost his father in the bombing of an apartment (in Gaza). "They are killers, and one day I will avenge my father". ITV's Middle East Correspondent reports him as saying.

ప్రతీకారయుద్ధం ఎల్లప్పుడు నిరంతర(chain war)యుద్ధంగా మారిపోతుంది. ఇటువంటి యుద్ధం ఇరుపక్షాల ప్రాతిపదికపై ఎప్పటికీ అంతం కాదు. ఈ యుద్ధం కేవలం ఏకపక్ష ప్రాతిపదిక (unilateral basis)పై మాత్రమే అంతమొందించబడుతుంది.

ఈ సూత్రాన్ని ఖురాన్లో ఈవిధంగా చెప్పటంజరిగింది: *"మీరు అగ్నితోనిండిన ఒక గుండం అంచున నిలబడి ఉన్నప్పుడు అల్లాహ్ మిమ్మల్ని దానినుండి రక్షించాడు"* –(3:103)

ఈ ఖురాన్ వాక్యంలో, పూర్వపు అరబ్బుతెగల సంస్కృతిని ప్రస్తావించటం జరిగింది. ఆ తెగల ప్రజలు ప్రతీకారయుద్ధాలు చేసుకుంటూ, నిరంతరం కొట్లాటల్లోనే(chain war) మునిగి ఉండేవారని చెప్పటం జరిగింది. ఖురాన్ దీనికి ఒకచక్కటి పరిష్కారం చూపుతూ, మీరు దేవునికొరకు "ఏకపక్ష ప్రాతిపదికన" తీవ్రవాదాన్ని విడిచిపెట్టేయండి. అప్పుడు అవతలిపక్షం కూడా తన తీవ్రవాదవిధానాన్ని విడిచిపెట్టేస్తుంది. తద్వారా శాంతియుత వాతావరణం ఏర్పడుతుంది. యుద్ధాన్ని అంతంచేసి, శాంతిని స్థాపించటానికి గతంలో కూడా ఈ ఏకైకసూత్రమే పనిచేసింది, అలాగే ఇప్పుడుకూడా ఈ ఏకైకసూత్రమే పనిచేస్తుంది. -(అర్-రిసాలాహ్, మార్చ్, 2015)

# 8. అధర్మ ఉద్యమాలు

మక్కానుండి వెలువడే అరబీవారపత్రిక ***"అల్ -ఆలముల్ ఇస్లామీ"***, తన ఫిబ్రవరి, 1989 సంచికలో, ఇరవై నాలుగు పేజీలుగల ఒక పాలస్తీనా అనుబంధవ్యాసాన్ని ప్రచురించింది. ఈ వ్యాసంలోని చివరిపేజీలో బైతుల్ ముఖద్దిస్(పవిత్ర ఆలయం)యొక్క ఒకపెద్ద చిత్రపటం ప్రచురించబడిఉంది. దానిపై బోల్డ్ ఫాంట్స్ తో ఈవిధంగా వ్రాసిఉంది: **"ఓ! ఖదస్ (అఖ్సా మసీదు)ఎప్పుడు తిరిగి వస్తావు"** అని.

ఈనాటి ముస్లిం రచయితల మరియు ప్రసంగీకుల సమూహం, ఖదస్ విషయంలో ఏవిధంగా ఆలోచిస్తుందో దానికిదొక నమూనావంటిది. వీరిఆలోచన ఏమిటంటే, "ఖదస్ (మొదటిఖిబ్లా) యూదుల ఆధీనంలోఉంది. కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో అన్నిటికన్నా ముందు చేయవలసినపని ఏమిటంటే, దానిని యూదుల రాజకీయఆధీనంలో నుండి బయటకు తీయాలి. దానిద్వారానేతప్పా అక్కడ ఏవిధమైనపని కూడా సాధ్యంకాదు" అనేది.

ఎవరైతే ఖదస్ను మొదటి (ఆరాధనా దిక్కు)ఖిబ్లా అని భావోద్వేగ నామకరణం చేసి, దానిని తిరిగి పొందటానికి రక్తపుటేరుల ఉత్సవాన్ని నడుపుతున్నారో, వారికి తెలియని ఒక వాస్తవం ఏమిటంటే, ఇస్లాం ప్రవక్త తన మదీనా వలస తరువాత ఎప్పుడైతే ఈ ఖదస్ను తన ఆరాధనా(ఖిబ్లా)గా చేసుకున్నారో, అప్పుడుకూడా అది ఇతరుల రాజకీయ ఆధీనంలోనే ఉండేదితప్పా ముస్లింల ఆధీనంలో మాత్రంకాదు అనేది. అటువంటప్పుడు మొదటిఖిబ్లా పేరుతో ఎవరైతే ఈ ఉద్యమాలను నడుపుతున్నారో, వారికి ఇటు మొదటి ఖిబ్లాతోగాని లేక అటు ఇస్లాం ప్రవక్త సాంప్రదాయం (సున్నత్)తోగాని ఏవిధమైన సంబంధం లేదు.

ఇస్లాంప్రవక్త తన ప్రవక్తాపదవి యొక్క ప్రారంభపు పదమూడు సంవత్సరాలు కూడా మక్కాలోనే ఉన్నారు. అప్పుడు మక్కాలోని కాబాగృహపు పరిస్థితికూడా దాదాపుగా, ఏవిధంగానైతే ఖదస్(మొదటి ఖిబ్లా)పరిస్థితి ఉండేదో అదేవిధంగా ఉండేది. ఆరోజుల్లో కాబాగృహంపై దైవేతరారాధకుల సంపూర్ణ అధికారంఉండేది. అయినప్పటికీ ఇస్లాం

ప్రవక్త, **"ఓ కాబా! నీవు ఎప్పుడు తిరిగి మాకు లభిస్తావు?"** అని ఏనాడూ అనలేదు సరికదా దానిని అదేస్థితిలో కొనసాగిస్తూ, ఆయనగారు అనుదినమూ కాబాను సందర్శిస్తూ అక్కడ దైవాన్నిప్రార్థించేవారు. ఇంకా ఆ దైవేతరారాధకులతోనే కలుస్తూ, స్వయంగా వారికే ఏకేశ్వరోపాసనా సందేశాన్ని శాంతియుతంగా ఇచ్చేవారు.

ఈపై ఉదాహరణద్వారా మనకు తెలుస్తున్నవిషయం ఏమిటంటే, ఈనాటి ముస్లిం నాయకులు ఇస్లాంపేరుతో ఏ ఉద్యమాలనైతే నడుపుతున్నారో, అవి ఏవిధంగా ఇస్లాం వ్యతిరకమైనవో అనేది. వారు దైవధర్మంతోపాటు రాజకీయ అధికారాన్ని ఎంతగా కలగా పులగం చేసేశారంటే, ఎప్పటివరకైతే రాజకీయ అధికారం లభించదో, అప్పటివరకు ఏవిధమైన ధర్మకార్యం కూడా సాధ్యం కాదన్నట్లు చేసేశారు. ఈవిధమైన ఆలోచన ఇస్లాం ప్రవక్త విధానానికి పూర్తిగావ్యతిరేకం. ఏవిధమైన పశ్చాత్తాపంలేని ఈ విధానమే ఈ ఆధునిక యుగంలో ముస్లింల ఇస్లామియా ఉద్యమాలను పనికిమాలిన హంగామా ఉద్యమాలుగా తయారుచేసింది. అత్యున్నతమైన త్యాగాలు చేసినప్పటికీ ఈ ఉద్యమాల వల్ల ఏవిధమైన అనుకూల ప్రతిఫలాలు లభించలేదు.

ఇస్లాంప్రవక్త యొక్క విధానం ఏమైవుందంటే. ప్రవక్తవారు మక్కాలో ఉన్నప్పుడు కాబా గృహంపై బహుదైవారాధకుల రాజకీయ ఆధిపత్యం ఉండేది. అయినప్పటికీ ప్రవక్త ఆ కాబాను సందేశకేంద్రంగానూ మరియు ప్రార్థనాకేంద్రంగానూ ఉపయోగించుకున్నారు. మేరాజ్ యాత్ర(గగన యానం)సమయంలో బైతుల్ ముఖద్దిస్(జెరూసలేం)పై ముస్లిమేతరుల అధికారం ఉన్నప్పటికీ ప్రవక్తవారు దేవుని ఆజ్ఞతో అక్కడకు వెళ్ళి, సమస్త ప్రవక్తలతోపాటు సామూహిక నమాజ్(ప్రార్థన)చేశారు. హిజ్రత్(మదీన వలసవెళ్ళిన) సమయంలో జెరూసలేంపై క్రైస్తవుల రాజకీయ అధికారం ఉండేది. అయినప్పటికీ ప్రవక్త దాదాపు 16 నెలలవరకు ఆ బైతుల్ ముఖద్దిస్(జెరూసలేం)నే తన ప్రార్థనాదిశ(ఖిబ్లా)గా కొనసాగించారు (ఇంకా మొదలైన విషయాలు కూడా కొనసాగించారు).

ప్రవక్త జీవితాన్ని అధ్యయనం చేసినట్లైతే, ఏ రాజకీయ వ్యవస్థ (political statusquo) అయితే అప్పుడు అమల్లో ఉండేదో, దానిని నిర్వీర్యం చేసిన తరువాతనే, తన ధార్మిక

బాధ్యతను నిర్వర్తించినట్లు ఏవిధమైన ఆధారం మనకు లభించదు. దీనికి బదులుగా ప్రవక్తవారు, ఆనాడు అమలులోఉన్న రాజకీయ అధికారాన్ని అంగీకరిస్తూ, ఏ ధార్మికమైన మరియు సందేశపరమైన కార్యాచరణ సాధ్యపడుతుందో, దానిని తన తరపున కొనసాగించారు. రాజకీయ సమస్యలను ప్రక్కనపెట్టి (వాయిదావేసి)అందుబాటులో ఉన్న అవకాశాలను తనకు అనుకూలంగా మలచుకునేవారు. ఈవిధానమే ప్రవక్తవారి సాంప్రదాయం(సున్నత్). ఎవరైతే ప్రవక్తవారి ఈ సాంప్రదాయాన్ని(సున్నత్ను) పాటిస్తారో, ఈ ప్రపంచంలో వారికే విజయం ప్రాప్తిస్తుంది.

పై ప్రస్తావిత రాజకీయభావన మనిషిని కేవలం నిరాశకు మరియు వడిదుడుకుల్లో పడేస్తుంది. అది ఏఒక్కరినికూడా అనుకూల ప్రవర్తనకు ప్రోత్సహించదు. దీనికి బదులుగా రాజకీయఅధికారం జోలికివెళ్లకుండా సాధ్యమైన పరిధిలో తన కార్యాచరణను ప్రారం - భించినట్లైతే, అప్పుడు ఒకమనిషికి వెంటనే అనుకూలకార్యం కోసం విస్తారమైన కార్యక్షేత్రం లభిస్తుంది. ఆతరువాత ప్రతివ్యక్తికూడా ఎంతో నమ్మకంతో మరియు ధైర్యంతో తనకార్యాన్ని నిర్వర్తించే స్థితికి చేరుకుంటాడు. అంతేకాకుండా, తనకు అడ్డుతగులుతున్న బండరాయితో అనవసరంగా తలబడకుండా తనకోసం నిర్మాణాత్మకమైన కార్యాచరణా అవకాశాలను పొందుతాడు. అప్పుడు అతని ప్రతిఅడుగుకూడా తనలక్ష్యం వైపునకు పడుతుందని అర్థం. - (అర్-రిసాలాహ్, మే, 1999)

# 9. యూదుల ఉపమానం

ఖురాన్ 17వ అధ్యాయంలోని ప్రారంభపువాక్యాల్లో యూదుల చరిత్రకు సంబంధించి గుణపాఠం గరిపే ఒకఘటనను ప్రస్తావించటం జరిగింది. దాని అనువాదం ఈవిధంగా ఉంది: *"మేము మా గ్రంథంలో ఇస్రాయీల్ సంతతిని 'మీరు భూవిలో రెండుసార్లు గొప్ప సంక్షోభాన్ని సృష్టిస్తారు. దురహంకారాన్ని ప్రదర్శిస్తారు' అనే విషయాన్ని గురించి కూడా హెచ్చరించాము. చివరకు వారిలో మొదటిసారి దురహంకారం వ్యక్తమైనప్పుడు, ఇస్రాయీల్ సంతతి ప్రజలారా! మిమ్మల్ని ఎదుర్కోవటానికి మేము మహాబలాడ్యులైన మా దాసులను లేపాము. వారు మీ ఇళ్ళల్లో చొరబడి అన్నివైపులా వ్యాపించారు. ఇదొక వాగ్దానం. అది తప్పనిసరిగా నెరవేర్చబడవలసిఉంది. దానితరువాత మేము మీకు వారిపై ప్రాబల్యం వహించే అవకాశాన్ని కలిగించాము. సంపదతోనూ సంతానంతోనూ మీకు సహాయపడ్డాము. మీ సంఖ్యాబలాన్ని ఇదివరకటికంటే పెంచాము. చూడండి, మంచిని చేస్తే అది మీకే మీరు మంచిని చేసుకున్నట్లు. చెడును చేస్తే అది మీకు మీరే చెడును చేసుకున్నట్లు. రెండవ వాగ్దానం నేరేవేర్చవలసిన సమయం ఆసన్నమైనప్పుడు మేము ఇతర శత్రువులను మీపైకి పంపాము. వారు మీ ముఖాలను వికృతం చేయటానికి, మసీదు (బైతుల్ ముఖద్దిస్)లోనికి పూర్వం శత్రువులు చొరబడినట్లుగా చొరబడటానికి, వారి చేతికందిన ప్రతిదానిని ధ్వంసం చేసెయ్యటానికి"* -(17:4-7)

యూదులు చెడిపోయారనే విషయం ఖురాన్లో చెప్పబడింది. అంతేతప్ప, వారిలో మేము సంస్కర్తలను పుట్టించాము అనే విషయం చెప్పబడలేదు. దానికిబదులు మేము వారిలో మా బలమైనదాసులను పంపాము అని చెప్పటంజరిగింది. వారు ఈ యూదులను సర్వనాశనం చేసేశారు. యూదుల(బనీఇస్రాయీల్)చరిత్రలో ఈ ఘటన రెండుసార్లు సంభవించింది. యూదులను నెబుద్కనజర్(క్రీ.పూ.1104-1125)మరియు రోమ్ చక్రవర్తి టైటస్(క్రీ.శ.39-81)పాలస్తీనాప్రాంతం నుండితొలగించి, ఒక దూరప్రాంతం లో వ్యాపింపచేశారు. దానిని డయాస్పోర(diaspora)అంటారు. (17వ అధ్యాయానికి మాజీద్ చేసిన వ్యాఖ్యానం 7వలైను చూడండి). ఈవిధంగా జరగటానికి కారణం

ఏమిటి? యూదులతో ఏవిధంగా ప్రవర్తించటం జరిగిందో, అదొక దైవశిక్షకు సంబంధించిన ఘటన. ఇక రెండవ కోణంనుండి చూసినప్పుడు ఈవిధంగా జరగటానికి కారణం ఏమిటంటే, పూర్వకాలంలో యూదుల సంతానంలో ఏ ప్రతిష్టంభన (stagnation) అయితే ఏర్పడిందో, దానిని నివారించటం. అలాగే వారు తమప్రజల్లో చైతన్యం తీసేకురావటానికిగాను వారికి మరొకసారి అవకాశాన్ని కల్పించటం జరిగింది. తద్వారా వారికి తమనుతాము పునరుద్దరించుకోవటం(revival)కోసం మరోఅవకాశం ఇవ్వటంజరిగింది. యూదులతో ఈవిధంగా అనేక వందల సంవత్సరాలు దురుసు తనంతో ప్రవర్తించటం జరిగింది. చివరికి 1948లో వారికి, పాలస్తీనా ప్రాంతానికి తిరిగొచ్చి క్రొత్తజీవితాన్ని ప్రారంభించే అవకాశం మరోసారి ఇవ్వబడింది. దురదృష్ట - వశాత్తు వారి తిరుగుప్రయాణం అనుకూల తిరుగుప్రయాణం కాలేకపోయింది. ఈ తిరుగుప్రయాణం కారణంగా యూదుల్లో మరియు అరబ్బుల్లో ఒక రక్తపాత వైరుధ్యం మొదలైపోయింది. ఒకవేళ ముస్లింలుగనుక యూదులను తమశత్రువులని భావించ - టానికి బదులు, తమ సందేశగ్రహీతలని భావించి, వారికి దైవసందేశాన్ని ఇచ్చివుంటే, అప్పుడు పాక్షికంగానో లేక సంపూర్ణంగానో ముస్లింల విషయంలో అదే జరిగిఉండేది, ఏదైతే పై ప్రస్తావిత ఖురాన్ వాక్యంలో చెప్పబడిందో. “ఆ వ్యక్తి మాటకంటే మంచిమాట ఎవరిదై ఉంటుంది, ఎవరైతే దైవంవైపునకు ఆహ్వానించి, మంచిపనులు చేసి, నేను దైవవిధేయుణ్ణి అని ప్రకటించాడో. మంచిచెడు ఎన్నటికీ ఒకటికాలేవు. కావున మీరు మంచినే పలకండి. అప్పుడు మీ ఆగర్భశత్రువు మీ ప్రాణమిత్రుడు అయిపోవటాన్ని మీరు చూస్తారు”. దీనికిబదులుగా “యూదులు శాశ్వత ప్రాతిపదికన నిందార్హులు, వారు ఇక ఎన్నటికీ సత్యంపైవచ్చే అవకాశంలేదు” అని చెప్పే ఆధారాలు ఖురాన్ హదీసుల్లో ఎక్కడా లేవు. దీనికి మంచి తార్కాణమేమిటంటే, ఈ ఆధునిక కాలంలో చాలామంది యూదులు ఇస్లాం స్వీకరించారు, ఇంకా స్వీకరిస్తూనే ఉన్నారు. ఉదాహరణకు, ఆస్ట్రియాకు చెందిన లియోపోల్ట్ అసద్(1900-1992), అమెరికాకు చెందిన మార్గరేట్ జమీల(1934-2012). అలాగే, ఖురాన్లో చెప్పబడిన వాక్యాలు(41:33-34)యూదులకు వర్తించవని చెప్పటానికి ఎటువంటి ఆధారాలూ లేవు. - (అర్-రిసాలాహ్,సెప్టెంబర్, 2020)

# 10. దక్షిణ ఆఫ్రికా ఒక నిదర్శనం

పాలస్తీనా యుద్ధానికి సంబంధించి, మనం ఒకసారి దక్షిణఆఫ్రికాను చూడాలి. ఎందుకంటే, అక్కడకూడా ఇటువంటి పరిస్థితే ఉండేది. యుద్ధం జరగకుండానే అక్కడి సమస్యను పరిష్కరించటం జరిగింది. గతంలో నేను చెప్పినట్లు, తెల్లకాళ్ళ సంతానాన్ని నాశనం చేయానంత వరకు అక్కడి సమస్యను పరిష్కరించలేము. పాలస్తీనా స్వాతంత్రం కోసం మనం యుద్ధాన్ని ప్రారంభించవలసిన అవసరం లేదు. ఒకవేళ పాలస్తీనా ప్రజలు తమభూభాగంలో తిరిగొచ్చేసి, 50లేక 60లక్షలమంది జనాభాగాఉన్న వీరు యూదులతో కలిసి ప్రజాస్వామ్యప్రభుత్వంలో పాల్గొనటానికి ఒప్పుకున్నట్లైతే, అప్పుడు వారిసమస్య సంపూర్ణంగా పరిష్కారింపబడుతుంది. - (తమీరే హయాత్)

# 11. ఇస్లాంలో చర్చలు

ఇద్దరువ్యక్తుల మధ్యగాని లేక రెండువర్గాల(parties)మధ్యగాని జరిగే సంభాషణలను చర్చలు లేక డైలాగ్స్ అంటారు. వివాదాస్పదమైన సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనటమే వీటి ప్రధానఉద్దేశ్యం.

“A discussion between representatives of parties to a conflict that is aimed at finding a resolution”

ఈడైలాగ్స్(చర్చలు)అనేవి ఆధునికయుగపు ట్రెండ్. పూర్వం రాజులకాలంలో ఇటువంటి స్వేచ్ఛాయుత డైలాగ్స్(చర్చల)సాంప్రదాయం ఉండేదికాదు. ఎప్పుడైతే ఈ ప్రపంచంలో ప్రజాస్వామ్యం జన్మించిందో, అప్పుడు ప్రజల్లో సహజంగానే స్వేచ్ఛగామాట్లాడే ధైర్యం వచ్చేసింది. ఈ డైలాగ్ విధానం రాజకీయ స్థాయిలోకూడా వచ్చేసింది, అలాగే రాజకీయేతర స్థాయిలో కూడా అమల్లోఉంది.

వాస్తవానికి, మానవసమాజాన్ని పశుప్రాయస్థితి నుండి మానవత్వస్థాయికి చేర్చే చర్యపేరే డైలాగ్. మానవులమధ్య విబేధమనేది ఒకసహజపోకడ. పూర్వకాలంలో ప్రజలు ఈ విబేధాల కారణంగా యుద్ధాలుచేసుకునేవారు. విబేధాన్ని నిర్ణయించటానికి వారికి ఒకే ఒకవిధానం తెలుసు అదికేవలం యుద్ధం మాత్రమే. కాని ప్రజాస్వామ్యం(democracy) మాత్రం ఈపద్ధతిని మార్చేసింది. మనిషిని ఆటవిక సంస్కృతియుగం నుండి దూరంచేసి, శాంతియుత సంస్కృతి యుగానికి చేర్చేసింది.

డైలాగ్ లేక శాంతియుతచర్చల పద్ధతి ఏదైతేఉందో, వాస్తవానికది ఇస్లాం పద్ధతి. ఇస్లాం పునాది, సందేశ(సంస్కరణ)సూత్రంపైనే ఆధారపడివుంది. అలాగే సందేశకార్యమంటేనే శాంతియుత వాదోపవాదాల(discussions)కు మరోపేరు. ఇస్లాంలో హింస ఆసాంతం ఒక నిషేధితచర్య(ఖురాన్ 5:32-33). అయితే దానికి ఒకేఒక మినహాయింపుంది. అది కేవలం ఆత్మరక్షణకోసం మాత్రమే(22:39). ఈ ఆత్మరక్షణ(diffence)కూడా బయటి

శక్తులు తమపైదాడి చేసినప్పుడు మాత్రమే. ఈ ఆత్మరక్షణా చర్యలుకూడా అప్పుడు అధికారంలోఉన్న ప్రభుత్వం మాత్రమే చేపట్టాలి. - (సహీహ్ ముస్లిం,హదీసు నెం:1841) ప్రభుత్వేతర సంస్థలు ఆత్మరక్షణా చర్యలుగాని లేక న్యాయమనే నెపంతో హింసాయుత పోరాటం చేసే హక్కును కలిగిలేవు.

ప్రవక్త ముహమ్మద్ క్రీ.శ.610లో తన ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆ ఉద్యమం ఏమిటంటే, తన సిద్ధాంతాన్ని(ideology)ని ప్రజల్లోనికి తీసుకువెళ్ళటం మరియు ప్రజలు దానిపై చర్చించటం. అప్పుడు దానిపైవచ్చే అభ్యంతరాలను ప్రశాంతంగా ఆలకించి, వాటికితగిన ఆధారాలతోసహా సమాధానంఇచ్చి, వారిని సంతృప్తి పరచటానికి కృషిచేయటం. ఎప్పుడైతే ప్రవక్తవారిపై వహీ(దైవవాణి / శృతి) అవతరించటం ప్రారంభ మయ్యిందో, అప్పుడు మొదటిలోనే ఈ వాక్యం అవతరించింది:"***ఓ ప్రవక్తా! ఏ జీవిత సిద్ధాంతమైతే నీకు నీప్రభువు తరపునుండి ఇవ్వబడిందో, దానిని ప్రజలమధ్యన చర్చించు"*** - (37:11). ప్రవక్తవారి జీవిత సిద్ధాంతం ఏకేశ్వరోపాసనపై ఆధారపడిఉండేది. అప్పుడు అరబ్బుప్రజలు బహుదైవారాధనా విధానంపైఉండేవారు. కాబట్టి, సహజంగానే ప్రవక్త ఉద్యమం రెండువైపులా వాదోపవాదాల అంశంగా మారిపోయింది. ప్రవక్తవారు తమ సందేశాన్ని ప్రజలకు అందించేవారు, వారి స్పందనను తెలుసుకునేవారు, ఆతరువాత మరింత వివరంగా తనవిషయాన్ని చెప్పేవారు. ఈవిధంగా ప్రవక్తవారి ఉద్యమం కార్యరూపందాల్చి, ఒక విషయంగా మారిపోయింది, దేనినైతే ఈ ఆధునిక యుగంలో డైలాగ్ అని అంటున్నారో.

ఈ యుగాన్ని డైలాగ్ యుగం అనికూడా అంటున్నారు. కాని నా అనుభవం ప్రకారం, చాలామంది(debate)వాదోపవాదాలకు మరియు డైలాగ్(చర్చ)లకు మధ్యవున్న వ్యత్యాసాన్ని గ్రహించటంలేదు. వారు డైలాగ్ పేరుతో సమావేశాలను(seminars)ను ఏర్పాటుచేసి, అక్కడ debates(వాదోపవాదాలు) ప్రారంభిం చేస్తున్నారు. డైలాగ్ అంటే, ఇరువురికి సమానక్షేత్రాన్ని అన్వేషించటమనిఅర్ధం. అదే డిబేట్ అయితే అవతలి వారిపై

తమ ఆధిపత్యాన్ని నిరూపించటమనిఅర్థం. అన్నిటికన్నా ముందు ఈవిధమైన ఆలోచనను మార్చాలి. ఆ తరువాతే ఏ డైలాగ్ అయినా లాభదాయకం అవుతుంది.

డైలాగ్ ద్వారా చేపట్టినకార్యాన్ని విజయవంతం చేయాటానికి ఖురాన్ కొన్ని ఫలితాత్మక సూత్రాలను చూపిస్తుంది. వాటిలో కొన్నింటిని మేము ఇక్కడ పొందుపరుస్తున్నాము:

1.ఈవిషయంలో ఖురాన్ ఒక వాక్యాన్ని చూపిస్తుంది: *"నీ ప్రభువు మార్గం వైపునకు మంచి హితబోధతోఆహ్వానించు మరియు వారితో ఉత్తమమైనపద్ధతిలో వాదించు"* - (16:125)

ఎప్పుడైతే మీరు ఇతరులతో సంభాషిస్తారో, అప్పుడు మీరు వారితో "ఉత్తమోత్తమ పద్ధతిలో మాట్లాడండి" అని ఈపై ఖురాన్ వాక్యం బోధిస్తుంది. అంటే, ప్రత్యర్థితో వాదోపవాదం చేయకూడదని, అతని అభ్యంతరాన్ని విని, ఎంతో విధేయతతో (ప్రేమతో) అతని హృదయాన్ని హత్తుకునేవిధంగా మాట్లాడాలనిఅర్థం. చర్చలు కేవలం వాదోప - వాదాలపై సమాప్తం కాకుండా, విజయవంతమైన ఫలితాలపై సమాప్తంకావాలి. చర్చల సందర్భంగా పోటీదారులు మరియు ప్రత్యర్థులు అనేధోరణి కాకుండా జ్ఞానయుక్తమైన ధోరణి అవలంభించాలి.

2. ఈసందర్భంగా రెండవ వాక్యం చూడండి: *"మంచి చెడు ఎన్నటికీ ఒకటికావు. నీవు చెడును శ్రేష్టమైన మంచిద్వారా తొలగించు. అప్పుడు నీపట్ల శత్రుభావం కలవాడు నీకు ప్రాణస్నేహితుడైపోవటాన్ని నీవు చూస్తావు"* - (41:34)

ఈవాక్యం ప్రకారం, ఏ వ్యక్తికూడా శత్రువుకాడు. ప్రతివ్యక్తికూడా మిత్రుడయ్యే అవకాశం ఉంది. ఎందుకంటే, ప్రతివ్యక్తికూడా ఒకే నైజంపై పుట్టించబడ్డాడుతప్ప అనేక నైజాలపై కాదు కాబట్టి. ఇరువురు భాగస్వాములుకూడా ముందునుండే ఒకరిపై మరొకరు నిరాశకు గురైయున్న సందర్భంలో చర్చలు ప్రారంభించకూడదని ఈపై ఖురాన్ వాక్యంద్వారా మనకు తెలుస్తుంది. అసలైన విధానం ఏమిటంటే, డైలాగ్(ప్రక్రియ)అనేది సంపూర్ణ ఆశావాద అభిప్రాయంతోనే ప్రారంభించాలితప్పా, నిరాశావాద నిస్పృహ మనస్తత్వంతో ప్రారంభించకూడదనేది.

3.ఈసందర్భంగా మరోవాక్యం చూద్దాం:*“ఓ గ్రంథ ప్రజలారా! మీకూమాకూ సమానమైన ఒకవిషయం వైపునకు రండి. అదేమిటంటే, మనం అల్లహ్ను తప్ప మరెవరినీ ఆరాధించకూడదు”* -(3:64)

ఈ వాక్యాన్నిబట్టి మనకు తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఎప్పుడైతే ఇద్దరు ప్రత్యర్ధుల మధ్య చర్చలు చేపట్టవలసిన అవసరం ఏర్పడుతుందో, అప్పుడు చర్చనియాంశాన్ని ఏవిధంగా ఎన్నుకోవాలనేది ఇక్కడ తెలుపబడింది. చర్చనీయాంశాన్ని బేదాభిప్రాయ కోణంనుండి కాకుండా, ఇరువురికి సమానప్రాతిపదికన ఉన్నకోణం(common ground)నుండి ప్రారంభించాలనేది. అంటే, చర్చలను బేదాభిప్రాయ అంశంనుండి ఏకాభిప్రాయ అంశం వైపునకు కాకుండా, ఏకాభిప్రాయ అంశం నుండి బేదాభిప్రాయ అంశం వైపునుండి ప్రారంభించాలి.

4.ఈసందర్భంగా గమనార్హమైన మరోవాక్యాన్ని చూడండి:*“ఎవరైతే అసలైన దేవుణ్ణి కాదని ఇతరులను ఆరాధిస్తున్నారో, వారిని మీరు దూషించకండి. ఎందుకంటే, వారి అజ్ఞానం కారణంగా మీ నిజదైవాన్ని దూషించే అవకాశం ఉంది”* -(6:108)

ఈ వాక్యాన్నిబట్టి అర్ధమౌతున్న విషయంఏమిటంటే, ఎప్పుడైతే రెండువర్గాల మధ్య బేదాభిప్రాయ అంశంపై డైలాగ్ జరగటం అవసరం అనుకొంటామో, అప్పుడు డైలాగ్ బయటి వాతావరణంకూడా అనుకూల వాతావరణం ఉండటం ఎంతైనా అవసరం. ఒకవేళ ఇరువర్గాల మీడియా ఒకరిపై మరొకరికి వ్యతిరేకంగా ద్వేషభావాలను వ్యాప్తిచేస్తున్నా, అలాగే, ఇరువర్గాలప్రజలు ఒకరికి వ్యతిరేకంగా మరొకరు శతృత్వ భావాల భావోద్వేగాలను రేకెత్తిస్తున్నా, ఇటువంటి ప్రతికూల వాతావరణంలో ఫలితాత్మక డైలాగ్ సమంజసంకాదు. ఒకవాస్తవం ఏమిటంటే, డైలాగ్ ఫలవంతం కావటమనేది, కేవలం ఏదోఒక గది(room)కి పరిమితమైన చర్చలద్వారా సాధ్యంకాదుసరికదా గది (room)కి బయటఉన్న వాతావరణం డైలాగ్కి అనుకూలంగా ఉందా? లేక ప్రతికూలంగా ఉందా? అనేదానిపై ఆధారపడి ఉంటుంది.

డైలాగ్ యొక్క మరోసూత్రాన్ని మనం ప్రవక్తవారి సాంప్రదాయంలో చూడగలమ్. ఆ సూత్రం హుదైబియా ఒప్పందంలో మనకు కనబడుతుంది. ఈ ఒప్పందం, ప్రవక్తవారికి మరియు ఖురైషుల మధ్య ఒక సుదీర్ఘ చర్చల తరువాత జరిగింది. చరిత్రలో చెప్పబడిన దాని ప్రకారం, ఈ ఒప్పందంలో ప్రవక్త ముహమ్మద్ వారు ఖురైషులు పెట్టిన ప్రతీ షరతును బేషరతుగా(ఏకపక్షంగా)ఒప్పుకున్నారు. ప్రవక్తవారి ఈ సాంప్రదాయం నుండి గ్రహించబడుతున్న సూత్రం ఏమిటంటే, ఇరువర్గాలు కూడా తమతమ సిద్ధాంతాలను పూర్తి ఆధారాలతో సహా సమర్పించాలి. కాని వారిరువురు జ్ఞాపకం ఉంచుకోవలసిన విషయం ఏమిటంటే, డైలాగ్ అనేది ఎల్లప్పుడు కూడా ఇచ్చుపుచ్చుకునే(give and take) సూత్రాన్ని పాటించి మాత్రమే విజయాన్ని సాధిస్తుంది తప్పా కేవలం తీసుకునే (పుచ్చుకునే) సూత్రంపై మొండిగా నిలబడిపోవటం వలన మాత్రం కాదు. కార్యాచరణ విషయాల్లో ఇస్లాం చివరివరకు కూడా సడలింపు సూత్రాన్ని ఇష్టపడుతుంది.

ఇస్లామియా చరిత్ర అధ్యయనం ద్వారా మనకు తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఇస్లాంలో కేవలం డైలాగ్ యొక్క సూత్రాన్నే కాకుండా, దాని కార్యాచరణా అనుభవాన్ని కూడా మాటిమాటికీ తెలపటం జరుగుతుంది. ఈ విషయంలో అనేక ఉదాహరణలు మనకు దొరుకుతాయి.

ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ తన మక్కా ఉద్యమకాలంలో అనేకసార్లు ఈ డైలాగ్ సూత్రాన్ని అమలుచేసి చూపించారు. ఉదాహరణకు, ఒకసారి ఖురైష్ తమ నాయకుడు ఉఖ్బాబిన్ రబియాను తమ ప్రతినిధిగా చేసి, పరస్పర విభేదాల అంశంపై చర్చలు చేసి, ఒడంబడిక వాతావరణాన్ని కల్పించటం కోసం, ప్రవక్త ముహమ్మద్ వారివద్దకు పంపారు. ఈ సంఘటనా కథనం ప్రకారం తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఉఖ్బా అత్యంత శ్రద్ధతో ప్రవక్తవారి మాటలను విని, ఖురైష్ వద్దకువెళ్లి, వారిని ఈ మాటలతో జాగృతం చేశాడు. ఇదేవిధంగా ఒకసారి ప్రవక్త ముహమ్మద్ వారి బాబాయి అబూతాలిబ్ ఇచ్చిన విందు సందర్భంగా కూడా ప్రవక్తవారు మరియు ఖురైష్ ప్రతినిధులు ఒకచోట సమావేశమై విబేధాంశాలపై శాంతియుతంగా చర్చలు చేశారు.

ఇదేవిధంగా హుదైబియా సందర్భంగా కూడా ప్రవక్తవారికి మరియు ఖురైష్కి మధ్య ఒక చర్చ జరిగింది. ఇది దాదాపు రెండు వారాల వరకు కూడా కొనసాగింది. ఆ తరువాత ఇరువర్గాల మధ్య ఒక ఒప్పందం జరిగింది. దానినే మనం హుదైబియా ఒప్పందం అంటాము. ఈ సంఘటన నిస్సందేహంగా శాంతియుత డైలాగ్ యొక్క ఒక విజయవంతమైన ఉదాహరణ అని చెప్పవచ్చు.

ఇదేవిధంగా ప్రవక్త సమక్షంలో మూడు మతాలవారి -ఇస్లాం, క్రైస్తవం, యూదత్వం- ప్రతినిధులమధ్య చర్చలు(trialogue)జరిగాయి(సీరతేఇబ్నెహిషామ్,1వభాగం,549వ లైను). ఈ సమావేశం(trialogue) మదీనాలోని మస్జిదెనబవీలో జరిగింది. అరబ్బు చరిత్రకారులు దీనిని మూడు మతాలవారినడుమ చర్చలుఅని నామకరణం చేశారు. ఈవిధంగా మూడుమతాలవారు ఒకపవిత్ర దైవగృహంలో సమావేశం కావటం చరిత్రలో బహుశా ఇదే మొదటిసారి కావచ్చు. దీనినిబట్టి శాంతియుత చర్చలకు ఇస్లాం ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో మనకు అర్థమౌతుంది.

ఇస్లాం చరిత్రలో ఇటువంటి ప్రముఖ ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. ఈ ఉదాహరణలు ఆ ఆదర్శ కాలంతో సంబంధం కలిగి ఉంటాయి, వేటినైతే ప్రవక్తవారి నిబద్ధత మరియు ప్రవక్త సహచరుల నిబద్ధత అని పిలవటం జరుగుతుందో. అందుకే, డైలాగ్ లేక పరస్పర చర్చల సూత్రానికి ఒక ప్రామాణికమైన విధానమనే స్థానం (స్థాయి) ఇస్లాంలో ఉంది.

## సారాంశం

ఇస్లాం విధానం శాంతియుత చర్చావిధానం. సయోధ్యా విధానం అత్యుత్తమ విధానమని ఖురాన్లో చెప్పబడింది(4:128). బేదాభిప్రాయ పరిస్థితులు ఏర్పడినప్పుడు పరస్పర సంప్రదింపుల మరియు మధ్యవర్తిత్వ(negotiation and mediation)విధానం అవలంభించమని ఖురాన్లో మరోచోట చెప్పబడింది(4:35). ఒక హదీసు ప్రకారం, మీరు మీశత్రువుతో తలపడాలనే తలంపు కలిగిఉండకండి. దానికి బదులుగా దేవునిశరణు వేడుకోండని చెప్పటం జరిగింది. - (సహీహ్ అల్-బుఖారి, 7237వ హదీసు)

ఇస్లాంలక్ష్యం కేవలం దైవికవిప్లవం తీసుకురావటం మాత్రమే. ప్రజలను దైవవిధేయతా జీవితం వైపునకు ఆహ్వానించటం. ఆత్మీయ, నైతిక మరియు మానవీయ విలువల సాంప్రదాయంతో నిండిన ఒక సుందరసమాజాన్ని నిర్మించటమే ఇస్లాంలక్ష్యం. శాంతి, సహనం, ప్రేమ మరియు శ్రేయోభిలాషవంటి సద్గుణాలు ప్రజల్లోరావాలని ఇస్లాం కోరు - కొంటుంది. ఎక్కడైతే వివాదాలను అహింసతో పరిష్కరించటం జరుగుతుందో, అదే ఇస్లాం కోరుకునేది. ఇటువంటి ప్రపంచం కేవలం శాంతియుత చర్చల(డైలాగ్)ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది. వాస్తవమేమిటంటే, ఇస్లాం సైద్ధాంతికంగానైతే ఏకేశ్వరో - పాసనపై స్థాపితమైఉంటే, కార్యాచరణపరంగా మాత్రం శాంతియుతచర్చలపై స్థాపితమై ఉంది. ఇదే ఇస్లాంసందేశ సారాంశం. దీనికిభిన్నగా ఏ విధానమైనాసరే అది ఇస్లాం విధానంకాదు. (జూన్ 6, 2006)      - (అర్-రిసాలాహ్, నవంబర్-డిసంబర్, 2023)

# 12. పది సూత్రాల పథకం

సోదరీమణులారా! సోదరులారా!

నేను ముందుగా, ఈ సభకుహాజరైన యావత్ ప్రపంచ సభికులను ఉద్దేశించి మాట్లాడే సదవకాశాన్ని కల్పించిన మన The Peres Centre for Peace సంస్థ వారికి వేనోళ్ళా కృతజ్ఞతలు సమర్పించుకొంటున్నాను. నాకు ఈ సంస్థవారు ఆహ్వానం పంపినప్పుడు నేను అశ్రద్ధవహించి, దాదాపుగా ఈ సమావేశానికి హాజరుకాకూడదనే నిర్ణయించు కున్నాను. కానీ ఒక అద్భుతం జరిగింది. అదేమిటంటే, 2008, సెప్టెంబర్ 23 రాత్రి నేను డిల్లీలో ఉండగా ఒకకల వచ్చింది. అది చాలాస్పష్టమైన కల. ఆ కలలో నేను ఒకపెద్ద సమూహాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్నాను. ఆ కలలో నేను ఈ పదాలను ఉచ్ఛరిస్తున్నాను. వాటిని నేను నిద్రనుండి మేల్కొన్న వెంటనే నా డైరీలో రాసుకున్నాను. ఆ సమావేశానికి హాజరయ్యే ముందు నేను నా కలలో పలికిన మాటలు ఇక్కడ మీకు తెలియజేస్తున్నాను.

"అరబ్బులు మరియు యూదులు ఎన్నటికీ పరస్పరం పోట్లాడుకోకూడదని నిర్ణయించు కోవాలి. జీవితంలో శాంతిఅనేది ఒక నియమంగానూ, యుద్ధమనేది ఒక మినహాయింపు (exception)గానూ ఉంటుంది. యుద్ధంఅనేది అన్ని పనులకన్నా అత్యంత ఖరీదైనది. కనుక ఇరువర్గాలుకూడా శాంతిస్థాపన కోసం ఆచరణాత్మక విధానాన్ని కనుగొనాలి. ఈ సందర్భంగా నేను చెప్పదలచుకున్న విషయమేమిటంటే, అరబ్బులు ఇస్రాయీల్ను ఒక చట్టబద్ధమైనదేశంగా అంగీకరించి, దానికి వ్యతిరేకంగా హింసాయుత చర్యలను పూర్తిగా విడిచిపెట్టేయ్యాలి. అలాగే, ఇస్రాయీల్ కూడా అరబ్బులకు ఆమోదయోగ్యమైన తన భూభాగ సరిహద్దులతో తృప్తిచెందాలి. ఈవిధమైన ఇచ్చిపుచ్చుకునే విధానంద్వారా మాత్రమే పవిత్రభూమిలో శాంతి నెలకుంటుంది. ఒకవిధంగాచెప్పాలంటే, దీన్నే విజయం లేక ఇరువురికీ విజయావకాశం అంటారు".

ఈ సందేశాన్ని The Peres Centre for Peaceవారు 2008, అక్టోబర్ 28న టెల్ అవీవ్లో 'నూతన ప్రపంచం, నూతన శాంతి' అనే మకుటంపై నిర్వహించిన సమావేశంలో అందరికీ ఇవ్వటం జరిగింది.

ఈ అరబ్బు-ఇస్రాయిల్ సమస్య, శాంతి స్థాపనకు ఒకపెద్ద అడ్డంకిగా మారిపోయింది. ఆధునికకాలంలో బహుశా ఇదేఅత్యంత ప్రమాదకరమైన వివాదంగా కనబడుతుంది. ఈ విషయంపై నేను ఇస్లామియా గ్రంథాలవెలుగులో నాదృష్టిని సారించగా, అల్-తబ్రాని లో పొందుపర్చబడి, అబ్దుర్ రహ్మాన్ ఇబ్నెఖుల్దన్ ద్వారా చెప్పబడిన ఇస్లాం ప్రవక్తవారి ఒక ప్రవచనం నాకు కనబడింది. ఆ ప్రవచనం ఈవిధంగా ఉంది:

"ముస్లిం సమాజంలో ఒకవ్యక్తి రానున్నాడు. అతడు ప్రవక్త ముహమ్మద్ వారి ప్రవచనం ఆధారంగానే మాట్లాడుతాడు. భూమి అన్యాయంతో నిండిపోయినప్పుడు, ఆ వ్యక్తి దానిని ఒకేసారి న్యాయంతో నింపేస్తాడు. ఆ వ్యక్తి బైతుల్ మఖ్దిస్ కు ప్రయాణం చేస్తాడు"1.

"భూమి" అని ఈ హదీసులో చెప్పబడింది యావత్ భూమండలాన్ని ఉద్దేశించికాదు. బైతుల్ ముఖద్దిస్, అంటే పాలస్తీన భూభాగం గురించనిఅర్థం. "ఆ వ్యక్తి ప్రవక్త ప్రవచనం ఆధారంగా మాట్లాడుతాడు" అంటే, ఎవరైతే ఈ పాలస్తీన విషయంలో మాట్లాడుతారో, వారు ప్రవక్తవారి ప్రబోధనల్లోని మార్గదర్శకసూత్రాలను గ్రహించి, ఇతరులకు కూడా వాటిని అందిస్తాడని అర్థం. ఇక్కడ, "అన్యాయం" అంటే హింస అని, "న్యాయం" అంటే, శాంతి అనిఅర్థం. ఒకకాలం రాబోతుంది, అప్పుడా ప్రాంతమంతా కూడా హింసాయుత ప్రాంతంగా మారిపోతుందని ప్రవక్తవారు తన ప్రవచనంలో ఈ భవిష్యవాణిని చెప్పారు. అప్పుడు, ముస్లింసమాజం నుండి ఒకవ్యక్తి ఆప్రాతానికివెళ్ళి, అక్కడి పరిస్థితులకు సంపూర్ణంగా సరిపోయే ప్రవక్తవారి శాంతిసూత్రాన్ని ప్రబోధించి, తద్వారా శాంతిస్థాపన ఏవిధంగా సాధ్యమో చూపెడతాడు. ఖురాన్, సున్నత్లలో ప్రవక్తవారి శాంతిసూత్రాన్ని కనుగొనటంలో ఈ హదీసు(ప్రవచనం) నాకు ఎంతగానో మార్గదర్శకం చేసింది.

ఆదర్శప్రాయ పరిష్కారమనేది ఏ విషయంలోకూడా సాధ్యంకాదని ఖురాన్ అధ్యయనం ద్వారా మనకుతెలుస్తుంది. అందుకే, సమస్యల పరిష్కారానికి ఉన్నతమైన పద్ధతి ఏమిటంటే, కేవలం సాధ్యవంతమైన కార్యాచరణవిధానమే. ఈప్రాధమిక సూత్రాన్ని దృష్టిలోపెట్టుకొనే, నేను ఇస్లామీయ ప్రబోధనల నుండి గ్రహించి, దీనిని ఆచరణాత్మక పరిష్కారమంటాను. దీనినే నేను ఇప్పుడు ఈ పవిత్రభూమిలో ఏర్పాటుచేసిన ఈ అంతర్జాతీయ సమావేశంలో మీముందు పది సూత్రాలరూపంలో సమర్పిస్తున్నాను.

1948లో ప్రారంభమైన ఈ అరబ్-ఇస్రాయిల్ వివాదం, మధ్యతూర్పుభాగం (middle east)లో ప్రత్యక్షంగా శాంతి విఘాతానికి దారితీస్తే, యావత్ ప్రపంచంలో జరుగుతున్న అల్లకల్లోలాలకు పరోక్షంగా తోడ్పడింది. ఈ 60 సంవత్సరాల భూత(పాత)రక్తపాత పోరాటం సమస్యలను పరిష్కరించటం అటుంచి, మారణహోమాన్ని సృష్టిస్తూ, సమస్యలను మరింత క్లిష్టతరంచేసేసింది. అయితే ఇప్పుడు మొత్తం సమస్యను సంపూర్ణమైన వాస్తవ పునర్విచారణ చేసి, ఆ ప్రాంతంలో శాంతిని స్థాపించటానికి హామీని ఇవ్వగల ఒక సరిక్రొత్త వ్యూహం కనుగొనటానికి సమయం ఆసన్నమైపోయింది.

ఈసమస్యను పరిష్కరించటానికి ఉనికిలోకొచ్చిన ఉద్యమాలు, ఇస్లాంపేరునైతే అనేక సార్లు ఉచ్చరించాయిగాని, ఆ ఇస్లాంసూత్రాన్ని నిష్టగా అమలు చేయటంలోమాత్రం విఫల -మయ్యాయి. ఈ వివాదాన్ని ఇస్లాం వెలుగులో పరిష్కారానికి నేను ఇస్లామియా ధార్మిక గ్రంథాలను అధ్యయనం చేశాను.

నేను ఇస్లాంను అధ్యయనంచేయగా కనుగొన్నదాని సారాంశం ఏమిటంటే, ఇస్లామిక్ ప్రణాళిక యొక్క కేంద్రీయ భావన(central Idea)అనేది సమస్యలపై కాకుండా, అవకాశాలపై ఆధారపడి ఉంటుందనేది.

**1.** ఎప్పుడైతే మనం ఇస్లాం ప్రవక్త జీవితచరిత్రను అధ్యయనం చేస్తామో, అప్పుడు మనం, ప్రవక్తవారికీ మరియు అతని ప్రత్యర్ధులకు మధ్యన, ప్రస్తుతం పవిత్ర భూమిలో అరబ్బులకు యూదులకు మధ్యన రాజుకున్న వివాదం లాంటిదే, ఒకవివాదం రాజుకుంటుంది. ఆ

సమయంలో (హిజ్రీశకం 6లో) ప్రవక్త ముహమ్మద్ తన ప్రత్యర్థులతో ఒకఒప్పందం చేసుకొని, వారుపెట్టిన ప్రతీషరతునూ ఏకపక్షంగా ఒప్పుకుంటారు. దానినే ఇస్లామియా చరిత్రలో హుదైబియా ఒప్పందం అంటారు.

ఈవిధమైన ఒప్పందాన్ని ప్రవక్తవారు ఎందుకు చేసుకున్నట్లంటే, తన ప్రత్యర్థులచేత తన షరతులను అంగీకరింపచేయటం అసలు విషయంకాదు. దానికిబదులుగా, అవకాశాల కోసం తలుపులను తెరచిఉంచటం అతని అసలులక్ష్యం కాబట్టి. తద్వారా ఆయన సాధించిన విజయమేమిటంటే, అరబ్బులో తాండవిస్తున్న యుద్ధవాతావరణం చల్లారి పోయి, దానిపర్యావసానంగా అవకాశాల తలుపులుతెరచుకున్నాయి. అప్పుడు ప్రవక్త వారికీ మరియు అతని అనుయాయులకుకూడా తమ సందేశఉద్యమాన్ని వ్యాపింప చేసుకునే అవకారం లభించి, యావత్ అరబ్బులో విప్లవం సంభవించింది. ప్రవక్తవారు తన ప్రవక్తా పదవి యొక్క 20 సంవత్సరాల కాలవ్యవధిలో, ఈ ఒప్పందం ఎంతో లాభాన్ని చేకూర్చి, ఒక "స్పష్టమైన విజయం"గా ఖురాన్లో కొనియాడబడింది.2

ఇదే ప్రాథమికమైనసూత్రం అని ప్రవక్తవారి సాంప్రదాయ అధ్యయనంద్వారా మనకు తెలుస్తున్న విషయం. ఇదేసూత్రాన్ని ఈనాటి అరబ్బునాయకులు అవలంబించవలసిన అవసరం ఎంతైనాఉంది. అవతలఉన్న తమప్రత్యర్థులచే తమ షరతులను అంగీకరింప - చేయాలనే మంకుపట్టును ఈ అరబ్బునాయకులు వదిలేయాలి. అలాగే ఈ ప్రాంతంలో శాంతిస్థాపనకు అత్యంత ప్రాధాన్యతఇచ్చి, తద్వారా అవకాశాల తలుపులను తమకోసం తెరచుకుని ఉండేలా చూసుకోవాలి. ఈ విషయంలో ప్రవక్తవారు చూపించిన ప్రాథమిక సూత్రాన్ని మనం పాటించాలి.

**2.** బైబిల్ ప్రకారం యూదులు, పాలస్తీనాను తమకు ప్రసాదించబడిన "వాగ్దాన భూమి" గా3 నమ్ముతారు. ఇదే విషయం ఖురాన్లోకూడా చెప్పబడింది. ఖురాన్ ప్రకారం, ప్రవక్త మోషే కాలంలో ఇస్రాయేలీయులు (యూదులు) పాలస్తీనాకు బయట దేశదిమ్మరులుగా ఉండేవారు. అప్పుడు దేవుడు వారిని పవిత్రభూమిలో ప్రవేశించండని ప్రవక్త మోషే ద్వారా ఆదేశించాడు. అప్పుడు మోషే తన ప్రజలతో: '*ఓ నాజాతి ప్రజలారా! మీ దేవుడు "మీకు*

*కేటాయించిన" పవిత్రభూమిలో ప్రవేశించండి'*4అని. ఈ వాక్యంలో *"మీకు కేటాయించిన"* అనే పదం అర్థంకాని మర్మం ఎంతమాత్రంకాదు. ఈ పదం ఒక ప్రకృతినియమాన్ని సూచిస్తుంది. అదేమిటంటే, దేశదిమ్మరులుగా(తమసొంతదేశాన్ని విడిచి బయట) ఉంటున్న ఏదైనా ఒకవర్గం, తన సొంతఇంటికి తిరిగివచ్చే హక్కును కలిగిఉంటుంది. "వాగ్దాన భూమి" అనే ఈ బైబిల్ పదం ఇదేఅర్థాన్ని ఇస్తుంది. 1917లో చేసిన బల్ఫోర్ తీర్మానం కూడా, ఖుర్ఆన్ ప్రతిపాదించే న్యాయవంతమైన ఈ ప్రకృతిధర్మం ప్రకారమే ఉంది. దేశదిమ్మరులుగాఉన్న యూదులు పరిమితసంఖ్యలో పాలస్తీనాకు తిరిగిరావచ్చనే అనుమతి ఈ తీర్మానంలోఉంది. అరబ్బునాయకులు దీనిని చట్టపరమైన నిర్ణయంగా భావించి అంగీకరించాలి. కానివారు ఈ తీర్మానాన్ని తీవ్రంగా తిరస్కరించి, తమ ప్రతిచర్య ను అత్యంతబలంగా చూపించారు. ప్రస్తుతమున్న పాలస్తీనీయుల ఈఉద్యమానికి అదే ప్రారంభం. నాఅభిప్రాయం ప్రకారం, ఇది అరబ్బులు చేపట్టిన మూర్ఖపుచర్య. తద్వారా వారు తమ లక్ష్యానికి వ్యతిరేక ప్రతిఫలాలను అనుభవిస్తున్నారు.

**3.**ఇక మూడవసూత్రం ఏమిటంటే, ఖచ్చితంగా అనుసరించవలసిన కార్యాచరణ. ఈ విషయంలో మనకు ఒకప్రత్యేక ఆజ్ఞఇవ్వబడింది. అదేమిటంటే, ఏవిధమైన వివాదమైన సరే, దానిని శాంతియుతపద్దతిలోనే పరిష్కరించుకోవాలనేది. ఈ విషయంలో ఖుర్ఆన్, "సయోధ్య అన్నివిధాలా ఉత్తమమైనది".5 అంటుంది. అంటే, ఈవివాదాన్ని అరబ్బు నాయకులు శాంతియుతంగానే పరిష్కరించుకోవాలితప్ప, హింసాయుత విధానాన్ని చేపట్టకూడదు అని అర్థం.

ప్రస్తుతమున్న పరిస్థితులనుబట్టి, పాలస్తీనీయుల ఉద్యమానికి శాంతియుతపద్దతి మాత్రమే ఒక అవకాశంగాఉంది. కాని ఈ అరబ్ నాయకులు తమ ఉద్యమ యావత్ చరిత్రలో హింసాయుత విధానాన్నే అవలంభించారు. తద్వారా, ఇస్లామీయ సిద్ధాంతాన్ని చాలా స్పష్టంగానే ఉల్లంఘించారు. ఇటువంటి విధానం ప్రవక్త ముహమ్మద్ విధానానికి పూర్తి వ్యతిరేకం కాబట్టి, దీనివలన అనుకూల ప్రతిఫలాలకు బదులు ప్రతికూల ప్రతిఫలాలు మాత్రమే లభిస్తాయి.

ప్రవక్తసంవిధానం ఈవిధంగా ఉండేది: "ఎప్పుడైతే ఆయన చేపట్టటానికి రెండు కార్యా - చరణలు ఎదురౌతాయో, అప్పుడాయన తడబడకుండా సులువైన మరియు శాంతియుత మైన పద్ధతినే ఎన్నుకునేవారు. కష్టతరమైన హింసాయుత విధానాన్ని మాత్రం విడిచి పెట్టేసేవారు".6

**4.**తమ హింసాయుత ఉద్యమాన్ని సమర్ధించుకోవటం కోసం అరబ్బునేతలు, యూదులు తమశత్రువులని, వారితో పోరాడటం సహజమని అంటారు. అయితే వీరుచెప్పే ఈ విషయాలు ఖుర్ఆన్ ప్రబోధనలకు పూర్తిగా వ్యతిరేకమైనవి. ఖుర్ఆన్ ప్రకారం, యుద్ధం అనేది కేవలం తమపై దాడిచేసిన వారికి వ్యతిరేకంగా మాత్రమే చేయాలితప్ప, తమ శత్రువులకు వ్యతిరేకంగా కాదు.

ఈసందర్భంగా ఖుర్ఆన్ చూపించే వాక్యం చూడండి:*"మీరు చెడును మంచిద్వారా తొలగించండి. అప్పుడు మీ ఆగర్భశత్రువు, మీ ప్రాణస్నేహితుడు అయిపోవటాన్ని మీరు చూస్తారు".*7

ఈ ఖుర్ఆన్ వాక్యంప్రకారం, మనశత్రువు మనకు ప్రాణస్నేహితుడు అయిపోతాడు. అందుకే, ఇస్లాం బోధనలప్రకారం, మనం చేయవలసిన పనిఏమిటంటే, సంభవించ - టానికి అవకాశమున్న దానిని వాస్తవరూపంలోనికి మార్చివేయటానికిగాను, చర్చలను గాని, లేక శాంతియుత విధానాలనుగాని చేపట్టాలి. అంతేతప్ప, అనవసర యుద్ధాన్ని చేపట్టి, అనుకూల అవకాశాలను ఛిన్నాభిన్నం చేసుకోకూడదు.

**5.**శాంతికిగల ప్రాధాన్యతను గురించి మనం ఒకవేళ అరబ్బునేతలను గనుక ప్రశ్నించి - నట్లైతే, వారు, "అవును, మాకు శాంతికావాలి, కాని అది న్యాయంతో కూడుకున్నదై ఉండాలి" అని అంటారు. అయితే, ఈవిధమైనఆలోచన పూర్తిగా అవాస్తవమైంది. ఎందుకంటే, శాంతి స్వయంగా తనకుతానుగా న్యాయాన్ని తీసుకురాదు. శాంతి అనేది, అవకాశాల తలుపులను మాత్రమే తెరుస్తుంది. అప్పుడు మనకు కావలసిన న్యాయం, ఈ అవకాశాలద్వారా మాత్రమే లభిస్తుంది. ఈ సిద్ధాంతాన్ని మనం హుదేబియా ఒప్పందం

నుండి గ్రంహించగలం. దీనినే నేను చాలాముందుగానే చెప్పియున్నాను. ఇదే సిద్ధాంతాన్ని ప్రవక్త మహనీయులు తన జీవితాంతం అనుసరించారు.

**6.**ఇస్లామియా సూత్రాలప్రకారం, మనం ఏదైనా ఒకపని చేపట్టామంటే, అది ప్రతిఫలాన్ని ఇచ్చేదైఉండాలితప్ప, కేవలం నామమాత్రంగా దానిని చేపట్టామా లేదా? అనే విధంగా ఉండకూడదు. అనుకున్న ప్రతిఫలాన్నివ్వని ఏపనైనాసరే అది ఇస్లామీధార్మికచర్య అనిపించుకోదు. ఒకసారి ప్రవక్త ఏమన్నారంటే: “ఒక నిజమైన ముస్లిం, పనికిమాలిన పనులు ఎన్నడూ చేపట్టడు”8 అని.

అంటే, ప్రతిఫలాత్మకమైనకార్యమే, ఇస్లామియాకార్యం అవుతుంది. అదే ఆదర్శప్రాయ -మైంది. ప్రవక్తవారి ఈ ప్రవచనం ప్రకారం, అరబ్బుల ఈఉద్యమం ఏదైతే ఉందో, అది, ఇస్లామిక్ గీటురాయికి సరితూగటం లేదు. ఈ ఉద్యమం గతఅరవై సంవత్సరాల నుండి, విఫలం చెందుతూనే పోతుంది. ఏవిధమైన అనుకూల ప్రతిఫలాలు లేకుండానే ఎన్నో, ఎన్నెన్నో త్యాగాలు చేస్తూ, పాలస్తీనీయులు చాలా నష్టపోయారు.

ఇప్పుడు, ఇటువంటి పరిస్థితుల్లో, ఈ ఉద్యమాన్ని సంపూర్ణంగా వాస్తవమార్గాలపై నడపటానికిగాను పునః పరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**7.** ఈ పాలస్తీనా ఉద్యమం తన చివరిదశకు చేరిపోయిన కారణంగా, అత్యంత ప్రతికూల విధానాలను చేపట్టకతప్పలేదు. అవేమిటంటే, ఆత్మాహూతి బాంబుదాడులు. ఈ బాంబు -దాడులు యుద్ధమైదానంలోనైతే జరగవు. కాని ప్రజలునివసించే బహిరంగ ప్రదేశాలలో మాత్రమే జరుగుతాయి. తద్వారా, అమాయకులైన పురుషులు, స్త్రీలు, చంటిపిల్లలు మాత్రమే చనిపోతారు. ఈవిధమైన ఆత్మాహూతి బాంబుదాడులు ఇస్లామియా ప్రబోధనలకు పూర్తివ్యతిరేకం. ఖుర్ఆన్ ప్రకారం, “ఒక వ్యక్తిని చంపటం, సమస్త మానవాళిని చంపినదానితో సమానం”9. ఈ బాంబుదాడుల్లో అమాయకులు

చనిపోతారు. ఈవిధంగా అమాయకులు చేనిపోవటం, దేవునిదృష్టిలో ఎంతటి నీచమైన నేరం అంటే, ఒక మనిషిని చంపటం, సమస్త మానవులను కూడా చంపినంత పాపం.

ఈ సందర్భంగా, పాలస్తీనాఉద్యమం ఇస్లాం ధర్మమార్గంనుండి పూర్తిగా తప్పిపోయిందని దైవసహాయం దానికి ఎప్పటికీ లభించదని చెప్పటం ఏమాత్రం నేరంకాదు.

**8.**ఇస్లాం ప్రబోధనల్లో ఒకప్రబోధన ఏమిటంటే, ఎప్పుడైతే మనం అవతలివర్గంతో వ్యవహారాన్ని నడుపుతున్నామో, అప్పుడు ఇద్దరికీ ఆమోదయోగ్యమైన ప్రాతిపదికను ఎంచుకోవాలి. ఈ ఆజ్ఞను ఖుర్ఆన్లోని 3వ అధ్యాయంలో మనం చూడగలం. *“ఓ ప్రవక్త ఇలా చెప్పండి: గ్రంథ ప్రజలారా! మీకూమాకూ సమానమైన ఒకవిషయం వైపునకు రండి. అదేమిటంటే, మనం ఆ ఒక్క దైవాన్ని తప్ప మరెవరినీ ఆరాధించకూడదు”*.10

ఈ వాక్యంలో ఇవ్వబడిన ఆజ్ఞ ధార్మికప్రాతిపదికన ఇరువర్గాల వారికికూడా సమానమైన ఆజ్ఞ. ఒకవేళ మనం ఇస్లామియా చరిత్రను చూసినట్లైతే, ఇదేఆజ్ఞను ముస్లింలు లౌకిక ప్రాతిపదికనకూడా పొడిగించటం జరిగింది. దీనికి సంబంధించిన ఉదాహరణలను మనం బాగ్దాద్, కైరో మరియు స్పైన్ ముస్లింలచరిత్రలో చూడగలం. అక్కడి ముస్లింలు మరియు యూదులు ఇద్దరుకలసి ఒకరికొకరు తోడ్పడుతూ, ఆకాలంలో ఉనికిలోఉన్న 11 లౌకిక క్షేత్రాలైన వైద్యశాస్త్రం, తత్వశాస్త్రం, మరియు విజ్ఞానశాస్త్రపుస్తకాలను తమ భాషలో అనువాదం చేసుకుని ఒకరికొకరు సహాయం చేసుకున్నారు.

అదేవిధంగా ఇప్పటి పరిస్థితులనుబట్టి, అరబ్బునాయకులు ఇదే సూత్రాన్ని అవలంభించి, పాలస్తీనాలో ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన ప్రాతిపదికను కనుగొనాలి. ఈ సమాన ప్రాతిపదికనేది ముఖ్యంగా, శాస్త్రీయవిద్య, వ్యవసాయ మరియు ఉద్యానవనాల నిర్మాణ విద్య మొదలైనవాటి విషయంలో సహకారాన్ని అందించుకోవాలి. ఈవిధంగా ముస్లిం మరియు యూదుల మధ్యన ఒకగొప్ప అనుకూల వాతావరణం ఏర్పడుతుంది.

**9.**ఏవిధంగానైతే గతంలో అరబ్బునాయకులు పాలస్తీనాలో తమ పాలననుచేశారో, అదే విధంగా ఇప్పుడుకూడా యావత్ పాలస్తీనాలో తమ పరిపాలన చేయాలనే ఆలోచన

కాలంచెల్లిన ఆలోచన. గతకాలపు రాచరికాలలోనైతే పరిపాలనఅనేది, ఇతరుల ప్రమేయం లేకుండా కేవలం అక్కడి రాజుగారి చేతుల్లోనే ఉండేది. కాని ఈ ఆధునిక ప్రజాస్వామ్య కాలంలో, “పరిపాలన వికేంద్రీకరణ” అనే సిద్దాంతం యావత్ ప్రపంచంలో నడుస్తుంది. ఈ సరిక్రొత్తదృక్పథం ఆధారంగా అరబ్బునాయకులు, తమసొంత పరిపాలనా విధానాన్ని విడిచిపెట్టి, ప్రజాస్వామ్య ప్రాతిపదికన రాజకీయ రంగప్రవేశం చేయటంపూర్తిగా సాధ్యమయ్యే విషయమే. శాంతియుత కార్యాచరణ విధానాన్ని అవలం -భించటానికి పాలస్తీనా అరబ్బులకు ఇదొక మంచి బంగారు అవకాశంలాంటిది.

పరిపాలనను పంచుకోవటం అనే విషయానికి సంబంధించిన ఒకమంచి ఉదాహరణ మనకు ఖుర్ఆన్ గ్రంథంలోని 12వ అధ్యాయంలో చూడగలం. యూసుఫ్(జోసఫ్) వారి కాలంలో, ఈజిప్టును ఒక విగ్రహారాధకరాజు పాలించేవాడు. ఆ రాజుగారి మంత్రివర్గంలో చేరి, తన హోదాప్రకారం తన బాధ్యతలను నిర్వర్తించటానికి యూసుఫ్(జోసఫ్) ఒప్పుకుని, చాలాకాలం ఆ రాజుగారి రాజరికంలోనే కొనసాగారు. ఈ సంఘటన మనకు, “పాలనను పంచుకోవటం” అనే దానికి ఖుర్ఆన్ చూపే ఒక ఉదాహరణ.

**10.** నా ఖుర్ఆన్ అధ్యయనం ప్రకారం, వివాదాస్పద విషయాలలో ఒకముస్లిం నిరసన ప్రదర్శనలనుగాని, ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఫిర్యాదులను చేయటంగాని చేయకూడదు. ఇటువంటి చేష్టలకు ఇస్లాంలో అవకాశంలేదు. తిరిగి ఖుర్ఆన్ ఏమంటుందంతే, “మీకు ఏ నష్టంకలిగినా అది మీ చేజెతులాచేసుకున్న దానిఫలితమే”12 అని. ఈ ఖుర్ఆన్ బోధన ప్రకారం, మనం మనసమస్యలను నిష్పక్షపాతంగా, భావోద్వేగాలకు లోనూకాకుండా మన ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఫిర్యాదులు, అనవసర హర్తాళ్ళు చేయకుండా పునః పరిశీలన చేసుకోవటమే సరైనవిధానం. జీవితంలో విజయం సాధించాలంటే, నిర్మాణాత్మక పనినే చేపట్టాలితప్ప, నిరసన ప్రదర్శనలు కాదు. ప్రవక్తవారు చెప్పిన సూత్రం ఈవిధంగా ఉంది: “సమస్యలను ఉపేక్షించండి, అవకాశాలను వెతుక్కొండి” అని.

ఇస్రాయీల్ దేశ ఆపద్ధర్మ ప్రధాని చెప్పినట్లు కొద్దిరోజుల క్రితమే మీడియాలో వచ్చిన ఒక ప్రకటనకు అదనంగా, నేను ఒక విషయాన్ని జోడించాలనుకొంటున్నాను. ఈ ప్రకటన,

నా అభిప్రాయం ప్రకారం, ప్రస్తుత ఇస్రాయీల్ ప్రజలలోఉన్న ధోరణిని చూపిస్తూ, వారు కేవలం తమవ్యక్తిగత ఆలోచనతోనే పని చేసేవారిగా కాకుండా, సామూహికంగా ఆలోచిస్తూ, తమ వ్యవహారాలను మరింతసులువుగా నడుపుకొనేవారి ధోరణిని ప్రతిబింబి -స్తుంది. ఇటువంటి ప్రకటన వెలువడిన సందర్భంగా, నేను చాలా నమ్మకంతో చెప్పగల విషయం ఏమిటంటే, వాస్తవవిధానాలను అవలంభించి, ఈ భూభాగంలో మరలా శాంతిని స్థాపించగల సమయం ఆసన్నమైపోయిందనేది.

ఖుర్ఆన్ వెలుగులో నేను ఏ ప్రతిపాదనైతే అరబ్ ఇస్రాయీల్ నాయకుల ముందు ఉంచానో, దానిని అంగీకరించటానికి వారు మానసికంగా సిద్ధపడ్డారనే ఏ వార్తలైతే మీడియాలో వచ్చాయో అదొక శుభవార్త అని చెప్పవచ్చు.13

## సారాంశం

ఏవిధంగానైతే ప్రపంచశాంతి నేటి అవసరమో, అది స్థాపించబడాలంటే, పాలస్తీనాలో కూడా శాంతిని స్థాపించటం అత్యంతఆవశ్యకం. పాలస్తీనాలో శాంతి స్థాపించబడ - కుండా, ప్రపంచశాంతి అనేది అసాధ్యం. పాలస్తీనాలో శాంతి నెలకొన్నతరువాతనే మిగిలిన ప్రపంచంలో శాంతి నెలకుంటుందని ప్రవక్త ముహమ్మద్ చెప్పిన ఒక భవిష్యవాణి ఇప్పుడు సాకారంఅయ్యే రోజులువచ్చాయని నేను ధృడంగా నమ్ముతున్నాను.

ప్రవక్త ముహమ్మద్ చెప్పిన ఈ ప్రవచనంతో నేను ప్రభావితుణ్ణై, ఇస్లామిక్ గ్రంథాల వెలుగులో శాంతిసూత్రాన్ని కనుగొనాలనుకున్నాను. ఎప్పుడైతే నేను ఖుర్ఆన్ను అధ్యయనం చేశానో, నాకు అర్థమైన విషయమేమిటంటే, వివాదాస్పద విషయాల్లో, మహోన్నత సూత్రం కేవలం సయోధ్య**(సులాహ్)**మాత్రమే అనేది14. అంటే, శాంతియుత పరిష్కారమే అన్నిటికన్నా మంచిది. అయినప్పటికీ, ఈ శాంతియుత పరిష్కారమనేది అంతసులువైన విషయంకాదు. దీనికి గొప్పజ్ఞానం, ఇచ్చిపుచ్చుకునేతత్వం, నిష్పాక్షిక ఆలోచన, ఒక వాస్తవధోరణి అలాగే, మానవాళిపట్ల శ్రేయోభిలాష అనేవి ఉండాలి.

ఖుర్ఆన్ చూపే ఈ మార్గదర్శకత్వ స్ఫూర్తితో, దేశదిమ్మరులకు(diaspora)ఒక చట్టం ఉందనే మొదటి విషయాన్ని నేను కనుగొన్నాను. ఈచట్టం ఖుర్ఆన్ వాక్యంలో ఈవిధంగా ఉంది: "ఓ నా ప్రజలారా! దేవుడు మీకు ప్రసాదించిన పవిత్రభూమిలో ప్రవేశించండి"15. "వాగ్దానభూమి" అని బైబిల్లోచెబితే, ఖురాన్లో "ప్రసాదించబడిన భూమి" అని చెప్పటం జరిగింది. ఈ చట్టంప్రకారం, ఇతర ప్రాంతాలలో జీవిస్తున్న ఏ వర్గమైనాసరే, తన సొంత ప్రాంతానికి తిరిగివచ్చే హక్కును కలిగిఉంటుంది. 1948లో అమలులోపెట్టిన బాల్ఫోర్ (Balfour)ప్రణాళిక ఇదేసూత్రాన్ని వ్యక్తపరచింది. కాని అరబ్ న్యాయకత్వం ఈ ప్రతిపాదనను తిరస్కరించటంద్వారా, ఇరువర్గాలమధ్య రక్తపాతం తాండవించింది. అయితే ఇప్పుడు ఇరువురుకూడా పునః పరిశీలన చేసుకోవలసిన సమయం ఆసన్నమైంది. అరబ్ నాయకులు అన్నిరకాల హింసాయుత చర్యలను విడిచిపెట్టేసి, ఇస్రాయీలును ఒక చట్టపరమైన రాజ్యంగా అంగీకరించాలి. అలాగే, ఇస్రాయెల్ కూడా అరబ్బులకు ఆమోద -యోగ్యమైన సరిహద్దు భూభాగాలను సరిచేసుకోవాలి.

అరబ్బులు యూదులను తమశత్రువులుగా భావించి, వారితో యుద్ధం చేస్తున్నారు. కాని, శత్రువే మనప్రాణస్నేహితుడని ఖుర్ఆన్ మనకు చెబుతుంది. కాబట్టి, ఈ ప్రాణస్నేహమే నిజమైన స్నేహంగా మారిపోవాలి.

కాబట్టి, ఖుర్ఆన్ చూపే సూత్రంప్రకారం, ఇప్పుడు చేయవలసినపని ఏమిటంటే, యుద్ధానికి బదులు, స్నేహాన్ని కొనసాగించటం మాత్రమే.

అరబ్బులు, తమకు న్యాయంతో కూడుకున్న శాంతికావాలని అంటారు. కాని న్యాయం అనేది శాంతిలో ఒక భాగంకాదు అని వారు తెలుసుకోవాలి. న్యాయమనేది కేవలం ఒక వ్యక్తియొక్క స్వయంకృషి వల్లనే దొరుకుతుంది. శాంతిఅనేది కేవలం అవకాశాల తలుపులను మాత్రమే తెరుస్తుంది. అప్పుడు ఒకవ్యక్తి తనకు కావలసిన న్యాయాన్ని ఈ అవకాశాల ఆధారంగా పొందగలగాలి.

ఈ కార్యాచరణకు సంబంధించిన ఒక ఆచరణాత్మక ఉదాహరణ, మనకు ప్రవక్తవారి జీవితంలో ఆయన చేసుకున్న హుదైబియా ఒప్పందం రూపంలో కనబడుతుంది. శాంతికి సంపూర్ణ భరోసాఇచ్చే ఒప్పందమది. ఈ ఒప్పందాన్ని ముగించటానికి(పాటించటానికి) గాను, ప్రవక్తవారు తన ప్రత్యర్థులుపెట్టిన ప్రతీషరతును కూడా అంగీకరించారు. ఈ శాంతి ఒప్పందంద్వారా అన్నిరకాల అవకాశాల తలుపులు తెరచుకున్నాయి. తద్వారా ప్రవక్తవారు తనకు కావలసినవన్నీ పొందే అవకాశాన్ని పొందగలిగారు.

ఇస్లాంలో శాంతిఅనేది మహోన్నతఉపకారం. కాబట్టి, ముస్లింలు శాంతియుత కార్యాచరణనే చేపట్టాలితప్ప, హింసాయుత కార్యాచరణను చేపట్టకూడదు. ఈ సూత్రం ప్రకారం, ఆత్మాహూతి బాంబుదాడులు ఇస్లాం ఆలోచనా విధానానికి ఎట్టిపరిస్థితులలో కూడా అంగీకారంకాని పనులు.

ఇస్లాం, కేవలం ప్రతిఫలం ఇచ్చేకార్యాన్ని మాత్రమే చేయమంటుంది తప్ప, పనికిమాలిన కార్యాలను చేయటం ఇస్లాం స్ఫూర్తికే విరుద్ధం.

ఇస్లాం, ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన ఒక ప్రాతిపదికను ఏర్పరచుకోమంటుంది. ఆ ప్రాతిపదిక అనేది ఇటు ధార్మికమైనదైనసరే, మరియు అటు లౌకికమైనదైన సరే.

ఈ ప్రస్తుతపరిస్థితుల్లో, అరబ్బులు మరియు యూదులుకలసి తమజ్ఞానాన్ని ఉపయోగించి ఎంతో అభివృద్ధిని సాధించగలరు. వారిరువురూకలసి, విద్యారంగంలో, వ్యవసాయ రంగంలో, ఉద్యానవనాలతయారీ రంగంలో, ఇలా అనేకరంగాలలో పని చేయగలరు. ఈవిధంగా వారు తమశక్తియుక్తులను ప్రోగుచేసి, విధ్వంసానికి బదులు, నిర్మాణాన్ని చేపట్టగలరు.

ప్రస్తుతం మనం ప్రజాస్వామ్య యుగంలో జీవిస్తున్నాం. ఇది అధికార పంపిణీవిధానం. ఈ ప్రజాస్వామ్య విధానాన్ని అనుసరించి, అరబ్బులూ మరియు యూదులూ తమ ప్రాంతంలో

సమానప్రాతిపదికపై రాజకీయ భాగస్వాములు కాగలరు. అప్పుడు ఇరువర్గాలవారికి కూడా ఇది విజయంగా ఉంటుంది. దీనికి ఇదితప్ప మరో పరిష్కార మార్గమే లేదు.

**నోట్స్:1)**ఇబ్నె ఖల్దున్,*ముఖద్దిమహ్*, 317వ పేజి.**2)**ఖుర్ఆన్ 48:1.**3)**ద్వితీయోపదేశ కాండం 1:8.**4)**ఖుర్ఆన్ 5:21.**5)**ఖుర్ఆన్ 4:128. **6)***ఫత్ హుల్-బరీ*, 6/654.**7)**ఖుర్ఆన్ 41:34.**8)**ఇబ్నె మాజాహ్, హదీస్ నెంబరు:12.**9)**ఖుర్ఆన్ 5:32.**10)**ఖుర్ఆన్ 3:64.**11)**వివరాలకొరకు ఫిలిప్ హిట్టి రాసిన పుస్తకం "*the history of the Arabs*" చూడండి. **12)**ఖుర్ఆన్ 42:30.**13)***The Hindu daily*, న్యూ డిల్లీ, సెప్టెంబర్ 30, 2008. **14)**ఖుర్ఆన్ 4:128.**15)**ఖుర్ఆన్ 5:21.

# IV. దైవిక హెచ్చరికలు

# 1. పాలస్తీనా ఒక నిదర్శనం

పాలస్తీనా ముస్లింలు 1948లో తమస్వదేశమైన పాలస్తీనానుండి గెంటివేయబడ్డారు. దానితరువాత వారు చుట్టుప్రక్కల దేశాలైన ఈజిప్టు, సిరియా మరియు జోర్డాన్ నుండి కూడా తరిమివేయబడ్డారు. లెబనాన్, వారి చివరికేంద్రంగా మారింది. అయితే ఇప్పుడు క్రీ.శ.1982లో అక్కడి నుండికూడా వారు తొలగింపబడే పరిస్థితి ఏర్పడింది. గత 35 సంవత్సరాల నుండి వీరిపై ఏ దౌర్జన్యాలైతే జరుగుతున్నాయో, బహుశా అన్నిదౌర్జన్యాలు ఇస్లామిచరిత్ర యొక్క ఏ కాలంలో ఏ ముస్లిం వర్గంపై కూడా జరిగిఉండవు.

ఈవిషయం ఏదోఒక సామాన్యమైన లేక స్థానిక విషయం(సమస్య)ఎంతమాత్రం కాదు. ఇదొక గుణపాఠం గరిపేఘటన. దీనిసంబంధం యావత్ ప్రపంచముస్లింలతో ముడిపడి ఉంది. పాలస్తీనాలో ఎద్దైతే జరుగుతుందో, అది ప్రపంచంలోఉన్న యావత్ ముస్లింల కోసం ఒకహెచ్చరిక. అంటే, ప్రస్తుతకాలపు ముస్లింలు సామూహికస్థాయిలో దేవుని మందలింపుకు గురైయున్నారు. పాలస్తీనా ముస్లింల విషయం దీనికొక నిదర్శనం. దేవుడు ముస్లింలను రద్దుచేసేశాడు(ఇప్పుడు వీరు ధర్మధ్వజవాహకులుకారు). అయినప్పటికీ వీరిలో, అంతర్జాతీయ వేదికలపై నిలబడి, “అరబ్బుజాతి తనకుతానుగా ఆవిష్కరణ చేసుకుంద”ని చెప్పి, గొప్పగొప్ప ఉపన్యాసాలిచ్చే మహనీయులు ఉన్నారు. ఇంకా వీరులో ఎటువంటి ఇస్లామియా ఆలోచనాపరులున్నారంటే, ప్రస్తుత ఒడంబడికను ఇస్లాం ఒడంబడికగా చేయటంలో విజయంసాధించారు. వీరి ఈనాడు, ఇస్లాం పేరుతో ఎన్ని కార్యక్రమాల్లో తలమునకలై ఉన్నారంటే, “మేము యావత్ మానవాళిలో ఇస్లాం యొక్క గాలులు నడిపించేశాము” అని చెప్పే స్థితికి చేరిపోయారు.

## నిదర్శనాలు ప్రత్యక్షమయ్యే ప్రదేశం

ప్రవక్త ముహమ్మద్ అంతిమ సందేసహరులు. ఈయన తరువాత గతప్రవక్తల ప్రవక్తా పదవులు ఆచరణాత్మకంగానైతే రద్దుచేయబడ్డాయి. ఇప్పుడు దేవునిదృష్టిలో కేవలం ముహమ్మద్ వారి ప్రవక్తాపదవి మాత్రమే ప్రామాణికతలో ఉంది. ఈయన అనుసరణలోనే

ఎవరికైనాసరే మోక్షంఉంది. ఇస్లాంప్రవక్త ఆవిర్భావంద్వారా, దేవుడు తన ఈతీర్పు యొక్క ఒక ప్రత్యక్షప్రదర్శన లేక ఒకసూచనప్రాయ నమూనాను చూపించదలిచాడు. అందుకే, మేరాజ్ యాత్రలో ప్రవక్త ముహమ్మద్ వారిని, దేవుడు మక్కా నుండి జెరూసలేం మసీదుకు ఒక రాత్రికిరాత్రే మహిమాన్వితంగా తీసుకుపోయి, అక్కడ కొన్నినిదర్శనాలను చూపించి, తిరిగి మక్కాకు తీసుకువచ్చేశాడు(దీనినే గగనయాత్ర అంటారు). పూర్వపు ప్రవక్తలందరిని ఒకచోట సమావేశపర్చి, జిబ్రయీల్ వారి సూచనమేరకు ప్రవక్తవారు ఇమామత్ చేయగా(నాయకత్వంవహించగా) ఆ ప్రవక్తలందరూ ఆయన నాయకత్వంలో వెనుక నిలబడి నమాజ్ చేశారు. -(ముస్లిం)

పూర్వపుప్రవక్తలకు, ముహమ్మద్ ప్రవక్తవారు నమాజ్ చదివించే సంఘటన ఏదైతే జరిగిందో, అది మక్కాలోని కాబాలోకూడా దేవుడు చేయించగలడు. కాని దీనికోసం ప్రవక్తవారిని గగనయాత్రచేయించి, బైతుల్ ముఖద్దిస్(పాలస్తీనా)కు తీసుకువెళ్లటం జరిగింది. ఈవిధంగా చేయటానికిగల కారణం ఏమిటో ఖురాన్లో చెప్పబడింది. ***"మేము మా సూచనలు కొన్నింటిని చూపించటానికి..."***-(17:1). ఈ బైతుల్ ముఖద్దిస్ (జెరూసలేం)అనేది, యూదుల పరంపరలో, కొన్నివేల సంవత్సరాల నుండి దేవుని నిదర్శనాలతో నిండియున్న ఒక చారిత్రక ప్రదేశం. ఇప్పుడు గగనయాత్ర సందర్భంగా, కొన్ని దైవనిదర్శనాలను చూపటానికి అంతిమప్రవక్తను స్వయంగా అక్కడికి తీసుకు వెళ్లటంద్వారా, ఇటు కాబా మరియు అటు బైతుల్ ముఖద్దిస్ (జెరూసలేం), ఈరెండిటి వారసత్వం కూడా ప్రవక్త ముహమ్మద్ వారి అనుచరసంఘానికి అప్పజెప్పబడిందనే విషయం తేటతెల్లం అవుతుంది. ఎప్పుడైతే ఈ బైతుల్ ముఖద్దిస్(జెరూసలేం)ముస్లింల ఆధీనంలోవచ్చిందో, అప్పుడు దానిధార్మిక మరియు నిదర్శనాత్మకస్థానం కూడా ఇప్పుడు ఈ ప్రవక్తఅనుచర సంఘానికే లభిస్తుంది. ఏవిధంగానైతే పూర్వపుప్రవక్తల అనుచర సంఘాలకు లభించిందో.

బైబిల్ ప్రకారం మనకు తెలిసేదేమిటంటే, ఎప్పుడైతే ఇస్రాయేలీయులపై దేవుని కారుణ్యం కురుస్తుందో, అప్పుడు వారు స్వతంత్రులుగా మరియు శక్తిమంతులుగా చేయబడతారు.

అలాగే ఎప్పుడైతేవారు దేవుని మందలింపునకుగురౌతారో, అప్పుడు వారినుండి పాలస్తీనా ను లాక్కొని, వారిని భయంకరకష్టాల్లో పడవేయటం జరుగుతుంది. ఇస్రాయేలీయుల జీవన్మరణాలకు పాలస్తీనా ఒకనిదర్శనం. అయితే దేవుని ఇదే ఈ వ్యవహారం ఇప్పుడు ముస్లింలతో నడుస్తుంది. పాలస్తీనా ఇప్పుడు ముస్లింల విషయంలో దైవాజ్ఞకు ఒక నిదర్శనమైఉంది. ఒకవేళ ముస్లింలు పాలస్తీనాపై ఆధిపత్యాన్నిగనుక సాధించి, అక్కడ సుఖసంతోషాల జీవితాన్ని గడుపుతున్నారంటే, వారితో దేవుడు సంతోషపడ్డాడని అర్థం. లేదు, అలాకాదంటే మాత్రం, వారు దేవుని మందలింపునకు బలైపోయారని అర్థం.

-(అహ్బార్ 26వ అధ్యాయం, ఇస్తిస్నా 28వ అధ్యాయం)

అంతిమప్రవక్త ఆవిర్భావం తరువాత కాబా మరియు బైతుల్ ముఖద్దిస్(జెరూసలేం) ఈ రెండిటి వారసత్వం, ప్రవక్త ముహమ్మద్ వారి అనుచర సంఘానికి ఇవ్వబడింది. ఈ కారణంగా ముస్లిం సమాజ జీవన్మరణాల సమస్య ఇటు కాబా విషయంలో కూడా ఉండేదే. కాని, ఈ కాబా సురక్షిత ధార్మానికి ఒక దిక్కు(ఖిబ్లా) మరియు ప్రళయదినం వరకు ధర్మానికి కేంద్రంకూడా. అందుకే ఈ కాబాను విధ్వంశకర ఉపద్రవాల నుండి రక్షించటం అత్యంత ఆవశ్యకం. ఒకవేళ ఈ కాబాయే గనుక సురక్షితంగా లేకపోతే, అప్పుడు ధర్మ పరిరక్షణకూడా ప్రమాదంలోపడిపోతుంది. అందుకే ముస్లిం సమాజానికి దైవకారుణ్యాన్ని గాని లేక దైవాగ్రహాన్నిగాని చూపించటానికిగాను ఈ బైతుల్ ముఖద్దిస్(జెరూసలేం)ను దాని పూర్వపుస్థితిపై ఉంచవలసి వచ్చింది.

పాలస్తీనా ముస్లింలతో ఏవిధంగా ప్రవర్తించటం జరుగుతుందో, దానిని ఇజ్రాయిల్ మరియు అమెరికాల దురాక్రమణగా ఎవరైనా భావిస్తున్నారంటే, వారు దేవుని సాంప్రదాయాన్ని గ్రహించలేదనటానికి ఒక నిదర్శనం. ఎవరైతే దైవగ్రంథాన్ని కలిగిఉండి కూడా తమకు ఇవ్వబడిన ఆ గ్రంథపుబాధ్యతను నిర్వర్తించరో, అప్పుడు దేవుడు వారితో ఈవిధంగానే వ్యవహరిస్తాడు. గతంలో యూదులు దైవగ్రంథ ధ్వజవాహకులుగా ఉండే

వారు. అందుకే గతంలో వారితో ఈవిధంగా ప్రవర్తించటం జరిగేది. ఇప్పుడు ముస్లింలు దైవగ్రంథ ధ్వజవాహకులుగా ఉన్నారు. అందుకే దేవునివ్యవహారం, గతంలో ఏవిధంగా - నైతే పాలస్తీనా యూదులతోజరిగిందో, అదేవిధంగా ఇప్పుడు  పాలస్తీనా ముస్లింలతో జరుగుతుంది.

అయితే ఈకార్యాన్ని దేవుడు యూదులతో ఎందుకు తీసుకుంటున్నాడంటే, దానికొక ప్రత్యేకమైన ప్రణాళికఉంది. మొదటిది, యూదులు పాలస్తీనాలో సామూహికంగా అక్కడ చేరాలి. రెండు, వారిద్వారా ముస్లింలను  అవమానకర శిక్షకుగురిచేయాలి. ఈ రెండు లక్ష్యాలు ఏకకాలంలో పూర్తవ్వాలి. పరిస్థితిని చూస్తుంటే, బహుశా యూదులందరినీ ఒకేచోటకుచేర్చి, చివరకు వారందరినీ ఒక పెద్దభయంకర శిక్షకు గురిచేయటం జరుగు తుందా? అనేవిధంగాఉంది. అలాగే మరోవైపు, “చెదిరిపోయిన” ఒకజాతిద్వారా ముస్లిం సమాజాన్ని శిక్షించటమనేది, దేవుని మందలింపు యొక్క తీవ్రతను మనకుతెలుపుతుంది. అయితే, ఎప్పటివరకైతే ముస్లింలు తమనుతాము దైవగ్రంథపునాదులపై పునఃస్థాపితం చేసుకోరో, అప్పటివరకుకూడా వారు దేవునిశిక్షకు బలౌతూనే ఉంటారు.

ఈనాడు యావత్ ప్రపంచముస్లింలు పాలస్తీనీయులపక్షంలో ఏకంగానేఉన్నారు.బహుశా వీరి ఇంత ఐక్యత ఎన్నడూ మరేవిషయంలో కూడా ఉండిఉండదు. వాస్తవం ఏమిటంటే, యావత్ ప్రపంచముస్లింలు పాలస్తీనా సమస్యను తమసమస్యగా భావిస్తున్నారు. ముస్లిముల్లోని ప్రతి చిన్నాపెద్దా అందరూకూడా ఈవిషయంలో ఇస్రాయీల్ మరియు అమెరికాలను ఏకంగా ఖండిస్తున్నారు. అలాగే, పాలస్తీనా ముజాహిదీన్ల(స్వాతంత్ర పోరాట యోధుల)పేరిట తమ సానుభూతివచనాలను ప్రసారంచేసే విషయంలో ఒకరి కంటే ఒకరు పోటీపడుతున్నారు. ఈవిధంగా పాలస్తీనా సమస్య, కార్యాచరణ రూపంలో యావత్ ప్రపంచముస్లింల సమస్యగా మారిపోయింది. పాలస్తీనా ముస్లిముల గౌరవం, యావత్ ముస్లిమల గౌరవంగానూ, వారి అగౌరవం సమస్త ముస్లిమూల అగౌరవంగానూ మారిపోయింది.

పరిస్థితి ఈవిధంగాఉన్నప్పటికీ, యావత్ ముస్లింలఐక్యత ఏవిధంగానూ పాలస్తీనా ముస్లింల సమస్యను పరిష్కరించటంలో సఫలమైన దాఖలాలులేవు. ఈసమస్య రోజు రోజుకూ మరింత క్షీణించిపోతుంది. అయితే దీనికి కారణం ఏమైఉంటుంది? అంటే, సమస్యేమో ఒకచోట జనిస్తే, దాని పరిష్కారాన్ని ముస్లింలు మరోచోట వెతుకుతున్నారు.

ఈసమస్య అమెరికా మరియు ఇస్రాయీల్ ప్రాతిపదికనలేదుకాని, దైవగ్రంథప్రాతిపదికన ఉంది. ఒకవేళ ఇది అమెరికాతో సంబంధమున్న సమస్యే అయిఉంటే, ఏ విధంగానైతే వియత్నాం ఎప్పుడో పరిష్కరించుకుందో అదేవిధంగా మనంకూడా దీనిని ఎప్పుడో పరిష్క -రించుకొని ఉండేవాళ్లం. కాని దైవగ్రంథంతో చేసిన తప్పుడు వ్యవహారం మరియు అన్యాయం కారణంగానే ఈసమస్య జనించింది. ఒకవేళ ఈతప్పును సరిదిద్దుకొని దానితో న్యాయపరమైన వ్యవహారం చేసినట్లైతే, అప్పుడు సమస్య దానంతట అదే సమసి పోతుంది.

ప్రస్తుతముస్లింలు దేన్నైతే ఇస్లాం పేరుతో చేస్తున్నారో అది, దేవుడు ఏమికోరుకుంటున్నాడో లేక దైవగ్రంథం దేనిని స్థాపించమని ఆజ్ఞాపిస్తుందో, అదిమాత్రం కాదనటానికి ప్రస్తుత పరిస్థితే ఒకప్రబల నిదర్శనం. ఎందుకంటే, ఈప్రస్తుత కాలంలోని ముస్లిం సమాజంలో ఎంతోమంది గొప్పగొప్పవ్యక్తులు జన్మించారు. అలాగే భారీఎత్తున ఇస్లామి కార్యక్రమాలు కూడా జరుపబడుతున్నాయి. కాని ఒకవేళ ఇవే కార్యక్రమాలు దైవాభీష్టం మేరకుగనుక ఉన్నట్లైతే, అప్పుడు ముస్లింలు ఆ సర్వేశ్వరుడైన అల్లాహ్ మందలింపునకు గురవ్వటం ఎన్నటికీ జరిగేదికాదు. ఎందుకంటే, ఈ సమస్త కార్యాలుకూడా పరిమాణరీత్యా ఎంత ఎక్కువంటే, వీటినేగనుక ఒకవేళ సవ్యమైనరీతిలో, దేవుడు కోరుకున్న విధంగా చేసినట్లైతే, ఈ ముస్లింలపై దేవుని కారుణ్యాలే తప్ప, దేవుని మందలింపులు ఎన్నటికీ ఉండేవికావు.

ఇది ఎంతపెద్ద సమస్య అంటే, దీనిపై యావత్ ప్రపంచ ముస్లింలు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, ఒకవేళ ఆ సర్వేశ్వరుడైన అల్లాహ్యే గనుక వీరిని రద్దుచేస్తే(తొలగిస్తే), అప్పుడు వీరికి ఇటు ఇహలోకంలోనూ ఎటువంటి మంచి ప్రతిఫలం ఉండదు, అలాగే పరలోకంలోకూడా ఉండదు. అనవసర కార్యకలాపాలు -ఒకవేళ అవి

ధర్మం పేరుతో జరుగుతున్నప్పటికీ - ఏ వ్యక్తినీ దేవుని కారుణ్యానికి మరియు విజయానికి అర్హునిగా చేయజాలవు. - (తామీరే హయాత్, 46వ పేజీ)

# 2. యూదుల అనుసరణా కేసు

డాక్టర్ ముహమ్మద్ ఇక్బాల్ గారు(మరణం:1938) భారతదేశపు ప్రముఖ ముస్లిం ఆలోచనాపరుడు మరియు ఇస్లామియా పండితునిగా పేరుపొందారు. ఆయనగారు ఈనాటి ముస్లింల విషయంలో అనేక విషయాలను రాశారు. వాటిలో ఒక చరణం ఈవిధంగా ఉంది: ***"వీరు ముస్లింలు, వీరిని చూసి యూదులు సిగ్గుపడ్డారు".***

ఈనాటి ముస్లిముల్లో ఏ యూదుల గుణాలైతే కనిపిస్తున్నాయో, వాటిలో ఒకటి, తాము బాధితులుగా చూపించుకుంటూ ఇతరుల దౌర్జన్యంపై నిరసనలుచేస్తారు. నిస్సందేహంగా ఇది యూదులపోకడ. ఈవిధమైన ప్రవృత్తితో ఇస్లాంకు ఏమాత్రం సంబంధంలేదు. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈనాటి ముస్లింలు దాదాపు ఇదే యూదుల ప్రవృత్తికి బలైఉన్నారు.

ఖురాన్లో చెప్పబడిన విషయమేమిటంటే, ఎప్పుడైతే యూదుల్లో ధర్మవిహీనత ఏర్పడిందో, అప్పుడు వారు సందేశబాధ్యతను విడిచిపెట్టేశారు(3:187). వారు ఇతరులవలే ఒకజాతి మాదిరిగా ఏర్పడి ఉండిపోయారు. ఈ నేరం కారణంగా ఆ సర్వేశ్వరుడు ఈ యూదులపై తన హెచ్చరికలను పంపిస్తూవచ్చాడు. ఈ హెచ్చరికలు ఆకాశం నుండైతే రాలేదు కాని, మానవుల తరపునుండే కారణాధారంగా వారిపై వస్తూఉండేవి(17:5). ఉదాహరణకు: ఇరాఖ్లోని బాబిల్ పాలకుడు నెబుద్కనజర్ ద్వారా క్రీస్తుకు 586 సంవత్సరాలకు పూర్వం, అలాగే రోమ్ పాలకుడు టైటస్ ద్వారా క్రీ.శ.70లో దేవుని హెచ్చరికలు వారిపై వచ్చిపడ్డాయి.

కాని యూదల ధార్మికపండితులు మరియు నాయకులుమాత్రం ఇటువంటి ఘటనలు అన్నింటినీ దేవుని హెచ్చరికలని భావించకుండా, మనుషులు చేసే దౌర్జన్యాలుగానే భావిస్తూఉండేవారు. యూదుల యావత్ సాహిత్యం ఈవిధమైన గాథలతోనే నిండిపోయి ఉంది. వీటిపై యూదపండితులు అనేక పుస్తకాలను రచించారు. ఉదా: Hasidic Tales of the Holocausts, by Eliach Y,New York, 1982.

యూదపండితుల ఈవిధమైన ప్రవర్తన కారణంగా ఏమిజరిగిందంటే, ఈ హెచ్చరికల ద్వారా గుణపాఠం నేర్చుకొని దేవుని వైపునకు తిరగటానికిబదులు, ఈ ఘటనలకు బాధ్యులు మనుషులేఅని భావించి, వారికి వ్యతిరేకంగా ఫిర్యాదులుచేస్తూ, నిరసన ప్రదర్శనల ఒక సంస్కృతినే నడిపించారు. ఈ ఫిర్యాదుల సంస్కృతి ఎంత విస్తృతంగా ప్రబలిందంటే, యూదులపై ఇతరులు చేసిన దౌర్జన్యాన్ని చూపించటానికి కావలసినన్ని పదాలను నిఘంటువులో ఒకపద్ధతి ప్రకారం పొందుపరచటం జరిగింది. చివరికి యూదులపై జరిగిన దౌర్జన్యాల ఒకనిరంతర నిఘంటువే తయారైపోయింది. యూదులపై జరిగిన దౌర్జన్యాలపై ఎన్నిచర్చలు జరిగాయంటే, అవి సాహిత్యంలో ఒకభాగంగా మారిపోయాయి.

యూదుల సాహిత్యాన్ని అధ్యయనంచేసి, వారు అత్యధికంగా ఉపయోగించటం వలన సాహిత్యంలో ఒక భాగంగా మారిపోయి, చివరికి నిఘంటువులో చేరిపోయిన పదాలను మరియు నిర్వచనాలను మనం తెలుసుకోగలం. వాటిలో కొన్నిపదాలు ఈవిధంగా ఉన్నాయి:-

Pogrom: Organized killing of Jews

Holocaust: Killing of millions of Jews by the Nazis,

Diaspora: Dispersion of the Jews after the Babylonian exile,

Ghetto: Jewish Slum outside the city as a sogn of discrimination.

హదీసులో వచ్చిన విషయమేమిటంటే, రాబోయే యుగంలోని ముస్లింలు యూదుల విధానాన్ని అనుసరిస్తారు. ఈవిధమైన యూదుల అనుసరణ కేవలం వారి నైతికసంస్కృతి మరియు క్షుద్రవిద్య మరియు జపాలవంటి వాటిలోనే కాకుండా, ప్రస్తావిత విధానంవంటి యూదసాంప్రదాయ విషయాలలో కూడా ఉంటుందనేది. యూదుల్లో ఈవిధమైన చెడులు వారి పతనావస్థ(degeneration)కారణంగా వచ్చాయి. ఇవేచెడులు మరోసారి, ముస్లిముల్లో కూడా వారిపతనావస్థ కారణంగానే తప్పకుండా రానున్నాయి. ఈనాటి

ముస్లిముల్లో ఈ భ్రష్టత్వం ఇప్పటికే సర్వసాధారణంగా ప్రారంభమైపోయింది. ఈనాటి ముస్లింలు, అరబ్బులు మరియు అరబ్బేతరులు ఇద్దరుకూడా చివరి హద్దులవరకు కూడా దీనికి బలైపోయారు. ఈ ప్రస్తుతకాలంలో ముస్లిముల్లోని దాదాపు అందరు రచయితలు మరియు ప్రసంగీకులు ఒకపని చేస్తున్నారు. అదేమిటంటే, తమ సమస్యలకు కారణం ఇతరులే అనే ఆరోపణలను వారిపైరుద్ది, వారికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేస్తూ, నిరసనల తుఫానును రేకెత్తించటం మాత్రమే. ముస్లింల సమస్యల వెనుక ప్రతిఒక్కరికి, "ఇతరుల హస్తం" అనే కుట్ర మరియు శతృత్వం కనబడుతుంది.

ఖచ్చితంగా ఇది యూదుల పోకడమాత్రమే. వాస్తవం ఏమిటంటే, ముస్లింలు ఈ పోకడ నుండి బయటపడి, పాశ్చాత్తాపంచెంది, తమ విషయంలో పునరాలోచన చేయాలి. ఇంకా వారు తమప్రస్తుత పరిస్థితిని దైవహెచ్చరికగా భావించి, తమ లోపాలను మరియు బలహీనతలను గ్రహించి, తమ సంస్కరణపై సంపూర్ణశ్రద్ధను చూపించాలే తప్ప, తాము శత్రువులుగా ఊహించుకుంటున్న వారికి వ్యతిరేకంగా హంగామా సృష్టించి, దైవాగ్రహం మరింతఅధికం చేసుకోకూడదు. ఈవిధంగాతప్ప వారి పరిస్థితులు ఏవిధంగానూ మారజాలవు.

దైవహెచ్చరికా వ్యవహారాన్ని ఊహాత్మక శత్రువులకు ఆపాదించటమనేది సాధారణ విషయంకాదు. ఒక ఘటనను తప్పుడు విధానంలో ఎవరో ఒకరిపై ఆపాదించటం వంటిది. ఈవిధమైన నైజం / స్వభావం ఒక వ్యక్తికి గాని, లేక ఒకజాతికిగాని ఒక అతిపెద్ద సైద్ధాంతిక నష్టాన్ని కలిగిస్తుంది. ఆ నష్టం ఏమిటంటే, వ్యవహారాల వాస్తవ అనుభవాన్ని (విశ్లేషణను)కోల్పోవటమే. విజయవంతమైన ప్రణాళిక అనేది ఎల్లాప్పుడూ వాస్తవ అనుభవంపై ఆధారపడి ఉంటుంది. ఎప్పుడైతే వాస్తవ అనుభవం ఉండదో, అప్పుడు విజయవంతమైన ప్రణాళిక కూడా కార్యరూపంలో అసాధ్యమైపోతుంది.

ఉదాహరణకు 1948లో బాల్ఫోర్ కమీషన్ ప్రకారం, పాలస్తీనా విభజన అమల్లోకి వచ్చింది. దాదాపు పాలస్తీనా సగభాగం యూదులకు ఇవ్వబడితే, మిగిలిన సగభాగం అరబ్బు ముస్లింలకు ఇవ్వబడింది. భౌతికంగానైతే ఈ ఘటన మనిషి ప్రమేయంతో

జరిగింది. కాని వాస్తవ దృష్టితో చూసినట్లైతే, ఏవిధంగానైతే ఒకప్పుడు ఇదే పాలస్తీనా భూభాగంపై దేవుడు యూదులతో ప్రవర్తించాడో, అటువంటి ఒక దైవవ్యవహారమే ఇప్పుడు అరబ్బు ముస్లింలతో ప్రవర్తించటం జరుగుతుందని చెప్పవచ్చు. భౌతికంగానైతే ఇద్దరి మధ్యన వ్యత్యాసం ఉంది, కాని వాస్తవ ప్రాతిపదికపై మాత్రం వీరిద్దరిలో ఏమాత్రం వ్యత్యాసం లేదు.

గతంలో ఎప్పుడైతే యూదులతో ఈవిధంగా ప్రవర్తించటం జరిగిందో, అప్పుడు వారు ఈ వ్యవహారాన్ని దైవిక వ్యవహారంగా భావించకుండా, మానవ వ్యవహారంగా భావించారు. వారు, ఈవ్యవహారంతో సంబంధమున్న ప్రతిఒక్కరిని తమశత్రువుగా నిర్ణయించుకొని, వారికి వ్యతిరేకంగా ప్రతికూల ఆలోచనలను, ప్రతికూల కార్యాచరణలను చేపట్టటంలో తలమునకలైపోయారు. ఏ ఘటనలైతే వారిని దేవునివైపునకు మరలటానికి పురిగొలుపు తున్నాయో, వాటినివారు పెడచెవునపెట్టిన కారణంగా వారు దేవుని సాన్నిధ్యానికి మరింత దూరమౌతూ పోయారు.

ఖచ్చితంగా ఇటువంటి వ్యవహారమే ఈనాటిముస్లింలకు ఎదురయ్యింది.1948 తరువాత అరబ్బు మరియు అరబ్బేతర ముస్లింలిద్దరుకూడా గతంలోని యూదులవలే దైవిక వ్యవహారాన్ని పెడచెవినపెట్టారు. వ్యక్తిగత పరిశీలనకుబదులు యూదులకు మరియు యూదుల మిత్రులని వారు ఊహించుకుంటున్నవారికి వ్యతిరేకంగా నిరశనలహంగామా ధుమారం మొదలెట్టేశారు. సహజంగా దీనిపర్యవసానం దానికి తగ్గట్టుగానే లభించింది. 1948లో వీరికి ఏదైతేలభించిందో అదికూడా, 60 సంవత్సరాల సుధీర్ఘమైన త్యాగాల తరువాతకూడా లేకుండాపోయింది. ఈరోజు పాలస్తీనాఉద్యమం ఏ దుస్థితికి చేరిపోయిం -దంటే, దానివద్ద కేవలం నిరాశానిస్పృహలు తప్ప మరేవిధమైన ఆశకూడా లేకుండా పోయింది.

ఈనాడు ముస్లింలజనాభా వందకోట్లకన్నా అధికంగానే ఉంది. 57 దేశాల్లో ముస్లింల రాజకీయఅధికారం సుస్థిరంగాఉంది. ఇదే కాకుండా ప్రపంచంలోని ప్రతి దేశంలోకూడా ముస్లింలు ఉన్నారు. ఉన్న ప్రతిచోటకూడా వీరు ఒకేమాట చెబుతున్నారు. అదేమిటంటే,

“మేము శత్రువుల ఆధీనంలోఉన్నాము, మాకువ్యతిరేకంగా కుట్రలుపన్నటం జరుగు - తుంది, గ్లోబల్ మీడియా మాకువ్యతిరేకంగా దుష్ప్రచారం చేయటంలో నిమగ్నమైఉంది, మా విషయంలో ప్రతిచోట అసమానతలను ఉపయోగించటం జరుగుతుంది, మమ్మల్ని రెండవ తరగతి పౌరులు(second class citizen)గా చేసేయటం జరిగింది” అనే మొదలైన ఆరోపణలుచేయటం జరుగుతుంది.

ఇటువంట మాటలన్నీకూడా నిస్సందేహంగా యూదులుచెప్పే మాటలను అనుసరిం చటమే అవుతుంది. వాస్తవమేమిటంటే, ఈ ఆధునికముస్లింలు దైవధర్మాన్ని పరిహాస ధర్మంగా(25:30)చేసేశారు. వారు తమపైఉన్న దైవసందేశ బాధ్యతను విస్మరించేశారు. వారు ఇస్లాంచైతన్యాన్ని మరచిపోయారు. వారు ఇస్లాంను కేవలం ఒకధృవీకరణ పత్రంగా భావిస్తున్నారు. వారు తమవర్గ కార్యకలాపాలను ఇస్లాంసేవగా భావిస్తున్నారు. వారు మానవులను ద్వేషభావంతో చూస్తున్నారు, వాస్తవానికి వారు ప్రజలశ్రేయాన్ని కాంక్షించే వారుగా ఉండాలి. ఈనాటి ముస్లింల సంబంధీకుడు దేవుడైవుండటానికి బదులు, భౌతిక ప్రయోజనాలే అయిఉన్నాయి, ఏవిధంగానైతే ఇతరజాతుల సంబంధం ఈ భౌతిక విషయాలతో ముడిపడిఉందో. ముస్లింల ఆలోచన దాదాపుగా ప్రాపంచిక ప్రయోజనాల ఆలోచనగానే మారిపోయింది. వాస్తవానికి వీరిఆలోచన దైవంవైపునకు మరిలేదిగా ఉండాలి. ఇస్లాం ఇప్పుడు వీరికొరకు ఒక గర్వకారాణాంశంగా మారిపోయిందేతప్ప, అనుసరణాంశంగా మాత్రంలేదు. మంచినిస్థాపించటం చెడునునిర్మూలించటం అనే బాధ్యతను ముస్లింలు ఇప్పుడు పూర్తిగామరచిపోయారు. ముస్లిముల్లోని దాదాపు సమస్త రచయితలు మరియు వక్తలందరుకూడా తమవర్గానికి సంబంధించిన విషయాలనే చర్చిస్తారుతప్ప, దైవధర్మ విషయాలను మాత్రం చర్చించరు.

ఈ సమస్త విషయాలుకూడా ముస్లింల పతనానికి స్పష్టమైన నిదర్శనాలని చెప్పవచ్చు. ఈ ఆధునికయుగంలో ముస్లింలకువ్యతిరేకంగా ఏవైతే జరుగుతున్నాయో, అవన్నికూడా వారి పతనావస్థకు నిదర్శనంగా దేవునిహెచ్చరికలే తప్ప, మనుషులుచేసే దౌర్జన్యం మాత్రం కాదు. కాని ముస్లింలు ఈ ఘటనలను మనుషులపైనెట్టేసి, వారికి వ్యతిరేకంగా గొంతు

చించుకోవటంలో నిమగ్నమైఉన్నారు. అయితే ఇప్పుడు ముస్లింలపై విధిగాఉన్న విషయం ఏమిటంటే, వారు ఈ ప్రతికూల ప్రవర్తనను సంపూర్ణంగా విడిచిపెట్టాలి. వారు ఇతరులతో శతృత్వాన్ని విడిచి, స్వయంగా తమతప్పులను సంస్కరించుకోవాలి. ఇదొక్కటి మాత్రమే ముస్లింల సమస్త సమస్యలకు ఏకైకపరిష్కారం. ఇది తప్ప, మరో ప్రతి విషయంకూడా వీరి పతనానికి మరింత అధికం చేస్తుందేతప్ప, వారి సాఫల్యానికి ఏమాత్రం కారణభూతం కాజాలదు. - (అర్-రిసాలాహ్, మార్చ్, 2011)

# 3. పూర్వపు గ్రంథ ప్రజలు

యూదులు గతంలో దైవగ్రంథ బాధ్యతను కలిగిఉండేవారు. యూదుల చరిత్రలో, ముస్లిం సమాజ భవిష్యత్తుకోసం ఒకగుణపాఠంఉంది. ఈ కారణంచేతనే, ఖురాన్ ప్రారంభపు అధ్యాయాల్లో యూదులచరిత్ర అత్యధికంగా ప్రస్తావనకువచ్చింది. ప్రవక్తవారి ఒక ప్రవచనం(హదీసు)లో చెప్పబడిన విషయం ఏమిటంటే, "పతనావస్థకు సంబంధించిన ఏ ఘటనలైతే యూదులకు ఎదురయ్యాయో, అటువంటి ఘటనలన్ని ముస్లింలకు కూడా ఎదురవుతాయి" అనేది. - (బుఖారి, ముస్లిం)

వాస్తవం ఏమిటంటే, ఏ జాతులైతే దైవగ్రంథ ప్రచారబాధ్యతను కలిగిఉంటాయో, వాటి విషయం(case)ఎల్లప్పుడూ ఒకేవిధంగా ఉంటుంది. వాటి విజయానికి కూడా ఒకే విధానం(policy)ఉంటుంది, అలాగే వాటి పరాభవానికికూడా ఒకే విధానం(policy) ఉంటుంది. ఈ ప్రకారంగా యూదులచరిత్ర, దైవగ్రంథ ప్రచారబాధ్యతను కలిగిఉన్న ప్రతిజాతి చరిత్రకుకూడా వర్తిస్తుంది. ఇందులో యూదులకు ఎంత గుణపాఠంఉందో, అంతే గుణపాఠం ఈనాటి ముస్లింలకుకూడా ఉంది.

ప్రవక్త మూసా వారికాలంలో బనీయిస్రాయీల్(యూదుల)పై దేవుని ఏ అనుగ్రహాలైతే కురవటం ప్రారంభమయ్యాయో వాటిపరిపూర్తి, దేవుని సహకారంతో యావత్ పాలస్తీనాను వారు తమఆధీనంలో తెచ్చుకోవటంద్వారా జరిగింది. ఆతరువాత యూదుల చరిత్ర నిరంతరంగా జయాపజయాల చరిత్రగా కొనసాగింది. సత్ప్రవర్తన కారణంగా బహుమానం, దుష్ప్రవర్తన కారణంగా అవమానం. ఈ రెండూ వారికి సంభవించాయి.

సమూయేల్ ప్రవక్తకాలంలో యూదుల స్వయంనిర్ణయాధికార మరియు పటిష్టమైన రాజ్యం ప్రారంభమైంది. ఈరాజ్యం, యూదుల మూడుతరాల పాలకులైన తాలూత్, దావీదు, సోలోమాన్ వరకు కొనసాగింది. ఇది దాదాపు మూసా తరువాత 926 నుండి 1020 వరకు కొనసాగింది.

సోలోమాన్ రాజు తరువాత పాలస్తీనా రాజ్యం రెండు వేర్వేరు భాగాలు(ఇస్రాయీల్ మరియు యహూదియ)గా విడిపోయింది. వీరి ధార్మికపతనం మరియు రాజకీయ విబేధం ఈ రెండూ పెరుగుతూపోయాయి. చివరికి క్రీ.పూ. తొమ్మిదవ శతాబ్దంలో వీరి బలహీనతల కారణంగా అషూరి పాలకులు లబ్ధిపొంది, పాలస్తీనాపై దండయాత్రచేసి, ఇస్రాయీల్ రాజ్యాన్ని సమూలంగా నిర్మూలించేశారు.

మూసా తరువాత 604లో బాబిల్(ఇరాఖ్)పాలకుడు నెబుద్కనజర్ సిరియాను ఆధీనం చేసుకొని, పాలస్తీనా సరిహద్దులవరకు చేరుకున్నాడు. అప్పుడు యహూదియా (పాలస్తీనా)ఇస్రాయీల్ రాజైనయహూయాకిం నెబుద్కనజర్కు భయపడి, అతనికి కప్పం (పన్ను / tax)చెల్లించటానికి ఒప్పుకుంటాడు. ఆ తరువాత కొంతకాలానికి ఈ యహూయాకింకు ఒక ఆలోచనవచ్చి, ఈజిప్టుకు తనసహాయం అందిస్తే మంచిదని భావించి, నెబుద్కనజర్తో తెగతెంపులుచేసుకొని, అతనికి కప్పంచెల్లించటం మానేసాడు.

ఈకారణంగా ఇరాఖ్ రాజు ఇస్రాయీల్ పై ఆగ్రహంచెంది, పాలస్తీనా పై దండయాత్ర చేయటానికి సన్నాహాలు ప్రారంభించాడు. ఈమధ్యలో యహూయాకిం మరణించాడు. అప్పుడు అతని కుమారుడు యహూయాకిం  రాజ్యపీఠంపై కూర్చున్నాడు. ఆ తరువాత బాబిల్(ఇరాఖ్)సైన్యాలు పాలస్తీనాను ఆధీనంచేసుకొని, ఆ రాజును బంధించి బాబిల్ తీసుకుపోయారు. ఆ తరువాతవారు, గత రాజైన యహూయాకిం పినతండ్రి అయిన జిద్కియాను తమప్రతినిధిగా నియమించి, యహూదియా రాజ్యానికి ఒకసరిక్రొత్త పరిపాలనను అందించారు.

అప్పుడు ఇస్రాయీల్ వంశంలో ఇర్మియా అనే దైవప్రవక్త ప్రభవించారు. ఆయన ఇస్రాయీల్ వారితో “మీరు యదార్థంతో తలపడకండి, ఇప్పుడున్న ప్రస్తుత రాజకీయ వ్యవస్థను అంగీకరించి, ప్రభుత్వంతో విభేదించటం వదులుకోండి, ధార్మికమైన మరియు నిర్మాణాత్మకమైన పనులను చేపట్టండి.” అని ప్రబోధించారు. కాని ఇస్రాయీల్ వంశంలో అబద్ధపునాయకులు బయలుదేరి, వారి అనుయాయులమధ్య రెచ్చగొట్టుడు ప్రసంగాలుచేసి, ఆహ్లాదకర కవిత్వాలు వినిపించేవారు. తత్కారణంగా ఇస్రాయీల్

ప్రజలు బూటకపు ఆనందంలో తలమునకలైపోయారు. యదార్థతను ప్రేమించే విధానాన్ని అవలంభించలేకపోయారు. వారి అధినేతజిద్కియా తిరుగుబాటు విధానాన్ని అవలంభించాడు. దీనిఫలితంగా బాబిలోనియా అధినేత నెబుద్కనజర్ రెండవసారి పాలస్తీనాపై దండయాత్రచేసి, అనేకనెలల ముట్టడి తరువాత యెరుషలెంను మరియు యూదుల అనేక ప్రార్థనాలయాలను పూర్తిగా ధ్వంసంచేసేశాడు. ఈ దుర్ఘటన క్రీస్తు పూర్వం 587లో జరిగింది.

ఈ దుర్ఘటన తరువాత జిద్కియా అక్కడి నుండి పారిపోవటానికి ప్రయత్నించాడు. కాని పట్టుబడిపోయాడు. అనేక ప్రముఖులు మరియు పాలనావస్థలోని పెద్దలతోపాటు హత్య చేయబడ్డాడు. అనేకమంది ఇస్రాయీల్ ప్రజలు బంధింపబడి, అక్కడి బాబిల్ ప్రజల కోసం బిచ్చగాళ్లుగా పనిచేయటానికిగాను బాబిల్ (ఇరాఖ్)కు తరలింపబడ్డారు.

గతచరిత్రలో యూదులకు(పూర్వపుముస్లింలకు)ఈవిధమైన అనేక ఘోరాతిఘోరమైన దుర్ఘటనలు ఎదురయ్యాయి. అయితే వారు స్వయంగా ఇటువంటి దుర్ఘటనలను తమపై దౌర్జన్యంచేసే ప్రజల ఖాతాలోనే వేశారు. కాని బైబిల్ మాత్రం ఈ దుర్ఘటనలకు మరో కారణాన్ని చూపిస్తూ, వీటన్నింటినీ యూదులఖాతాలో జమచేస్తుంది. వీటిని, యూదుల స్వయం కృతాపరాధానికిగాను దేవుడువిధించే శిక్షగానేతప్ప దౌర్జన్యపరుల దౌర్జన్యంగా మాత్రం బైబిల్ చెప్పటంలేదు.

ఈ సందర్భంగా యూదుల చరిత్రను గనుక అధ్యయనం చేసినట్లైతే, మనకు తెలుస్తున్న విషయం ఏమిటంటే, యూదుల పతనావస్థ ప్రారంభమైనకాలంలో అనేకమంది ఆనందభరిత(కడుపునిండిన)నాయకులు వారిలో పుట్టుకొచ్చారు. వారిని బైబిల్ "అబద్ధపు ప్రవక్తలు" అని ప్రకటిస్తుంది. వారు, యూదుల ఘనచరిత్రను బాగా ప్రచారంచేసి, యూదులకు వారి బూటకపు అహంకార నిషాను ఎక్కించేవారని బైబిల్ అధ్యయనం ద్వారాతెలుస్తుంది. వారు, ఒక విపరీతమైన తమాషా పద్ధతిలో యూదుల స్థాయినిపెంచి, వారి శత్రువుల స్థాయిని దిగజార్చి చూపించేవారు. భావోద్వేగ ప్రసంగాలు చేసి, తమ ప్రజలను కలల ప్రపంచంలో విహరింపజేసేవారు. తత్కారణంగా యూదులు,

“యదార్థతను ఇష్టపడటం” అనే ప్రక్రియకు దూరమైపోయారు. అలాగే, అసలైన కార్యాచరణకు బదులు, ఆవేశపూరిత కార్యాచరణలో తమ ప్రతిఫలాన్ని ఆశించటం ప్రారంభించారు.

సరిగ్గా ఇటువంటి సమయంలోనే దేవుడు తన దాసులను ప్రభవింపజేశాడు. వారిని బైబిల్ “సత్య ప్రవక్తలు” అని అంటుంది. ఆయా ప్రవక్తలు యూదులకు సత్యప్రియత్వ పాఠాన్ని బోధించేవారు. ఇంకా వారి అంతరంగిక దోషాల విషయంలో హెచ్చరించేవారు. మీ బూటకపు అహంకారంవలన మీకు ఏమీ లభించదని చెప్పేవారు. దేవుని ఈ ప్రపంచంలో వాస్తవ కార్యాచరణకు మాత్రమే విలువ ఉందిగాని, బూటకపు అహంకారానికిగాని లేక ఆనందభరిత కలలకుగాని ఎటువంటి విలువలేదని హెచ్చరించేవారు. కాని యూదులకు వీరి మాటలు రుచించలేదు. ఎవరైతే అబద్ధపు ఆశలుకల్పించి తమకు ఆనందడోలికల్లో విహరింపజేసేవారో, వారి వెనకాలే ఈ యూదులు పరుగులు తీసేవారు. ఈ సందర్భంగా వారు అనేకసార్లు తమ శ్రేయోభిలాషులకు వ్యతిరేకంగా ఎటువంటి పన్నాగాలు పన్నారంటే, ఆ పన్నాగాల కారణంగా చివరకు వారే అధోగతిపాలై మరింత అవమానానికి బలైపోయారు.

యూదుల చరిత్రకు సంబంధించిన ఈ వివరాలు బైబిల్లోని ఇర్మియా గ్రంథంలోని 27-30 అధ్యాయాల్లో మనం చూడగలం. ఈ వివరాల అధ్యయనంద్వారా ఈ క్రింది విషయాలు మనముందుకు వస్తున్నాయి.

1.యూదుల పతనావస్థ కాలంలో ఏఏ ఆపదలైతే వారిపై వచ్చాయో, వాటన్నింటి బాధ్యత స్వయంగా యూదులపైనే వేయటం జరిగింది. ఇంకా, ఏ ఇతర జాతులైతే యూదులపై దౌర్జన్యంచేసి కుట్రలుపన్నారో, వారిని ఏమాత్రం నిందించటంలేదు సరికదా, తిరిగి స్వయంగా యూదులకే, “మీరు దేవుణ్ణి అయిష్టానికి గురిచేయటం వల్లనే ఇదంతా జరుగుతుంది” అని హితోపదేశం చేయటం జరిగింది. ఇది దేవునిహెచ్చరిక మాత్రమే తప్ప, మానవుల దౌర్జన్యం మాత్రంకాదు. మీరు మీ దేవుణ్ణి సంతోషపెట్టటానికి పూర్తికృషి చేయండి. అప్పుడు మీరు కోల్పోయిన ఉన్నతస్థానం తిరిగి పొందుతారు. అందుకే ప్రస్తుత

ప్రపంచంలో ఏదైతేజరుగుతుందో, దానిరహస్యాన్ని దేవుని నియమావళిలోనే అన్వేషించాలితప్ప, మనుషులు పన్నే కుట్రల్లో మాత్రంకాదు.

2.పతనావస్థ సమయంలో పోరాటకార్యాచరణ నుండి ఆధ్యాన్తం నిరోధించటం జరిగింది. ప్రాబల్యం వహించినజాతితో సకారాత్మక(అనుకూల)ప్రవర్తన కలిగిఉండమని వారికి నచ్చచెప్పటం జరిగింది. ఇతరులతో పోరాటానికి బదులు కేవలం మీ పునర్నిర్మాణంలో నిమగ్నులవ్వండని వారికి చెప్పటంజరిగింది. కొన్నిసందర్భాల్లో అంతర్గత నిర్మాణమే జిహాద్ అవుతుందితప్ప, బాహ్యపరమైన చర్యలను చేపట్టటం మాత్రం జిహాద్ కాదని దీని ద్వారా తెలుస్తుంది.

3.పతనావస్థ సమయంలో యూదుల్లో ఎటువంటి కవులు మరియు ప్రసంగీకులు జన్మించారంటే, వారు తమ ప్రజలకు జాత్యహంకార గీతాలను వినిపించి, వారికి పెద్దపెద్ద ఆశలు చూపించి, పోరాటచర్యలకు పాల్పడేవిధంగా ఉసిగొల్పేవారు. బైబిల్ మాటల్లో వీరు ఉపద్రవకర్తలుగా చెప్పబడ్డారు. చూడటానికైతే వారు విజయానికి సంబంధించిన మాటలనే మాట్లాడుతారు. కాని వాస్తవానికివారు చూపించేమార్గం మాత్రం సర్వ నాశనానికి దారితీస్తుంది. ఇటువంటి వ్యక్తులను తప్పుపడుతూ, మీరు యథార్థ ప్రియత్వ విధానాన్ని అవలంభించండని, రాజ్యాధికారంలో ఉన్నవారితో తలపడకుండా తమ (జాతి)నిర్మాణంలో మరియు జాతిస్థిరత్వంలో నిమగ్నులైఉండండని బైబిల్లో ప్రబోధిం - చటం జరిగింది. ఎప్పుడైతే మీరు ఈవిధంగాచేస్తారో, అప్పుడు దేవుడు మీ పూర్వవైభవాన్ని తిరిగి మీకు ప్రసాదిస్తాడు.

నైతికత లోపించినప్పుడు పెద్దపెద్ద చర్యలను చేపట్టే సవాళ్లను విసరటమనేది ఎంత అసమంజసమైన చర్యఅంటే, దానికి సంబంధించిన ఒక ఉదాహరణ కూడా మనకు ఏ ప్రవక్త జీవితంలోకూడా కనబడదు. ఇది అబద్దపు నాయకుల విధానమేతప్ప యథార్థ నాయకుల విధానం మాత్రంకాదు.

4.ఎప్పుడైతే ఒకజాతిలో బలహీనత ఏర్పడుతుందో, అప్పుడు దేవుడు ఆజాతిపై తన హెచ్చరికలను పంపటానికి కారణం ఆ జాతిప్రజలు దేవునివైపు మరలాలని మరియు క్షమాపణను అర్ధించేగుణం వారిలో జనించాలని(అల్-అన్ఆమ్42) ఇటువంటి పరిస్థితుల్లో ఏ నాయకులైతే "దౌర్జన్యపరులను" లక్ష్యంగా చేసుకొని, వారికి వ్యతిరేకంగా ఏకపక్ష ఆరోపణల మరియు నిరసనల వెల్లువను లేవదీస్తారో, వారు బహుశా దేవుని ప్రణాళికలో తలదూర్చుతున్నారని అర్థం. వారు ప్రజలదృష్టిని సన్మార్గం నుండి తప్పించి, తప్పుడు మార్గం వైపునకు మళ్లించే నేరానికి పాల్పడుతున్నారు.

దేవుని ఈ హెచ్చరికల ద్వారా, ఏ స్వీయ జవాబుదారీతనపు భావాన్ని కల్పించటం అసలు లక్ష్యమో, దానికిబదులుగా ఇతరుల జవాబుదారీతనం యొక్క భావాన్ని పెంపొందించ -టానికి వారు మార్గం సుగుమంచేస్తున్నారు. ఇంకా ఈ హెచ్చరికలద్వారా, ప్రజలు దేవునివైపు మరలాటానికిబదులు మనుషులవైపునకు మరలటానికి సాధనంగా చేస్తున్నారు. ఏ నాయకులైతే ఈవిధంగా చేస్తున్నారో, వాస్తవానికి వారు నేరస్తులే తప్పజాతి మార్గనిర్దేశకులు మాత్రం కాదు. -(హల్ యహాహై అనేపుస్తకం నుండి, 32-35పేజీలు)

# 4. ముస్లిం ఉమ్మాహ్ స్థితి – బైబిల్ వెలుగులో

*"అన్నివైపుల నుండి వారిపై శాపాలు విరుచుకు పడతాయి, వారు ఎక్కడ కనబడితే అక్కడ పట్టుకోబడతారు. దారుణంగా చంపబడతారు. ఇది అల్లాహ్ సాంప్రదాయం, పూర్వం నుంచి అటువంటి వారివిషయంలో అమలవుతూ వస్తున్నదే. మీరు అల్లాహ్ సాంప్రదాయంలో ఏ మార్పునూ చూడలేరు"* - (ఖురాన్ 33:62)

*"మీరు నా మాటవినక, నా ఆజ్ఞాలన్నింటినీ అనుసరింపక, నా కట్టడాలను నిరాకరించిన యెడల, నా ఆజ్ఞాలన్నింటినీ అనుసరింపక నా నిబంధనను మీరునట్లు మీరు నా తీర్పుల విషయమై అసహ్యించుకొనిన యెడల, నేను మీకు చేయునది ఏమనగా మీ కన్నులను క్షీణింపజేయునట్టియు ప్రాణమును ఆయాసపరచునట్టియు, తాపజ్వరమును క్షయ రోగమును మీ మీదికి రప్పించేదాను మీరు విట్టిన విత్తనములు మీకు వ్యర్థములగును మీ శత్రువులు వాటి పంటను తినెదరు.నేను మీకు పగవాడనగుదును మీ శత్రువుల యెదుట మీరు చంపబడెదరు. మీ విరోధులు మిమ్మును ఏలేదరు. మిమ్మును ఎవరును తరుమకపోయినను మీరు పారిపోయేదరు"* - (లెవికాండము 26:14-17)

*"శిక్షల మూలముగా మీరు నాయెదుట గుణపడక నాకువిరోధముగా నడచినయెడల నేను కూడా మీకు విరోధముగా నడిచెదను. మీ పాపములనుబట్టి ఇక ఏడింతలుగా మిమ్మును దండించెదను. మీమీదకి ఖడ్గమునురప్పించెదను. అది నా నిబంధన విషయమై ప్రతిదండన చేయును. మీరు మీ పట్టణములో కూడియుండగా మీ మధ్యకు తెగులును రప్పించెదను మీరు శత్రువుల చేతికి అప్పగింపబడెదరు. నేను మీ ఆహారమును అనగా మీ ప్రాణాధారమును తీసివేసిన తరువాత పదిమంది స్త్రీలు ఒక్కపొయ్యిలోనే మీకు ఆహారము వండి, తూనిక చొప్పున మీ ఆహారమును మీకు మరలా ఇచ్చేదరు మీరు తినెదరుగాని తృప్తిపొందారు. నేను ఈలాగు చేసినతరువాత, మీరు నా మాట వినక నాకు విరోధముగా నడచినయెడల నేను కోపపడి, మీకు విరోధముగా నడచెదను. నేను మీ పాపములనుబట్టి యెడింతలుగా మిమ్మును దండించెదను. మీరు మీ కుమారుల మాంసమును తినెదరు.*

మీ కుమార్తెల మాంసమును తినెదరు. నేను మీ ఉన్నతస్థలములను పాడుచేసెదను. మీ విగ్రహములను పడగొట్టెదను. మీ బొమ్మలపీనుగులమీద మీ పీనుగులను పడవేయించెదను. నా మనస్సు మీయందు అసహ్యపడును, నేను మీ పట్టణములను పాడుచేసెదను, మీ పరిశుద్ధస్థలములను పాడుచేసెదను, మీ సువాసనగల వాటి సువాసనను ఆఘ్రాణింపను. నేనే మీదేశమును పాడుచేసినతరువాత దానిలో కాపురముండు మీ శత్రువులు దానిచూచి,ఆశ్చర్యపడెదరు. జనములలోనికి మిమ్మును చెదరగొట్టి మీవెంట కత్తిదూసెదను మీదేశము పాడైపోవును మీపట్టణములు పాడుపడును. మీరు మీ శత్రువులదేశములో ఉండగా మీదేశము పాడైయున్న దినములన్నీయూ అది తనవిశ్రాంతి కాలములను అనుభవించును. అది పాడైయుండు దినములన్నియూ అది విశ్రమించదు. మీరు దానిలోనివసించినప్పుడు అది విశ్రాంతి కాలములో పొందకపోయినవిశ్రాంతిని అదిపాడైయుండు దినములలో అనుభవించును"

-(లెవికాండము 26: 23-35)

# 5. ఆనాటి మరియు ఈనాటి గ్రంథ ప్రజలు

*"జ్ఞాపకం తెచ్చుకో, నీ ప్రభువు ఇలా ప్రకటించిన సందర్భాన్ని: "ప్రళయదినం వచ్చేవరకు నేను తప్పకుండా ఇస్రాయీల్ సంతతివారిని తీవ్రయాతనకు గురిచేసే ప్రజల అదుపులో ఉండేలా చేస్తూ ఉంటాను". నిశ్చయంగా నీ ప్రభువు శిక్షించటంలో వడిగలవాడు. నిశ్చయంగా ఆయన మన్నింపుతో కరుణతో వ్యవహరించేవాడూనూ. మేము వారిని భువిలో ముక్కలుముక్కలుగా చేసి, నానాజాతులుగా విభజించాము. వారిలో కొందరు సజ్జనులు. కొందరు దానికి భిన్నమైనవారు. మేమువారిని మంచీచెడు స్థితులద్వారా పరీక్షకు గురిచేస్తూవచ్చాము. బహుశా వారు మరలి వస్తారేమో అని"* -(7:167-168)

ఈవాక్యాల్లో యూదునికోసం ఏ శిక్షఅయితే ప్రకటించబడిందో, దాని సంబంధం ప్రళయదినం వరకు అనే ఒక షరతుతో కూడుకొనిఉంది. అంటే ఈ శిక్ష ప్రపంచానికి సంబంధించిన శిక్ష అనిఅర్థమౌతుంది. ఇక పరలోకపుశిక్ష అయితే వేరేగా ఉంది, దాని ప్రస్తావన ఇతర వాక్యాల్లో మనకు కనబడుతుంది.

ఎప్పుడైతే ఒకపనిని నిర్వర్తించినప్పుడు ఒకపెద్ద బహుమానాన్ని ప్రకటించటం జరుగు - తుందో, అప్పుడే ఆ పనిని నిర్వర్తిచకపోవటం వలనకూడా ఒకపెద్ద శిక్ష విధించటమూ జరుగుతుంది. ఇదే వ్యవహారం గ్రంథప్రజలతో కూడా జరిగింది. యెహోవా యూదులకు ఇదేస్థాయిని ప్రసాదించాడు. అందుకే వారికి పరలోకపుశుభవార్తలే కాకుండా ఈ ప్రపంచంలో కూడా అసాధారణమైన బహుమానాలను ప్రసాదించాడు. కాని యూదులు ఎల్లప్పుడూ కృతఘ్నుతకే పాల్పడ్డారు. వారు ధర్మంపేరుతో అధర్మకార్యాలు చేస్తుండేవారు. దానికి పర్యవసానంగా యెహోవా వారిని ఆ మహోన్నతస్థానం నుండి తొలగించేశాడు. ఎప్పటివరకైతే ఈ ప్రపంచంఉంటుందో, అప్పటివరకూకూడా వీరు దేవునిశిక్షను అనుభవిస్తూ ఉంటారని, పరలోకంలో మరింత శిక్షకు గురౌతారని తీర్పుచేసేశాడు.

అంటే, పైవాక్యంలో చెప్పినట్లు వీరికి ప్రళయదినంవరకు కూడా ఇక మంచిరోజులు రావని కాదు దీనిఅర్థం. వీరికి "మంచి" రోజులు కూడా దఫాదఫాలుగా అప్పుడప్పుడు

వస్తుంటాయి. అయితే ఈవిధమైన దఫాదాఫాల శుభఘడియలు కూడా వారికి ఒకవిధమైన హెచ్చరికే. తద్వారావారు ఇంకా తలబిరుసుతనం ప్రదర్శించి, దేవుని మరింత శిక్షకు గురవ్వటానికి.

ఈపై ఖురాన్ వాక్యంలో యూదుల కోసం రెండు శిక్షల ప్రస్తావన ఉంది. అందులో ఒకటి, అత్యంత కఠినులైన జాతులను వారిపై నియమించటం. చారిత్రక వాస్తవం ఏమిటంటే, యూదులు ఒకప్పుడు నెబుద్కనజర్ చేతిలో దౌర్జన్యానికి బలైతే, మరొకప్పుడు ఈజిప్టుకు చెందిన టైటస్ చేతిలో శిక్షను చవిచూశారు. అలాగే మరొకప్పుడు ముస్లింలకు పాలితులుగా ఉన్నారు. ఈ ఆధునిక కాలంలో తూర్పుయూరప్లో వారు నెలకొల్పుకున్న ఆర్థిక సామ్రాజ్యాన్ని హిట్లర్ కూకటి వ్రేళ్లతోసహా పెకిలించివేశాడు. అయితే ఇప్పుడు వారు పవిత్రభూమి(పాలస్తీనా)లో ఏకమవ్వటమనేది, బహుశా దైవశిక్షకు సమూలంగా బలి అవ్వటానికేనేమో అనిపిస్తుంది.

ఇక రెండవశిక్ష ఏమిటంటే, వారిని ముక్కలుముక్కలుగా చేసి, వివిధజాతుల్లో కలిపి వేయటం. ఈ రెండవ ఘటనకూడా చరిత్రలో అనేకసార్లు జరుగుతూవచ్చింది. దేవుని ఈ చట్టం కేవలం ఒక్కయూదులకే పరిమితంకాదు. యూదుల తొలగింపుతరువాత దైవ సందేశకార్యంకోసం మహోన్నత స్థానంపై నిలపబడిన ఆ తరువాతి వర్గానికి(అంటే, ఈనాటి ముస్లింవర్గానికి)కూడా ఈ చట్టం వర్తిస్తుంది. ముస్లింలు ఒకవేళ దైవతిరస్కారుల మరియు దైవేతరారాధకుల బానిసత్వంలోనికి వెళ్ళిపోయి, ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో చిన్నాభిన్నమైపోయినట్లైతే వారు, దేవునివైపునకు మరలాలి. లేదంటే దైవ శిక్షకు బలైపోతారు. -(తఫ్హీముల్ ఖురాన్,7:167-168 వాక్యాలకు వ్యాఖ్యానం)

# 6. పాలస్తీనా ప్రదేశం ఒక పరీక్షా ప్రదేశం

*"మేము మా గ్రంథంలో ఇస్రాయీల్ సంతతిని 'మీరు భూవిలో(సిరియా దేశంలో) రెండుసార్లు గొప్పసంక్షోభాన్ని సృష్టిస్తారు, దురహంకారాన్ని ప్రదర్శిస్తారు' అనే విషయాన్ని గురించికూడా హెచ్చరించాము. చివరకు వారిలో మొదటిసారి దురహంకారం వ్యక్తమైనప్పుడు, ఇస్రాయీల్ సంతతి ప్రజలారా! మిమ్మల్ని ఎదుర్కోవటానికి మేము మహాబలాఢ్యులైన మా దాసులను లేపాము. వారు మీ దేశంలో చొరబడి అన్నివైపులా వ్యాపించారు. ఇదొక వాగ్దానం. అది తప్పకుండా నెరవేర్చబడవలసి ఉండింది. దానితరువాత మేము మీకువారిపై ప్రాబల్యంవహించే అవకాశాన్ని కలిగించాము. సంపదతోనూ సంతానంతోనూ మీకు సహాయపడ్డాము. మీ సంఖ్యాబలాన్ని ఇదివరకటికంటే పెంచాము"* - (ఖురాన్ 17:4-6)

ఇక్కడ **సంక్షోభం** అంటే, ప్రవక్తమూసా తరువాత ఇస్రాయీల్ సంతతిలో ఉత్పన్నమైన ధార్మిక భ్రష్టత్వమనిఅర్థం. వీటికి సంబంధించి రెండుకాలాలు ఉన్నాయి. మొదటిసారి సంభవించిన ధార్మిక భ్రష్టత్వం యొక్క వివరాలు పాతనిబంధనలోని కీర్తనలు, యెషయా, ఇర్మియా, ఎహెజ్కేల్ గ్రంథాలలో చెప్పటంజరిగింది. అలాగే రెండవసారి సంభవించిన ధార్మిక భ్రష్టత్వపు వివరాలు, యేసు బోధించిన క్రొత్తనిబంధనలోని మత్తయి మరియు లూకా సువార్తల్లో కనబడతాయి.

ప్రవక్త ముహమ్మద్ వారిని మక్కానుండి జెరూసలంలోని దేవునికొన్ని నిదర్శనాలను చూపించటానికిగాను తీసుకువెళ్లటం జరిగింది. ఈనిదర్శనాల్లో ఒకనిదర్శనం, జెరూసలేంతో సంబంధమున్న చరిత్ర(ఘటన)కూడా ఒక నిదర్శనమే. వాస్తవానికి ఈ చరిత్ర(ఘటన)దైవచట్టానికి ఒకప్రదర్శన. (అంటే, దైవనియమావళిని ప్రవక్త ముహమ్మద్ వారికి చూపించే కార్యక్రమమని అర్థం). ఆ చట్టం ఏమిటంటే, దైవగ్రంథం కలిగియున్న ఏదైనా ఒకజాతి, ఒకవేళ దైవగ్రంథపుహక్కులను నిర్వర్తించినట్లైతే, ఆ జాతిని దేవుడు(పరలోకపుసాఫల్యమే కాకుండా)ఈ ప్రాపంచిక జీవితంలోకూడా

ఆశీర్వదిస్తాడు. ఒకవేళ ఆజాతి దైవగ్రంథపుహక్కులను పెడచెవినపెట్టి, దాని బాధ్యతను గనుక నిర్వర్తించనట్లైతే అప్పుడు దేవుడు ఆజాతిని దౌర్జన్యపరులైన ఇతరజాతుల వారికి బానిసలుగా చేసేస్తాడు. వారు వీరిపై దౌర్జన్యంచేసి దోచుకుంటారు. ఒకజాతితో దేవుడు ఇష్టంగా ఉంటున్నాడా? లేక అయిష్టంగా ఉంటున్నాడా? అని చూసుకోవటానికి ఈ ప్రపంచంలో ఇదొక కొలమానం.

ఈ దైవనియమావళిని, పూర్వపుగ్రంథప్రజలైన యూదుల విషయంలో అనేక పర్యాయాలు అమలు చేయటంజరిగింది. వాటిలో రెండు ప్రముఖఘటనలను ఒక గుణపాఠం రూపంలో ఇక్కడ చూపించటం జరిగింది. దేవుడు అన్నిటికంటే ముందుగా ఇస్రాయీల్ వారిని ఫరో దౌర్జన్యాలనుండి ముక్తిని ప్రసాదించాడు. ఆ తరువాత ప్రవక్తమూసా గతించిన పిదప పాలస్తీనాను స్వాధీనంచేసుకొని, అక్కడ తమరాజ్యం స్థాపించుకునే అవకాశాన్ని దేవుడు ఇస్రాయీల్ సంతతికి ప్రసాదించాడు. ఆ తరువాత యూదుల్లో ధర్మభ్రష్టత్వం చోటుచేసుకుంది. వాస్తవానికివారు బహుదైవారాధకులకు దైవసందేశం ఇవ్వటానికిబదులు వారేస్వయంగా బహుదైవారాధకులైపోయారు. అంతేకాకుండా వారు పరస్పరం తమలోతామే విభేదాలకుగురై వర్గవర్గాలుగా విడిపోయారు. వారి దైవధిక్కారానికి పర్యవసానంగా దేవుడువారిపై నెబుద్కనజర్ అనే బాబిలోనియా (ఇరాఖ్) కు చెందిన ఒకరాజును నియమించి, మరలావారిని బానిసబంధనాల్లో బంధించేశాడు. యూదుల బలహీనతలను పసిగట్టిన ఆరాజు పాలస్తీనాను ఆక్రమించి తనరాజ్యాన్ని స్థాపించాడు. స్వయంగా యూదుల్లోని ఉన్నతవర్గానికి చెందిన ఒకవ్యక్తిని, యూదులను పరిపాలించటానికిగాను తనప్రతినిధిగా నియమించాడు. కాని యూదులు ఆ "ప్రతినిధి" ని తమజాతి ఔన్నత్యానికి అవమానంగా భావించి, అతనికి వ్యతిరేకంగా కార్యాచరణను ప్రారంభించారు. ఆ వ్యతిరేకతలోభాగంగా వారిలోని కవులు మరియు గొప్పగొప్ప ప్రసంగీకులు బయలుదేరి, యూదులను రెచ్చగొట్టటం ప్రారంభించారు. అప్పుడు యూదుల ప్రవక్తఅయిన ఇర్మియా, "వీరందరూ అబద్ధ బోధకులు మరియు అబద్ధపు నాయకులు. మీరు వీరి మోసానికి గురికాకండి, మీరు మీప్రస్తుత బలహీనతల కారణంగా

బాబిల్ చక్రవర్తితో తలపడి విజయం సాధించలేరు. కాబట్టి, అతనితో రాజీపడి, అతని అధికారాన్ని అంగీకరిస్తూ, తమ ధార్మికప్రక్షాళన చేసుకొంటూ, దైవసహాయం మరలా మీకు లభించేవరకు నిర్మాణాత్మక పనుల్లో నిమగ్నమైఉండండి" అని హెచ్చరిస్తూ హితబోధ చేశారు. కాని యూదులు తమ ప్రవక్తఅయిన ఇర్మియా మాటను వినలేదు సరికదా, తమ నాయకుల మాటల్లోపడి, బాబిల్ చక్రవర్తికి వ్యతిరేకంగా గళమెత్తారు. అప్పుడు ఆ చక్రవర్తి మరింత ఆగ్రహోదగ్రుడై మరలా తనపూర్తిబలంతో క్రీ.పు.6వ శతాబ్దంలో పాలస్తీనాను స్వాధీనం చేసుకున్నాడు. ఈవిధంగా యూదులు పరాజయం పొందారు. నెబుద్కనజర్ యూదులను భయంకర ప్రాపంచిక శిక్షలను విధించటమే కాకుండా, వారికి అత్యంత పవిత్రమైన మరియు ధార్మికంగా ఆఖరి చిహ్నమైన యెరూషలెమ్ మందిరాన్నికూడా సమూలంగా నాశనంచేసేశాడు.

-(తజ్కీరూల్ ఖురాన్17:4-7 వ్యాఖ్యానం)

# 7. దైవహెచ్చరికే తప్ప మానవ దౌర్జన్యం కాదు

ఇస్లాం ప్రవక్త ముహమ్మద్, తన అనుచరసంఘానికి భవిష్యత్తులో రానున్న పరిస్థితుల గురించి హెచ్చరిస్తూ, ఈ ముస్లింసమాజం రాబోయే రోజుల్లో ఇతరజాతుల దౌర్జన్యానికి గురికానుందని ఈవిధంగా తెలిపారు: “ఆ సమయం దగ్గరలోనే ఉంది, అప్పుడు అనేక జాతులు మీకు వ్యతిరేకంగా ఒకరినొకరు పిలుచుకుంటారు, ఏవిధంగానైతే భోజన పంక్తిలో కూర్చోవటానికి ఒకరినొకరు పిలుచుకుంటారో”.

- (అబూదావూద్, కితాబుల్ మలాహిం, ముస్నద్ అహ్మద్)

చరిత్ర సూచనలు చెప్పేదేమిటంటే, ఈ పైఘటన క్రీ.శ.18వ శతాబ్దపు మధ్యలోని చివరి ఘట్టంలో జరిగిందనేది. ప్రారంభంలో పాశ్చాత్యజాతుల వలస సంస్కృతి(western colonialism)ద్వారా ఈ ఘటనజరిగింది. ఆ తరువాత ఇతరజాతులు కూడా దానిలోనే కలుస్తూపోయాయి. దీని పరంపర ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

అయితే ఈవిధంగా ఎందుకు జరిగిందని ప్రశ్నించుకుంటే, ఖురాన్ అధ్యయనం ప్రకారం, ఇది దైవసాంప్రదాయం ప్రకారమే జరిగిందని తెలుస్తుంది. దేవుని విధానంప్రకారం, జాతులను జాగృత పరచటానికిగాను దైవహెచ్చరికలు జారీచేయటం జరుగుతుంది. ఇవి ఒకరకమైన షాక్ ట్రీట్మెంట్ వంటివి. తద్వారా ఆయాజాతులు జాగృతమై స్వీయ సంస్కరణ చేసుకునే అవకాశం వాటికి లభిస్తుంది.

అందుకే ఖురాన్లో ఈవిధంగా చెప్పబడింది:*“ఎప్పుడైతే మా తరఫున వారిపైకి ఆపద వచ్చిపడిందో, అప్పుడు వారు ఎందుకుతలవంచి విలవిల్లాడలేదు? కాని వారి హృదయాలు మరింత కఠినమైపోయాయి. షైతాన్ వారిచేష్టలను వారికి మరింత మనోహరంగా చేసి చూపించాడు”* –(6:43)

ఈ వాక్యంలో “మనోహరము” అనేపదం ఉపయోగించటం జరిగింది. దీనిఅర్థం ఏమిటంటే, ఒక చెడ్డపనిని అందమైన పద్ధతిలో చూపించటం. తద్వారా దానిచెడుతనం

మరుగునపడిపోతుంది. ఈనాటి ముస్లింలతో సరిగ్గా ఇటువంటి దురదృష్టకరమైన సంఘటన జరిగింది.

ఈ ఆధునిక కాలపు ముస్లిం నాయకులు తెలిసోతెలియకో అచ్చం అదేపని చేశారు దేనినైతే పై ఖురాన్ వాక్యంలో "మనోహరము" అని చెప్పటం జరిగిందో. ఈ ఆధునిక కాలంలోని ముస్లింలపై ముస్లిమేతర జాతుల తరపున ఏ సమస్యలైతే వచ్చాయో, అవన్నీ కూడా దేవుని హెచ్చరికలే. కాని ముస్లిం నాయకులు మాత్రం ఈ సమస్యలను తమపై జరిగే దౌర్జన్యాలుగాను మరియు కుట్రలుగాను ప్రచారం చేయటం ప్రారంభించేశారు. దీని పర్యవసానం ఏమైందంటే, ఏ ఘటన అయితే ముస్లింలు తమ బలహీనతలను గుర్తించి, అంతర్గతప్రక్షాళనా కార్యక్రమంలో తలమునకలు కావటానికి దోహదపడుతుందో, దానికి బదులుగా, ఈ నాయకుల తప్పుడునాయకత్వం కారణంగా యావత్ ముస్లింలదృష్టి ముస్లిమేతర జాతులవైపునకు మరలిపోయింది. ఈ దైవహెచ్చరికద్వారా ముస్లిముల్లో ఆత్మపరిశీలన జరగటానికిబదులు ఇతరులను తప్పుపట్టేనైజం ఏర్పడిపోయింది. అదికాస్తాముదిరిపోయి, చివరికి హింసాయుతచర్యలకు దారితీసింది.

- (అర్-రిసాలాహ్, అక్టోబర్, 2002)

# 8. గుణపాఠం గరిపే భూమి

షర్లిమాన్ (క్రీ.శ.742-814), అబ్బాసి ఖలీఫా అయిన హారూన్ రషీద్కు సమకాలీనుడు. పశ్చిమ యూరప్ యొక్క ఒకపెద్ద భూభాగం అతని ఆధీనంలోఉండేది. ఒకసారి హారూన్ రషీద్ కాలం(786-809)లో ఏమిజరిగిందంటే, ఖలీఫా మరియు ఫ్రాంక్ చక్రవర్తి అయిన షార్లిమాన్ మధ్య కొన్నిదౌత్యపరమైన చర్చలుజరిగాయి. ఆ సందర్భంగా షార్లిమాన్ యొక్క లక్ష్యం ఏమిటంటే, చర్చ్ సభ్యులకోసం యేరూశాలేములో కొన్ని అధికారాలను ప్రసాదించమని అభ్యర్థించటం.

It was in Harun's reign that certain diplomatic exchanges took place between the caliph and the Frankish emperor Charlemagne.

ప్రొఫెసర్ హిట్టీ, కొన్ని క్రైస్తవ మూలాల ఆధారంగా రాస్తూ, బాగ్దాద్ ఖలీఫా తరపు నుండి ఆ కాలంలో షార్లిమాన్ కోసం పంపిన అనేకవిలువైన కానుకల్లో జటిలమైన ఒక గడియారం (Intricate Clock) కూడా ఉంది. -(హిస్టరీ ఆఫ్ ధ అరబ్స్, 298వ పేజీ)

12 వందల సంవత్సరాల క్రితం ముస్లింలస్థితి ఏవిధంగా ఉండేదంటే, వారు యూరప్ రాజుకు, ఆ కాలంలో యూరప్లోకూడా దొరకనటువంటి ఎంతోవిలువైన కానుకలను పంపేవారు. అలాగే యూరప్ యొక్క క్రైస్తవచక్రవర్తి కూడా పాలస్తీనాలో తన మతస్తులకు సాధారణ అధికారాలు లభింపచేయటానికి ముస్లింఖలీఫాను సంప్రదించేవాడు. కాని ఇప్పుడు అదేపాలస్తీనాలో ముస్లింల ధన మాన ప్రాణాలకే భద్రత లేదు.

పాలస్తీనా ప్రాచీనవారసుల(యూదుల)కోసం ఒకనిబంధన ఉండేది. అదేమిటంటే ఒకవేళ యూదులుగనుక దేవునిధర్మంపై స్థిరంగాఉంటే, పాలస్తీనాలో వారికి గౌరవ పదమైన జీవితం లభిస్తుందనేది. ఒకవేళ వారుగనుక దైవధర్మాన్నుండి వైదొలగి పోయినట్లైతే, అప్పుడు దేవుడువారిని అవిశ్వాసజాతులద్వారా పాలస్తీనాలోనే

అవమానానికి గురిచేసేస్తాడు(ఖురాన్ 17:8) పాలస్తీనా తన ప్రాచీనవారసుల విషయంలో ఒకవైపు కారుణ్యానికి మరియు మరోవైపు ఆగ్రహానికి నిదర్శనం. అచ్చం ఇదేవిధంగా ఇప్పుడున్న పాలస్తీనా తనక్రొత్త వారసుల(ముస్లింల)కోసం ఒకవైపు కారుణ్యం మరియు మరోవైపు దౌర్భాగ్యంకూడా. ముస్లింలు గనుక ఒకవేళ దైవధర్మంపై నిలకడగా ఉన్నట్లైతే, పాలస్తీనాలో వారు గౌరవాన్ని పొందుతారు. ఒకవేళ అలా కాకపోతే, తమ పూర్వపు వారసులకు ఈ కారుణ్యభూమిపై ఏదైతే జరిగిందో, అదే వీరికి కూడా జరుగుతుంది. - (అజ్బాబే తారీఖ్ 186 పేజీ)

# 9. యూదుల అడుగుజాడల్లో

దావూద్ కుమారుడైన సులైమాన్(క్రీ.పూ.930-990)వారికాలం యూదులచరిత్రలో అత్యంత వైభవోన్నతాకాలం. ఆకాలంలో పాలస్తీనా మరియు దానిచుట్టుప్రక్కల ప్రాంతాల్లో యూదుల పటిష్టమైన మహోన్నతసామ్రాజ్యం వెలుగొందింది. ప్రవక్త సులైమాన్ తరువాత యూదుల్లో ధార్మిక మరియు నైతికపతనం ప్రారంభమయ్యింది. వారు దైవభీతికిదూరమై, పైపై(నామమాత్రపు)విశ్వాసంలోనే ఉండిపోయారు. అంతే కాకుండా వర్గవర్గాలుగా చీలిపోయి, పరస్పరం పోట్లాడుకునేవారు.

అప్పుడు వారిలోని సంఘసంస్కర్తలు మరియు దైవసందేసహరులు వారిని చాలాతీవ్రంగా హెచ్చరించేవారు. వాటికి సంబంధించిన సమాచారం ఇప్పటికీ మనకు బైబిల్ గ్రంథంలో లభిస్తుంది. వాటిలో కొన్నింటిని ఇక్కడ నేను పొందు పరుస్తున్నాను: *"యోహోవా వాక్కు ఇదే. వారు విననొల్లనివారై, నేను పెందలకడలేచి ప్రవక్తలైన నా సేవకులచేత వారియొద్దకు పంపిన నా మాటలను ఆలకింపకపోయిరి. గనుక నేను ఖడ్గము చేతను, క్షామము చేతను, తెగులుచేతను వారిని హింసించుచూ భూరాజ్యములన్నింటిలో వారిని ఇటుఅటు చెదరగొట్టుదును. నేను వారినితొలివేయు జనులందరిలో శాపాస్పదముగానూ విస్మయ కారణముగానూ అపహాస్యాస్పదముగానూ నిందాస్పదముగానూ ఉండునట్లు వారిని అప్పగించుచున్నానని యెహోవా సెలవిచ్చుచున్నాడు. నేను, యేరూషలేములో నుండి బబులోనునకు చెరగొని పోయినవారలారా, మీరందరు యెహోవా ఆజ్ఞను ఆలకించుడి"*

- (ఇర్మియా 29:18)

యూదుల ఈమార్గభ్రష్టత్వానికి మరియు విబేధాలకు పర్యవసానంగా వారి రాజ్యాధికారం ముక్కలై రెండుభాగాలుగా చీలిపోయింది. అందులో ఒకటి, దక్షిణ భాగాన పాలస్తీనా మరియు ఎదోనులోఉన్న యూదా ప్రాంతం. దీని రాజధాని యెరూషలేము. ఇక రెండవది, ఉత్తరపాలస్తీనా మరియు తూర్పుజోర్దాన్లోఉన్న ఇస్రాయీల్ ప్రాంతం. దీని రాజధాని సమరయ. ప్రవక్త దావూద్ మరియు ప్రవక్త సులైమాన్, వీరిద్దరూ నిర్మించిన ఆ

మహోన్నతసామ్రాజ్యం ముక్కచెక్కలై కేవలం రెండుబలహీన రాజ్యాలుగా మిగిలి పోయాయి.

యూదుల నైతికపతనం మరియు వారి అంతర్గతవిబేధాలను ఆసరాగా తీసుకొని, చుట్టుప్రక్కల రాజ్యాలు వారిపై దాడులుచేయటం ప్రారంభించారు. క్రీ.పూ.721లో అసూరీ(Assyrian)పాలకులు సమరయను జయించి, ఇస్రాయీలును తమరాజ్యంలో విలీనంచేసేశారు. ఆ తరువాత క్రీ.పూ.598లో బాబిలోనియారాజు నెబుద్నకజర్ (Nebuchadnezzar) యెరూషలేమును తన ఆధీనంలోతీసుకొని యూదరాజ్యాన్ని ఆక్రమించాడు.

దేవుని ప్రత్యేకజనాంగమైన తమపై దైవేతరప్రజల ఆధిపత్యం యూదులకు మింగుడు పడలేదు. కాబట్టే వారు తమప్రత్యర్థులకు వ్యతిరేకంగా తీవ్రవ్యతిరేక భావోద్వేగానికి గురయ్యారు. వారిలోకొందరు "అబద్ధ ప్రవక్తలు" వారి మార్గదర్శకులు (గురువులు, నాయకులు)గా ఉన్నారని బైబిలేచెబుతుంది. వారు ఒకవేళ ధార్మికపదాలను ఉచ్చరించినప్పటికీ, వారికి నిజంగా మార్గనిర్దేశనం చేసింది, వారిస్వంత శృంగార కల్పనలు మాత్రమే. అవి  ఇస్రాయీల్ వంశస్తుల వైభవాన్ని వీలైనంతత్వరగా తిరిగి తీసుకురావటానికి అప్పటిపరిస్థితుల ప్రబావంతో వారిలో ఉద్భవించాయి. ఆ అబద్ధ ప్రవక్తలు దైవప్రవక్తల భాషలో మాట్లాడేవారు. కాని వాస్తవంలో వారు అబద్ధ ప్రవక్తలు. వారు దేవునిపేరుతో తమ సొంతవిషయాలు చేబుతారని బైబిల్ చెబుతుంది. వారు ప్రజలకు అసత్యపు ఆశలను చూపేవారు. -(ఇర్మియా 28:15,29:31). ఈ నాయకుల (అబద్ధ ప్రవక్తల)భావోద్వేగ ప్రసంగాల ప్రభావం కారణంగా యూదుల్లో స్వతంత్ర పోరాట మరియు పూర్వవైభవ పునరుజ్జీవ ఉద్యమాలు పుట్టుకొచ్చాయి. అవి బాబిలోనియా రాజ్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటుచేసి, తాముపోగొట్టుకున్న తమపూర్వవైభవాన్ని తిరిగి సంపాదించాలనే కలలను కనటం ప్రారంభించాయి.

అప్పుడు వారికి ప్రవక్తగా నియమింపబడిన ఇర్మియా, యూదులతో "మీరు ఇతరులకు వ్యతిరేకంగా ఉద్యమం నడపటానికి బదులు, ముందుగా మీ స్వీయసంస్కరణ చేసుకునే

విషయాన్ని ఆలోచించండి. మీపై ఇతరుల ఆధిపత్యమనేది దైవాజ్ఞతో జరుగుతుంది. ఈవిధంగా ఎందుకు జరిగిందంటే, మీరు దైవమార్గం నుండి తప్పిపోయారుకాబట్టి. ఇప్పుడు మీరు స్వయంగా దేవునివైపునకు మరలినప్పుడే ఈ దౌర్భాగ్యంనుండి బయట పడగలరుతప్పా, ప్రాపంచిక ప్రయత్నాలవల్ల మాత్రంకాదు" అని చెప్పటం జరిగింది. దేవుని ఈ హెచ్చరికలను ఇస్రాయీల్ ప్రవక్తనోట బైబిల్లోని ఇర్మియా గ్రంథంలో 27:30 లో మనం చూడగలం. వాటిలో కొన్ని ఈవిధంగా ఉన్నాయి.

*"కాబట్టి మీ ప్రవక్తలేమి సోదేగాండ్రేమి కలలుకనువారేమి కాలజ్ఞానులేమి మంత్రజ్ఞులేమి మీరు బబులోను రాజునకు దాసులు కాకుందురని మీతో పలుకునపుడు మీరు వారిని లక్ష్యపెట్టకుడి. మీరు మీ భూమిని అనుభవింపకుండా మిమ్మును దూరముగా తోలివేయునట్లును, మిమ్మును నేను వెళ్లగొట్టునట్లును మీరు నశించునట్లును వారు అబద్ధ ప్రవచనములు మీకు ప్రకటింతురు"-(ఇర్మియా 27:9-10). "బబులోను రాజు యొక్క కాడిని మీ మెడమీద పెట్టుకొని, అతనికిని అతని జనులకును దాసులైనయెడల మీరు బ్రతుకుదురు"-(ఇర్మియా27:12) "మీరు బబులోను రాజునకు దాసులుకాకుందురని మీతో చెప్పు ప్రవక్తలు అబద్ధమే ప్రకటించుచున్నారు. నేను వారిని పంపలేదు. వారి మాటలనంగీకరింపవద్దు, ఇదే యెహోవా వాక్కు. నేను మిమ్మును తోలివేయునట్లును, మీరును మీతో ప్రవచించు మీ ప్రవక్తలును నశించునట్లును, వారు నా నామమునుబట్టి అబద్ధముగా ప్రవచించుచున్నారు. మరియు యాజకులతోను ఈ ప్రజలందరితోను నేను ఈ మాటలు చెప్పితిని. యెహోవా సెలవిచ్చునదేమనగా- యెహోవా మందిరపు ఉపకరణములు ఇప్పుడే శీఘ్రముగా బబులోను నుండి మరలా తేబడునని ప్రవచింపు మీ ప్రవక్తలు మీతో అబద్ధము చెప్పుచున్నారు. వారి మాటలకు చెవియొగ్గకుడి వారి మాట వినకుడి. బబులోను రాజునకు దాసులైనయెడల మీరు బ్రతుకుదురు. ఈ పట్టణము పాడైపోనేల? వారు ప్రవక్తలైనయెడల, యెహోవావాక్కు వారికి తోడైయుండినయెడల, యెహోవామందిరములోను యూదారాజుమందిరములోను యెరూషలేములోను శేషించి*

*యుండు ఉపకరణములు బబులోనునకు కొనిపోబడకుండునట్లు వారు సైన్యములకు అధిపతియగు యెహోవాను బతిమాలుకొనుట మేలు"* - (ఇర్మియా27:14-18)

*"ఇస్రాయేలు దేవుడును సైన్యములకు అధిపతియునగు యెహోవా తన ప్రేరేపణచేత బబులోనునకు చెరతీసికొని పోబడినవారికందరికి ఈలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు – ఇండ్లు కట్టించుకొని వాటిలో నివసించుడి తోటలు నాటి వాటి ఫలములను అనుభవించుడి పెండ్లిండ్లు చేసికొని కుమారులను కుమార్తెలను కనుడి, అక్కడ మీకు ఏమియు తక్కువ లేకుండా అభివృద్ధి పొందుటకై వారు కుమారులను కుమార్తెలను కనునట్లు మీ కుమారులకు పెండ్లిండ్లు చేయుడి, మీ కుమార్తెలకు పురుషులను సంపాదించుడి. నేను మిమ్మును చెరగొనిపోయిన పట్టణము యొక్క క్షేమముకోరి దానికొరకు యెహోవాను ప్రార్ధన చేయుడి. దాని క్షేమము మీ క్షేమమునకు కారణమగును. ఇస్రాయేలు దేవుడును సైన్యములకు అధిపతియునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు: మీ మధ్యనున్న ప్రవక్తలచేతనైనను మంత్రజ్ఞుల చేతనైనను మీరు మోసపోకూడి, మీలో కలలు కనువారి మాటలు వినకుడి"* - (ఇర్మియా 29:5-9)

యూదులు ఇతర జాతుల బానిసత్వంలో నిరంతరం మ్రగ్గి ఉండాలనేది ప్రవక్త ఇర్మియా ఉద్దేశంకాదు ఇక్కడ. ఆయన ఉద్దేశం ఏమిటంటే, మీ ప్రస్తుత బలహీనస్థితి కారణంగా మీరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపి విజయం సాధించలేరు అనేది మాత్రమే. మీ ఏ బలహీనతల కారణంగానైతే మీపై ఇతరులు ఆధిపత్యం సాధించారో, ఆ బలహీనతలను మీరు ముందుగా దూరం చేసుకోనంతవరకూ మీరు మీ పూర్వవైభవాన్ని తిరిగి ఎన్నటికీ సాధించలేరు అనేదే. అందుకే ప్రవక్త ఇర్మియా, "మీరు తిరుగుబాటు ఉద్యమాలను నడపటానికి బదులు మీ సంస్కరణకు సంబంధించిన ఉద్యమాలను నడపండని" యూదులను కోరారు. అందుకే ఆయన "బబులోను రాజు యొక్క కాడిని" ఎత్తుకోమని (అంగీకరించండని) యూదులను కోరుతూ, ఒక శుభవార్త కూడా ఇచ్చారు. అదేమిటంటే, "మీరు ఒకవేళ దేవుడు చూపించిన మార్గంపైగనుక నడచినట్లైతే, *"సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు- నీకున్న కాడి నీ మెడ*

*నుండకుండా ఆ దినమున నేను దాని విరిచి నీ కట్లను తెంపెదను. ఇకను అన్యులు యాకోబు సంతతివారి చేత దాస్యము చేయించుకొనరు"* - (ఇర్మియా 30:8-9)

*"నా సేవకుడవైన యాకోబూ, భయపడకుము, ఇస్రాయేలూ, విస్మయ మొందకుము, నేను దూరముననుండు నిన్నునూ, చెరలోనికిపోయిన దేశముననుండు నీ సంతానపువారిని రక్షించు చున్నాను. బెదరించువాడు లేకుండా యాకోబు సంతతి తిరిగివచ్చి నిమ్మళించి నెమ్మది పొందును"* - (ఇర్మియా 30:10)

కాని యూదులు మాత్రం తమ ప్రవక్తఅయిన ఇర్మియా మాటలు వినలేదు సరికదా దానికి బదులుగా, తమకు భావోద్వేగపదాల సారాయిని త్రాగించే, చిన్నచిన్న త్యాగాలతోనే పెద్దపెద్ద లాభాలు కలుగుతాయని బూటకపుఆశలను కల్పించే, ద్వేషం మరియు తిరుగుబాటువంటి ఉపద్రవాలకు దారితీసే తమ అబద్ధపుప్రవక్తల మాటలనే వినేవారు. (ఇర్మియా 28:16). ఈ మూర్ఖత్వం కారణంగా(ఇర్మియా 29:23) బబులోను రాజైన నెబుకద్రేజరు వారిపై ఆగ్రహోదగ్రుడై క్రీ.పూ.587లో మరలా రెండవసారి వారిపై అతిభయంకరంగా దాడిచేశాడు. ఆ తరువాత అతడు యూదుల అన్నిప్రాంతాలను కూడా సంపూర్ణంగా నాశనం చేసేశాడు. అంతేకాకుండా లెక్కలేనంతమంది యూదులను ఊచకోత కోసేశాడు. యెరూషలేమును మరియు సోలోమాన్ దేవాలయాన్ని ఎంతగా నేలమట్టం చేసేశాడంటే, బైబిల్ భాష ప్రకారం, అక్కడ ఒక ఇటుకపై మరొక ఇటుక కూడా లేకుండా చేసేశాడు.

పూర్వపు గ్రంథప్రజలైన యూదుల ఈచరిత్ర, ఆధునిక గ్రంథప్రజలైన ముస్లింలకు అన్వయిస్తుంది. ముస్లింలు గత వేయిసంవత్సరాల వరకుకూడా ప్రపంచంలో అత్యంత బలాఢ్యులుగా ఉండేవారు. ఆతరువాత వారు బలహీనపడటం ప్రారంభించారు. వారిలో ఉన్నత శీలమనేది లేకుండాపోయింది. శ్రమించటానికి బదులు విలాసాలకు బానిసలై పోయారు. ఆంతరంగిక విబేధాలు వారిని అనేకవర్గాలుగా చీల్చివేశాయి. జ్ఞానంలోనూ, సాంస్కృతిక అభివృద్ధిలోనూ వారు ఇతరజాతులకన్నా చాలా వెనుకబడిపోయారు. ఈవిధమైన వీరి బలహీనతలను ఆసరాగాచేసుకొని ముస్లిమేతర జాతులవారు వీరిపై

ఆధిక్యతను సాధించేశారు. ముస్లింల ఔన్నత్యం ప్రతిచోటకూడా ఇతరుల పాదాక్రాంతమై పోయింది.

ఈ పరిస్థితి క్రీ.శ.19వ శతాబ్దంలో జరిగింది. 20వ శతాబ్దం దీనికి వ్యతిరేకంగా పోరాడే శతాబ్దంగా మారిపోయింది. కాని 2500 సంవత్సరాలకు పూర్వం యూదులకు ఏవిధంగా జరిగిందో, అచ్చం అదేవిధంగా ఇక్కడ కూడా ఆచరణాత్మకంగా అదేజరిగింది. ఇప్పుడు కొందరు దైవజనులు లేచి, “ముందుగా మిమ్మల్ని మీరు పటిష్టం చేసుకొండని, ఆధిపత్య శక్తులతో వైరుధ్యానికి బదులు ఇప్పటికీ మీకు అందుబాటులోవున్న సంస్కరణా రంగంలో మీ ప్రయత్నాలను కొనసాగించండని” ముస్లింలతో చెబుతున్నారు. కాని ముస్లింలు మాత్రం ఇటువంటి సజ్జనుల మాటలను ససేమీరా వినటంలేదు. తిరిగి ఇలా చెప్పేవారిని పిరికివాడని, ప్రభుత్వ ఏజంట్ అని, ఇస్లామియా విప్లవానికి శత్రువని కూడా నామకరణం చేసారు.

ఇక రెండవవైపు జిహాద్ మరియు విప్లవనినాదాలిచ్చే నాయకులు, గురువులు ఒక పెద్దసంఖ్యలో బయలు దేరారు. వారు భావోద్వేగ ప్రసంగాలు చేసారు. రొమాంటిక్ కవితలు వినిపించారు. రొమాంటిక్ భ్రమలు ప్రదర్శించారు. అతిశయోక్తితో నిండిన ఆశలను కల్పించారు. ముస్లింలు ఇటువంటివారి వెనకాల పరుగులు తీశారు. వారు ప్రతిచోట కూడా ఇతర జాతులవారికి వ్యతిరేకంగా రాజకీయ పోరాటాలు మరియు విప్లవాత్మక జిహాదుల్లో తలమునకలై పోయారు.

ఏదైతే యూదుల విషయంలో జరిగిందో, అదే పరిణామం ఈ “అబద్ధపు ప్రవక్తల” విషయంలో కూడా జరిగిందని బైబిల్ మాటల్లో మనకు తెలుస్తుంది. ముస్లింలు తమ బలహీనతల కారణంగా ప్రతిరంగంలో కూడా ఓటమి పాలయ్యారు. వారి ఈ పెద్దపెద్ద ఉద్యమాలు, తుఫాను గాలికి ఎగిరిపోయే గాలిపటాల్లా ఎగిరిపోయాయి. వారి మేధావులు మరియు నాయకులు చెప్పిన గొప్పగొప్ప పదాలు కాగితపు ఓడలు మాదిరిగా మిగిలిపోయాయి. అవి సముద్రపు అలల్లో కేవలం ఒక్క నిమిషం కూడా ఏ ప్రయాణికునికీ పనికిరావు.

ఈ ముస్లిం నాయకులకు ప్రజల ఆదరాభిమానాలు లభించటానికిగల ప్రధానకారణం ఏమిటంటే, వారు ప్రజలకు అసత్యపు ఆశలను చూపటం మాత్రమే. వారు సత్యాన్ని వాదించకుండా, ప్రజల భావోద్వేగాలను వాదిస్తారు. ఇక ఎవరైతే ఈవిధమైన అవాస్తవ విషయాలపై నిలబడతారో, ఈ సత్యాధారిత ప్రపంచంలో అటువంటివారి పరిణామం పూర్వపు నాయకుల పరిణామం వంటిదే అవుతుంది.

ఇప్పటివరకు ఏ వాస్తవాలనైతే ప్రస్తావించటం జరిగిందో, అవి ఏవో వింతైన లేక అపరిచిత విషయాలు కావు. వాస్తవం ఏమిటంటే, ఇవి చరిత్రలో మరియు ధార్మిక ప్రబోధనల్లో అత్యంత స్పష్టంగాఉన్న విషయాలే. అయినప్పటికీ మన నాయకులు మరియు మేధావులు దీనిని ఎందుకు అర్థం చేసుకోవటం లేదంటే, ప్రతీకారభావన ప్రజల(ముస్లిංల) ఆలోచనారీతిని పాడుచేసింది కాబట్టి. మనిషి ఏ మాటనైనాసరే తన ఆలోచనా వైఖరినిబట్టే అర్థం చేసుకుంటాడు. ఒకవేళ మనిషి యొక్క మానసికస్థితి వేరేగాఉంటే, అతడు ఏ విధంగానూ అసలువిషయాన్ని అర్థంచేసుకోలేడు. దానికి సంబంధించిన ఒక ఉదాహరణ ఇక్కడ చూడండి.

ఒక ప్రముఖ ఇస్లామియా పండితుడు ఖురాన్లోని 17:5వ వాక్యాన్ని వివరిస్తూ ఒకసుదీర్ఘ వ్యాఖ్యానాన్ని రాశారు. దానిలో ఆయనగారు యూదులు చెడిపోయిన చరిత్రను రాస్తూ ఈవిధంగా చెబుతున్నారు: "ప్రవక్త యేషయా మరియు ప్రవక్త ఇర్మియాల నిరంతరకృషి తరువాతకూడా యూదులు బహుదైవారాధననుండి మరియు అనైతికత నుండి బయటకు రాకపోవటంవలన క్రీ.పూ.598లో బబులోనురాజు నెబుద్నకజర్ యెరూషలేముతోసహా యావత్ యూదుల ఆస్తిపాస్తులను కొల్లగొట్టేశాడు. అలాగే యూదులరాజు అతనివద్ద బందీగా ఉండిపోయాడు. అయినప్పటికీ యూదుల దుష్ప్రవర్తన అంతంకాలేదు. అలాగే ఇర్మియాప్రవక్త అనేకవిధాల నచ్చజెప్పినప్పటికీ వారుతమ ప్రవర్తనను సంస్కరించు కోవటానికి బదులు బబులోనుకు వ్యతిరేకంగా తిరుగుబాటుచేసి, తమ అదృష్టాన్ని మార్చుకోవటానికి కృషిచేశారు" అని.

పైనచెప్పిన కొటేషన్లోని చివరిపదాలను ఒకసారి గమనించండి. రాయబడిన పదాల ప్రకారం, “అధికారంలోఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయ పోరాటంచేసి తమ అదృష్టాన్ని మార్చటానికి కృషిచేయటమనేది తమతప్పుడు కార్యాచరణలో ఒకరకం” అని రాశారు. బహుశా ఆయనగారు(పైనచెప్పిన ఇస్లామీయ పండితుడు)నేను చెప్పిన మాట యొక్క ప్రామాణికతను సమర్ధిస్తూ, మరింత పటిష్టమైనపదాల్లో స్వీకరించిఉంటారు. కాని ఇదేవ్యక్తి (రచయిత మరియు మేధావి), “ఇస్లాం మరియు ముస్లింలకొరకు సరిక్రొత్త యుగం తేవటానికి ఏకైకమార్గం ఏమిటంటే, ప్రభుత్వాలను వ్యతిరేకించి వాటితోపోరాడి, వాటిని గద్దెదించాలని వకాల్తా పుచ్చుకున్నారు. అలాగే తమయావత్ జీవితపు విలువైన కాలాన్ని కూడా ఇటువంటి రాజకీయ పోరాటల్లోనే గడపేసారు”.

వాస్తవికతకు ఇంతదగ్గర చేరుకున్నప్పటికీ, దానితో ఇంత ఏమరపాటులో ఉండటానికి కారణం కేవలం ఆలోచన వైఖరి(mindset)వైరుధ్యం మాత్రమే. ఒక పాఠకుడు దైవగ్రంథంలోని వాక్యాన్ని చదువుతున్నప్పుడు ప్రవక్తల చరిత్రకు సంబంధించిన ప్రస్తావిత ఘటనలను చూస్తాడు. అది అతనికి అర్థంకూడా అవుతుంది. కాని అతని ఆలోచనారీతి మరోవిధంగా ఉండటంవలన ఈ సత్యమనేది అతని మదిలోచేరదు. అతని ఆలోచనకు అది సమంజసమనికూడా అనిపించదు. ఋజుమార్గం లభించాలంటే అత్యంత ముఖ్యమైన షరతు ఏమిటంటే, మనిషి తన కృత్రిమమైన ఆలోచనను బ్రద్దలుగొట్టి ప్రకృతి సహజమైన వాస్తవఆలోచన ప్రకారం విషయాలనుచూడాలి. ఈవిధంగా కాకుండా ఏవ్యక్తి అయినాసరే శాశ్వత ఋజుమార్గాన్ని ఎన్నటికీ పొందజాలడు.

- (అస్బాబే తారీఖ్ 39 నుండి 43 పేజీల వరకు)

# 10. శరణమైనా శాపమైన ఇరువురికీ సమానమే

1."ఇకనుండి ప్రపంచంలో మానవులకు మార్గంచూపటానికి, వారి సంస్కరనకూ రంగంలోనికి తీసుకురాబడిన ఉత్తమసమాజంమీరే. మీరు మంచినిచెయ్యండని ఆజ్ఞాపిస్తారు, చెడునుండి ఆపుతారు. దైవాన్ని విశ్వసిస్తారు. ఈ గ్రంథప్రజలు విశ్వసించి ఉన్నట్లైతే, వారికే మేలుకలిగిఉండేది. వారిలో కొందరు విశ్వాసులుకూడా ఉన్నారు. కాని అధికులు మాత్రం అవిధేయులు"

2. "వారు మీకు ఏమాత్రం హాని కలిగించలేరు –మహా అయితే కొంచెం బాధించటం తప్ప- ఒకవేళ వారు మీతోపోరాడితే వెన్నుచూపుతారు. తరువాత వారుఎంత అసహాయులైపోతారంటే, వారికి ఎక్కడ నుండి కూడా తోడ్పాటు లభించదు"

3. "వారు ఎక్కడున్నా అవమానానికే గురిచేయబడతారు. -అల్లాహ్ శరణులోనో లేక మానవుల రక్షణలోనో వారికి ఆశ్రయంలభిస్తే అది వేరేవిషయం- వారు అల్లాహ్ ఆగ్రహంలో చిక్కుకున్నారు. పరాధీనత, పరాజయం వారిపై ముద్రించబడ్డాయి. ఇదంతా కేవలం ఇందువల్లనే జరిగింది: వారు అల్లాహ్వాక్యాలను తిరస్కరిస్తూవచ్చారు. ప్రవక్తలను అన్యాయంగా చంపారు. ఇది వారి అవిధేయతల, అతిక్రమణల పర్యవసానం"

యూదులు దైవధర్మ ప్రతినిధులుగా నియమించబడ్డారు. కాని వారు తమప్రాతినిధ్యపు బాధ్యతను నిలబెట్టుకోలేకపోయారు. అలాగే ధర్మాన్నిసురక్షితంగా ఉంచటంలో విఫలమైపోయారు. ఆ తరువాత దేవుడు తనధర్మాన్ని దాని వాస్తవరూపంలో ప్రవక్త ముహమ్మద్ ద్వారా పంపించాడు. ఇప్పుడు ముస్లింసమాజం దైవధర్మమార్గదర్శకత్వం చేయటానికి ప్రజల మధ్యన నిలబడిఉంది. ఈ లక్ష్యసాధనకోసం ముస్లిం సమాజం నిజమైన ధర్మ పరాయణులు(మోమిన్)గా మారాలి. వారు ప్రపంచప్రజలను మంచివైపునకు ఆహ్వానించాలి. దైవదృష్టిలో చెడుగాఉన్న విషయాలనుండి వారిని నివారించాలి. ఈ కార్యం దైవకార్యం. కాబట్టి దేవుడు ఈ కార్యంతోనే ముస్లిం సమాజ పరిరక్షణను ముడిపెట్టి ఉంచాడు. ఎవరైతే ఈ దైవకార్యం కోసం నిలబడతారో, వారికి దైవరక్షణ ఉంటుంది. వారి

ప్రత్యర్థులు వారికి కొంత సాధారణమైన బాధలు కలిగించినప్పటికీ, వాస్తవంలో ఏమాత్రం నష్టం (హాని)కలిగించలేరు. అయితే, ఎపుడైతే ఈ దైవధర్మబాధ్యత నుండి దాని వారసులు తప్పుకుంటారో, వారికి ఈప్రపంచంలో అవమానానికి గురిచేసి, వారి రక్షణను తీసి వేయటం జరుగుతుంది, ఏవిధంగానైతే యూదులకు జరిగిందో. దేవుడు తన కారుణ్యాన్ని తీసివేయటంవలన వారు ఏవిధంగా అయిపోతారంటే, వారి తప్పులను ఎత్తిచూపించేవారి ప్రాణాల వెనకాల పడిపోతారు.

యూదులపై అవమానం నిర్ణయించబడింది. దేవుని రక్షణలోనో లేక మనుషుల రక్షణలోనో కొంతఉపశమనం లభించటంతప్ప. ఏజాతినైతే దేవుడుతన ధర్మ ప్రతినిధులుగా చేశాడో,ఆజాతితో సంబంధమున్న ఒకప్రత్యక దైవసాంప్రదాయం ఇది. ఏజాతి అయితే దైవధర్మప్రాతినిధ్యాన్ని సవ్యంగా నిర్వర్తిస్తుందో, ఆ జాతిని దేవుడు ఆధిపత్యాన్ని ప్రసాదిస్తాడు. ఒకవేళ ఆజాతి తనబాధ్యతను నిర్వర్తించకపోతే అప్పుడు పతనావస్థకు చేరుకుంటుంది. అంతేకాదు, తన ఆధిపత్యాన్నికూడా కోల్పోతుంది. ఒకవేళ దానికి ఏదైనా అధికారం లభించినా అదికూడా ఇతరుల సహాయంతోనే లభిస్తుంది. అది బహుశా ఏదైనా ఒక దైవపరిపాలన తరుపునకావచ్చు లేక ఏదైనా ఒకముస్లిమేతర ప్రభుత్వ ఆధీనంలో చోటు లభించటం ద్వారానైనా కావచ్చు. ఎప్పుడైతే ఒకజాతి దైవ నిదర్శనాలను తిరస్కరిస్తుందో, అప్పుడాజాతి దైవశిక్షఅయిన అవమానానికి గురై పోతుంది. దైవనిదర్శనాలను తిరస్కరించటమంటే, వాస్తవ రుజువులను తిరస్కరించటం అని అర్థం. సత్యమనేది ఎల్లప్పుడూ రుజువుల రూపంలో బయటకువస్తుంది. కాబట్టి, ఏ వ్యక్తైతే వాస్తవరుజువులను తిరస్కరిస్తాడో, అతడు స్వయంగా దేవుణ్ణి తిరస్కరిస్తున్నాడని అర్థం. - (తజ్కీరుల్ ఖురాన్ 3:110-112)

# 11. స్వయం కృతాపరాధమా? కుట్రా?

*1. "మీరు మంచినిచేస్తే అది మీకేమీరు మంచిని చేసుకున్నట్లు. చెడునుచేస్తే అది మీకుమీరే చెడును చేసుకున్నట్లు. రెండవ వాగ్దానం నేరవేర్చవలసిన సమయం ఆసన్నమైనప్పుడు మేము ఇతర శత్రువులను మీపైకి పంపాము. వారు మీ ముఖాలను వికృతం చేయటానికి, మసీదు(బైతుల్ ముఖద్దిస్)లోనికి పూర్వం శత్రువులు చొరబడినట్లుగా చొరబడటానికి, వారి చేతికందిన ప్రతిదానినీ ధ్వంసం చేసెయ్యటానికి"* - (ఖురాన్ 17:7)

*2. "బహుశా మీప్రభువు మీపై ఇప్పుడు కరుణచూపవచ్చు. కాని ఒకవేళ మీరు మీ పాత వైఖరిని తిరిగి అవలంభిస్తే, మేము కూడా మా శిక్షను తిరిగివిధిస్తాము. అనుగ్రహాలను పొంది, కృతఘ్నులైన ప్రజలకు మేము నరకాన్నికారాగారంగా చేసివుంచాము"* - (17:8)

ఇస్రాయీల్ వంశస్థులు దేవుని అనేకశిక్షలకు గురైనకారణంగా వారిలో దేవునివైపునకు మరలే సద్బుద్ధికలిగినప్పుడు, దేవుడు వారికి మరలా సహాయంచేశాడు. అప్పుడాయన ఇరాన్ చక్రవర్తి సైరస్(ఖుస్రూ)ను లేపాడు. అతడు క్రీ.పూ.539లో బాబిల్(ఇరాఖ్)పై దాడిచేసి అతనిరాజ్యాన్ని కూలదోసి దానినిఆక్రమించాడు. ఆ తరువాత అతడు యూదులను కనికరించి బాబిల్ నుండి తమ సొంతదేశమైన పాలస్తీనాకు వెళ్ళటానికి అనుమతించాడు. కాబట్టివారు తిరిగితమ ప్రాంతానికొచ్చి కొంతకాలం తరువాత మరలా తమ ప్రార్థనాలయాన్ని నిర్మించుకున్నారు. అయితే యూదుల సరిక్రొత్తతరంలో తమ పూర్వీకుల మాదిరిగానే మరలా మార్గభ్రష్టత్వం రావటం ప్రారంభమైంది. ఈమధ్య వ్యవధిలో అనేకఆటుపోట్లను వారు ఎదుర్కొన్నారు. చివరికి వారిమధ్యన ప్రవక్త యహ్యా (యోహాన్)మరియు ప్రవక్త మసీహ్(యేసు)ప్రభవించారు. వారు యూదుల ప్రవర్తనను విమర్శించారు. యూదులు ధర్మంపేరుతోచేసే అధర్మకార్యాలను వారు బయటపెట్టేవారు. కాని యూదులుమాత్రం ఈ విమర్శను మరియు వారిసందేశాన్ని ఆహ్వానించటానికి బదులు మరింత భ్రష్టులైపోయారు. చివరికి వారు యహ్యా(యోహాన్)ను హత్యచేసేశారు. అలాగే ప్రవక్త మసీహ్(యేసు)ను శిలువ వేయటానికి పూనుకున్నారు.

ఇప్పుడు రెండవసారి వారిపై దేవునిఆగ్రహం విరుచుకుపడింది. క్రీ.శ.70లో రోమ్ చక్రవర్తి టైటస్ బయలుదేరి, జెరూషలెమ్ పై దాడిచేసి దానిని పూర్తిగా నాశనం చేసేశాడు.

యూదుల చరిత్రకు సంబంధించిన ఈ ఘటనలు స్వయంగా యూదులవద్ద కూడా ముస్లింగానే ఉన్నాయి. కాని ఎప్పుడైతే యూదులు ఈ చారిత్రక ఘటనల ప్రస్తావన చేస్తారో, అప్పుడు వాటిని దౌర్జన్యపరుల ఖాతాలో వేసేస్తారు. కాని ఖురాన్ మాత్రం ఆ ఘటనలను చాలాస్పష్టంగా యూదుల ఖాతాలోనే వేస్తుంది. దీనినిబట్టి తెలుస్తున్న విషయమేమిటంటే, రాజకీయపరిస్థితులు ఎల్లప్పుడూ నైతికపరిస్థితులకు లోబడి మాత్రమే ఉంటాయనేది. ఏ దౌర్జన్యపరుడుకూడా ఎవరిపై దౌర్జన్యం చేయడు. కాని ఒకజాతి యొక్క ధార్మిక మరియు నైతిక పరిస్థితి భ్రష్టుపట్టినప్పుడు, దానిపై దౌర్జన్యం చేయటానికి మరియు ఆజాతిని దోచుకోవటానికి ప్రజలకు దేవునితరపున అవకాశం ఇచ్చివేయటం జరుగుతుంది. -(తజ్కీరుల్ ఖురాన్ 17:7-8)

**సమాప్తం!**

పవిత్ర భూమిలో, పాలస్తీనా ఇస్రాయీల్ వివాదం ఆధునిక ప్రపంచానికి అత్యంత ప్రమాదకరమైన ఒక సమస్యగా మారిపోయింది. విశ్వ శాంతికి ఒక అతిపెద్ద సవాలుగా నిలిచింది. ప్రస్తుతప్రపంచానికి శాంతి అవసరం అనే విషయం ఎంత వాస్తవమో పవిత్ర భూమిలో శాంతి స్థాపించబడకుండా ప్రపంచ శాంతి అసాధ్యమనే విషయం కూడా అంతే వాస్తవం.

ఈ పుస్తకంలో మౌలానా వహీదుద్దీన్ ఖాన్, ఖురాన్ మరియు ఇస్లాంప్రవక్త ప్రబోధనల మరియు శాస్త్రీయ, చారిత్రక ఆధారాలతో వాస్తవాలను విశ్లేషణ చేసి, ఈ సమస్యకు ఆచరణా యోగ్యమైన ఒక పరిష్కారాన్ని చూపించారు.

https://linktr.ee/maulanawahiduddinkhan

CPS International
centre for peace & spirituality
info@cpsglobal.org
www.cpsglobal.org

Goodword
info@goodwordbooks.com
www.goodwordbooks.com